**1** (5)

దా.కీ. 18

పల్లవి: యెహోవా నా బలమా – యథార్థమైనది నీ మార్గం పరిపూర్ణమైనది నీ మార్గం

1. నా శత్రువులు నను చుట్టినను నరకపు పాశములరికట్టినను
వరదవలె భక్తిహీనులు – పొర్లిన విడువక నను యెడబాయని దేవా ॥యెహో॥

2. మరణపుటురులలో – మరువక మొరలిడ ఉన్నత దుర్గమై రక్షణ శృంగమై
తన ఆలయములో – నా మొర వినెను –అదిరెను ధరణి భయకంపముచే॥యెహో॥

3. పౌరుషముగల – ప్రభు కోపింపగా పర్వతముల పునాదులు వణికెను
తన నోట నుండి – వచ్చిన యగ్ని దహించివేసెను వైరుల నెల్లన్ ॥యెహో॥

4. మేఘములపై – ఆయన వచ్చును మేఘములను తన మాటుగ జేయును
ఉరుముల మెరుపుల – మెండుగ జేసి అపజయమిచ్చును అపవాదికిని ॥యెహో॥

5. దయగల వారిపై – దయజూపించును కఠినుల యెడల వికటము జూపును
గర్విష్టుల యొక్క – గర్వము నణచును సర్వము నెరిగిన సర్వాధికారి ॥యెహో॥

6. నా దీపమును – వెలిగించువాడు నా చీకటిని వెలుగుగా జేయును
జలరాసుల నుండి – బలమైన చేతితో వెలుపల జేర్చిన బలమైన దేవుడు ॥యెహో॥

7. నా కాళ్ళను లేడి – కాళ్ళగ జేసి ఎత్తయిన స్థలముల శక్తితో నిలిపి
రక్షణ కేడెము – నా కందించి అక్షయముగ తన పక్షము జేర్చిన ॥యెహో॥

8. యెహోవా జీ – వము గల దేవా బహుగా స్తుతులకు అర్హుడ వీవు
అన్యజనులలో – ధన్యత జూపుచు హల్లెలూయా స్తుతి గానము చేసెద ॥యెహో॥

**2.** (10)

దా.కీ. 23:1–6

పల్లవి: యెహోవా నా కాపరి నాకు లేమి లేదు
పచ్చికగల చోట్ల మచ్చికతో నడుపున్

1. మరణపు చీకటిలో తిరుగుచుండినను
ప్రభుయేసు నన్ను కరుణతో ఆదరించున్ ॥యెహో॥

2. పగవారి యెదుట ప్రేమతో నొక విందు
ప్రభు సిద్ధముచేయున్ పరవశమొందెదను ॥యెహో॥

3. నూనెతో నా తలను అభిషేకము చేయున్
నా హృదయము నిండి పొర్లుచున్నది ॥యెహో॥

4. చిరకాలము నేను ప్రభు మందిరములో
వసియించెద నిరతం సంతసముగ నుందున్ ॥యెహో॥

**3.** (17)

దా.కీ. 34:1-10

పల్లవి: సన్నుతింతు నెప్పుడెహోవాను తన కీర్తి నా నోట నుండును

1. అతిశయింతు నెహోవానుబట్టి సంతోషింతురు దీనులు విని ॥సన్ను॥

2. ఘనపరచుడి దేవుని పేరు గొప్ప చేయుదుము ఏకముగ ॥సన్ను॥

3. తన యొద్ద నే విచారించగ తప్పించె నన్ను భయములనుండి ॥సన్ను॥

4. తనను చూడగ వెల్గు కలిగెను తమ ముఖములు లజ్జింపకుండె ॥సన్ను॥

5. యెహోవా భక్తులందరి చుట్టు దూత కావలియుండి రక్షించు॥సన్ను॥

6. దేవుడుత్తముడని రుచిచూడు ధన్యుడు తన్నాశ్రయించువాడు ॥సన్ను॥

7. ఆకలెత్తు సింహపు పిల్లలకు ఆశ్రితులకేమి కొదువలేదు ॥సన్ను॥

**4.** (24)

దా.కీ 45:10-17

పల్లవి: కుమారి ఆలకించు - నీ వాలోచించి కుమారి చెవి యొగ్గుము

అ॥ ప॥ మరువుము నీదు స్వంత జనమును మరువుము నీదు తండ్రి యింటిని ॥కుమారి॥

1. ఈ రాజు నీ ప్రభువు - నీ సొగసు గోరె ఈ రాజు నీ ప్రభువు
ఈ రాజు నీదు సౌందర్యమును గోరె ఈ రాజునకు నమస్కరించుము ॥కుమారి॥

2. తూరు దేశ కుమార్తె - నైవేద్యములను - తీసికొని వచ్చును
ప్రజలలో ఐశ్వర్యవంతులు కుమారి నీ దయను వెదకెదరు ॥కుమారి॥

3. అంత:పురములో నుండు రాజ కుమార్తె ఎంతో మహిమగలది
శృంగారమైనట్టి ఆమె వస్త్రములు బంగారుబుట్టా పని చేసినవి ॥కుమారి॥

4. విచిత్ర పనిగల వస్త్రముల ధరించి - విచిత్ర పనిగల
రాజునొద్దకు కన్యకల వలన రమ్యముగా కొని రాబడుచున్నది ॥కుమారి॥

5. ఉత్సాహ సంతోషముతో - వారు వచ్చుచున్నారు ఉత్సాహ సంతోషముతో
రాజ నగరిలో ప్రవేశించుచున్నారు రాబడుచున్నారు కన్యలందరు ॥కుమారి॥

6. నీ తండ్రులకు ప్రతిగా - నీ కుమారులుందురు నీ తండ్రులకు ప్రతిగా
ఈ ధరణియందంతట నీవు వారిని అధికారులనుగ నియమించెదవు ॥కుమారి॥

7. తరములన్నిటను నీ - పేరు జ్ఞాపకముందు కరణి నొనర్చెదవు
కాన జనములు సర్వకాలము కృతజ్ఞతాస్తుతులు నీకు చెల్లింతురు ॥కుమారి॥

**5.** (27)

దా.కీ 48:1-9, 14

పల్లవి: మన దేవుని పట్టణమందాయన - పరిశుద్ధ పర్వతమందు
యెహోవా గొప్పవాడును - బహుకీర్తనీయుడై యున్నాడు

1. ఉత్తరదిక్కున మహారాజు పట్టణమైన - సీయోను పర్వతము
ఉన్నతమై అందముగా సర్వభూమికి
సంతోషమిచ్చుచున్నది ॥మన॥

2. దాని నగరులలో దేవుడాశ్రయముగ - ప్ర
త్యక్షంబగుచున్నాడు - రాజులేకముగాకూడి
ఆశ్చర్యపడి - భ్రమపడి త్వరగా వెళ్ళిరి ॥మన॥

3. అచ్చట వారల వణకును ప్రసవించు స్త్రీ - వేదనపట్టెను
తూర్పుగాలిని రేపి తర్షీషుఓడల పగులగొట్టుచున్నావు ॥మన॥

4. సైన్యములధిపతి యెహోవా దేవుని పట్టణమునందు
మనము వినినట్టి రీతిగ జరుగుట మనము చూచితిమి ॥మన॥

5. మన దేవుడు నిత్యముగా దానిని స్థిర - పరచియున్నాడు
దేవా నీ ఆలయమందున నీ కృప - ను ధ్యానించితిమి ॥మన॥

6. దేవా నీ నామము ఎంత గొప్పదో - నీ సత్కీర్తియును
భూ దిగంతముల వరకు అంత - గొప్పదైయున్నది ॥మన॥

7. ఈ దేవుడు సదాకాలము మనకు - దేవుడై యున్నాడు
మనల నడిపించును మరణపర్యంతము - హల్లెలూయా ఆమెన్

**6.** (33)

దా.కీ 72:17-19

1. క్రీస్తుని నామము నిత్యము నిల్చున్ సూర్యుడున్నంత కాలము చిగుర్చున్
2. అతనిని బట్టి మానవులెల్లరు తథ్యముగానే దీవించబడెదరు
3. అన్యజనులందరును అతని ధన్యుడని చెప్పుకొనుచుందురు
4. ఇశ్రాయేలు దేవుడైన యెహోవా - దేవుడు స్తుతియింప బడునుగాక
5. ఆయనే బహు ఆశ్చర్యకార్యములు చేయువాడు గాన స్తోత్రార్హుండు
6. ఆయన మహిమగల నామము నిత్యమును స్తుతింపబడును గాక
7. సర్వభూమి ఆయన మహిమచే నిండియుండును గాక ఆమెన్ ఆమెన్

**7.** (37)

దా.కీ 84:1-7

1. సైన్యముల కధిపతివగు యెహోవా నీ నివాసములు - ఎంతో రమ్యములు

పల్లవి: సైన్యముల యెహోవా

2. యెహోవా మందిరము - చూడవలెనని నా ప్రాణమెంతో - ఆశతో సొమ్మసిల్లెను ॥సైన్య॥

3. జీవముగల దేవుని - దర్శించ నా హృదయము నా శరీర మానంద - కేక వేయుచున్నది ॥సైన్య॥

4. సైన్యముల యెహోవా - నా రాజా నీ బలి పీఠము నొద్దనే - పిచ్చుకలకు గూళ్ళు దొరికెను ॥సైన్య॥

5. పిల్లలు పెట్టుటకు - వాన కోవెలకు గూటిస్థలము - దొరికెను - నా దేవా ॥సైన్య॥

6. నీ మందిరములో నుండువారు ధన్యులు వారు నిత్యము నిన్ను సన్నుతించెదరు ॥సైన్య॥

7. నీ వలన బలమునొందువారు ధన్యులు యాత్ర మార్గములతి ప్రియములు వారికి ॥సైన్య॥

8. వారు బాకా లోయలోబడి వెళ్ళుచు దానిని జలమయముగ చేయుదురు ॥సైన్య॥

9. తొలకరివాన దాని దీవెనలతో కప్పును వారు బలాభివృద్ధి నొందుచు వెళ్ళుదురు ॥సైన్య॥

10. వారిలో ప్రతివాడు సీయోనులోని దేవుని సన్నిధిలో కనబడును ॥సైన్య॥

**8.** (39)

దా.కీ 90:1-7

1. ప్రభువా తరతరములనుండి మాకు నివాస స్థలము నీవే యుగ యుగములకును నీవే మా
దేవుడవు, దేవుడవు, దేవుడవు, దేవుడవు

2. పర్వతములు పుట్టక మునుపు భూమిని లోకమును నీవు పుట్టింపక మునుపే,
నీవు ఉన్నావు, ఉన్నావు, ఉన్నావు, ఉన్నావు

3. నరపుత్రుల మంటికి మార్చి తిరిగి రండని సెలవిచ్చెదవు వేయి సంవత్సరములు నీకు
జామువలె, జామువలె, జామువలె, జామువలె

4. నీదు దృష్టికి వేయి ఏండ్లు గతించిన నిన్నటివలె నున్నవి రాత్రియందొక జాముకు సమముగ
నున్నవి, ఉన్నవి, ఉన్నవి, ఉన్నవి

5. నీవు వారిని పారగొట్టగ వరదచేతనైన రీతి గడ్డివలె చిగిరించి వాడి
పోయెదరు, పోయెదరు, పోయెదరు, పోయెదరు

6. ప్రొద్దుట మొలిచి చిగిరించును - సాయంతనమున కోయబడును - వాడబారును నీ కోపముచే
క్షీణించున్, క్షీణించున్, క్షీణించున్, క్షీణించున్

7. నీదు కోపమువలన మేము క్షీణించుచున్నాము దేవా నీ యుగ్రతను బట్టి దిగులు
పొందెదము, పొందెదము, పొందెదము, పొందెదము

**9.** (42) దా.కీ :91

1. సర్వోన్నతుని చాటున నివసించెడి వాడె సర్వశక్తుని నీడను విశ్రమించును పరమ ధన్యత యిదియే

పల్లవి: తన రెక్కల క్రింద ఆశ్రయము తన రెక్కలతో కప్పును

2. ఆయనే నా ఆశ్రయము నా కోటయు దుర్గమును
ఆయన సత్యము నా కేడెమును నేనమ్ముకొను దేవుడు ॥తన॥

3. పగటి బాణముకైన రాత్రి భయమునకైన
చీకటిలో తిరుగు తెగులుకైన నేనేమి భయపడను ॥తన॥

4. వేయి పదివేలు కుడి ప్రక్కను కూలినను
దయచూపు దేవుడు నీకుండ అపాయము రాదు ॥తన॥

5. నీ ప్రభువాశ్రయమే యెహోవా నివాసం
అపాయము తెగులు – నీ గుడారము సమీపించవు ॥తన॥

6. నీదు మార్గంబులలో నిన్ను దూతలు కాయున్
పాదములకు రాయి తగులకుండ నిన్నెత్తుకొందురు ॥తన॥

7. కొదమ సింహముల నాగుపాముల నణచెదవు
అతడు నా నామము నెరిగెను అతని తప్పించెదను ॥తన॥

8. అతడు నను ప్రేమించెన్ నామమున మొరపెట్టెన్
అతని విడిపించి ఘనపరతున్ అతని కుత్తరమిత్తున్ ॥తన॥

**10.** (44) దా.కీ 95: 1-8

పల్లవి: రండి యెహోవాను గూర్చి సంతోష గానము చేయుదము

1. మన రక్షణ దుర్గము బట్టి – ఉత్సాహధ్వని చేయుదము
కృతజ్ఞతా స్తుతులతోడ ॥రండి॥

2. మహాదేవుడు యెహోవా – దేవత లందరిపైన
మహాత్మ్యము గల మహారాజు ॥రండి॥

3. భూమ్యాగాధ స్థలములు – ఆయన చేతిలో నున్నవి
పర్వత శిఖరము లాయనవే ॥రండి॥

4. సముద్రమును భూమిని – తనదు చేతులు చేసెను
తన ప్రజలము గొర్రెలము మనము ॥రండి॥

5. యెహోవా సన్నిధియందు – మనము సాగిలపడుదము
మనల సృజించిన దేవునికి ॥రండి॥

6. నేడు మీరు తనమాట – అంగీకరించిన యెడల
ఎంత మేలు మనోహరము ॥రండి॥

11.(46)                దా.కీ 100: 1-5

పల్లవి: సమస్త దేశములారా అందరు పాడుడి అందరు పాడుడి

అ॥ప॥ అందరు యెహోవాకు ఉత్సాహ - ధ్వని చేయుడి

1. సంతోషముగను యెహోవాను సేవించుడి
ఉత్సాహగానము చేయుచు సన్నిధికి రండి ॥సమస్త॥

2. యెహోవాయె మీ దేవుడని తెలిసికొనుడి
ఆయనే మనలను కలుగ జేసినవాడు ॥సమస్త॥

3. మనమెల్లర మాయనకు ప్రజలమైతిమి
ఆయన మేపు గొర్రెలమై యున్నవారము ॥సమస్త॥

4. కృతజ్ఞతార్పణలతోను గుమ్మములలో
ఆవరణములలో కీర్తనలతో ప్రవేశించుడి ॥సమస్త॥

5. ఆయనను స్తుతించుడి ఆయనను స్తుతించుడి
ఆయన నామమునకు స్తుతులు చెల్లించుడి ॥సమస్త॥

6. దయా మయుండగు యెహోవా కృప నిత్యము
ఆయన సత్యము తరతరములుండును ॥సమస్త॥

**12.**(47)

పల్లవి: సమస్త జనులారా మీరు యెహోవాకు స్తుతిగీతము పాడి
సంతోషముతో సన్నిధిలో ఉత్సాహించుడి జయమనుచు

1. తానె యొనర్చె మహకార్యములన్ పాపిని రక్షింప
బలియాయెన్ - శత్రుని రాజ్యము కూలద్రోసెను
స్మరియించుడి మీరందరును ఆయనను స్తుతియించుడి ॥సమ॥

2. జ్ఞాపకముంచుకో ఇశ్రాయేలు - విడిపించె నైగుప్తునుండి
నలువది వత్సరములు నడిపించె
కానానుకు మిమ్ముచేర్చుటకు ఆయనను స్తుతియించుడి ॥సమ॥

3. మోషేకు తన సేవను నొసగె యెహోషువా జయమును పొందె
శత్రుని గెల్చి రాజ్యము పొందె
ఘనకార్యములను స్మరియించు ఆయనను స్తుతియించుడి ॥సమ॥

4. మీరె ప్రభుని స్వంత ప్రజలుగా - కొనె మిమ్ము తన రక్తముతో
ఆత్మల చేర్చి సంఘము కట్టె
ఆ రీతిని కని స్మరియించు ఆయనను స్తుతియించుడి ॥సమ॥

5. పిలిచెను ప్రభువు సేవకు మిమ్ము నేడే వినుమాయన స్వరము
అర్పించుడి మీ జీవితములను
సాగిలపడి ఆయన యెదుట ఆయనను స్తుతియించుడి ॥సమ॥

**13.**(50) దా.కీ 108: 1-5

పల్లవి: దేవా నా హృదయము – నీ యందు స్థిరమాయెన్
నే పాడుచు స్తుతింతున్ – నా యాత్మ గానము చేయున్

1. స్వరమండలమా సితారా – మేల్కొనుడి మీరు కూడా
వేకువనే నే లేచెదను – స్తుతిగానము చేసెదను ॥దేవా॥

2. దేవా నీ జనముల మధ్య – కృతజ్ఞతా స్తుతులను
చెల్లించి ప్రజలలోన – స్తుతిగానము చేసెదను ॥దేవా॥

3. ఆకాశమున కంటె నీ – కృప మహోన్నతమైనది
నీదు సత్యము మేఘములకంటె – అత్యున్నతమైనది ॥దేవా॥

4. దేవా నీ వాకాశముకంటె – మహోన్నతుడవు కమ్ము
నీదు మహిమ సర్వభూమి – మీద వ్యాపించును గాక ॥దేవా॥

**14.**(54) దా.కీ 121

పల్లవి: కొండల తట్టు కనులెత్తుచున్నాను నాకు సాయమెచ్చట నుండి వచ్చును

1. భూమి యాకాశముల సృజించిన యెహోవా వలన సాయము కల్గున్ ॥కొండల॥

2. నీ పాదము తొట్రిల్ల నీయడు నిన్ను కాపాడు వాడు కునుకడు ॥కొండల॥

3. ఇశ్రాయేలును కాచు దేవుడు కునుకడు నిద్రపోడు ఎన్నడు ॥కొండల॥

4. యెహోవాయే నిన్ను కాపాడును కుడిప్రక్క నీడగా నుండును॥కొండల॥

5. పగటెండ రాత్రి వెన్నెల దెబ్బ నీకు తగులకుండ కాపాడును ॥కొండల॥

6. ఎట్టి అపాయమైన రాకుండ ఆయన నీ ప్రాణము కాపాడున్॥కొండల॥

7. ఇది మొదలుకొని నిత్యము నీ రాకపోకలందు నిను కాపాడున్ ॥కొండల॥

**15.**(60) దా.కీ 136: 1-9

1. యెహోవాను స్తుతించుడి ఆయన దయాళుడు ॥యెహో॥

పల్లవి: ఆయన కృప నిరంతరముండును ఆయన కృప నిరంతరముండును
ఆయన కృప నిరంతరముండును

2. దేవ దేవునికి స్తుతులు చెల్లించుడి – ఆయన ॥దేవ॥

3. ప్రభువుల ప్రభునకు స్తుతులు చెల్లించుడి – ఆయన ॥ప్రభు॥

4. ఆశ్చర్యకార్యముల చేయువాని స్తుతించుడి – ఆయన ॥ఆశ్చ॥

5. ఆకాశము జ్ఞానముచే జేసినవాని స్తుతించుడి – ఆయన ॥ఆకా॥

6. నీళ్ళమీద భూమిని పరచినవాని స్తుతించుడి – ఆయన ॥నీళ్ళ॥

7. గొప్ప జ్యోతులు నిర్మించినవాని స్తుతించుడి – ఆయన ॥గొప్ప॥

8. పగటినేలు సూర్యుని చేసినవాని స్తుతించుడి – ఆయన ॥పగ॥

9. రాత్రినేలు చంద్రుని చేసినవాని స్తుతించుడి – ఆయన ॥రాత్రి॥

**16.**(63) దా.కీ 145

పల్లవి: ఓ నాదు యేసురాజా - నిన్ను నే నుతించెదను

అ॥ప॥ నీ నామమును సదా - నే సన్నుతించుచుందును

1. అను దినము నిను స్తుతియించెదను - ఘనంబు చేయుచుందును నేను ॥ఓనాదు॥

2. వర్ణించెద నే నీ క్రియలను -స్మరియించెద నీ మంచి తనంబున్ ॥ఓనాదు॥

3. రక్షణ గీతము నే పాడెదను నిశ్చయ జయధ్వని నే చేసెదను ॥ఓనాదు॥

4. విజయ గీతము - వినిపించెదను భజియించెద జీవితమంతయును ॥ఓనాదు॥

5. నిరీక్షణ పూర్ణత గలిగి పరికించెద నా ప్రభురాకడను ॥ఓనాదు॥

**17.**(64) దా.కీ 146

పల్లవి: హల్లెలూయా నా ప్రాణమా - యెహోవాను స్తుతించు

1. నా జీవితకాలమంతయు నే నెహోవాను స్తుతించెదను
నా బ్రతుకు కాలమంతయు - నా దేవుని కీర్తింతును ॥హల్లె

2. రాజుల చేతనైనను - మరి నరుల చేతనైనను
రక్షణ్య భాగ్యము కల్గదు వారిని - నమ్ముకొనకండి ॥హల్లె

3. వారి ప్రాణము నశియించును - వారు మంటిలో గలసెదరు
వారి సంకల్పములన్నియు నీ దినమే - నాశనమునొందున్ ॥హల్లె

4. యాకోబు దేవుండు - ఎవ్వనికి సాయంబగునో
యెవడెహోవమీద ఆశపెట్టునో -వాడె ధన్యుడు ॥హల్లె

5. ఆకాశ భూమి సముద్రం - దానిలోని దంత సృజించెన్
ఆ తండ్రి యెన్నండైన తన మా-టలు తప్పని వాడు ॥హల్లె

6. బాధనొందిన వారికి-అతడే న్యాయము తీర్చున్
ఆకలిగొనినట్టి వారికి ఆహారము దయచేయున్॥హల్లె

7. బంధింపబడిన వారికి బంధము లాయన ద్రుంచున్
పుట్టంధుల కన్నులను యెహోవా - తెరువజేసెడివాడు ॥హల్లె

8. కృంగినట్టి జనుల - నింగికెత్తెడు వాడాయనే
నీతిమంతుల నెల్లరిని - యెహోవా ప్రేమించున్ ॥హల్లె

9. పరదేశ వాసులను - కాపాడు వాడాయనే
వేరు దిక్కులేని విధవల నాదరించును ॥హల్లె

10. భక్తిహీనుల దారిని - వంకరగా జేయును
యెహోవాయే తరతరములు పరిపాలించుచుందును ॥హల్లె

11. సీయోను నీ దేవుడు - తరతరములు రాజ్యమేలును
యెహోవాను స్తుతించుడి - హల్లెలూయా ఆమెన్ ॥హల్లె

**18.**(65) దా.కీ 147: 1-20

పల్లవి: దేవునికి స్తోత్రము గానము చేయుటయే మంచిది

1. యెరూషలేము నెహోవాయే - కట్టుచున్న వాడని
ఇశ్రయేలీయులను - పోగుచేయువాడని ॥దేవునికి

2. గుండెచెదరిన వారిని - బాగుచేయు వాడని
వారి గాయములన్నియు - కట్టుచున్నవాడని ॥దేవునికి

3. నక్షత్రముల సంఖ్యను - ఆయన నియమించెను
వాటి కన్నియు పేరులు - పెట్టుచున్న వాడని ॥దేవునికి

4. ప్రభువు గొప్పవాడును - అధికశక్తి సంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే - మితియు లేనివాడని ॥దేవునికి

5. దీనులకు అండాయనే - భక్తిహీనుల గూల్చును
సితారాతో దేవుని - స్తుతులతో కీర్తించుడి ॥దేవునికి

6. ఆయన ఆకాశము - మేఘములతో కప్పును
భూమి కొరకు వర్షము సిద్ధపరచువాడని ॥దేవునికి

7. పర్వతములలో గడ్డిని - పశువులకు మొలిపించును
అరచుపిల్ల కాకులకును - ఆహారము తానీయును ॥దేవునికి॥

8. గుఱ్రముల నరులందలి - బలము నానందించడు
కృపకు వేడువారిలో - సంతసించువాడని ॥దేవునికి॥

9. యెరూషలేమా యెహోవాను - సీయోను నీ దేవుని
కీర్తించుము కొనియాడుము - ఆనందించువాడని ॥దేవునికి॥

10. పిల్లల నాశీర్వదించియు - బలపరచె నీ గుమ్మముల్
మంచి గోధుమపంటతో - నిన్ను తృప్తిగనుంచును ॥దేవునికి॥

11. భూమికి తనయాజ్ఞను - ఇచ్చువాడు ఆయనే
వేగముగను దేవుని - వాక్యము పరుగెత్తును ॥దేవునికి॥

12. వాక్యమును యాకోబుకు - తెలియజేసినవాడని
ఏ జనముకీలాగున - చేసియుండలేదని ॥దేవునికి॥

**19.**(66) దా.కీ 148

1. స్తుతియించుడాయన నాకాశ వాసులారా స్తుతియించుడి ఉన్నత స్థలములలో

పల్లవి: స్తుతియించుడి శుద్ధుడెహోవాను స్తుతియించుడి

2. స్తుతియించుడి దూతలారా మీరందరు స్తుతియించుడాయనన్ సైన్యములారా ॥స్తు

3. స్తుతియించుడి సూర్యచంద్రులారా మీరు కాంతిగల నక్షత్రములారా ॥స్తు

4. స్తుతియించుడి పరమాకాశములారా స్తుతియించుడి ఆకాశ జలములారా ॥స్తు

5. స్తుతియించుడి సమస్త మకరములారా స్తుతియించుడి అగాధ జలములారా ॥స్తు

6. స్తుతియించు దగ్నియు వడగండ్లార స్తుతియించుడాయన నావిరి హిమమా ॥స్తు

7. స్తుతియించు డాజ్ఞకు లోబడు తుఫాను స్తుతియించుడి పర్వతములు గుట్టలారా॥స్తు

8. స్తుతియించుడి సమస్త ఫలవృక్షములారాస్తుతియించుడి దేవదారు వృక్షములారా॥స్తు

9. స్తుతియించుడి మీరు క్రూరమృగములారా స్తుతియించుడి మీరు సాధు జంతువులారా ॥స్తు

10. స్తుతియించుడి నేలప్రాకు జీవులారాస్తుతియించుడి మీరాకాశ పక్షులారా ॥స్తు

11. స్తుతియించుడాయనన్ భూరాజులారా స్తుతియించుడి సమస్త జనంబులారా ॥స్తు

## **20.**(67) దా.కీ 148

పల్లవి: స్తుతించుడి యెహోవా దేవుని సూర్యచంద్రులారా పవిత్ర దూతగణ సేనాధిపతికి
ఉన్నత స్థలములలో యెహోవాను స్తుతించుడి

1. కాంతిగల నక్షత్రములారా పరమాకాశమా
ఆకాశజలమా ఆవిరి హిమమా అగ్ని తుఫానూ
మహాసముద్ర పర్వత వృక్ష మృగములు పశువులారా
ప్రశంసించుడి ఫలవృక్షములు పరమతండ్రిని
యెహోవాను స్తుతించుడి ॥స్తుతి

2. రాజులు ప్రజలు న్యాయాధిపతులు అధిపతులారా
బాలురు యౌవన కన్యక వృద్ధులు ప్రభునుతించుడి
ప్రాకు జీవులు పలువిధ పక్షులు పాడి స్తుతించుడి
ప్రశంసించుడి ప్రభావ మహిమలు పరమ తండ్రిని
యెహోవాను స్తుతించుడి ॥స్తుతి

## **21.**(70) దా.కీ 150

పల్లవి: దేవుని స్తుతియించుడి! ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి! ఆ ఆ

1. ఆయన పరిశుద్ధ ఆలయమందు ఆయన సన్నిధిలో – ఆ ఆ ॥దేవుని॥

2. ఆయన బలమును ప్రసిద్ధిచేయు ఆకాశ విశాలమందు – ఆ ఆ ॥దేవుని॥

3. ఆయన పరాక్రమ కార్యముల బట్టి ఆయన ప్రభావమును – ఆ ఆ ॥దేవుని॥

4. బూరధ్వనితో ఆయనను స్తుతించుడి స్వరమండలముతో – ఆ ఆ ॥దేవుని॥

5. సన్న తంతుల సితారతోను చక్కని స్వరములతో – ఆ ఆ ॥దేవుని॥

6. తంబురతోను నాట్యముతోను తంతి వాద్యములతోను – ఆ ఆ ॥దేవుని॥

7. పిల్లన గ్రోవుల చల్లగ నూదిఎల్లప్రజలు జేరి – ఆ ఆ ॥దేవుని॥

8. మ్రోగుతాళములతో ఆయనన్ స్తుతించుడి గంభీర తాళములతో – ఆ ఆ ॥దేవుని॥

9. సకల ప్రాణులెహోవాను స్తుతించుడి హల్లెలూయ ఆమెన్ – ఆ ఆ హల్లెలూయా ఆమేన్ ఎల్లప్పుడు ॥దేవుని

**22.**(71) దా.కీ 148,150

1. హల్లెలూయ యేసుప్రభున్ – యెల్లరు స్తుతియించుడి
వల్లభుని చర్యలను – తిలకించి స్తుతియించుడి
బలమైన పనిచేయు – బలవంతున్ స్తుతియించుడి
ఎల్లరిని స్వీకరించు – యేసుని స్తుతియించుడి

పల్లవి: రాజుల రాజైన యేసురాజు – భూజనుల నేలున్
హల్లెలూయా హల్లెలూయా – దేవుని స్తుతియించుడి

2. తంబురతోను వీణతోను – ప్రభువును స్తుతియించుడి
పాపమును రక్తముతో – తుడిచెను స్తుతియించుడి
బూరతోను తాళములన్ – మ్రోగించి స్తుతియించుడి
నిరంతరము మారని – యేసుని స్తుతియించుడి ॥రాజుల॥

3. సూర్యచంద్రులారా ఇల – దేవుని స్తుతియించుడి
హృదయమును వెలిగించిన – యేసుని స్తుతియించుడి
అగ్ని వడగండ్లార మీరు – కర్తను స్తుతియించుడి
హృదయమును ఒప్పించిన – నాధుని స్తుతియించుడి ॥రాజుల॥

4. యువకులారా పిల్లలారా – దేవుని స్తుతియించుడి
జీవితమున్ ప్రభు పనికై – సమర్పించి స్తుతియించుడి
పెద్దలారా ప్రభువులారా – యెహోవాను స్తుతియించుడి
ఆస్తులను యేసునకై – అర్పించి స్తుతియించుడి ॥రాజుల॥

5. అగాధమైన జలములారా – దేవుని స్తుతియించుడి
అలలవలె సేవకులు – లేచిరి స్తుతియించుడి
దూతలారా పూర్వభక్తులారా – దేవుని స్తుతియించుడి
పరమందు పరిశుద్ధులు – ఎల్లరు స్తుతియించుడి ॥రాజుల॥

**23.**(72) దా.కీ 148

పల్లవి: స్తుతించుడి మీరు స్తుతించుడి యెహోవా దేవుని స్తుతించుడి – స్తుతించుడి

1. ఓ దూతలారా పరమ సైన్యమా సూర్యచంద్రులారా తారాగణమా ప్రభువునే స్తుతించుడి
2. పరమాకాశమా పైనున్న జలమా సృష్టికర్తను స్తుతించుడి నాధుని స్తుతించుడి
3. మకరములారా అగాధ జలమా అగ్ని వడగండ్లు ఆవిరి హిమమా కర్తను స్తుతించుడి
4. పర్వత శిఖర వృక్షములారా మృగ పక్షి ప్రాకు పురుగులారా కాపరిని స్తుతించుడి
5. భూరాజులారా సర్వప్రజలారా అధిపతులు యౌవ్వనులు కన్యకలు రారాజుని స్తుతించుడి
6. మహోన్నతుండు ఇహపరములలో ఐశ్వర్యవంతుని స్తుతించుడి దేవుని స్తుతించుడి
7. ప్రజలెల్లరికి రక్షణ శృంగము ఇశ్రాయేలీయులకు భక్తులకును తండ్రిని స్తుతించుడి

**24.** (586)

"ఆయన కృప నిరంతరముండును" కీర్తనలు 136: 1

పల్లవి: దేవునికృప నిత్యముండును – ఆయన కృప నిత్యముండును
స్తోత్రముచేసి స్తుతించిపాడి – హల్లెలూయా ఆర్భాటింతుము

1. ఇరుకునందు నశింపకుండ – ఇంతవరకు కాచె మమ్ము
ఎంతో ఉత్తముడాయన ఉన్నతుడు ఆయన కృప నిత్యముండును

2. శత్రుసేనలు చుట్టుముట్టిన – దావీదు భక్తునిగాచిన దేవుడు
ముందు నడుచును ఆయన బలవంతుడు ఆయన కృప నిత్యముండును

3. అగ్ని శోధన మనకు కలిగిన – ఆదరించి విజయమిచ్చి
ఆర్భాటముతో మమ్ము నడిపించును ఆయన కృప నిత్యముండును

4. గాఢాంధకార లోయలో నడిచిన – నా పాదములకు దీపమై యుండి
నన్ను నడుపును ఆయనే ఎల్లప్పుడు ఆయన కృప నిత్యముండును

5. నీచులెందరో అపహసించిన – నెహెమ్యాకు తన ఆత్మ నొసగె
నిరతము మనకు ధైర్యము నిచ్చు ఆయన కృప నిత్యముండును

6. నిత్య దేవుడు సత్యవంతుడు – నిత్యము మనకు జయమునిచ్చి
ఉత్సాహముగా మము నడిపించును ఆయన కృప నిత్యముండును

**25.** (587)

"యెహోవా నా ఉన్నత దుర్గము" కీర్తనలు 18:2

పల్లవి: ఉన్నత దుర్గము – నా దేవుడే నా రక్షకుడే – నాకాశ్రయుడు

1. యెహోవా మహాత్యము – ఎంతో గొప్పది అధిక స్తోత్రములకు – పాత్రుండాయనే
ఆ ప్రభు ఐశ్వర్యము – గ్రహింపశక్యము కానిది ॥ఉన్నత॥

2. నా కోటయు నా శైలము ఆయనే నా కేడెము రక్షణ శృంగమును
ఉన్నతమగు దేవుడే – నాకాశ్రయ దుర్గము ॥ఉన్నత॥

3. నా ప్రియ ప్రభువు ధవళవర్ణుడు రత్నవర్ణుడు – నాకతి ప్రియుడు
పదివేలమందిలో – అతని గుర్తించెదను ॥ఉన్నత॥

4. నిత్యజీవము –మెండుగ నొసగి పరమాహారము – తృప్తిగ నిచ్చె
నిరతము తన కృపతో – నిలుపుకొనెను స్తోత్రము ॥ఉన్నత॥

5. విజయ గీతము – పాడెద ప్రభుకే విజయము నిచ్చెను – శత్రువుపైన
ఉన్నత దుర్గముపై – నెక్కించెను స్తోత్రము ॥ఉన్నత॥

6. మహిమ పూర్ణుడు – నా ప్రభుయేసు ఇహకేతెంచును – నాకై త్వరలో
హల్లెలూయ స్తోత్రముల్ – పాడి ప్రహర్షింతును ॥ఉన్నత॥

**26.** (74)

"నిత్యుడగు తండ్రి" యెషయా 9:6

1. ఆద్యంత రహితుడవగు మా జ్యోతి మేదిని ప్రభూ నిన్ స్తుతింతుము – మేదిని
నా దీన కాపరీ నీతి కృపానిధి – శుద్ధ దివ్యగాత్రుడా

2. మనోహరమగు నీ కృప పొందను మానవులెల్లరము చేరితిమి – మానవు
ఆత్మరూపా కృపామయా నీ కరుణా – వరముల మాకీయుమా

3. పాలచే కడుగబడిన – దవళాక్షుడా వల్లి పూలయందు తిరుగువాడా – వల్లి
షాలేమురాజా షారోను రోజా – శాంత భూపతివి నీవే

4. లక్షల దూతల స్తుతులనందువాడా అక్షయ హేమమకుట ధారుడా – అక్షయ
హేమకిరీటధారులమై స్వర్గంబుచేర కడవరి వర్షమీ

5. క్రొత్త యెరూషలేం నగరరాజా రత్నాల పునాది వేసితివి – రత్నాల
ధీరతతో నీ సాక్ష్యము చాటను – స్థిరమగునాత్మ నిమ్ము

6. శ్రేష్ఠురాలా పావురమా – నిరుపమాన ఇష్టంపురూప లావణ్యవతీ – ఇష్ట
అట్లంచుపిల్చు దివ్యధ్వనికి మమ్ము – పాత్రులుగా చేయుమా

**27.** (78)

"దేవునియందు భయభక్తులుగలవారలారా, మీరందరు వచ్చి ఆలకించుడి,
ఆయన నా కొరకు చేసిన కార్యములను వినిపించెదను" కీర్తనలు 66:16

1. నా ప్రియయేసు నీవే నా శ్రేయంపు రాజవు
దయచే ప్రాయశ్చిత్తమైతివి నాదు రోజవు

2. సాతానుకు నే దాసుడనై నాశ మొందగా
నాతాను ద్వార తెలిపితివి నాదు ప్రియుడా

3. వ్యాధిగ్రస్తుండనై హృదయక్షీణ మొందితిన్
బాధలనొంది తప్పియుంటి నాదు ప్రియుడా

4. తప్పిన రూక, పిల్లవాడు, గొఱ్ఱెవలెనే
తప్పిన నన్ను వెదికి రక్షించితివి ప్రియుడా

5. తల్లిదండ్రులు విడిచినను నీవు విడువవు
చల్లగ ప్రక్క జేర్చి బ్రోతువీవు ప్రియుడా

6. నా వాడవైతివి నేను నీదు వాడను
నా యాపదయందున్న ప్రభువు నాదు ప్రియుడా

7. ప్రభావముతో సాక్ష్యమీయ రాజ్యమేలుచు
ఆ భాగ్యమును చూడనిమ్ము నాదు ప్రియుడా

8. రక్షించితివి హల్లెలూయ పాడునట్లుగ
ఈ క్షితిలో నెల్లరకు చాట నాదు ప్రియుడా

**28.** (79)

"సైన్యముల కధిపతియగు యెహోవా పరిశుద్ధుడు" యెషయా 6:3

1. పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా
వరదూతలైన నిన్ వర్ణింపగలరా

2. పరిశుద్ధ జనకుడా పరమాత్మ రూపుడా
నిరుపమ బలబుద్ధి నీతి ప్రభావా

3. పరిశుద్ధ తనయుడా నరరూప ధారుడా
నరులను రక్షించు కరుణా సముద్రా

4. పరిశుద్ధమగు నాత్మ వరములిడు నాత్మ
పరమానంద ప్రేమ భక్తులకిడుమా

5. జనక కుమారాత్మలను నేక దేవా
ఘన మహిమచెల్లును దనర నిత్యముగ

**29.** (81)

"నా ప్రభువా నా దేవా" యోహాను 20:28

పల్లవి: సుందర రక్షకుడా మాదు స్వతంత్ర్యమైన దేవా

అ॥ప॥ ఎల్లప్పుడు మేము నిన్నే స్తోత్రించు
చుందు స్తుతి యిదియే సుందర రక్షకుడా

1. రాజాధిరాజ నీవే మా – షారోను రోజ నీవే
త్వరగా వత్తుననిన గొప్ప దేవా – నరుల మము జూడుమా ॥సుం

2. వ్యాధిగ్రస్తుల వైద్యుడా – యూదా – గోత్రమున బుట్టితి
నార్తురాలైన నాయీను విధవ – కుమారుని లేపితివి ॥సుం

3. రత్నవర్ణ వదనుడా – యూద – కన్య మరియ కాత్మజా
మన్నించి పరమున జేర్చువాడా – మమ్ముప్రేమజూడుమా ॥సుం

4. నాకము పట్టలేని – వాడా – లోకమునకు వచ్చితీ – జీవ
పానమిచ్చి దాహము తీర్చితివి – హీనునిలో నుండుమా॥సుం

5. మార్గం, సత్యం జీవమై మమ్ము కున్కక కాపాడుచు – అర
చేతిలోమమ్ము చెక్కి యున్నవాడా మంచిగొల్ల బోయుడా॥సుం

6. ఆశ్చర్యకరుడ నీవే – మంచి ఆలోచన కర్తయు
బలుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధాన కర్తయు ॥సుం

7. హల్లెలూయా పాడను – మహా – సత్యాత్మ వరమీయను
న్యాయముతీర్చుట కేతెంచువాడా – నిల్వక రారమ్మయా॥సుం

**30.** (82)

"దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను" యోహాను 4:24.

పల్లవి: స్తోత్రింతుము నిను మాదు తండ్రి సత్యముతో, ఆత్మతో నెపుడు

అ॥ప॥ పరిశుద్ధాలంకారములతో దర్శించెదము శరణం శరణం ॥స్తో

1. శ్రేష్ఠయీవులయూటనీవే – శ్రేష్ఠకుమారుని యిచ్చినందున
త్రిత్వమై యేకత్వమైన త్రి – లోకనాధా శరణం శరణం ॥స్తో

2. పాపిమిత్రుడ పాపనాశక–పరమవాసా ప్రేమపూర్ణా
వ్యోమపీఠుడా స్వర్ణమయుడా పరిశుద్ధాంగుడ శరణం శరణం ॥స్తో

3. ధవళవర్ణుడ రత్నవర్ణుడ – సత్యరూపి యనబడువాడా
నను రక్షించిన రక్షకుండవు – నాధ నీవే శరణం శరణం ॥స్తో

4. బంగారు వెంట్రుకలు తలపై – ఉంగరములుగ కనబడినవి
వేలలో నతి కాంక్షణీయుడా – వేలకొలది శరణం శరణం ॥స్తో

5. గువ్వలవంటి కన్నులు – పువ్వులవంటి చెక్కిళ్ళు
మంచి రూపము కలిగినందున – మాకు నీవే శరణం శరణం ॥స్తో

6. చేతులు బంగారు మయము – చెక్కిన రత్నముల వంటివి
కాళ్ళు రాతి స్థంభములవలె – కన్పడుచున్నందున శరణం ॥స్తో

7. సంఘమునకు శిరస్సు నీవే – రాజా నీకే – నమస్కారములు
ముఖ్యమైన మూలరాయి – కోట్లకొలది శరణం శరణం ॥స్తో

8. నీదు సేవకుల పునాది – జ్ఞానమునకు మించిన తెలివి
అందముగను కూడుకొనుచు – వేడుకొందము శరణం శరణం ॥స్తో

9. రాజ నీకే స్తుతి స్తోత్రములు – గీతములు మంగళ ధ్వనులు
శుభము శుభము శుభము నిత్యము హల్లెలూయ ఆమేన్ ఆమేన్ ॥స్తో

**31.** (83)

"ఆయన ధనవంతుడై యుండినను, మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు
కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను" 2కొరింథీ 8:9

పల్లవి: క్రీస్తు యేసు దయాళు ప్రభు – నీవే సృష్టికర్తవు నీవే మా రక్షకుడవని హల్లెలూయ పాడెదం

1. పాపజగాన – జన్మించితివి – పేదగృహాన – పెరిగితివి సంకట కష్టములనుభవించి మమ్ము రక్షించితివి
ప్రియ యేసు మమ్ము రక్షించితివి – మమ్ము ॥క్రీస్తు॥

2. జీవితనావ – తుఫాను చేత – తల్లడిల్లగ – ఒక్కమాటతో ఆజ్ఞాపించి తుఫానునాపి – దరికి జేర్చితివి
ప్రియ యేసు దరికి జేర్చితివి – దరికి ॥క్రీస్తు॥

3. ఎన్నో విధాల పోనట్టి నాదు – పాపరోగము – నీ వస్త్రమును ముట్టినంతనే – అద్భుతముగ – నివారణాయెను
ప్రియ యేసు నివారణాయెను – నివార ॥క్రీస్తు॥

**32.** (84)          "సకలాశీర్వచన స్తోత్రములకు మించిన నీ ఘనమైన నామము స్తుతింపబడును గాక" నెహె 9:5

పల్లవి: యేసు పరిశుద్ధ నామమునకు యెప్పుడు అధిక స్తోత్రమే

1. ఇహపరమున – మేలైన నామము – శక్తిగల్గినట్టి – నామమిది
పరిశుద్ధులు స్తుతించు నామమిది – పరి ॥యేసు॥

2. సైతానున్ పాతాళ – మును జయించిన
వీరత్వముగల నామమిది – జయ
మొందెదము యీ నామమున – జయ ॥యేసు॥

3. నశించు పాపుల రక్షించలోక–మున కేతెంచిన –నామమిది
పరలోకమున జేర్చు నామమిది – పరి ॥యేసు॥

4. ఉత్తమ భక్తులు – పొగడి స్తుతించు
ఉన్నత దేవుని – నామమిది – లోక
మంత ప్రకాశించె – నామమిది – లోక ॥యేసు॥

5. శోధన గాధల – కష్టసమయాన
ఓదార్చి నడుపు – నామమిది – ఆటం
కము తీసివేయు నామమిది – ఆటం॥యేసు॥

**33.** (87)

"యెహోవాను గానము చేయుడి" నిర్గమ 15:21

పల్లవి: యెహోవాను గానము చేసెదము యేకముగా
మనకు రక్షకుడాయెనే – ఆయన మహిమ పాడెదము
ఆయనను వర్ణించెదము – ఆయనే దేవుడు మనకు

1. యుద్ధశూరుడెహోవా – నా బలము నా గానము
నా పితరుల దేవుడు – ఆయన పేరు యెహోవా ॥యెహో॥

2. ఫరో రథముల సేనలను – తన శ్రేష్ఠాధిపతులను
ఎర్రసముద్రములోన – ముంచివేసె నెహోవా ॥యెహో॥

3. నీ మహిమాతిశయమున – కోపాగ్ని రగులజేసి
చెత్తవలె దహించెదవు – నీపై లేచువారిని ॥యెహో॥

4. దోపుడు సొమ్ము పంచుకొని – ఆశ తీర్చుకొందును
నా కత్తి దూసెదను – అని శత్రువనుకొనెను ॥యెహో॥

5. వేల్పులలో నీ సముడెవడు – పరిశుద్ధ మహనీయుడా
అద్భుతమైన పూజ్యుడా – నీ వంటి వాడెవడు ॥యెహో॥

6. ఇశ్రాయేలీయులంతా – ఎంతో సురక్షితముగా
సముద్రము మధ్యను – ఆరిన నేలను నడిచిరి॥యెహో॥

**34**. (89)

"ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునై యుండి" హెబ్రీ 1:4

పల్లవి: సాగిలపడి మ్రొక్కెదము – సత్యముతో
ఆత్మలో మన ప్రభు యేసుని – ఆ ఆ ఆ

1. మోషేకంటే శ్రేష్టుడు – అన్ని మోసములనుండి విడిపించున్
వేషధారులను– ద్వేషించున్ – ఆశతో మ్రొక్కెదము ॥సాగిల॥

2. అహరోనుకంటే శ్రేష్టుడు – మన ఆరాధనకు పాత్రుండు
ఆయనే ప్రధాన యాజకుడు – అందరము మ్రొక్కెదము॥సాగిల॥

3. ఆలయముకన్న శ్రేష్టుడు – నిజ – ఆలయముగ తానే యుండెన్
ఆలయము మీరేయనెను–ఎల్లకాలము మ్రొక్కెదము ॥సాగిల॥

4. యోనాకంటే శ్రేష్టుడు – ప్రాణ దానముగా తన్ను అర్పించెన్
మానవులను విమోచించెన్ – ఘనపరచి మ్రొక్కెదము ॥సాగిల॥

5. సొలొమోనుకన్న శ్రేష్టుడు – సర్వ జ్ఞానమునకు ఆధారుండు
పదివేలలో అతిప్రియుండు – పదిలముగా మ్రొక్కెదము ॥సాగిల॥

6. రాజులకంటె శ్రేష్టుడు – యాజకులనుగా మనలను జేసెన్
రారాజుగ త్వరలో వచ్చున్ – రయముగను మ్రొక్కెదము ॥సాగిల॥

7. అందరిలో అతి శ్రేష్టుడు – మనకందరికి తానే ప్రభువు
హల్లెలూయకు పాత్రుండు – అనుదినము మ్రొక్కెదము ॥సాగిల॥

**35**. (92)

"నా ప్రియుడు ధవళవర్ణుడు రత్నవర్ణుడు" పరమగీతము 5:10

పల్లవి: ప్రియ యేసు ప్రియ యేసు అతి ప్రియుడేసు పదివేలలో
ఆయనే నా దిక్కుగా కెవ్వరు?

1. ఇహమందు వేరేది – పేరే లేదు ఆయనే నా కొసగె – ఆత్మానందం
నన్ను విమోచించి – నా కొసగె విడుదల ఆహా నాకందించె – నిత్యముక్తి ॥ప్రియ॥

2. దైవపుత్రుండె – నా ప్రియుడు యేసు ప్రాయశ్చిత్తుడైన – గొర్రెపిల్ల
యిహమున కరిగెను – తన రక్తమిచ్చెను కల్వరిపై – ప్రాణమర్పించెను ॥ప్రియ॥

3. సిలువలో వ్రేలాడి బలిగా నాయెన్ విలువైన ప్రాణము – అప్పగించెన్
నలుగగొట్టబడి – గాయములు నొంది తిరిగి లేచెను – నా ప్రియుడు యేసు ॥ప్రియ॥

**36.** (93) "నీ రాజు…. నీ యొద్దకు వచ్చుచున్నాడు" జెకర్యా 9:9

పల్లవి: ఇదిగో నీ రాజు వచ్చుచుండె సీయోను కుమారి సంతోషించు యెరూషలేం కుమారి ఉల్లసించు

1. నీదు రాజు నీతితో – దోషమేమియు లేకయె పాప రహితుడు ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥
2. రక్షణ గలవాడుగ – అక్షయుండగు యేసుడు దీక్షతోడ యెరూషలేం – వచ్చుచుండె ॥ఇదిగో॥
3. సాత్వికుండు యీ భువిన్ – అత్యంతమగు ప్రేమతో నిత్యరాజు నరులకై – వచ్చుచుండె॥ఇదిగో॥
4. దీనపరుడు నీ ప్రభు – ఘనత కలిగిన దేవుడు ప్రాణమీయ పాపులకై – వచ్చుచుండె ॥ఇదిగో॥
5. ఇలను గాడిద నెక్కియే – బాలుర స్తోత్రములతో బలుడగు నీ ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥
6. దావీదు కుమారుడు – దేవుడు పాపులకు జయ గీతములతో – వచ్చుచుండె ॥ఇదిగో॥
7. యేసుని ప్రేమించుచు – హోసన్నా పాడెదము యేసుడిల వచ్చుచుండె – హల్లెలూయ ॥ఇదిగో॥

**37.** **(100)** ".. దేవుడు కరుణా సంపన్నుడై యుండి .. మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడ బ్రతికించెను…" ఎఫెసీ 2:4-7

పల్లవి: ప్రభుని స్మరించు, ప్రభుని స్మరించు ఓ మనసా నా మనసా

1. నీ ప్రేమ ధాటికి – సాటియె లేదు నీ మహిమే – మేటి ॥ప్రభు॥
2. ప్రభూ నీ శరణాగతులగువారు విడుదల నొం-దెదరు ॥ప్రభు॥
3. పాపుల కొరకై – సిలువను మోసి ప్రాణంబిడె – నిలలో ॥ప్రభు॥
4. మా ప్రభువా మా – మొరనాలించి నీ జ్ఞానం – బిమ్ము ॥ప్రభు॥

**38.** **(102)** " ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త….నిత్యుడగు తండ్రి….అని అతనికి పేరు పెట్టబడును" యెషయా 9:6

పల్లవి: నా ప్రాణ ప్రియుడా యేసురాజా అర్పింతును నా హృదయార్పణ విరిగి నలిగిన ఆత్మతోను
హృదయపూర్వక ఆరాధనతో – సత్యముగా

1. అద్భుతకరుడా ఆలోచన – ఆశ్చర్య సమాధాన ప్రభువా బలవంతుడా బహు ప్రియుడా
మనోహరుడా మహిమరాజా – స్తుతించెదన్ ॥నా ప్రాణ॥

2. విమోచన గానములతో – సౌందర్య ప్రేమ స్తుతులతో నమస్కరించి ఆరాధింతున్
హర్షింతును నే పాడెదను నా ప్రభువా ॥నా ప్రాణ॥

3. గర్భమున పుట్టిన బిడ్డను – కరుణింపక తల్లి మరచునా మరచినగాని నీ వెన్నడు
మరువవు విడువవు ఎడబాయవు – కరుణరాజా ॥నా ప్రాణ॥

4. రక్షణాలంకారములను – అక్షయమగు నీ యాహారమున్ రక్షకుడా నా కొసగితివి
దీక్షతో నిన్ను వీక్షించుచు – స్తుతింతును ॥నా ప్రాణ॥

5. నీ నీతిని నీ రక్షణను – నా పెదవులు ప్రకటించును కృతజ్ఞతా స్తుతుల తోడ
నీ ప్రేమను నే వివరింతును – విమోచకా ॥నా ప్రాణ॥

6. వాగ్ధానముల్ నాలో నెరవేరెన్ – విమోచించి నా కిచ్చితివే పాడెదను ప్రహర్షింతును
హల్లెలూయ హల్లెలూయ – హల్లెలూయా ॥నా ప్రాణ॥

**39. (103)** ‘.....దేవ దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి” కీర్తనలు 136:2

పల్లవి: దేవ దేవుని కొనియాడెదము  అవిరత త్రియేకుని స్తోత్రింతుము

అ॥ప॥ ఏపుగా దయాళుని పొగడెదము  పాప పరిహారుని పాడెదము  ॥దేవ॥

1. దూతలు స్తుతించు మహోన్నతుడు కన్య మరియయందు జన్మించెను
మహియందు చీకటి పోగొట్టి ఇహపర సుఖముల దయచేసెను ॥దేవ॥

2. పాప శాపమును తీర్చను పాట్లు పడెను దేవ గొఱ్ఱెపిల్ల
హా మంచి గొఱ్ఱెల బోయడే ప్రాణము నిచ్చెను మనకై ॥దేవ॥

3. పాపముల కడిగి రక్షించెను కృపనిచ్చె వేచి యుండుటకై
వైరిని జయింపను శక్తి నిచ్చెను రులకు భాగ్యము నందించెను ॥దేవ॥

4. ఆకాశము నుండి దిగివచ్చును లోకమున్ న్యాయము తీర్చుటకై
ఆయత్తముగ కాచి యుండెదము పాయక వివేక కన్యలవలె ॥దేవ॥

5. తన స్వరూపము నే దాల్చను ఆయనే నా రూపము దాల్చెన్
దాసుడనగు నన్ను రక్షింపన్ యేసు నరరూపము దాల్చెన్ ॥దేవ॥

6. పాతాళలోకము కూల్చవచ్చెన్ జాతి యడ్డుగోడ పడగొట్టెను
నిత్యజీవంబు నియ్యను వచ్చెను నీతి సూర్యుడు ప్రభు యేసువే ॥దేవ॥

7. హల్లెలూయ పాడి ఆర్భటింతుము హర్షముతో యేసున్ చాటెదము
బలుడైన తండ్రిని కీర్తింతుము విలువ శుద్ధాత్మను శ్లాఘింతుము ॥దేవ॥

**40. (106)**“ఆయన ధనవంతుడై యుండియు, మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను” 2 కొరింథీ 8:9.

పల్లవి: జై జై జై జై రాజుల రాజా పాత్రుడ వీవే మా ప్రభు వీవే

1. అన్ని కాలములలో నీ నామము మహోన్నతము మహోన్నతుడా
వాగ్దానము నెరవేర్చిన దేవా  మాట తప్పని మహోపకారి ॥జై జై॥

2. దూతల మాదిరి గీతముల్ పాడుచు సతతము నిన్నే స్తోత్రించెదము
గొల్లలు గాంచిన ఘన కాపరి – మా ఉల్లమునందు ఉల్లసించెదము ॥జై జై॥

3. తూర్పున తారను గాంచిన జ్ఞానులు రాజుల రాజ నీవే యనుచు
బంగారము సాంబ్రాణి బోళమును అర్పించి ఆరాధించిరిగా ॥జై జై॥

4. ధనవంతుడవగు ఓ మా ప్రభువా  ధనహీనుడుగ నైతివి మాకై
మా దారిద్ర్యము తీసివేయ నర రూపమును జన్మించితివి ॥జై జై॥

5. యేసు ప్రభుండా రక్తము కార్చి ఎంచి మమ్ము విమోచించితివి
ఎంచలేము నీ మేలుల నెపుడు  ఎన్నదగిన మా దేవుడ వీవే ॥జై జై॥

6. మాకై సిలువలో మరణించితివి మరణపు ముల్లును విరచిన ప్రభువా
యుగయుగములకు నీకే మహిమ నిరతము స్తోత్రము హల్లెలూయ ॥జై జై॥

**41. (111)** "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" యోహాను 15:13

పల్లవి: ఓ యేసు నీ ప్రేమ ఎంతో మహానీయము ఆకాశ తార పర్వత సముద్రములకన్న గొప్పది

1. అగమ్య ఆనందమే – హృదయము నిండెను ప్రభుని కార్యములు గంభీరమైనవి
ప్రతి ఉదయ సాయంత్రములు స్తుతికి యోగ్యములు ॥ఓ యేసు॥

2. సంకట సమయములో – సాగలేకున్నాము దయచూపు నా మీద అని నేను మొరపెట్టగా
వింటినంటివి నా మొరకు ముందే తోడనుందునంటివి ॥ఓ॥

3. మరణాంధ కారంపులోయ నే సంచరించిన నిరంతరమేసు నాదు కాపరియై
కరమునిచ్చి నన్ను గాయుచు నడుపు కరుణగల ప్రభువు ॥ఓ॥

4. కొదువ లెన్నియున్న భయపడను నేనెపుడు పచ్చిక బయలులో పరుండ జేయును
భోజన జలములతో తృప్తిపరచుచు నాతో నుండునేసు ॥ఓ॥

5. దేవుని గృహములో సదా స్తుతించెదను సంపూర్ణ హృదయముతో సదా భజించెదను
స్తుతి ప్రశంసలకు యోగ్యుడేసు హల్లెలూయ ఆమెన్ ॥ఓ॥

**42. (112)** "మనలను ప్రేమించుచు తన రక్తము వలన మనలను విడిపించిన వానికి మహిమయు ప్రభావమును యుగయుగములకు కలుగును గాక ఆమెన్" ప్రకటన 1:6

పల్లవి: ఓ ప్రేమగల యేసు – ప్రేమించినావు మమ్ము
స్మరించుచు స్తుతింతున్ – రక్షణ నిచ్చినావు

1. అద్భుతయాగమందు – అందరికై బలియై
అందరి పాపములకు – ప్రాయశ్చిత్తమైతివి ॥ఓ ప్రేమ॥

2. దాసులమై మేముండ – మోషేను పంపితివి
చేసితివి స్వతంత్రులుగా – నీ బాహు బలముతోడ ॥ఓ ప్రేమ॥

3. క్షమాపణానందముతో – సాగింప చేసి మమ్ము
యాత్రలో మాకు తోడై – విజయము నిచ్చితివి ॥ఓ ప్రేమ॥

4. ఎడారి అడవిలోన ఊటల నదులు నడిపి
ఎండన నేలనంత – పచ్చిక బయలు చేసెన్ ॥ఓ ప్రేమ॥

5. బాబెలు నుండి మమ్ము – విడిపించితివి నీవు
బంధకముల తెంచి – తప్పు బోధ బాపినావు ॥ఓ ప్రేమ॥

6. సహవాస మిచ్చి సంఘ – అంగముల జేసినావు
సాక్షులను చేసి మమ్ము – శత్రువుల సిగ్గు పరచె ॥ఓ ప్రేమ॥

7. మహా ప్రేమగల యేసు – మాకై చేసితివన్ని
ఘనపరతు హల్లెలూయ – ఈ గొప్ప రక్షణ కొరకు ॥ఓ ప్రేమ॥

**43. (114)**"సువర్ణ దీప స్తంభముల మధ్యను మనుష్యకుమారుని పోలిన యొకనిని చూచితిని" ప్రకటన 1:13
పల్లవి: నేనే ఉన్నవాడననిన అద్వితీయ ప్రభు ఆరాధింతు

1. అల్ఫాయు ఓ మేగ వర్తమాన  భూత భవిష్యత్తులో నున్న వాడా నా సర్వము నిర్వహించువాడా –
   సర్వాధికారి నిన్నే  స్తుతించి – అర్పింతు నీకే నా ఆరాధన ॥నేనే॥
2. ఏడు సువర్ణ దీప స్తంభముల – మధ్య సంచరించు చున్నవాడ – శుద్ధీకరించితివి నన్ను –
   మేలిమిగ మార్చి సంఘమున –  చేర్చితివి నిన్నే ఆరాధింతు ॥నేనే॥
3. తెల్లని ఉన్నిని పోలియున్న – వెంట్రుకలు కలిగియున్నవాడా ఆలోచనకర్త నీవే నాకు –
   జ్ఞానమైతివి అసమానుండ అర్పింతు నీకే నా ఆరాధన ॥నేనే॥
4. సూర్యుని వంటి ముఖము కలిగి అగ్ని జ్వాలలనేత్రముల్ కలిగి – దృష్టించితివి నా
హృదయమున్ – దహించితివి దుష్టత్వము ప్రేమగల ప్రభూ నిన్నారాధింతు ॥నేనే॥
5. అపరంజిని పోలిన పాదములు – కలవాడా తీర్పు తీర్చితివి పాపము లోకములనిల –
   దుష్టసాతానున్ సిలువలో గెలిచి విజయ మిచ్చినందుల కారాధింతున్ ॥నేనే॥
6. నీ నోటి నుండి బయలు వెడలె రెండంచులు గలవాడి ఖడ్గము అదియే పాత ఆదామును చంపె –
   నశింపచేసె  నా శత్రుబలమున్ అర్పింతు నీకే నా ఆరాధన ॥నేనే॥
7. ఏడు నక్షత్రములు పట్టుకొనిన – మొదటివాడా కడపటివాడా సర్వ సంపూర్ణత నాకిచ్చితివి –
   అపాయములలో ఆదుకొనుచున్న – ఆమేన్ అనువాడా హల్లెలూయ ॥నేనే॥

**44. (115)**"అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు కలుగును గాక" యూదా 25
పల్లవి: వందనమో వందనమేసయ్యా  అందుకొనుము మా దేవా మాదు – వందన మందుకొనుమయా

1.ధరకేతెంచి ధరియించితివా – నరరూపమును నరలోకములో మరణమునొంది మరిలేచిన
మా మార  మహిమరాజా నీకిదే వందన మందుకొనుమయా ॥వందన॥

2.పాపిని జూచి ప్రేమను జూపి – కరుణాకరముచే కల్వరి కడకు నడిపించి కడు ప్రేమతో
కడిగి కన్నీటిని తుడిచిన నీ ప్రేమకు సాటియే లేదిలలోన ॥వందన॥

3.ఉదయించితివా నన్నుద్ధరింప – ధరియించితివా దారుణమరణము దయతలచి దరిద్రుని
పిలచి దారిని జూపిన దాతా దేవా హృదయార్పణ నర్పింతు ॥వందన॥

4. అనాధుండను నా నాధుండా – అండవై నాకు బండగనుండు అంధుడ నేను
నా డెందమున నుండి నడిపించు  క్రీస్తుండా స్తుతిపాత్రుండ – స్తుతింతు ॥వందన॥

5.జగమును వీడి పరమున కరిగి – పరిశుద్ధాత్మను వరమును విరివిగ నరులకై
వరదా ధరలో పోసిన దురితదూరుడ రావా రాజా నీకిదే నా స్తుతియాగం ॥వందన॥

6. పరమునుండి పరిశుద్ధులతో పరిపూర్ణ ప్రభూ ప్రభావముతో ప్రవిమలుడా ప్రత్యక్షంబగుదువు
అక్షయ దేహము తక్షణమిచ్చు – క్షితినిన్ చేరి స్తుతింతు ॥వందన॥

7. స్తుతిస్తోత్రార్హుడా పరమ పూజ్యుడ వర్ణనాతీతుడా ధవళవర్ణుడా రత్నవర్ణుడ రిక్తుడ వైతివి
ముక్తినిచ్చిన దాతా నీకిదే వందన మందుకొనుమయా ॥వందన॥

## 45. (116)

"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన
వ్యసనములనువహించెను" యెషయా 53:4

పల్లవి: అర్పింతు స్తుతుల్ నీ సిలువలోన జూపిన నీ ప్రేమకై
మరణమొంది సమాధినుండి మరల లేచితివి

1. తలను ముండ్ల కిరీటము బొంది కాళ్ళచేతులు గ్రుచ్చబడి
బలియైతివి గొఱ్ఱెపిల్ల వలె నా కొరకే ఓ ప్రభువా ॥అర్పింతు॥

2. నీ చింత వలన నాకు శాంతి కల్గె నీ సిలువ వలన కిరీటం
నీ మరణమే నా జీవమాయె నీ ప్రేమ గొప్పదెంతో ॥అర్పింతు॥

3. నేను జూచెడి మహిమ స్వర్గము నా వలన కలుగదు
ఆనందభాష్పములతోనే స్తుతింతు – ఈ ధనము నా కొరకే

4. నీ సిలువలో తొలగె నా నీచపాపము నే ద్వేషింతునన్నియున్
నీ సింహాసనము నాలోన యుంచుము నిన్ను నే స్తుతింతును

## 46. (117)

"చిన్న మందా భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటకు
మీ తండ్రికి ఇష్టమై యున్నది" లూకా 12:32

పల్లవి: సంతోషమే సంతోషమే – సంతోషముతో స్తుతించెదన్ క్రీస్తు యేసు రక్షించినన్ – చేర్చెను తన మందలో

1. ఘోర దుర్మార్గుడనై – దారి తప్పియుండగా భూరి దయతో కాపరి యేసు – దారికి నడిపెను ॥సంతో॥

2. అక్షయమైనదియు – నిర్మలమైనదియు రక్షకుడేసు వాడబారని స్వాస్థ్యము నాకిచ్చును ॥సంతో॥

3. భయమేమి లేదికను – ప్రభు చిన్న మందకు దయ కృపతో రాజ్యమివ్వ – తండ్రికిష్టమాయెన్ ॥సంతో॥

4. మంటి పురుగునకు – మింట రాజ్యమివ్వ మింటనుండి మంటి కేతెంచి – మరణ మొందె నేసు ॥సంతో॥

5. దేవా నీ తలంపులు – నాకు ప్రియమైనవి శోధింపనెంతో అశక్యములు – అగమ్యములు ॥సంతో॥

6. నిజకుమారుడేసున్ – మన కనుగ్రహించెను రాజ్యముతోబాటు సమస్తము నివ్వ – వెనుదీయునా?॥సంతో॥

7. మహిమ రాజ్యమునకు–మిమ్మును పిలుచుచున్న మహిమరాజుకు తగినట్టుగా మీరు–నడుచుకొనుడి ॥సంతోష॥

8. రాజాధిరాజు యేసే – ప్రభుల ప్రభుయేసే పరమందు దూతలు – యిహమందు నరులు హల్లెలూయ పాడుడి॥సంతో॥

## 47. (119)

"'నా ప్రియుడు ధవళవర్ణుడు రత్నవర్ణుడు'' పరమగీతము 5:10

పల్లవి: శాంతిదాయక యేసుప్రభూ శాంతిదాయక యేసు శాంతిదాయక

1. ధవళవర్ణుడ రత్నవర్ణుడ మహిమ పూర్ణుడ మనోహరుడా
నిత్యరాజ్య మహిమకు పిల్చిన సత్యముగ నిన్ను పూజించెదము ॥శాంతి॥

2. పరజనులకు పరదేశులను పరిశుద్ధులతో నైక్యపరచి
పరలోక పౌరులుగా మార్చి పరలోక పిలుపుకు లోబర్చిన ॥శాంతి॥

3. సువార్తతో మమ్ము పిలిచితివి సువార్తికులుగ చేసితివి
రిక్తులకు మహదైశ్వర్యమిచ్చి రక్తితో వారసులుగ చేసిన ॥శాంతి॥

4. ఆదియం దేర్పరచుకొంటివి ఏవి నీచమో ఏవి ఘనమో
గురుతుపట్టి ఎరుగ మంటివి నోరుగ జేతునను వాగ్దానము ॥శాంతి॥

5. స్వర్ణమయుడా కాంక్షణీయుడా పదివేలలో గుర్తింప యోగ్యుడా
బోధింపనేర్పు శుద్ధాత్ముని శోధింపలేని ఐశ్వర్యమునిచ్చె ॥శాంతి॥

6. అక్షయ జీవమిచ్చిన రక్షక పరీక్షలో నిల్చు నిరీక్షణలో
అక్షయ దేహ మిచ్చెదవని ప్రత్యక్షతకై వేచియుండెదము ॥శాంతి॥

7. సర్వ కృపానిధి సర్వేశ్వరా సర్వము స్వతంత్రించుకొన
ఉర్వియందు విజయములే యని సర్వోన్నతుడు నుడివెను ॥శాంతి॥

8. పరలోకానంద పరిపూర్ణుడా సకలాశీర్వాద సంయుతుడా
మహిమ ఘనత ప్రభావంబులు నీవేయని ప్రహర్షించెదము ॥శాంతి॥

## 48. (120)

"'మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి'' రోమా 12:1

పల్లవి: హృదయ మర్పించెదము ప్రభునకు స్తుతి ప్రశంసలతో పరిశుద్ధులము చేరి

1. పాపభారము మోయన్ వచ్చెనేసు జగతిన్
పాపుల పాపము తొలగించుటకు
నిత్య జీవము నిచ్చెన్ ॥హృదయ॥

2. సంకట క్లేశము భరించెన్ నమ్రతతో దీనుడై
రక్షణ ద్వారము తెరిచెను ప్రభువు
నిత్య నిరీక్షణ నిచ్చెన్ ॥హృదయ॥

3. ఆశ్చర్య పరలోక ప్రేమ పాపులమగు మనకే
తిరిగి వెళ్ళకు పాపమునకు
నిలువకు పాపములో ॥హృదయ॥

4. అర్పించెదము ప్రభువా – ఆత్మ ప్రాణ దేహం
కాపాడు మా జీవితముల ఇదియే మా వినతి ॥హృదయ॥

## 49. (121)

"'దేవుని స్తుతించుచు.... దేవాలయములోనికి వెళ్లెను" అపో.కా 3:8

పల్లవి: ఆనంద మానంద మానందమే ఆనంద మానందమే

1. నా ప్రియ యేసు గొప్ప రక్షణ నివ్వ సిలువలో బలియాయెన్ ॥ఆనంద॥
2. నా ప్రియ యేసు పాపపడక నుండి నన్ను పైకి లేపెను ॥ఆనంద॥
3. నా ప్రియ యేసు తన రక్తములో ప్రేమతో నను కడిగెను ॥ఆనంద॥
4. నా ప్రియ యేసు బాప్తిస్మమున నన్నైక్యపరచెను ॥ఆనంద॥
5. నా ప్రియ యేసు నీతి వస్త్రము నాకు ప్రీతితో తొడిగెను ॥ఆనంద॥
6. నా ప్రియ యేసు గొప్ప రక్షణను నిర్లక్షించెదనా? ॥ఆనంద॥
7. నా ప్రియ యేసు స్తుతి పాత్రుండని హల్లెలూయ పాడెదను ॥ఆనంద॥

## 50. (123)

"'యెహోవా మహాత్మ్యము గలవాడు ఆయన అధిక స్తోత్రము నొందదగినవాడు" కీర్తనలు 145: 3

పల్లవి: ప్రభువా నీ గొప్పతనము – స్తుతికి యోగ్యము అశక్యమైనది – వర్ణించలేమిల

1. సృష్టి గొప్పది అద్భుతమేగా – సంకల్పమెంతో వుత్తమము
మానవజాతి కొరకై ప్రభూ – సిద్ధపరచె సమస్తము
నీదు పనులు నీ సామర్థ్యము వర్ణించలేమిల ॥ప్రభువా॥

2. నీ రూపమున నరుని సృజించి – అధికారము నిచ్చితివి
క్రీస్తునందు నిర్దోషినిగా – నిలువబెట్ట గోరితివి
నీదు దయ నీ మంచితనము వర్ణించలేమిల ॥ప్రభువా॥

3. సృష్టిని చేసిన శక్తికంటె – పాపికి రక్షణ గొప్పది
నీ యొద్ద నున్న సర్వ మిచ్చి – విలువగు ముత్యము కొన్నావు
నీ ఐశ్వర్యము నీ మహిమను వర్ణించలేమిల ॥ప్రభువా॥

4. నీకు మానవుడ మూల్యము – నీవు ప్రేమించుచున్నావు
అందుకే నీ ప్రాణమర్పించి – రక్తము కార్చి రక్షించితివి
నీ అద్భుత ప్రేమ నీ కృప వర్ణించలేమిల ॥ప్రభువా॥

5. అద్భుతమైన నూతన సృష్టి – మానవునికి నిచ్చితివి
రాజులనుగ యాజకులుగ వారసులుగను చేసితివి
నీ రాజ్యము నీ ప్రభావము వర్ణించలేమిల ॥ప్రభువా॥

6. ఉల్లాసముతో సృష్టిమైమరచే – అద్భుత కార్యములను చూచి
సంతోషించి ఆరాధించిరి – నీవే సర్వమని చెప్పిరి
నీ ప్రభుత్వము నీదు సత్యము వర్ణించలేమిల ॥ప్రభువా॥

**51. (125)** “నా ప్రాణము మౌనముగా నుండక నిన్ను కీర్తించునట్లు .... మార్చి యున్నావు” కీర్తన 30:11.

పల్లవి: ఓ నా హృదయమా పాడుమా క్రొత్త గీతం ప్రభునకే యెంతో ఆనందం వర్ణింపజాల యెంతో ప్రభుప్రేమ హృదయమా పాడుమా

1. క్రీస్తునందు స్వాస్థ్యము చేసె – తన సంకల్పం అద్భుతమది
భూమి పునాదులు వేయక మునుపే – ఏర్పరచుకొనెను
హృదయమా పాడుమా ॥ఓ నా॥

2. క్రీస్తునందు నన్ను క్షమించి – రక్తము కార్చి కడిగెను నన్ను
విడిపించి నన్ను నీతిగా తీర్చి – పవిత్ర పరచెను
హృదయమా పాడుమా ॥ఓ నా॥

3. క్రీస్తులో నన్ను దరికి పిల్చి – చేర్చి వ్యక్తిగ జేయ
కూల్చెను ప్రభు ఆ మధ్యపు గోడ – కోరి చేరియుండెను
హృదయమా పాడుమా ॥ఓ నా॥

4. క్రీస్తులో యున్న యేశిక్ష లేదు – స్వాతంత్ర్యము క్రీస్తు నందే
క్రీస్తే పరమున కూర్చుండబెట్టి – క్రొత్త సృష్టిగ జేసె
హృదయమా పాడుమా ॥ఓ నా॥

5. క్రీస్తులో దొరికే ఆశీర్వాదం – శాంతి ఆనందం దొరికెను మనకు
క్రీస్తు మహిమ జయమునకై పిలిచె – హల్లెలూయ పాటను
హృదయమా పాడుమా ॥ఓ నా॥

**52. (126)** “దేవా! నీ తలంపులు నాకెంత ప్రియమైనవి” కీర్తన 139:17

పల్లవి: దేవా! నీ తలంపులు అమూల్యమైనవి నా యెడ నా యెడల నీ కరుణ సర్వసదా నిలుచుచున్నది

1. స్తుతులర్పింతు ప్రభు నీకు నేడే – స్తుతి పాడెద హృదయముతో
స్తుతించి వర్ణించి ఘనపరతున్ – నీవే నా రక్షకుడవని ॥దేవా॥

2. మొదట నిన్ను యెరుగనైతిని – మొదటే నన్ను యెరిగితివి
వెదుకలేదు ప్రభువా నేను – వెదికితివి యీ పాపిని ॥దేవా॥

3. మరణమగు వూబిలో నుంటిని – కరుణ నిలిచెనన్ను రక్షింప
మరణము నుండి రక్షింప నన్ – నా ప్రభు బలియాయెను ॥దేవా॥

4. పాపలోకములో మునిగియుంటి – పాప శిక్షకు పాత్రుడను
యేసుప్రభు సిలువ సహించెను – నాకు నూతన జీవమొసగ ॥దేవా॥

5. అద్భుతమైనది సిలువ దృశ్యం – ప్రభువును కొట్టి ఉమ్మివేసిరి
ప్రభును వర్ణింప నశక్యము – ప్రభువే సహించె దుఃఖము ॥దేవా॥

6. యెట్లు మౌనముగానుందు ప్రభు – చెల్లింపక స్తోత్ర గీతము
కాలమంతా పాడుచుండెద – నీ ప్రేమ అపారమైనది ॥దేవా॥

## 53. (127)

"నేను ఉన్నవాడను అనువాడనై యున్నాను" నిర్గమ 3:4.

పల్లవి: స్తుతులకు పాత్రుండవు సృష్టించినావు రక్షించినావు భద్రపరచుచున్నావు

1. జీవపు రొట్టెవైతివి నీవే – తృప్తి పరచిన ప్రియుడవు నీవే
గొప్ప కార్యము చేయ – మా సామర్థ్యము నీవే॥స్తుతు॥

2. లోకమునకు వెలుగు నీవేగా – మా నేత్రముల తెరచితివిగా
అద్భుతము చేసితివి – మా ప్రకాశము నీవే ॥స్తుతు॥

3. ఏకైక ద్వారం మాకిల నీవే – ప్రవేశమిచ్చి రక్షించినావు
పూర్ణ క్రియ జేసితివి – సంపూర్ణ శాంతి నీవే ॥స్తుతు॥

4. మంచి కాపరి మాకై నీ విల – ప్రాణంబు నిచ్చి రక్షించితివి
విడుదల జేసితివి – గొఱ్ఱెల నడిపెదవు ॥స్తుతు॥

5. పునరుత్థాన జీవంబు నీవే మరణము నుండి దాటించితివి
విజయంబు నిచ్చితివి – నూతన పరచితివి ॥స్తుతు॥

6. మార్గ సత్యము మాకిల నీవే – దుర్బోధ నుండి కాపాడినావు
చేసితివి ఆత్మకార్యం – ఉన్నత స్థలమందుంచి ॥స్తుతు॥

7. నిజమైన ద్రాక్షవల్లివి నీవే – నీయందు నిలిచే తీగలు మేము
లోతైన క్రియ చేసి – ఆత్మ ఫలమిచ్చితివి ॥స్తుతు॥

## 54. (128)

"పాపులను రక్షించుటకు క్రీస్తేసు వచ్చెను"' 1 తిమోతి 1:15

పల్లవి: యేసుక్రీస్తు ప్రభువాయనే అందరికి ప్రభువు
పశువుల పాకన్ పరుండెను తానే దేవుడై యుండి

1. నరులన్ గావన్ శ్రమల బొందెన్ క్రీస్తు ప్రభువు
తిరిగెన్ భువిన్ సుఖమున్ విడిచి శిష్యులు వెంటనుండన్ ॥యేసు॥

2. నిత్య జీవం నిత్య శాంతి నిండు నెమ్మది
నిత్యుండేసు మనకు నివ్వ మృత్యువున్ గెల్చెను॥యేసు॥

3. భీతిన్ గొలుపు అలలు పైకి లేచినంతనే
భీతిన్ విడిచి యేసు వైపు చూడు నిమ్మళించును ॥యేసు॥

4. మరణమేలు లోయలందు సంచరించెడు
తరుణములు కలిగినను క్రీస్తు మీ చెంతనుండున్ ॥యేసు॥

5. మన జీవము క్రీస్తే గదా క్రీస్తున్ తేరి చూచి
తనయులమై యుద్ధమందు జయము నొందెదము ॥యేసు॥

## 55. (129)

కీర్తన 135:3.

పల్లవి: హల్లెలూయా స్తుతి ప్రశంస పాడెద

1. సిలువలో నాకై రక్తము కార్చి నన్ను రక్షించిన ఓ ప్రభువా ॥స్తుతి॥
2. నిర్దోషమైన యేసుని రక్తము నా పాప దోషమంత కడిగె ॥స్తుతి॥
3. నీవు గావించిన బలియాగముకై సాగిలపడి పూజించెదను ॥స్తుతి॥
4. నా యడుగులను బండపై నిలిపి స్థిరపరచి కాచితివి ॥స్తుతి॥
5. సువార్త ప్రకటింప నిచ్చిన కృపకై నిను శ్లాఘింతునేసు ప్రభువా ॥స్తుతి॥
6. యెట్లుండగలను నీ పాట పాడక పొందియున్నట్టి మేలులకై ॥స్తుతి॥
7. సంతోష హృదయ ఉత్సాహ ధ్వనితో ఆరాధించెద నిన్ను ప్రభువా ॥స్తుతి॥

## 56. (131)

"ఒక క్రొత్త కీర్తన పాడిరి" ప్రకటన 14:3

1. సర్వకృపానిధియగు ప్రభువా – సకల చరాచర సంతోషమా
స్తోత్రము చేసి స్తుతించెదము సంతసముగ నిను పొగడెదము

పల్లవి: హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయాయని పాడెదను
ఆనందముతో సాగెదను

2. ప్రేమించి నన్ను వెదకితివి ప్రీతితో నన్ను రక్షించితివి
పరిశుద్ధముగ జీవించుటకై పాపిని నను కరుణించితివి ॥హల్లెలూయ॥

3. అల్పకాల శ్రమలనుభవింప అనుదినము కృప నిచ్చితివి
నాధుని అడుగుజాడలలో నడచుటకు నన్ను పిలిచితివి ॥హల్లెలూయ॥

4. మరణ శరీరము మార్పునొంది మహిమ శరీరము పొందుటకై
మహిమాత్మతో నను నింపితివి మరణ భయములను తీర్చితివి ॥హల్లెలూయ॥

5. భువినుండి శ్రేష్ఠ ఫలముగను దేవునికి నిత్య స్వాస్థ్యముగా
భూజనములలో నుండినను ప్రేమించి క్రయధన మిచ్చితివి ॥హల్లెలూయ॥

6. ఎవరు పాడని గీతమును యేసుని గూర్చి పాడుటకై
హేతువు లేకయే ప్రేమించెను యేసుకు నేనే మివ్వగలను ॥హల్లెలూయ॥

## 57. (132)

మహాఘనుడును, మహోన్నతుడును, పరిశుద్ధుడును, నిత్యనివాసి" యెషయా 57:15

పల్లవి: మహాఘనుడు, మహోన్నతుడు, పరిశుద్ధుడు, నిత్యనివాసి
మా సామర్థ్యము పునరుత్థానము మా జీవము మా రక్షణ నిధి

1. ఉన్నత పరిశుద్ధ స్థలములలో నివసించువాడు పరిశుద్ధుడు
అయినను – నలిగిన వినయంపు దీనమనస్సులో నివసించును
జీవించును ॥మహా॥

2. దినమెల్ల ప్రభుకై వధియింపబడి యున్నట్టి గొఱ్ఱెలము
అయినను – ప్రేమించినవాని ప్రేమను బట్టియే పొందితిమి
విజయమును ॥మహా॥

3. మోసము, శిక్షయు, దుఃఖమును, దరిద్రత కలిగియున్నాము
అయినను – సత్యము, జీవము, సంతోషమును ఐశ్వర్యముల్
పొందితివి ॥మహా॥

4. పడిపోయి మేముంటివి అంధకారమందుంటిమిగా
అయినను – తిరిగి లేతుము యెహోవాయె మా వెలుగు మా
రక్షణ ॥మహా॥

5. మన క్రీస్తును బట్టి యెల్లప్పుడు నిందకు పాత్రులమైతివి
అయినను – ఎల్లప్పుడు వూరేగించును మమ్ము విజయముతో
స్తోత్రములు ॥మహా॥

## 58. (134)

"నా ప్రియుడు ధవళవర్ణుడు రత్నవర్ణుడు" పరమగీతము 5 :10

పల్లవి: కొనియాడి – పాడి కీర్తించి వర్ణించెద నిను నా ప్రభువా

1. పరిశుద్ధుడవు – నీతిమంతుడవు – పాపపు వస్త్రము – మార్చిన దేవా
ప్రాపుగ రక్షణ – వస్త్రమిచ్చితివి
పొగడెద నిన్ను ధవళవర్ణుడా ॥కొని॥

2. తూర్పు జ్ఞానులు – నీ కర్పించిరి – బంగారు సాంబ్రాణీ బోళము
తెలుపబడెను – నీ ఘనవిజయము
భజియించెద – నిన్ను రత్నవర్ణుడా ॥కొని॥

3. గుర్తించెద నిన్ను – ఘనముగ నేను ఘనుడా నాకు ప్రభుడవు నీవే
పదివేలలో నా ప్రియుడగు ప్రభువా
పరికించి నిన్ను పాడి స్తుతించెద ॥కొని॥

4. ఆరాధించెద ప్రభువా దేవా – ఆత్మతోను సత్యముతోను
తిరిగిరానై యున్న ప్రభువా
స్తుతియు ఘనత – మహిమయు నీకే ॥కొని॥

**59. (135)** "శాశ్వతమైన ప్రేమతో నిన్ను ప్రేమించుచున్నాను
గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను" యిర్మియా 31:3

పల్లవి: దేవా నా యందు నీకు – ఎంతో ప్రేమ
నీ దివ్య ప్రేమ నాలో – ఉప్పొంగెను
హల్లెలూయా.............. (4)

1. దినదినము నీదు ప్రేమ – రుచి చూచుచున్నాను
దయగల జీవాహారముతో – పోషించుచున్నావు
దేవా! నీ జీవజలము – నాకిచ్చితివే
నీ దివ్య ప్రేమ నాలో – ఉప్పొంగెను ॥హల్లెలూయ॥

2. నా పాదములను నీవు – బండపై నిలిపితివి
నా యడుగుల నెల్ల నీవు – స్థిరపరచిన దేవుడవు
దేవా! నాకాశ్రయుడవు నీవే కదా
నీ దివ్య ప్రేమ నాలో ఉప్పొంగెను ॥హల్లెలూయా॥

3. సిలువలో నీ రక్తము కార్చి – నన్ను రక్షించితివి
సార్వత్రిక సంఘములోన – నన్నైక్యపరచితివి
దేవా! నీ దయ నా యెడల – అత్యున్నతము
నీ దివ్య ప్రేమ నాలో – ఉప్పొంగెను ॥హల్లెలూయా॥

4. వాగ్దానములను నాలో – నెరవేర్చిన ఓ ప్రభువా
విడువక నా యెడల నీదు – కృపజూపు చున్నావు
దేవా! నీ మారని ప్రేమ – సంపూర్ణము
నీ దివ్య ప్రేమ నాలో ఉప్పొంగెను ॥హల్లెలూయా॥

5. మృతిని గెల్చి మా కొరకై – తిరిగి లేచిన ప్రభువా
మా కొరకై త్వరలో రానై – యున్న మహిమ రాజా
దేవా! నీ సన్నిధి నాకు ఎంతో ప్రియము
నీ దివ్య ప్రేమ నాలో ఉప్పొంగెను ॥హల్లెలూయా॥

**60. (141)** "త్వరగా వెళ్ళి తొట్టిలో పండుకొని యున్న శిశువును చూచిరి" లూకా 2:16

1. కంటిని గొప్ప ముత్యము – పొందితి హర్షము తింటిని జీవాహారము – గ్రోలితి స్నేహము
2. మాత పితృడు యేసుడ – ద్భుత రాజాయనే గుడ్డలు చుట్టబడెను – మందల కాపరి
3. ఆదియంత రహితుడు – జ్యోతిర్మయ ప్రభు నార్తులకు నాయకుడు – జాతిగోత్రరహితుడు
4. యూదా గోత్రంపు సింహమా – పితృల దైవమా నాథా నా హేమ మకుటమా – పాదముల బడితిమి
5. కర్తాదికర్త యేసువా – రాజాధిరాజవు షారోను రోజా పుష్పమా – మరల వత్తువు
6. మార్గం సత్యం జీవమా – రోషంపు దేవుడా కున్నని యాజకుండవు – ప్రకాశమయుడా
7. హల్లెలూయాకు పాత్రుండా – ఎల్లరి రక్షకా రాతి గుండె కరిగింతువు – నీవే సమస్తము

## 61. (145)

"యిరువది నలుగురు పెద్దలు ఆ గొఱ్ఱెపిల్ల ఎదుట సాగిలపడిరి" ప్రకటన 4:10

1. యేసు ప్రభూ గద్దెపైనున్న నీకు మా స్తుతులను చెల్లించెదము
నీ సన్నిధియందు నిన్నారాధించి పాత్రుండ వీవంచు కీర్తింతుము

పల్లవి: పాత్రుండ వీవే పాత్రుండ వీవే పాత్రుండ వీవే మా ప్రభు నీవే
నీ సన్నిధియందు నిన్నారాధించి పాత్రుండవీవంచు కీర్తింతుము

2. దేవుడవౌ నీవు నరరూపమెత్తి దూతలకన్న తగ్గింపబడి
స్త్రీ సంతానమౌ నీవు మరణించి సర్పము తల నణగ ద్రొక్కితివి ॥పాత్రు॥

3. నీ సృష్టియే సిల్వయొద్దకు నిన్ను నడ్పి సిల్వన్ మేకులతో కొట్టిరి
దైవ మానవులచే వీడబడి శాప నష్ట మనుభవించితివి ॥పాత్రు॥

4. మహిమతో మరణమును గెల్చి గొప్ప విజయము పొందితివి
చావు సమాధులపై విజయుండా నిన్ను స్తుతింపక నెట్టులుందును॥పాత్రు॥

## 62. (146)

"నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకొనెను"

గలతీ 2:20

1. అత్యంత సుందరుండును – ఎల్లరి కాంక్షణీయుడు
దేవాది దేవుడైన మా – కల్వరి యేసునాధుడు

పల్లవి: కల్వరి నాధుడా – నన్ను జయించితి
రక్షింప మృతుడైన – కల్వరి నాధుడా

2. గాయపడి శ్రమలతో – పాప దుఃఖము మోసితివి
సిల్వలో మరణించితివి – దుఃఖ కల్వరి నాధుడా ॥కల్వరి॥

3. శాంతి జీవము నీయను – ఖైదీల విమోచనమునకై
రక్తపు ఊట తెరచితివి – ప్రేమ కల్వరి నాధుడా ॥కల్వరి॥

4. తెచ్చిన ఈవులెల్లను – మేలుకొరకు మనకిచ్చి
ప్రేమనదిని పోసెను – దయా కల్వరి నాధుడు॥కల్వరి॥

5. మహిమ పూర్ణుడగు నిన్ను – కండ్లార చూతుమనుటయే
ఇచ్చట మా ఆదరణ – సాటిలేని కల్వరీ ప్రభూ ॥కల్వరి॥

6. స్ఫటిక సముద్రతీరమున – నీ ప్రేమయందు మున్గుచు
నీవలె నుందు నిత్యము – మహిమ కల్వరి నాధుడా ॥కల్వరి॥

## 63. (150)

"ఆనందభరితనై.... నేనతని నీడను కూర్చుంటిని" పరమ గీతము 2:3

పల్లవి: నీ జల్దరు వృక్షపు నీడలలో నేనానంద భరితుడనైతిని
బలు రక్కసి వృక్షపు గాయములు ప్రేమా హస్తములతో తాకు ప్రభు

1. నా హృదయపు వాకిలి తీయుమని పలుదినములు మంచులో నిలిచితివి
నీ శిరము వానకు తడిసినను నను రక్షించుటకు వేచితివి ॥నీ జల్దరు॥

2. ఓ ప్రియుడా నా అతి సుందరుడా ధవళా వర్ణుడా నాకతి ప్రియుడా
వ్యసనా క్రాంతుడుగా మార్చబడి నీ సొగసును నాకు నొసగితివి ॥నీ జల్దరు॥

3. నీ పరిమళ పుష్ప సుగంధములు నా రోత హృదయమును నింపినవి
ద్రాక్షారస ధారలకన్న మరి నీ ప్రేమే ఎంతో అతి మధురం ॥నీ జల్దరు॥

4. ఉన్నత శిఖరములు దాటుచును ఇదిగో అతడొచ్చుచున్నాడు
నా హృదయపు తలుపులు తెరచుకొని నా ప్రియుని కొరకు కనిపెట్టెదను॥నీ జల్దరు॥

5. నీ విందు శాలకు నడిపించి రాజులు యాజకులతో జేర్చితివి
జీవాహారము నాకందించి పరమా గీతములను నేర్పితివి ॥నీ జల్దరు॥

## 64. (151)

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన
వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను"

యోహాను 1:12

1. యేసు నంగీకరించితి దైవపుత్రుడ నైతిని
పరమానందము నిజమైన శాంతియు అధిక జయము నొందితి

పల్లవి: వందన మర్పింతు కృపనొందితి
తన రాజ్యమందున చేరితిని

2. తండ్రి ప్రేమను పొందితి తనతో నైక్యత కలిగె
చేతికుంగరమును కాళ్ళకు జోళ్ళను నూతన వస్త్రమొసగె ॥వందన॥

3. దోషముల్ క్షమింపబడె నా పాపము కప్పబడె
నా ఋణపత్రము మేకులగొట్టి నిర్దోషినిగా తీర్చె ॥వందన॥

4. పాపపు శిక్ష తొలగెన్ నే నూతన సృష్టినైతిని
రాజుగ జేసె యాజకునిగను పాడెద హల్లెలూయ ॥వందన॥

5. ఇహమును నే వదలి పరమ ప్రభుని చేరుదును
ఆ దినమునకై ప్రీతితో నేను కనిపెట్టుచున్నాను॥వందన॥

65. (152)

"ఒక దివ్యమైన సంగతితో  నా హృదయము బహుగా ఉప్పొంగుచున్నది"

కీర్తనలు 45 : 1

పల్లవి: దేవా నా ప్రభువా నిను గూర్చి ఉప్పొంగె నా హృదయం

1. నీ నామమును నే ఘనపరచి   హెచ్చించి పూజింతున్
శ్లాఘించి కొనియాడుటలో నాకిచ్చిన నీ కృపకై ॥దేవా॥

2. ఎండిన భూమిలో లేత మొక్కవలె పలు శ్రమలను పొందితివి
వ్యసనాక్రాంతుడవై వ్యాధినొంది నా శిక్షను పొందితివి ॥దేవా॥

3. ధవళ వర్ణుడ రత్న వర్ణుడవు నా ప్రియుడవు నీవే ప్రభూ
పదివేలలో నిను గుర్తించెదను   నా పరమ పితా నిన్ను ॥దేవా॥

4. గొర్రెపిల్ల పెండ్లి విందునందు రారాజు రూపమును
నిరతంబును చూచె నిరీక్షణతో నింగిని నే జూచెదను ॥దేవా॥

66. (153)

"........నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" గలతీ 2:20

పల్లవి: ప్రభుయేసు నాకై నీ సర్వము నిచ్చితివి ప్రేమను బట్టి అర్పించుకొంటివి నాకై

1. శిరస్సు నిచ్చితివి ముండ్ల మకుటముకై స్వామి నా పాపముల కొరకే
సహింపజాలని వేదన బహుగా సహించితివి ప్రేమతోడ ॥ప్రభు॥

2. కన్నుల నిచ్చితివి కన్నీరు కార్చ కరుణించి నా స్థితిని జూచి
కరిగె నీ హృదయం దుఃఖంబు తోడ కడు వేదనతో యేడ్చితివి ॥ప్రభు॥

3. కొరడా దెబ్బలచే నీ దేహమంత చారలుగ దున్నబడెను
శరీరమంత రక్తమయమాయే వరదా! గాయము లొందితివా ॥ప్రభు॥

4. కాళ్ళ చేతులలో మేకులు గొట్టిరి బల్లెముతో ప్రక్కన్ బొడిచిరి
యేలాగు వివరింతు నీ బాధ నేను ఓర్చితివా మౌనము వహించి ॥ప్రభు॥

5. ప్రాయశ్చిత్తంబై పోతివా నాకై పాపము నుండి విడిపించుటకు
పొందితి నెంతో గొప్ప రక్షణను   పశ్చాత్తాపము ద్వారా నేను ॥ప్రభు॥

6. ఎంత అద్భుతము ప్రభువా నీ ప్రేమ ఎందుకింతగా ప్రేమించితివి
వందన మర్పింతు నీ పాదములకే పొందుగ నీ వాడనైతి ॥ప్రభు॥

7. నాయెడల నీదు సంకల్పమేగా  నీ స్వాస్థ్యమనుభవించుటకు
నీ తోడ నిరతంబు నేనుండునట్లు నీ యధికారంబిచ్చితివి ॥ప్రభు॥

## 67. (154)

"అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడై యుండెను"

యెషయా 6:1

పల్లవి: పావనుడా మా ప్రభువా – నీ రక్షణకై స్తోత్రములు
నీ రక్షణకై స్తోత్రములు

1. అత్యున్నతమైన దేవా – సింహాసనాసీనుడవు
ఎంతో గొప్పది నీ మహిమ – వర్ణింపజాలను నేను ॥పావ॥

2. పాపపు కుష్టుతో పడిచెడిన – ఈ పాపిని కరుణించితివి
నా పాపపు డాగులు కడిగి – పరిశుద్ధుని చేసిన విభుడా ॥పావ॥

3. అపవిత్రమగు పెదవులతో – కపటముగా జీవించితిని
అపరాధి నోటిని తెరచి – స్తుతిగీతము నొసగిన ప్రభువా ॥పావ॥

4. నీ క్రయ ధనమధికము ఎంతో – నా కర్త నిను ప్రణుతింతు
నా కందరికంటే ఘనుడా – ఓ కల్వరి నాథా యేసు ॥పావ॥

5. మహిమపరతును ప్రభుయేసు – మహాదానందముతో నిరతం
మహోన్నతుడా ప్రభు నిన్ను – మహిమలో ఆరాధించెదను ॥పావ॥

6. నా కనులతో నిను చూచెదను – ఆకాసమున దూతల మధ్య
రక్షక త్వరగా రారమ్ము – అక్షయుడా నీకే స్తుతులు ॥పావ॥

## 68. (155)

"ప్రభువు ఆమెను చూచి ఆమెయందు కనికరపడెను"

లూకా 7:13

పల్లవి: యేసూ నన్ ప్రేమించితివి – ఆశ్రయము లేనప్పుడు
నీ శరణు వేడగానే – నా పాప భారము తొలగె

1. నే దూరమైతి నీకు – నశియించితి లోకమున
నేను గ్రహించలేదు – నీ హృదయ ప్రేమను ॥యేసూ॥

2. నే తలచలేదెప్పుడు – నా అంత మేమవునని
నా పాపములచే నేను – నిన్ను విసిగించితిని ॥యేసూ॥

3. నిన్ను నేగాంచగానే – నా జీవితము మారెను
నేనెంతో గ్రుచ్చబడి – నిన్నంగీకరించితి ॥యేసూ॥

4. రక్షణ దొరికె నాకు రక్తముతో నన్ను కడిగి
రయముగా నీ చెంతకు – రక్షకా తెచ్చితివి ॥యేసూ॥

5. పరిశుద్ధులలో చేర్చి – పరమ స్వాస్థ్యము నిచ్చి
పూర్ణాధికారము నిచ్చి – పరలోకము తెరచితివి ॥యేసూ॥

## 69. (157)

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" యోహాను 3:16

పల్లవి: ప్రేమ నమ్మకముగల పరలోక తండ్రి
తన కుమారుని పంపెను రక్తము చిందించి
మా పాపము కడుగ సిలువపై అర్పించెను

1. త్యాగసహిత ప్రేమ జూపి, నెరవేర్చె తన నిబంధనను
మనలను తానె నిర్మించె గనుక, మనలను ప్రేమించెను ॥ప్రేమ॥

2. శాశ్వత ప్రేమ చూపించెను – సిలువపై ఋజువు గావించెను
తన రక్తముతో పాపులనెల్ల, శుద్ధుల జేసెనుగా ॥ప్రేమ॥

3. తండ్రివలెనే ప్రేమజూపి, నీచులనెల్ల ప్రేమించెను
ఎవరు పాపము నొప్పుకొందురో, వారిని క్షమించును ॥ప్రేమ॥

4. మా జీవితముల మార్చివేసి, తన సంతతిలో చేర్చెనుగా
తన మహా ప్రేమ జూపించి మాకు, స్వాస్థ్యము దయచేసెను ॥ప్రేమ॥

5. ఆత్మ శరీర ప్రాణములన్, అర్పించి ప్రభును స్తుతింతుము
హల్లెలూయ స్తుతి మహిమ ఘనత, ఎల్లప్పుడు ప్రభుకే ॥ప్రేమ॥

## 70. (159)

"దేవుడు ప్రేమాస్వరూపి" 1యోహాను 4:8

పల్లవి: ప్రేమగల మా ప్రభువా ప్రేమయై యున్నావయా

1. నీదు ప్రేమ నిత్యమైనది – కరుణతో నాకర్షించె
నిక్కముగ ఋజువాయెను – ప్రాణమిచ్చుట ద్వారానే ॥ప్రేమ॥

2. అందరిని రక్షింపగోరి లోకమును ప్రేమించెను
అద్భుత ప్రేమ యిదే పాపములను కప్పెను ॥ప్రేమ॥

3. బలమగు ఈ ప్రేమ మనల క్రీస్తుతో బంధించెను
వల్లపడదు ఎవరికి క్రీస్తు ప్రేమను బాపను ॥ప్రేమ॥

4. తల్లియైన మరచుగాని నీవు యెన్నడు మరువవు
తండ్రి ప్రేమ మారదు – మార్పు చెందని ప్రేమయే ॥ప్రేమ॥

5. మరణమంత బలముగలది – నీదు ప్రేమ ప్రభువా
వరదలార్పజాలవు విజయుడా నీ ప్రేమను ॥ప్రేమ॥

## 71. (160)

"ఇల్లు  అత్తరు వాసనతో నిండెను" యోహాను 12:3

పల్లవి: ఆరాధించెద నిను మది పొగడెద నిరతము నిను స్తుతియించెదను
మార్గము నీవే సత్యము నీవే  జీవము నీవే నా ప్రభువా

1. విస్తారంబగు వ్యాపకములలో విడిచితి నీ సహవాసమును
సరిదిద్దితివి నా జీవితము నిను సేవింపగా నేర్పిన ప్రభువా ॥ఆరాధించెద॥

2. నా జీవితమున నీ మాటలను వినుటయే చాలని యెరిగితిని
నా కన్నీటితో నీ పాదములను కడుగుట నేర్పిన ఓ నా ప్రభువా ॥ఆరాధించెద॥

3. వ్యర్థపరచితిని నా సర్వమును స్వార్థముతో జీవించితిని
గుర్తించితిని నీ త్యాగమును వినయముతో నీ సన్నిధి చేరి ॥ఆరాధించెద॥

4. నీ రక్తముతో నన్ను కడిగితివి పరిశుద్ధునిగా జేసితివి
నీ రక్షణకై స్తోత్రము చేయుచు నిత్యము నిన్ను కొనియాడెదను ॥ఆరాధించెద॥

5. దుర్గంధముతో నిండిన నన్ను దయతో నీవు పిలిచితివి
ప్రేమతో పరమ విందునొసంగి ఆనందింపగ జేసిన ప్రభువా ॥ఆరాధించెద॥

6. ప్రియముగ దాచిన అత్తరు భరణి పగులగొట్టి నిన్ను పూజింతు
నీ ప్రేమను నే నెన్నగ తరమా నా జీవితమున చాలిన ప్రభువా ॥ఆరాధించెద॥

7. పెద్దలు పరిశుద్ధులు ఘన దూతలు నీ సన్నిధిలో నిలచినను
లెక్కింపగ జాలని జనమందున నను గుర్తింతువు నా ప్రియ ప్రభువా ॥ఆరాధించెద॥

## 72. (161)

"యెహోవా ఉత్తముడని రుచిచూచి తెలిసికొనుడి"
కీర్తన 34:8

పల్లవి: రుచి చూచి ఎరిగితిని – యెహోవా ఉత్తముడనియు రక్షకు నాశ్రయించి – నే ధన్యుడనైతిని

1. గొప్ప దేవుడవు నీవే – స్తుతులకు పాత్రుడ వీవే తప్పక ఆరాధింతు దయాళుడవు నీవే ॥రుచి॥
2. మహోన్నతుడవగు దేవా – ప్రభావము గలవాడా  మనస్సార పొగడెదను నీ ఆశ్చర్య కార్యములన్ ॥రుచి॥
3. మంచి తనము గల దేవా – అతి శ్రేష్ఠుడవు అందరిలో ముదమార పాడెద నిన్ను అతి సుందరుడవనియు ॥రుచి॥
4. నా జీవితమంతయును యెహోవాను స్తుతియించెదను నా బ్రతుకు కాలములో నా దేవుని కీర్తింతున్ ॥రుచి॥
5. సంతోషింతు నెల్లప్పుడు కష్టదుఃఖ బాధలలో ఎంతో నెమ్మది నిచ్చు నా రక్షకుడు యేసు ॥రుచి॥
6. ప్రార్థింతును ఎడతెగక ప్రభు సన్నిధిలో చేరి సంపూర్ణముగా పొందెదను అడుగు వాటన్నిటిని ॥రుచి॥
7. కృతజ్ఞత చెల్లింతు ప్రతి దానికొరకు నేను క్రీస్తునియందే తృప్తి పొంది హర్షించెదను ॥రుచి॥

## 73. (162)

ద్వితీ 7:9; కీర్తనలు 36:5; 1థెస్స 5:23, 24; విలాప 3:23

పల్లవి: నీదు విశ్వాస్యత మా ప్రభు యేసు అంతరిక్షము నధిగమించెను

1. నిను ప్రేమించి నీ ఆజ్ఞలను అనుసరించు మనుజావళికి
నిబంధనను స్థిరముగ జేసి నిరతము నలరారెడు మా ప్రభువా ॥నీదు॥

2. వేయి తరముల వరకు సరిగా విలసిల్లేటి వెలలేని మా
వింతల కృపాంబుధియగు దేవా యెంతయో నిను స్తుతియింతుము కోరి ॥నీదు॥

3. నీ సత్య సంధత్వ మహిమ – నిరతము నిలయం సంస్తుతులకు
మెరసెను నా మదిలోన దేవా మరువగ లేమీ మధుర ప్రేమ ॥నీదు॥

4. ఎంతైనను నమ్మదగిన – వింతైన నీ విశ్వాస్యత
వాత్సల్యత వెలసెను మాపై క్రొత్తగా ప్రతి దినము యేసుప్రభో ॥నీదు॥

5. మన ఆత్మను జీవము దేహమును మన ప్రభుయేసు రాకడ వరకు
వొనరుగ కాపాడును పదిలముగా దినదినమును నిందారహితముగా ॥నీదు॥

6. తండ్రి కుమార శుద్ధాత్మకును తర తరములకు మహిమ ఘనత
పరిపూర్ణముగా ప్రబలును గాక పరిపరి విధముల ప్రభు సంఘములో ॥నీదు॥

## 74. (163)

కీర్తనలు 34:1

పల్లవి: సన్నుతించెదను ఎల్లప్పుడు
నిత్యము ఆయన కీర్తి నా నోటనుండు

1. యెహోవాకు ప్రార్థించగా – నా భయమంతా తొలగించెను
శ్రమలన్నిటిలో నాతోనుండి (2)
చేరదీసి నన్ను ఆదరించె – ఆరాధించెద నెల్లప్పుడు ॥సన్ను॥

2. జీవితమంతా పాడుచుందును – నీ మేలులకు ఓ ప్రభువా
నా ఆయుష్కాల మంతయును (2)
నీ విశ్వాస్యత కొరకెప్పుడు – నిరతము నిన్ను స్తోత్రింతు॥సన్ను॥

3. మహోన్నతమైనది నీదు మహిమ – ఘనత ప్రభావము గల ప్రభువా
తనివి తీరగ నిను పూజింతు (2)
తరగని నీ కార్యములకై – తప్పక నిన్ను స్తుతియింతు ॥సన్ను॥

4. నీ సంకల్పమును నెరవేర్చి – నడపించితివి ఘనముగను
నాకు ప్రభుడవై నా కాపరివై (2)
నా జీవితములో ఉన్నావు – నిజముగ నిన్ను పొగడెదను ॥సన్ను॥

**75. (164)**

"ఆ పట్టణము.... శుద్ధ సువర్ణముగా వున్నది" ప్రకటన 21:18

పల్లవి: దేవునికే మహిమ (2) యుగయుగములకు కలుగును గాక! (2) దేవునికే మహిమ (2)

1. దేనికి దేవుడు శిల్పియు, నిర్మాణకుడో దానికి మనలను వారసుల జేసెను
వందనములను చెల్లింతము ॥దేవునికే॥

2. నిలవరమైనది మనకిల లేదని వల్లభుడు స్థిరపరచెను పరమందు
చెల్లించి స్తుతులను పూజింతము ॥దేవునికే॥

3. సీయోను పురమగు దేవుని నగరుకు సొంపుగ తెచ్చెను తన కృప ద్వారానే
స్తోత్రగీతములను పాడెదము ॥దేవునికే॥

4. పరదేశులుగా మనలను చేయక ప్రభుని యింటికి వారసులుగ జేసె
పాడి పొగడెదము మన ప్రభుని ॥దేవునికే॥

5. శుద్ధ సువర్ణముతో అలంకరింపబడిన ముత్యాల గుమ్మముల పురమందు జేర్చెను
ముదమారగను ప్రణుతింతుము ॥దేవునికే॥

**76. (165)**

"యెహోవా నీ కృప ఆకాశము నంటుచున్నది" కీర్తనలు 36:10

పల్లవి: ఆశ్చర్యకరుడ వీవె
యెహోవా నీవె ధన్యుడవు

1. నీ కృప నింగినంటెను
వచ్చిన వారె దయపొందెదరు – నీవె దయాళుడవు ॥యెహోవా॥

2. నీ విశ్వాస్యత గొప్పది
ఉన్నతమైనది అందరి యెడల – ఎన్నడు మారనిది ॥యెహోవా॥

3. నీ నీతి స్థిరమైనది
పరిశీలించెదవు యెల్ల ప్రజలను – సరిదిద్దువాడ వీవె ॥యెహోవా॥

4. అమూల్యము నీ కరుణ
వచ్చినవారికి ఆశ్రయమిచ్చి – రెక్కలతో కప్పెదవు ॥యెహోవా॥

5. నీ యింట తృప్తి గలదు
ఆనంద జలమును త్రాగనిచ్చెదవు – నీ ప్రజలందరికి ॥యెహోవా॥

6. నీ ప్రకాశము నిలుచు
నిన్నెరిగియున్న వారిపై నిరతం– మెండైన కృపనిత్తువు ॥యెహోవా॥

## 77. (167)

"మన యతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను" యెషయా 53:5

పల్లవి: గాయములన్, గాయములన్ నా కొఱకై పొందెను క్రీస్తు ప్రభు

1. సురూపమైన సొగసైన లేదు దుఃఖభరితుడాయెను
వ్యాధిగ్రస్తుడుగా వ్యాకులమొందెన్ వీక్షించి త్రిప్పిరి ముఖముల్ ॥గాయములన్॥

2. మా రోగములను మా దుఃఖములను మనకై తానే భరియించెన్
మొత్తబడెను బాధించబడెను యెంతో శ్రమనొందె మనకై ॥గాయములన్॥

3. మా అతిక్రమ క్రియలను బట్టి మరి నలుగ గొట్టబడెను
తాను పొందిన దెబ్బల ద్వారా స్వస్థతకలిగె మనకు ॥గాయములన్॥

4. పాపంబు కపటంబు లేదు ప్రభునందు మౌనము వహియించె మనకై
ప్రాణంబు మనకై ప్రియముగ నర్పించె ప్రభువే ఘోర సిలువపై ॥గాయములన్॥

5. క్రీస్తు ప్రేమను మరువజాలము యెంతో ప్రేమించె మనల
సిలువపై మేము గమనించ మాకు విలువైన విడుదల గలిగె ॥గాయములన్॥

## 78. (168)

"వారు సైన్యములకధిపతియగు యెహోవా-పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" యెషయ 6:3

పల్లవి: దూతగణములెల్ల ఆరాధించిరిగా పరిశుద్ధుడు సైన్యముల యెహోవని

అ॥ప॥ ఇహపరములలో ఆయన మహిమ నిండియున్నదని గానము చేసిరి (2)

1. నిష్కళంకమైనది నీ కనుదృష్టి నీవు చూడలేవుగా దుష్టత్వమును
దూరస్థులమైన మమ్ము నీ రక్తముతో చేరదీసి చేర్చుకున్న స్వామి స్తోత్రము ॥దూత॥

2. నా హృదయమునందు శుద్ధి కలిగించితివి నిన్ను చూచె నిరీక్షణ నా కొసగితివి
పెన్నుగా నీ పరిశుద్ధత నొసగిన దేవా ఘనముగాను పొగడెదను పావన ప్రభువా ॥దూత॥

3. పాపముతో పతనమైన నా దేహమును పరిశుద్ధాలయముగాను చేసికొంటివి
పరిశుద్ధ స్వాస్థ్యమునకు నన్ను పిలిచిన సర్వోన్నతుడా నిన్ను స్తుతియించెదను ॥దూత॥

4. నీ రక్తముచేత నాకు కలిగించితివి నిర్భయంబుగాను పరిశుద్ధ స్థలములో
ప్రవేశింపజేసియున్న ప్రియయేసువా పూజించెద నిన్ను నాదు జీవితమంతా ॥దూత॥

5. పరలోకపు తండ్రి నీవు పరిపూర్ణుడవు పరిపూర్ణత యందు నన్ను నడిపించితివి
సమస్తమును చేయుటకు బలపరచితివి సమాధానకర్త నీకే వందన స్తుతులు ॥దూత॥

**79. (169)**

"నీ మందిరముయొక్క సమృద్ధివలన వారు సంతృప్తి నొందుచున్నారు"
కీర్తన 36:8

పల్లవి: మా ప్రభు యేసు నీవే మా సర్వము   మహిన్ మాకెపుడు నీతోనే స్నేహము

1. సంతృప్తి నీ మందిరంబున కలదు అందానందా ప్రవాహంబు మెరిసింది
వింతైన జీవపు యూటందు గలదు యెంతైన మా పూజార్హుండ వీవే   ॥మా ప్రభు॥

2. ఇంతటి ప్రేమను నేనెంతో పొందియు మొదటి ప్రేమనెంతో విడిచిపెట్టితిని
సదయాక్షమించి మొదటి ప్రేమ నిమ్మయా సతతంబు మా పూజార్హుండ వీవె   ॥మా ప్రభు॥

3. మా తలపు మాటల్లో మా చూపు నడకలో మేము కూర్చున్న నిలుచున్న వీక్షించిన
మక్కువతో మా ప్రభున్ మెప్పించెదము   యెక్కడైనా మా యేసు సన్నిధిలో   ॥మా ప్రభు॥

4. పరిశుద్ధంబైనది నీ దివ్యనైజము పరిశుద్ధంబైన జీవితమే మా భాగ్యము
పరిశుద్ధ ప్రజలుగ మమ్ము సరిజేసి పాలించుము ప్రభుయేసు రారాజ   ॥మా ప్రభు॥

5. సోదరప్రేమ సమాధానంబులతో సాత్వీక సంతోష భక్తి వినయాలతో
వింతైన మాదు స్తుతి పరిమళాలతో వినయంబున పూజింతుము నిన్ను   ॥మా ప్రభు॥

**80. (371)**

"ఈ నామముననే రక్షణ పొందవలెను"   అపో.కార్య 4:12

1. ఆకాశము భువిలో నెల్ల యేసు ఉన్నతుడు
మనుజులు దూతలు దయ్యాలు యేసుకు మ్రొక్కెదరు

పల్లవి: నే నమ్ముదు – నే నమ్ముదు యేసు నాకై మరణించెనని
పాపంబు పోవ సిలువలో రక్తము చిందెను

2. రక్షకుడు ప్రాణము బెట్టినది నా కొరకే
వేరేమి వాగ్వాదంబులు అక్కరయే లేదు   ॥నే॥

3. ప్రతి పాపి భయమంతయు తీర్చు నామమిదే
నరకదండన యంతయు తొలగించు నామము   ॥నే॥

4. పాప సంకెళ్ళు అన్నియు విడగొట్టును యేసు
సాతానుని వాని తలను యేసు చితుక గొట్టెన్ ॥నే॥

5. పాపంబులో మరణించెడి వారికి ప్రాణమిడున్
బలహీనమైన ఆత్మలకు శక్తి నిచ్చున్ యేసు   ॥నే॥

**81. (462)** "ఆకాశమును మహాకాశమును నిన్ను పట్టజాలవే" 2 దినవృ 6:18

పల్లవి: ఆకాశ మహా – కాశంబులు పట్టని ఆశ్చర్యకరుడా

1. కృపాజూపి నిబంధనను – నెరవేర్చిన ఉపకారీ
కాపాడితివి నడిపితివి – నీ యింటికి మమ్ములను ॥ఆకాశ॥

2. నీ దాసునికి నీ ప్రజలకు – నీ క్షమను కనుపరచు
నీదు కల్వరి రక్తమున – నీవే కడుగు కరుణామయా ॥ఆకాశ॥

3. నీతి న్యాయముల కర్త – ప్రీతితోడ నీ ప్రజలకు
నీతి న్యాయముల నిమ్ము – స్తుతియింప నిరతంబు ॥ఆకాశ॥

4. రాజులనుగా యాజకులనుగా – మము చేసిన మా రాజా
విజయమిమ్ము మా విజయుండా – నిజమైన నీ ప్రజలకు ॥ఆకాశ॥

5. కరువు తెగులు కష్టనష్టముల్ – వర్షలేమి పురుగు బాధల్
కరుణ జూపి విడిపించి – మురిపించుము మమ్ములను ॥ఆకాశ॥

6. సమాధాన సంతోషము – ఆదరణ ఆలోచన
అనుభవింప అనుగ్రహించు – మనిశంబు మాకిచట ॥ఆకాశ॥

7. బలపరచు నీ భక్తులను – బలముతోడ ప్రవేశించి
విలువైన నీ రక్షణను – ధరింపజేయు మల్లెలూయ ॥ఆకాశ॥

**82. (722)** "ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము"కొలస్స 1:18

పల్లవి: అసమానుండగు ఓ క్రీస్తు – అద్వితీయుండగు దేవా
అల్ఫాయు ఓ మేగ (2) – నీవే ప్రభువా (2)

1. ఇహపరములలో నీ జన్మ – మహానందము కలిగించె
అభయము నిచ్చి మాకు – భయభీతిని బాపితివి
భయభీతిని బాపితివి ॥అసమా॥

2. నీ జీవిత వాక్కులన్ని – సజీవము జనులందరికి
పావనుడా ప్రభుయేసు – అవనికి మాదిరి నీవే ॥అసమా॥

3. మరణము గెల్చిన మా ప్రభువా – పరమ దేవుడవు నీవే
సాతానున్ ఓడించి – నీతిగా మము తీర్చితివి ॥అసమా॥

4. పాప శాపముల బాపితివే – చూపితివే పరమదారి
శక్తి గల ఓ ప్రభువా – నీకే మా స్తోత్రములు ॥అసమా॥

5. విశ్వమంతట ఓ దేవా – శాశ్వతమైనది నీ ప్రేమ
జ్ఞానమునకు మించినది – ఉన్నతమైన ప్రేమ ॥అసమా॥

6. సంఘమునకు శిరస్సు నీవే – అంగములుగ మము జేసితివి
సర్వ సంపూర్ణుండా – సర్వ మహిమ నీకే ॥అసమా॥

**83. (724)** "నిన్ను వెదకువారందరు నిన్ను గూర్చి ఉత్సహించి సంతోషించుదురు గాక" కీర్తనలు 70:4
పల్లవి: స్తుతియు మహిమ ఘనత నీకే యుగయుగముల వరకు
ఎంతో నమ్మదగిన దేవా (2)

1. మా దేవుడవై మాకిచ్చితివి ఎంతో గొప్ప శుభదినము
మేమందరము ఉత్సహించి సంతోషించెదము (2)
కొనియాడెదము మరువబడని మేలుల జేసెనని (2) ॥స్తుతి॥

2. నీ ఒక్కడవే గొప్ప దేవుడవు ఘనకార్యములు చేయుదువు
నీదు కృపయే నిరంతరము నిలిచియుండునుగా
నిన్ను మేము ఆనందముతో ఆరాధించెదము ॥స్తుతి॥

3. నూతనముగా దినదినము నిలుచు నీదు వాత్సల్యత మాపై
ఖ్యాతిగ నిలిచే నీ నామమును కీర్తించెదమెప్పుడు
ప్రీతితో మా స్తుతులర్పించెదము దాక్షిణ్య ప్రభువా ॥స్తుతి॥

4. నీవే మాకు పరమ ప్రభుడవై నీ చిత్తము నెరవేర్చితివి
జీవము నిచ్చి నడిపించితివి నీ ఆత్మ ద్వారా
నడిపించెదవు సమభూమిగల ప్రదేశములో నన్ను ॥స్తుతి॥

5. భరియించితివి శ్రమలు నిందలు ఓర్చితివన్ని మా కొరకు
మరణము గెల్చి ఓడించితివి సాతాను బలమున్
పరమునుండి మాకై వచ్చే ప్రభుయేసు జయము ॥స్తుతి॥

**84. (727)**
"చెప్పశక్యముగాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము"
2 కొరింథీ 9:15
పల్లవి: పొందితిని నేను ప్రభువా నీ నుండి ప్రతి శ్రేష్ఠ యీవిని ఈ భువియందు

1. జీవితయాత్రలో సాగివచ్చితిని ఇంతవరకు నాకు తోడై యుండి
ఎబినేజరువై యున్న ఓ యేసు ప్రభువా నా రక్షణ కర్తవు నీవైతివి॥పొందితిని॥

2. గాలి తుఫానులలో నుండి వచ్చితిని అంధకారశక్తుల ప్రభావమునుండి
నీ రెక్కల చాటున నను దాచితివయ్యా నీవే ఆశ్రయ దుర్గంబైతివి ॥పొందితిని॥

3. కష్టదుఃఖంబులు నాకు కలుగగా – నను చేరదీసి ఓదార్చితివే
భయభీతి నిరాశలయందున ప్రభువా బహుగా ధైర్యంబు నాకొసగితివి॥పొందితిని॥

4. నా దేహమందున ముల్లునుంచితివి సాతానుని దూతగా నలుగగొట్టన్
వ్యాధి బాధలు బలహీనతలందు నీ కృపను నాకు దయచేసితివి ॥పొందితిని॥

5. నీ ప్రేమచేత ధన్యుడనైతిని – కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను
కష్టపరీక్షల యందున ప్రభువా జయజీవితము నాకు నేర్పించితివి ॥పొందితిని॥

**85. (729)** "ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు" 1పేతురు 2:23

పల్లవి: పూజనీయు దేసు ప్రభు పలునిందల నొందితివా నాకై పూజనీయు దేసు ప్రభు

1. నీ స్వకీయులే నిందించిన – నిన్నంగీకరించక పోయిన
   ఎన్నో బాధ లొందితివా నాకై సన్నుతింతును నీ ప్రేమకై ॥పూజనీ॥

2. సత్యము మార్గము మరి జీవమై – నిత్య జీవమియ్యను వచ్చితివి
   వంచకుడవని నిన్ను నిందించిర ఓ దయామయ నజరేయుడ ॥పూజనీ॥

3. యూదా గోత్రపు ఓ సింహమా – ఆద్యంత రహితా దైవమా
   అధములు నిన్ను సమరయుడనిర నాధుడా నిన్ను బహు దూషించిరా ॥పూజనీ॥

4. దూషించు శత్రుసమూహములన్ – దీవించి ఎంతో క్షమించితివి
   దూషకుడవని నిన్ను దూషించిర దోష రహితుడా నా యేసు ప్రభు ॥పూజనీ॥

5. దయ్యములు నిను జూచి వణికినను దయ్యముల పారద్రోలినను
   దయ్యములు పట్టిన వాడనిర ఓ దయామయ నా యేసు ప్రభు ॥పూజనీ॥

6. మధురం నీ నామం అతి మధురం మధుర గీతముతో నిన్నారాధింతును
   వధియింపబడితివ యీ పాపికై వందితా ప్రభు నిన్ను పూజింతును ॥పూజనీ॥

**86. (736)** "అతడు మందిరమునకును, బలిపీఠమునకును చుట్టు ఆవరణమును ఏర్పరచి, అవరణ ద్వారపు తెరనువేసెను. అలాగున మోషే పని పూర్తి చేసెను" నిర్గమ 40:33

పల్లవి: యేసు ప్రభుని సంకల్పములు మారవు ఎన్నటికి
మహా ప్రభావము ఆయనకే యుగయుగముల వరకు

1. మోషేను ఏర్పరచుకొనె తన ప్రజలను విడిపింప
   చేసెనుగ ఘనకార్యములు వారి మార్గములో
   త్రోసినను నడిపించెను వారిని విసుగక తన త్రోవ ॥యేసు॥

2. కొండపై చూపిన విధముననే మందిరమును నిలిపె
   ఆవరణము నేర్పరచెను నిండుగ తెరవేసె
   దేవుని కార్యములను మోషే సంపూర్ణము చేసె ॥యేసు॥

3. మందిరపని అంతయును సంపూర్ణము చేయగనె
   సుందరముగ నొక మేఘము గుడారమును కమ్మె
   మందిరమంతయు యెహోవా తేజస్సుతో నిండెన్ ॥యేసు॥

4. నావన్నియును నీవేగదా అమరుడవగు దేవా
   నీవన్నియు నాకిచ్చితివి నీ కృపను బట్టి
   మహిమ పరతును ఎల్లపుడు ఇహపరములయందు ॥యేసు॥

5. పరిశుద్ధ జనమా పాడెదము క్రీస్తు ప్రభుని బట్టి
   పరిశుద్ధ దేవుని చిత్తమును నెరవేర్చుచు ఇలలో
   నిరతము మహిమ స్తుతిఘనత చెల్లించెద మెపుడు ॥యేసు॥

**87. (762)** ఆదికాండము 15:1; కీర్తన 89:34; దానియేలు 7:14

పల్లవి: కృపాతిశయముల్ ఓ నా యెహోవా నిత్యమున్ కీర్తింతును
తరతరములకు నీ విశ్వాస్యతన్ – తెలియజేసెదను

1. యెహోవా వాక్కు దర్శనమందు అబ్రామునకు వచ్చెను
అబ్రామా భయపడకు – (2) నీ కేడెమును బహుమానము నేనైయున్నాననెను –(2) ॥కృపా॥

2. నా నిబంధనన్ ఏ నాటికిన్ రద్దుపరచనని పల్కెన్ – మార్చవు నీ మాటను
నీ పెదవులతో పల్కిన దానిని ధృడము చేతువు ॥కృపా॥

3. శాశ్వతమైనదా ప్రభుత్వము – తొలగిపోదే నాటికిన్ లయము కాదు ఆ రాజ్యం
మహిమ ఘనత ఆధిపత్యమును నీవాయెన్ నిత్యము ॥కృపా॥

4. నీ నిబంధనన్ దావీదుతోడన్ – లేవీయులతో జేసితివి ఆకాశ తారల వలెన్
సముద్ర ఇసుక రేణువులంతగ జేసెద నంటివి ॥కృపా॥

5. దివారాత్రులలో నా నిబంధన మార్చెదరా మీరు మీరునట్లు
అట్లయిన భంగమగున్ దావీదుతోనే జేసినయట్టి నిబంధననంటివి ॥కృపా॥

6. సింహాసనమున దావీదు – సంతతి యుండకమానదు
లేవీయుల్ యాజకులన్ నా పరిచారకులందరిన్ ఫలియింపజేసెదనంటివి ॥కృపా॥

7. యెహోవా నీ కృప కార్యములన్నియు వీనుల విందుగ నొప్పుచుండె
శ్లాఘింతున్ మనసారగన్ హల్లెలూయా – స్తోత్రములతో కీర్తింతు నిత్యము ॥కృపా॥

**88.**

పల్లవి: ఆరాధనలకు – యోగ్యుడవు స్తుతి గీతంబులకు – పాత్రుడవు ప్రభుయేసు –
నిన్ను పూజింతును మనసార నిన్నే కీర్తింతును ఆరాధనలకు – యోగ్యుడవు

1. భరియించితివి – నా రోగములన్ భరియించితివి – నా వ్యసనములన్
కరిగితివి నాకై కలువరికి పరిహరించితివి – పాప శిక్షన్ ॥ఆరా॥

2. నా యతిక్రమములకై – గాయపడి నా దోషములకై – కొట్టబడి
చిందిన సిలువ – రక్తములో నా దారిద్ర్యము – తొలగించితివి ॥ఆరా॥

3. నశియించిన – నను వెదకితివి నశియించిన – నను లేపితివి
నా శాపమును – చూపించితివి నీ శాంతముతో – క్షమియించితివి ॥ఆరా॥

## 89.

పల్లవి: ఉదయ సాయంత్రములలో
మా స్తుతి స్తోత్రములు ప్రభు

1. నీ సిలువ రక్తమును బట్టి – వాసిగ పరమును తెరచితివి
యేసుప్రభువా నీ ప్రేమ కొరకు
మా స్తోత్రములర్పించెదము ॥ఉదయ॥

2. కృపకనికరములు గల దేవా – ఎప్పుడు మారని మా దేవా
అల్ఫా ఓమేగ నీవే – అర్పింతుము వందనములను ॥ఉదయ॥

3. ఫలభరితముగా జేసితివి – ఇల యౌవ్వన జీవితమెంతో
కలిగించితివెంతో తృప్తి – కలకాలము నీకే స్తుతులు ॥ఉదయ॥

4. నేర్పించితివి వాక్యమును – కూర్చితివి నీ త్రోవలో
బ్రోచి త్రోవ యిదే యనిన – కూర్చి చెల్లింతుము స్తోత్రం ॥ఉదయ॥

5. రాజాధి రాజువు నీవే – పూజాధికారివి నీవే
పూజింతుము నిన్నే యిలలో – ముజ్జగములలో హల్లెలూయా

## 90.

పల్లవి: మహోన్నతుడా నీ కార్యములు – అతి గంభీరంబులు
సర్వోన్నతుడా నీకే – మా స్తుతి స్తోత్రంబులు

1. వడిగా ప్రవహించు నదిని బోలి మమ్ము నడిపింపజేసి – అభివృద్ధిపరచి
తోడైయుండి నీ సంఘమును – ఆశీర్వదించితివి నీకే స్తోత్రములు ॥మహో॥

2. నీ పనుల కొరకై – బలహీనుల బలపరచి నీ మందిరమును – ప్రభువా కట్టించి
నీ కార్యములు నెరవేర్చితివి – ఘనుడగు మా దేవా పొగడెదము నిన్ను ॥మహో॥

3. వ్యాపింప జేసితివి – కుడి ఎడమలకు మమ్ము విశాలపరచితివి – మా గుడారమును
నీ మహాత్మ్యమును కనుపరచి మహిమను పొందితివి – నిన్నె స్తుతించెదము ॥మహో॥

4. ప్రతి నిమిషము మమ్ము – నీ భద్రతలో నుంచి శత్రువు రాకుండ – నీ యింటిని గాచి
మాకాశ్రయ దుర్గము నీవైతివి నమ్మదగిన ప్రభువా – ఆరాధించెదము ॥మహో॥

5. ఇశ్రాయేలు వలె – చిగిరింపజేసితివి భూలోకమునెల్ల – ఫలభరితము జేయ
నీ సేవకులుగ – మమ్ము జేసితివి పూజ్యుండగు యేసు – కొనియాడెదమెపుడు ॥మహో॥

**91. (175)** "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము........" కీర్తనలు 103:1

పల్లవి: స్తుతియించు ప్రియుడా – సదా యేసుని ఓ ప్రియుడా సదా యేసుని

1. నరకము నుండి – నను రక్షించి పరలోకములో చేర్చుకున్నాడు
ఆనంద జలనిధి నానందించి – కొనియాడు సదా యేసుని

2. సార్వత్రికాధి – కారి యేసు నా రక్షణకై – నిరు పేదయాయె ॥ఆనంద॥

3. పాప దండన – భయమునుబాపి పరమానందము – మనకొసగెను ॥ఆనంద॥

4. మన ప్రియ యేసు – వచ్చుచున్నాడు మహిమ శరీరము – మన కొసగును ॥ఆనంద॥

**92. (177)** "దేవుడు నమ్మకమైనవాడు " 1 కొరింథీ 10:13

పల్లవి: నమ్మకమైన నా ప్రభు నిన్ను నే స్తుతింతును – నిన్ను నే స్తుతింతును

1. కరుణతోడ పిల్చియు – స్థిరపరచి కాపాడిన స్థిరపరచిన నా ప్రభున్ – పొగడి నే స్తుతింతును ॥నమ్మ॥

2. ఎన్నోసార్లు నీ కృపన్ – విడిచియుంటినో ప్రభు మన్ననతోడ నీ దరిన్ – చేర్చి నన్ క్షమించితివి ॥నమ్మ॥

3. కృంగియుండు వేళలో – పైకి లేవనెత్తితివి భంగపర్చు సైతానున్ – గెల్చి విజయమిచ్చితివి ॥నమ్మ॥

4. నాకాశ్రయ శైలమై – కోటగా నీవుంటివి ప్రాకారంపు యింటివై – నన్ను దాచియుంచితివి ॥నమ్మ॥

5. సత్య సాక్షివైయుండి – నమ్మదగిన వాడవై నిత్యుడౌ మా దేవుడా – ఆమేనంచు పాడెద ॥నమ్మ॥

**93. (178)** "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?" రోమా 8:35

పల్లవి: రక్షకుడా యేసుప్రభో స్తోత్రము దేవా స్వచ్ఛమైన నిత్యప్రేమ చూపిన దేవా

1. దేవుడే నా పక్షమైన విరోధెవ్వడు? దూతలైనను – ప్రధానులైనను
ప్రభువు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? క్రీస్తు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? ॥రక్షకు॥

2. నరరూపమెత్తి ప్రభువు రిక్తుడాయెను కరువైనను – ఖడ్గమైనను
ప్రభువు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? ॥క్రీస్తు॥

3. సర్వలోక రక్షణకై సిలువనెక్కెను శ్రమయైనను – బాధయైనను
ప్రభువు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? ॥క్రీస్తు॥

4. ఎంచలేని యేసునాకై హింసపొందెనే హింసయైనను – హీనతయైనను
ప్రభువు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? ॥క్రీస్తు॥

5. మరణమున్ జయించి క్రీస్తు – తిరిగి లేచెను మరణమైనను – జీవమైనను
ప్రభువు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? ॥క్రీస్తు॥

6. నిత్యుడైన తండ్రితో నన్ను జేర్చెను ఎత్తైనను లోతైనను
ప్రభువు ప్రేమనుండి నన్ను వేరుచేయునా? ॥క్రీస్తు॥

7. ఎన్నడైన మారని మా యేసుడుండగా ఉన్నవైనను – రానున్న వైనను
ప్రభువు ప్రేమనుండి మమ్ము వేరుచేయునా?
హల్లెలూయ హల్లెలూయా ఆమెన్ హల్లెలూయా ॥రక్షకుడా॥

**94. (181)** “యెహోవా మహాత్మ్యము గలవాడు, ఆయన అధిక స్తోత్రము నొందదగినవాడు” కీర్తనలు 145:3

పల్లవి: యెహోవా మహాత్మ్యము గొప్పది ఎంతో గ్రహింప శక్యము కానిది

1. పరలోక సైన్యమా పరమతండ్రి మహిమను పరాక్రమ క్రియలు తెల్పెదము రారండి
పరిశుద్ధ దేవుని గొప్ప కార్యముల్ పరిశుద్ధ కార్యము ప్రకటింతము ॥యెహోవా॥

2. మహాత్మ్యము గల్గిన దేవుండరుదెంచెను మహిమను విడిచి నరుడుగ జన్మించెన్
ఆహా సిలువలో సాతానును జయించె బాహాటముగా రక్షణ నొసగె మనకు ॥యెహోవా॥

3. తప్పిపోతిమిలలో గొర్రెలను బోలియు తప్పులెన్నో చేసి శిక్షార్హులమైతిమి
అర్పించెను ప్రాణము మంచి కాపరియై గొప్ప రక్షణనిచ్చి ఉద్ధరించెను ॥యెహోవా॥

4. ఆదామునందు పోయె దేవుని మహాత్మ్యము అంధులమై యుంటిమి అజ్ఞానులమైతిమి
నాధుడేసునందు పొందితిమి వెలుగు అధికమైన జ్ఞాన మహిమలొసగె ॥యెహోవా॥

5. పాపముతో నిండిన పాపి నేడే రారమ్ము పాప ఫలితము మరణము సహింతువా
పాపుల రక్షకుడేసు రక్షింప నిలచె తప్పులొప్పుకొనుము నిన్ను రక్షించును ॥యెహోవా॥

6. ప్రధానుల కంటెను అధికారులకన్నా అధికుడు ప్రభువు రాజ్యమేలవచ్చును
అందరకి ప్రభువు శిరస్సైయున్నాడు అందరు పాడెదము హల్లెలూయా పాట ॥యెహోవా॥

**95. (183)** “దేవునియందు భయభక్తులు గలవారలారా మీరందరు వచ్చి ఆలకించుడి, ఆయన నా కొరకు చేసిన కార్యములను నేను వినిపించెదను” కీర్తనలు 66:16

పల్లవి: స్తుతి ప్రసంశ పాడుచు కీర్తింతు నిత్యము మహా రక్షణ నిచ్చియు మనశ్శాంతి నిచ్చెను

1. పాపలోక బంధమందు దాసత్వమందుండ నీ రక్త శక్తిచే ప్రభు విమోచించితివి ॥స్తుతి॥
2. పాప భారముచే నేను దుఃఖము పొందితి నా ప్రభువే భరించెను నా దుఃఖబాధలు ॥స్తుతి॥
3. హృదయాంధకారముచే నేను దారి తొలగితి ప్రభువే జ్యోతి యాయెను సత్య మార్గము చూపె ॥స్తుతి॥
4. పెంటకుప్ప నుండి నన్ను లేవనెత్తితివి దరిద్రుడనైన నన్ను రాజుగ జేసితివి ॥స్తుతి॥

**96. (184)** “యధార్ధముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించుకాలము వచ్చుచున్నది” యోహాను 4:23

పల్లవి: భజియింప రండి ప్రభుయేసుని ఆత్మ సత్యములతో ప్రేమామయుని పరమ తండ్రిని

1. పాప క్షమాపణ మనకిచ్చెను మనల విమోచించె రక్తముతో జయము జయము మన ప్రభుకే ॥భజి॥
2. ఆత్మ మందిర ప్రత్యక్షత నొసగెన్ నేత్రము తెరచెను యేసుని చూడ ఆశ్చర్యకరుడు సదాకాలము ॥భజి॥
3. ఘనత పొంద సదా రాజ్యము నిచ్చె స్వాస్థ్యము పొంద వారసులమైతిమి హోసన్నా హోసన్నా విజయునకే ॥భజి॥
4. జగమును జయించే జీవితమునిచ్చె సిలువ శక్తిచే మనలను గాచెగా స్తుతులర్పింతుము ముక్తి దాతకే ॥భజి॥
5. సంఘము ప్రభుని చేర తేరి చూచెగా సదా కాలమాయనతో నుండ నెప్పుడు సాగిలపడెదము సృష్టికర్తకే ॥భజి॥

**97. (185)** "అనుదినము ఆయన మా భారము భరించుచున్నాడు" కీర్తనలు 67:19

పల్లవి: అనుదినము మా భారము – భరించే దేవా అనిశము నీ మేళ్ళతో – నింపుచున్నావు

1. సన్నుతించు మనిశము – నా ప్రాణమా యేసుని
పరిశుద్ధ నామమును – పొగడు మెప్పుదు
ఒంటె బరువు దీవెనలు – వీపున మోపె ॥అను॥

2. నా శరీరమున ముల్లు – బాధ పరచుచుండగా
వేదనతో వేడగా – ధైర్యమిచ్చితివి
నా కృప నీకెల్లప్పుడు – చాలునంటివి ॥అను॥

3. అపరాధముతో మేము చిక్కుకొని యుండగా
నీ రక్తముచే మమ్ము – విమోచించితివి
నీదు కృపా మహదై – శ్వర్యంబును బట్టి ॥అను॥

4. అన్నిటిలో నెప్పుడు – సకల సంపదలతోను
సమృద్ధితో మమ్ములను – సాకుచుంటివి
కృపా క్షేమములను మాపై – కుమ్మరించితివి ॥అను॥

5. సర్వ వేళల సంతృప్తిని – నేర్పినావు మాకిల
సకలంబును చేయుటకు శక్తి నిచ్చితివి
బలపరచుము నిన్ను బట్టి – బలుడగు దేవా ॥అను॥

**98. (186)** "ఈయన సమస్తమును బాగుగా చేసి యున్నాడు" మార్కు 7:37

పల్లవి: భక్తులారా స్మరియించెదము ప్రభు చేసిన మేలులన్నిటినిఅడిగి ఊహించు వాటికన్న మరి సర్వము చక్కగ జేసె

1. శ్రీయేసే మన శిరస్సైయుండి, మహా బలశూరుండు
సర్వమునిచ్చెను తన హస్తముతో ఎంతో దయగలవాడు ॥భక్తు॥

2. గాలి తుఫానులను గద్దించి, బాధలను తొలగించె శ్రమలలో
మనకు తోడైయుండి బయలు పరచె తన జయమున్ ॥భక్తు॥

3. జీవనదిని ప్రవహింపజేసె, సకల స్థలంబులయందు
లెక్కకు మించిన ఆత్మల తెచ్చె – ప్రభువే స్తోత్రార్హుండు ॥భక్తు॥

4. అపోస్తలుల, ప్రవక్తలను, సువార్తికులను యిచ్చే
సంఘము అభివృద్ధిని చెందుటకు సేవకులందరినిచ్చె ॥భక్తు॥

5. మన పక్షమున తానే పోరాడి సైతానును ఓడించె
ఇంతవరకును ఆదుకొనెనుగా – తన మహాత్మ్యముజూపె ॥భక్తు॥

6. ఈ భువియందు జీవించుకాలం, బ్రతికెదము ప్రభు కొరకే
మనమాయన కర్పించుకొనెదముఆయన ఆశయమదియే ॥భక్తు॥

7. కొంచెము కాలమే మిగిలియున్నది, ప్రభువును సంధించుటకై
గనుక మనము నడుచుకొనెదము ప్రభు మార్గములయందు ॥భక్తు॥

**99. (187) "యెహోవా..... నా ఉన్నత దుర్గము" కీర్తనలు 18:2**

పల్లవి: యేసు ప్రభును స్తుతించుట – యెంతో యెంతో మంచిది

1. మహోన్నతుడా నీ నామమును
స్తుతించుటయే బహు మంచిది
హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా

2. విలువైన రక్తము – సిలువలో కార్చి
కలుషాత్ముల మమ్ము – ప్రభు కడిగెను ॥హల్లెలూయ॥

3. ఎంతో గొప్ప రక్షణ నిచ్చి
వింతైన జనముగ మము జేసెను ॥హల్లెలూయ॥

4. మా శైలము మా కేడెము
మా కోటయు మా ప్రభువే ॥హల్లెలూయ॥

5. ఉన్నత దుర్గము రక్షణ శృంగము
రక్షించువాడు మన దేవుడే ॥హల్లెలూయ॥

6. అతి సుందరుడు అందరిలోన
అతి కాంక్షణీయుడు అతి ప్రియుడు ॥హల్లెలూయ॥

7. రాత్రింబవళ్ళు వేనోళ్ళతోను
స్తుతించుటయే బహు మంచిది ॥హల్లెలూయ॥

**100. (191) "జీవాహారము నేనే..... దప్పిగొనడు" యోహాను 6:35**

పల్లవి: యేసుప్రభు నీ ముఖ దర్శనముచే
నా ప్రతి యాశను తీర్చుకొందును

1. నీవే నాకు జీవాహారము నిన్ను సమీపించువారే మాత్రము
ఆకలి గొనరిల ఆదర్శుడవు ॥యేసు॥

2. నీ మందిర సమృద్ధివలన నా మది నెప్పుడు తృప్తి పొందితిని
ఆనంద జలమును త్రాగించుచున్నావు ॥యేసు॥

3. నీవే నాకు జీవపు మార్గము నీ సన్నిధిని పూర్ణానందము
కలదని నిన్ను ఘనపరచెదను ॥యేసు॥

4. ఆశతో నిండిన నా ప్రాణమును ఆకలిగొనిన నాదు ఆత్మను
మేలుతో నీవు తృప్తిపరచితివి ॥యేసు॥

5. నీ సంతోషము నాకొసగితివి నా సంతోషము పరిపూర్ణముగ
కావలయునని కోరిన ప్రభువా ॥యేసు॥

6. నా జీవిత కాలమంతయును నీ ఆలయములో నివసించుచు
హల్లెలూయ పాటను పాడెద ప్రభువా॥యేసు॥

**101. (192)** "పరిశుద్ధులలో  ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్య మెట్టిదో" ఎఫెసీ 1:18
పల్లవి: జయమనిపాడు జయమనిపాడు ప్రభుయేసునకే మహాదేవుండు విశ్వవిధాత రక్షకుడాయనే

1. ఆదియంతము అల్ఫ ఓమేగ ఆయనే ప్రభువు
ఆయనయేగా రానున్నవాడు శక్తిమంతుడు ॥జయ॥

2. ప్రభుయేసునందు మమ్మును పిలిచి ఏర్పరచుకొనెను
ప్రేమతో మమ్ము పవిత్రపరచి నిర్దోషులుగ తీర్చె ॥జయ॥

3. యేసులో మమ్ము రక్తముద్వారా విమోచించితివి
యెంతో కృపతో మమ్మును కడిగి మన్నించినావుగా ॥జయ॥

4. యేసులో మాకు యే శిక్షలేదు భయము బాసెగా
వాసిగ మరణ బలము తొలగించి పాపము బాపెగా ॥జయ॥

5. క్రీస్తులో మమ్ము నూతన పరచి తండ్రిని తెలిపెను
కరుణించి మమ్ము అంగీకరించె ఎంతో అద్భుతము ॥జయ॥

6. మా స్వాస్థ్యమునకు సంచకరువుగా ఆత్మముద్రనిచ్చెను
మనో నేత్రములు వెలిగించి మాకు గొప్ప నిరీక్షణ నిచ్చె ॥జయ॥

7. ప్రభు క్రీస్తులో వాడబారని స్వాస్థ్యముగనైతిమి
పరిశుద్ధులలో మహిమైశ్వర్యంబు యెంతో గొప్పది ॥జయ॥

**102. (590)** "యెహోవా మనకు చేసిన వాటన్నిటిని బట్టి...నేను ప్రకటన చేసెదను" యెషయా 63:7
పల్లవి: యెహోవాయె మనకందరికి  ఎన్నియో మేలుల జేసెన్ తన కృప కనికరముల్ స్మరియించి స్తుతించెదము

1. మనమాయన జనము ఆయన సంతతియు
సిలువ మరణము ద్వారా మనకు తనదు జీవము నిచ్చె
ఎంత అద్భుత రక్షకుడు ॥యెహోవాయె॥

2. అడుగు వాటికంటె అధికముగ నిచ్చె
తన నిబంధనను స్థిరపరచె తన వాక్కులు నెరవేర్చె
మాట తప్పని వాడవు ॥యెహోవాయె॥

3. కష్ట దుఃఖములందు పాలివాడాయె
ప్రేమను జూపి ప్రభువే మనల తన రెక్కలపై మోసె
మనతో నుండును నిరతము ॥యెహోవాయె॥

4. ఎన్నిసార్లు ప్రభుని దుఃఖపరచితిమి
అయినను ప్రభువే తన దయజూపి
మనలను క్షమియించెనుగా ప్రేమగల మా తండ్రివి ॥యెహోవాయె॥

5. నీవె మా దుర్గమును కేడెము నీవే
నిన్ను మేము నమ్మియున్నాము మాకు సర్వము నీవే
మేము నీదు ప్రజలము ॥యెహోవాయె॥

## 103. (774)

2దినవృ 6:14; 2దినవృ 6:15

పల్లవి: యెహోవాను స్తుతియించుడి – మీరు యెహోవా నామమును స్తుతియించుడి

అ॥ప॥ యెహోవా సేవకులారా – మీరు స్తుతియించుడి

1. యెహోవా మందిర పునాదిని వేసిన దినమున పలికిన ప్రవక్తల మాటన్
నేటి దినమున వినెడి మీరు ధైర్యము తెచ్చుకొనుడనె ప్రభువు ॥యెహోవా॥

2. పూర్ణ మనస్సుతో సేవించు భక్తుల కరుణతో తన కృపజూపుట మరువని
నిబంధన నెరవేర్చు నీవంటి దేవుడు భూమ్యాకాశములందున లేడని ॥యెహోవా॥

3. ఇల దావీదను పితరుని తోడ సెలవిచ్చిన మాట నెరవేర్చెను ప్రభు
సొలొమోనునందా వాగ్దానములను కన్నుల విందుగా నెరవేర్చెనుగా ॥యెహోవా॥

4. పోవుడి, పోవుడి, తొలగిపోవుడి అపవిత్రమైన దేని ముట్టకుడి
యెహోవా సేవోపకరణములను మోయు వారలగు మీరు శుద్ధి చేసికొనుడి॥యెహోవా॥

5. ఆలకించుడి మీరు తన సేవకుడు వివేకముగా ప్రవర్తించునుగాన
ఉన్నతమైన స్థానమందుండి ఘనుడైనవాడై హెచ్చింపబడును ॥యెహోవా॥

6. పర్వతములపై ఎంతో సుందరములు రాజ్య సువార్తను చాటించువారై
సీయోను! నీ దేవుడేలుచున్నాడని సమాధానమును ప్రకటించు పాదములు ॥యెహోవా॥

7. ఆ నగరములో నుండదు శాపము దేవుని గొఱ్ఱెపిల్ల సింహాసనముండు
సేవింతురు తన దాసులాయనను రవితేజులై దివి రాజ్యమునందు ॥యెహోవా॥

## 104 (194)

"తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు
భయభక్తులుగల వారి యెడల జాలిపడును" కీర్తన 103:13

పల్లవి: ఎంతజాలి యేసువా యింతయని యూహించలేను

1. హానికరుడ హింసకుడను – దేవదూషకుడను నేను అవిశ్వాసినైన నన్ను – ఆదరించినావుగా ॥ఎంత॥

2. రక్షకుండా నాకు బదులు – శిక్షననుభవించినావు సిలువయందు సొమ్మసిల్లి – చావొందితివి నాకై ॥ఎంత॥

3. ఏమి నీకర్పించగలను – ఏమి లేని వాడనయ్య రక్షణంపు పాత్రనెత్తి – స్తోత్రమంచు పాడెదా ॥ఎంత॥

4. నీదు నామమునకు యిలలో – భయపడెడు వారి కొరకై నాథుడా నీవిచ్చుమేలు – ఎంత గొప్పదేసువా ॥ఎంత॥

5. నేను బ్రతుకు దినములన్ని – క్షేమమెల్ల వేళలందు నిశ్చయముగ నీవు నాకు – ఇచ్చువాడా ప్రభువా ॥ఎంత॥

6. నాదు ప్రాణమునకు ప్రభువా –సేద దీర్చువాడ వీవు నాదు కాపరివి నీవు – నాకు లేమి లేదుగా ॥ఎంత॥

7. అందరిలో అతి శ్రేష్ఠుండా – అద్వితీయుడగు యేసయ్యా హల్లెలూయ స్తోత్రములను – హర్షముతో పాడెద॥ఎంత॥

## 105. (196)

"భయపడకుడి" మత్తయి 14:27 "నీవు నా సొత్తు" యెషయా 48:1

పల్లవి: దేవాది దేవా – ప్రభువుల ప్రభూ రాజుల రాజా – హల్లెలూయా

1. నీ రక్తముతో విమోచించి నీ రక్తముతో సంపాదించి
పరలోక రాజ్య ప్రజలతో జేర్చి పరలోక పాటన్ నా కొసగితివి ॥దేవా॥

2. జీవిత నావలో తుఫానురేగ భయపడకుడని అభయమునిచ్చి
జయప్రదముగా నన్ను నడిపించి జయజీవితము నా కొసగుచున్న ॥దేవా॥

3. పేరు పెట్టి నన్ ప్రేమతో పిలచి కరుణతో నీ సొత్తుగా నన్ను జేసి
అరమర లేక నన్నాదరించి పరలోక దర్శనంబిచ్చితివి ॥దేవా॥

4. మరణపాత్రులం యిద్దరిణిలోన దురిత ఋణముల స్మరణను మాన్పి
ఏర్పరచుకొంటివి నేర్పుతో మమ్ము నీ రాజ్యమందు రాజులన్ చేసి ॥దేవా॥

5. శోధన గాధల కష్టములలో నా దుఃఖములలో నే నేడ్వకుండా
నీ దయ నాపై నిండార నింపి ఓదార్చి నన్ను నీ దారినడుపు ॥దేవా॥

6. ప్రతి వత్సరము దయతోడ నింపున్ ప్రభుజాడలు సారము జల్లున్
ప్రతి బీడునూ సారము చిలకన్ ప్రతి పర్వతము ఆనందించున్ ॥దేవా॥

7. పరలోక పరిశుద్ధ సంఘంబు యెదుట సర్వశక్తిగల క్రీస్తుని యెదుట
పరలోక నూతన గీతము పాడ జేర్చితివి నన్ నీ జనమునందు ॥దేవా॥

## 106. (197)

నిర్గమ 19:5; 1పేతురు 2:9

పల్లవి: జై జై యేసురాజా జై జై – రాజాధిరాజా నీకే జై జై

1. పాపకూపములో బడియున్న – నన్ను జూచి చేయి జాచి చక్కగా దరికి జేర్చితివి ॥జై జై॥
2. సిలువ రక్తముతో నన్ను కడిగి – పాపమంతా పరిహరించిన పావనుడగు నా ప్రభుయేసు ॥జై జై॥
3. నీతి హీనుడనైన నాకు – నీతి రక్షణ వస్త్రములను ప్రీతితో నొసగిన నీతి రాజా ॥జై జై॥
4. మంటి పురుగునైన నన్ను – మంటినుండి మింట జేర్చిన – మహా ప్రభుండా నీకే జై జై ॥జై జై॥
5. పాపశాపగ్రస్తుడనైయుండ – నన్ను గూడ నీ స్వకీయ సంపాద్యముగా జేసితివి ॥జై జై॥
6. రాజులైన యాజకగుంపులో – నన్ను గూడ నీ సొత్తైన పరిశుద్ధ జనములో జేర్చితివి ॥జై జై॥
7. తల్లియైన మరచిన మరచును – నేను నిన్ను మరువనననిన నమ్మకమైన నా ప్రభువా ॥జై జై॥
8. అధిక స్తోత్రార్హుడవైన – ఆది యంతములేని దేవా యుగా యుగములకు నీకే జై జై ॥జై జై॥

## 107. (201)

"యెహోవా కనుదృష్టి లోకమందంతటట సంచారము చేయుచున్నది" 2 దినవృ 16:9

పల్లవి: స్తోత్రించి కీర్తింతుము – ఘనపరచెదము – కొనియాడెదము ఆదరించి – కాపాడువాడు – ఈడేర్చువాడు

1. మనకింత వరకు సహాయపడెన్ తానప్పగించుకొనె మనకై
మనల నడిపెను సుఖముగను తనదు సత్యము నేర్పించి కనుపాపగ కాచె ఆ.... ॥స్తోత్రించి॥

2. ఈ ధరలోని నరులలో యధార్ధ హృదయులకు ముదమున తన చిత్తము తెలుపున్
పదిలముగ ప్రభు కన్నులు పృధివిని పరుగెత్తు ఆ... ॥స్తోత్రించి॥

3. అన్ని సమయములలో – కన్నులతో బోధించును నన్ను మార్చెను తప్పినన్
పెన్నుగ హృదయము నాదరించె అన్న గురుయేసు ఆ.. ॥స్తోత్రించి॥

4. అగ్నివంటి కన్నులు – విఘ్నములనుండి విడిపించు తగిన సహాయము చేయును
ఎక్కాలమందును కునుకవు మక్కువ పిల్లలకు ఆ.. . ॥స్తోత్రించి॥

5. హాగరును చూచిన కన్నులు – అనేకుల చూచెను ఇశ్రాయేలుల కనికరించె
ఎజ్రాకు సహాయపడెన్ నిద్రించవు నెపుడు ఆ... ॥స్తోత్రించి॥

6. నీతిమంతుల జూచె – దాదిబోలె కాచెన్ జ్యోతుల వలె నుండును
అతి బలమిచ్చు అవసరతన్ క్షితి నిను విడువడు ఆ... ॥స్తోత్రించి॥

7. ఏడు కన్నులు గలవాడు – నేడు నాడు కాపాడును ఎడతెగని చెడుగుల బాపున్
రేడుల నేర్పరచువాడు పాడుడి హల్లెలూయ ఆ.... ॥స్తోత్రించి॥

## 108. (202)

"నా రక్షణ కర్తయైన నా దేవుని యందు నేను సంతోషించెదను"
హబక్కుకు 3:18

పల్లవి: స్తోత్రించి కీర్తించెదము హల్లెలూయ స్తుతి – చెల్లించి యుల్లసింతుము హల్లెలూయ

అ॥ప॥ గడిచిన కాలమెల్ల – కంటిపాపవలె కాచెను ప్రభువు మమ్ము హల్లెలూయ – ప్రభున్

1. పాపమును బాపినాడు హల్లెలూయ మన శాపమును మాపినాడు హల్లెలూయ
కన్నతల్లివలెనె – కనికరించెను మమ్ము యెన్న తరమా ప్రేమ హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

2. తల్లియైన మరచినను హల్లెలూయ – తాను ఎన్నడైన మరచిపోడు హల్లెలూయ
ఎల్లయీవుల నిచ్చి – యుల్లాస మొసగును కొల్లగ మనల కోరి హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

3. శోధన కాలములందు హల్లెలూయ – మన వేదన కాలములందు హల్లెలూయ
నాధుడు యేసు మన చెంతనుండ నిల చింత లేమియురావు హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

4. ఘోర తుఫాను లెన్నెన్నో హల్లెలూయ – బహు ఘోరముగ లేచినను హల్లెలూయ
దోనెయందున్న యేసు – దివ్యముగను లేచి ధాటిగా వాటి నణచు హల్లెలూయ ప్రభున్ ॥సోత్రించి॥

5. సర్వలోకమునందున హల్లెలూయ – నన్ను సాక్షిగ నుంచెను యేసు హల్లెలూయ
చేరిన వారినెల్ల కోరి ప్రేమించు నేసు చేర్చును కౌగిటిలో హల్లెలూయ – ప్రభున్ ॥స్తోత్రించి॥

**109. (203)** "నీవు ఎంతైన నమ్మదగినవాడవు" విలాప వాక్యములు 3:23

పల్లవి: మా దేవా మా దేవా నీదు విశ్వాస్యత చాల గొప్పది

1. దయామయుండగు తండ్రివి నీవే తల్లిని మించిన దాతవు నీవే
మాయా మమతల గాథల నుండి మమ్ములను రక్షించితివి ॥మా దేవా॥

2. కోడి పిల్లలను కాసెడు పగిది ఆపదలన్నింటి బాపితివయ్యా
సర్వకాలములయందున నీకే చక్కగ సంస్తుతులగు నీకే ॥మా దేవా॥

3. సింహపు పిల్లలు ఆకలిగొనిన సింహపు బోనులో నను వేసినను
సిగ్గు కలుగకుండగ నను నీవు గాపాడుచున్నా వీ యిలలో ॥మా దేవా॥

4. మరణ లోయనందున నేనున్న తరుణములు నాకు విరోధమైన
చరణముల్ పాడెడు విధమున నీవు నన్నోర్చుచున్నావుగా ॥మా దేవా॥

5. వ్యాధులు నన్ను బాధించినను వ్యాకులములు హృదయములో నున్న
వదలవు నన్నిల అనాధునిగ ఎప్పుడు నను బ్రోచుచు నుందువుగా ॥మా దేవా॥

6. నీదు సత్యమాకాశము కంటె అత్యున్నతముగ స్థాపించబడె
నీదు సత్యమును నీచుడగు నా కనులకు ప్రత్యక్ష పరచితివి ॥మా దేవా॥

7. పర్వతంబులు తొలగిన గాని పలువిధ కొండలు తత్తరిల్లినను
పావనుడా నీదు వెల లేనియట్టి కృప నను విడువదు హల్లెలూయా ॥మా దేవా॥

**110. (207)**

"నీవు ఎంత్తైన నమ్మదగిన వాడవు"

విలాప వాక్యము 3:23

పల్లవి: ఆనందముగా యెహోవా నీ కృపలన్ని అన్ని కాలంబులందు కీర్తించెదన్

1. చావు గోతినుండి లేవనెత్తి నాకు జీవమిచ్చిన జీవదాత
వివరింతునే నీదు విశ్వాస్యత నెంతయో సవ్యంబుగా ఈ భువియందున్ ॥ఆనంద॥

2. సింహపు పిల్లలు – ఆకలిగొనును యెహోవా సహాయుడందరికి
ఇహమందున ఏ మేలు కొదువయుండదు ఆహా! ఏ మందు నీ విశ్వాస్యతన్ ॥ఆనంద॥

3. ఎన్నెన్నో శోధన బాధలు రేగి నన్ను కృంగదీయ పోరాడినన్
ఘనమైన నీ విశ్వాస్యతన్ నాకు చూపిన కన్న తండ్రీ నిన్ను కొనియాడెదన్ ॥ఆనంద॥

4. చావు చీకట్ల లోయలందున జీవపు వెలుగై త్రోవజూపి
దేవా తోడై నడిపించితివి నీ కృపన్ వివరించెదన్ నీ విశ్వాస్యతన్ ॥ఆనంద॥

5. నీతిన్యాయంబులు – ఆధారములై నీ సింహాసనమున – నిలచినవి
నిత్య కృపా సత్యంబులు నీదు సన్నిధిన్ నిరతంబు వెలసి నిలచినవి ॥ఆనంద॥

6. పర్వతంబులు – పారిపోయినను ఉర్విలో మార్పు – కలిగినను
తరుణములు విరోధముగ పై లేచిన స్మరియించెద నీ విశ్వాస్యతన్ ॥ఆనంద॥

**111. (214)** "ఇంతవరకు యెహోవా మనకు సహాయము చేసెను" 1 సమూయేలు 7:12

పల్లవి: దేవుని స్తుతించ రండి గత సంత్సరమున కాపాడెన్

అ॥ప॥ కీడు మనలను చేరకను – కోటి కీడుల నుండి కాపాడినట్టి – మహా

1. కోట్ల కొలది మరణించిరి మన మిచ్చట చేరి యున్నాము కష్టముల బాపి మనల నింక
జగమున జీవితులుగ నుంచినట్టి – మహా ॥దేవుని॥

2. ఎన్ని కీడుల మనము చేసిన నన్ని మేళ్ళను చేసెనుగా నిరతము కాచి చక్కగను
ప్రభు ప్రేమతో కాచినందున స్తుతి చేసి ॥దేవుని॥

3. ఏకముగా పాడి హర్షముతో లెక్కలేని మేలులకై ఆత్మ దేహములను బలిగ
నిపుడేసు కర్పించెద మేకముగా – చేరి ॥దేవుని॥

4. వత్సరారంభమున నిను మేమొక్కటిగా నారాధింప మరియ కుమారా కృపనిమ్ము
మా జీవితకాలమంతయు పాడి – మహా ॥దేవుని॥

5. భూమియందలి మాయలనుండి సైతానుని వలలో నుండి ఆత్మతో నిను సేవింప
నిపుడేలుమనుచు బ్రతిమాలెదము – కూడి ॥దేవుని॥

6. ప్రతి సంవత్సరమును మము జూడుము దుర్గములో మము చేర్చుమయ్యా
దాటునపుడు నీ సన్నిధిని – చూపి ధైర్యమునిచ్చి ఓదార్చుమయ్యా – మహా ॥దేవుని॥

7. స్తోత్రింతుము ప్రభువా నీ పదముల సకలాశీర్వాదములనిమ్ము
ప్రేమతో ప్రభుతో నుండ నెట్టి యాపదలేక బ్రోవు మామెన్ – ప్రభు ॥దేవుని॥

**112. (218)** మార్కు 4:39; మత్తయి 14:27; కీర్తనలు 107:29

పల్లవి: ప్రభువా పాడెద నొక స్తుతిగీతం – ప్రేమించి రక్షించితివి

1. గత వత్సరంబులోన – కాపాడి నడిపినావు
నూతన వత్సరమున – స్తుతియింప జేసినావు ॥ప్రభువా॥

2. యేసయ్యా పలికితివి – ఆ సముద్ర పొంగులలో
నిశ్శబ్దముగా యూర – కుండుము నిమ్మళముగా ॥ప్రభువా॥

3. భయపడిన శిష్యులతో – రయముగా పలికితివి
భయపడకుడి నేనే – ధైర్యము తెచ్చుకొనుడి ॥ప్రభువా॥

4. తుఫానురేగె త్వరలో – తరంగములు లేచె
ఆపితివయ్యా దేవా – ఆపద బాపితివి ॥ప్రభువా॥

5. ముండ్లకు బదులు గొంజి – దేవ దారులు మొలచు
ఉండును సూచనలుగా – నిత్యంపు ఖ్యాతిగాను ॥ప్రభువా॥

6. అభివృద్ధి జేసెదవు – ప్రభువైన యేసు దేవా
అధికంబు మేలులతో మునుపటికంటె మరల ॥ప్రభువా॥

**113. (219)**

హెబ్రీ 7:25; హెబ్రీ 2:18; యూదా 24

పల్లవి: ఓ భక్తులారా మనమందరము
నిత్యము యేసుని స్తుతియించెదము

1. గత కాలమున మన ప్రభుయేసు నూతన దీవెనలను
ఖ్యాతిగా నొసగె – మనకు స్తుతియించెదమేసుని
నూతన అనుభవములతో – ఖ్యాతిగ సర్వశక్తుని ॥ఓ॥

2. శక్తిమంతుడు మన ప్రభుయేసు నిత్యమును దీవించును
రక్షించును మనలను తానే – సంపూర్ణముగా కాయున్
సత్యవంతుడు మన ప్రభువు – మాట తప్పని మహారాజు ॥ఓ॥

3. ఎన్ని శోధనలు భువినున్న – తానె మనలను విడిపించును
శోధింపబడెను యేసు తన సహాయము నొసగున్
కనుపాపవలె ప్రభువు కాయున్–నిత్యము నిలుచు మనతో ॥ఓ॥

4. శక్తిమంతుడు మన ప్రభుయేసు – తొట్రిల్లకుండ కాపాడును
నిర్దోషులనుగా – ప్రభువు నిలుపును తన మహిమతో
తలచుము తన కృపలను – ఎన్నడు విడువడు మనల ॥ఓ॥

5. కృంగిన భక్తులారా మీరు – భంగపర్చ శత్రువుపై
జగముపై చాటుడి జయము – జయము జయమని ప్రభుకే
యుగయుగములు మన ప్రభుకే–హల్లెలూయ గీతములతో ॥ఓ॥

**114. (220)**

"నీకు ఏ కీడు తగులదు" యోబు 5:19
"యెహోవా అను నేను కాపు చేయుచున్నాను,
దివారాత్రము దాని కాపాడుచున్నాను" యెషయా 27:3

పల్లవి: మేము భయపడము ఇక మేము భయపడము ఏ కీడు రాదని యేసే చెప్పెను మాకు ॥మేము॥

1. దైవభ్రష్టులమైన మమ్ము దివ్యంపుగా రక్షించె దివారాత్రులు దేవుడే కాయును ॥మేము॥
2. శత్రుకోటి మమ్ముజుట్టన్ పాతాళము మ్రింగజూడన్ నిత్యుడు యేసు నిత్యము కాయును ॥మేము॥
3. అగ్ని పరీక్షల యందు వాగ్దానమిచ్చె మాతో నుండ యే ఘడియైనను విడువక కాయును ॥మేము॥
4. బలమైన ప్రభు హస్తములు వలయమువలె మమ్ము జుట్టి పలువిధములుగా కాపాడుమమ్ము ॥మేము॥
5. కునుకడు మన దేవుడు యెన్నడు నిద్రించడు కనుపాపగ మము కాపాడునెప్పుడు ॥మేము॥
6. జీవిత కష్టనష్టములు ఆవరించి దుఃఖపరచ దేవుడొసంగిన ఈవుల నెంచుచు ॥మేము॥
7. ఇహమందు మన శ్రమలన్ని మహిమకు మార్చెడు ప్రభున్ మహిమ పరచి మ్రొక్కెదమిలలో ॥మేము॥

## 115. (475)

"యెహోవా, సంత్సరములు జరుగుచుండగా నీ కార్యము నూతన పరచుము"

హబక్కూకు 3:2

పల్లవి: ప్రభువా నీ కార్యమును – నూతన పరచుము మాలో
పరిశుద్ధ దేవా నీకు – ప్రజలమైయున్నా మిలలో

1. సంవత్సరములు జరుగుచుండగనే సత్య దేవా
విలువైన నీదు కార్యమును – తెలియజేయుము మాకు ॥ప్రభువా॥

2. పాపము జేసి నీకు – కోపము రేపితిమయ్యా
కోపించుచునే నీదు – వాత్సల్యము జూపుమయ్యా ॥ప్రభువా॥

3. ప్రేమతో మమ్ము రక్షించి – క్షేమము నిచ్చితివయ్యా
ప్రేమించకున్నాము మేము – ప్రేమామయుడా నిన్ను ॥ప్రభువా॥

4. వెలిగించితివి మమ్మిలలో – వెలుగైన ఓ మా ప్రభువా
పలుచోట్ల లోన మేము – వెలుగకున్నామయ్యా ॥ప్రభువా॥

5. మారుచున్న లోకమున – కారు తొట్లలో త్రాగన్
జీవపు ఊటవు నిన్ను విడిచి – త్రోవ తప్పితిమయ్యా ॥ప్రభువా॥

6. సోదర ప్రేమను జూపు – మాదిరి విడిచితిమయ్యా
ఓదార్పు పొందినమేము – ఆదరణియ్యకున్నాము ॥ప్రభువా॥

7. మేలిమి బంగారుగను – మమ్ముల జేసితివయ్యా
మాలిన్యమునంటి మేము – మందగిలియున్నాము ॥ప్రభువా॥

8. మాటతప్పని మా దేవా – కోటగా నున్నావయ్యా
చాటించెద నీదు ప్రేమన్ – సాటిలేని ప్రియుడా ॥ప్రభువా॥

## 116. (231) యెషయా 53

పల్లవి: మనకై యేసు మరణించె మన పాపముల కొరకే నిత్య జీవము నిచ్చుటకే సత్యుండు సజీవుడాయె

1. తృణీకరింపబడె – విసర్జింపబడెను దుఃఖాక్రాంతుడాయె వ్యసనముల భరించెను ॥మనకై॥
2. మన వ్యసనముల వహించెన్–మన దుఃఖముల భరించెన్ మన మెన్నికచేయకయే–మన ముఖముల ద్రిప్పితిమి॥మ॥
3. మన యతిక్రమముల కొరకు – మన దోషముల కొరకు మన నాధుడు శిక్షనొందె – మనకు స్వస్థత కలిగె॥మనకై॥
4. గొర్రెలవలె తప్పితిమి – పరుగిడితిమి మన దారిన్ అరుదెంచె కాపరియై – అర్పించె ప్రాణమును ॥మనకై॥
5. దౌర్జన్యము నొందెను– బాధింపబడెను తన నోరు తెరువలేదు – మనకై క్రయధనమీయన్ ॥మనకై॥
6. ఎదిరింపలేదెవరిన్ – లేదే కపటము నోట యెహోవా నలుగగొట్టెన్ – మహావ్యాధిని కలిగించెన్ ॥మనకై॥
7. సిలువలో వ్రేలాడెన్ – సమాధిలో నుండెను సజీవుండై లేచెన్ – స్తోత్రము హల్లెలూయ ॥మనకై॥

**117. (234)** "దేవుని కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" 1 యోహాను 1:7
పల్లవి: నీ రక్తమే – నీ రక్తమే నన్ శుద్ధీకరించున్ నీ రక్తమే నా బలము

1. నీ రక్త ధారలే యిల – పాపికాశ్రయంబిచ్చును
పరిశుద్ధ తండ్రి పాపిని – కడిగి పవిత్రపరచుము ॥నీ రక్త॥

2. నశించువారికి నీ సిలువ – వెర్రితనముగా నున్నది
రక్షింపబడుచున్న పాపికి – దేవుని శక్తియైయున్నది ॥నీ రక్త॥

3. నీ సిల్వలో కార్చినట్టి – విలువైన రక్తముచే
పాప విముక్తి జేసితివి – పరిశుద్ధ దేవ తనయుడ ॥నీ రక్త॥

4. పందివలె పొర్లిన నన్ను – కుక్కవలె తిరిగిన నన్ను
ప్రేమతో జేర్చుకొంటివి – ప్రభువా నీకే స్తోత్రము ॥నీ రక్త॥

5. నన్ను వెంబడించు సైతానున్ – నన్ను బెదరించు సైతానున్
దునుమాడేది నీ రక్తమే – దహించేది నీ రక్తమే ॥నీ రక్త॥

6. స్తుతి మహిమ ఘనతయు – యుగయుగంబులకును
స్తుతిపాత్ర నీకే చెల్లును – స్తోత్రార్హుడ నీకే తగును ॥నీ రక్త॥

**118. (235)** "మన యతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను" యెషయా 53:5
పల్లవి: సిలువలో బలియైన దేవుని గొఱ్ఱెపిల్ల
విలువైన నీ ప్రేమన్ వివరింతు శ్రీ యేసు

1. ఆనాటి యూదులే నిన్ను జంపిరనుకొంటి
కాదు కాదయ్యయ్యో – నా పాప ఋణమునకే॥సిలువలో॥

2. నాయతిక్రమములకై – నలుగగొట్టబడి
నా దోషముల నీవు – ప్రియముగను మోసితివా ॥సిలువలో॥

3. మృదువైన నీ నుదురు – ముండ్లపోట్ల చేత
సురూపము లేక – సోలిపోతివా ప్రియుడా ॥సిలువలో॥

4. నా రోగముల నీపై – నమ్రతతో భరియించి
తృణీకరింపబడి – ప్రాణమర్పించితివి ॥సిలువలో॥

5. వ్యసనాక్రాంతుడవుగా – వ్యాధిననుభవించి
మౌనము ధరియించి – మరణమైతివా ప్రభువా ॥సిలువలో॥

6. నా పాప దోషముచే – నే చచ్చి యుండగనే
మరణమై నా కొరకు – మరి తిరిగి లేచితివా ॥సిలువలో॥

7. పరమున కెత్తబడిన – ప్రియయేసు రాకడకై
పదిలముగ కనిపెట్టి – పాడెదను హల్లెలూయ ॥సిలువలో॥

**119. (237)** "ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము" 1 యోహాను 3:16

పల్లవి: దైవతనయా క్రీస్తు నాధుండా – అయ్యా
పాపులకై ప్రాణమిచ్చితివా
దేవుడే నిను పంపినాడా

1. పాపులకై వచ్చినావా పాపులను కరుణించినావా
ప్రాణదానము చేసినావా – దేవా
పరలోకము తెరచినావా ॥దైవ॥

2. కల్వరిలో కార్చినట్టి దివ్యరక్తముచే మమ్ము
కడిగి పావన పరచినావా – దేవా
కడకు బూరతో రానై యున్నావా ॥దైవ॥

3. మరణము జయించినావా మరణ ముల్లు విరచినావా
మహిమతోడ లేచినావా – దేవా
మాదు చింతలు దీర్చినావా ॥దైవ॥

4. ధరణిలో అతి దుష్టులముగా దారి తెలియక దూరమైతిమి
ధరణికే ఏతెంచినావా – దేవా
మాదు చింతలు దీర్చినావా ॥దైవ॥

5. ఆదియంతము లేనివాడ అందరికిని దేవుడవు
అల్ఫయు ఓమేగయు నీవేగా – యేసు
ఆర్భటించుచు రానైయున్నావా ॥దైవ॥

**120. (241)** "ఆయన తన సిలువ మోసికొని....చోటికి వెళ్లెను" యోహాను 19:17

పల్లవి: జీవపు మార్గజ్యోతివి సిలువ మోసిన యేసు
మహిమ పూర్ణుడవు నీవే సిలువ మోసిన యేసు

1. శరీర ధారివైతివి నీ ప్రేమను కనుపరచితివి
దీనుల నుద్ధరించితివి సిలువ మోసిన యేసు ॥జీవపు॥

2. నీవే మార్గ సత్యమని నీకు పేరు కలిగెను
నిత్య జీవపు దాతవు పునరుత్థానుడవు నీవే ॥జీవపు॥

3. అర్పణ చేసితివి బలిగా సిలువపై నీ ప్రాణమును
కడిగితివి నీ రక్తముతో సిలువ మోసిన యేసు ॥జీవపు॥

4. నీ ద్వారమున జేరితిమి నీచులము అయోగ్యులము
నీకే మహిమ స్తుతి ఘనత సిలువ మోసిన యేసు ॥జీవపు॥

5. కల్వరి మార్గ యాత్రికులం నీకే జయమని పాడెదము
సర్వద నిను స్తుతియించెదము సిలువ మోసిన యేసు ॥జీవపు॥

**121. (242)** "ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను" 1పేతురు 2:24

పల్లవి: యేసు చావొందె సిలువపై నీ కొరకే నా కొరకే
ఎంత గొప్ప శ్రమ నోర్చెను నీ కొరకే నా కొరకే

1. నదివలె యేసు రక్తము సిలువలో నుండి ప్రవహించె
పాపము కడిగె మలినంబు తుడిచె ఆప్రశస్త రక్తమే ॥యేసు॥

2. నేడే నీ పాపము లొప్పుకో నీ పాపడాగులు తుడుచుకో
నీ ఆత్మ తనువుల శుద్ధి పరచుకో క్రీస్తు యేసు రక్తములో ॥యేసు॥

3. పాపశిక్షపొంద తగియుంటిమి మన శిక్ష ప్రభువే సహించెను
నలుగగొట్టబడె పొడువబడె నీకై అంగీకరించు యేసుని ॥యేసు॥

**122. (246)** "యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరిదేనియందును అతిశయించుట
నాకు దూరమగును గాక" గలతీ 6:14.

1. దూరపు కొండపై శ్రమలకు గుర్తగు క్రూరపు సిలువయే కనబడె
పాప లోకమునకై ప్రాణము నొసగిన ప్రభుని సిలువను ప్రేమింతున్

పల్లవి: ప్రియుని సిలువను ప్రేమింతున్ ప్రాణమున్నంత వరకును
హత్తుకొనెదను సిలువను నిత్య కిరీటము పొందెదన్

2. లోకులు హేళన చేసిన సిలువ నాకెంతో అమూల్యమైనది
కల్వరిగిరికి సిలువను మోయను క్రీస్తు మహిమను విడిచెను ॥ప్రియుని॥

3. రక్తశిక్తమైన కల్వరి సిలువలో సౌందర్యంబును నే గాంచితిని
నన్ను క్షమించను పెన్నుగ యేసుడు ఎన్నదగిన శ్రమ పొందెను ॥ప్రియుని॥

4. వందనస్తుడను యేసుని సిలువకు నిందను ఈ భువిన్ భరింతు
పరమగృహమునకు పిలిచెడు దినమున ప్రభుని మహిమను పొందెద ॥ప్రియుని॥

**123.** (247) "గుమ్మములారా మీ తలలు పైకెత్తుకొనుడి, మహిమగల రాజు ప్రవేశించునట్లు
పురాతన తలుపులారా మిమ్మును లేవనెత్తుకొనుడి" కీర్తనలు 24:9

పల్లవి: గీతం గీతం జయ జయ గీతం చేయితట్టి పాడెదము యేసు రాజు లేచెను హల్లెలూయ జయమార్భటించెదము

1. చూడుసమాధిని మూసిన రాయి దొరలింపబడెను అందు వేసిన ముద్ర, కావలి నిల్చెనా
దైవ సుతుని ముందు ॥గీతం॥

2. వలదు వలదు ఏడువ వలదు వెళ్ళుడి గలిలయకు తాను చెప్పిన విధమున తిరిగి లేచెను
పరుగిడి ప్రకటించుడి ॥గీతం॥

3. అన్న, కయప, వారల సభయు అదరుచు పరుగిడిరి ఇంక దూతగణముల ధ్వనిని వినుచు
వణకుచు భయపడిరి ॥గీతం॥

4. గుమ్మముల్ తెరచి చక్కగ నడువుడి జయవీరుడు రాగ మీ మేళ తాళ వాద్యముల్ బూర
లెత్తి ధ్వనించుడి ॥గీతం॥

**124. (248)**

"మరెన్నడు ఉండకుండ ఆయన మరణమును మ్రింగివేయును"

యెషయా 25:8

పల్లవి: లేచినాడురా సమాధి గెలిచినాడురా – యేసు లేచినాడురా సమాధి గెలిచినాడురా

అ॥ప॥ లేతునని తా జెప్పినట్లు – లేఖనములో పలికినట్లు

1. భద్రముగ సమాధిపైని – పెద్దరాతిని యుంచిరి భటులు
ముద్రవేసి రాత్రియంత – నిద్రలేక కావలియున్న ॥లేచి॥

2. ప్రభువు దూత పరమునుండి – త్వరగ దిగి రాతిని పొర్లించి
భళిర దానిపై కూర్చుండె – భయమునొంద కావలివారు ॥లేచి॥

3. ప్రొద్దుపొడవకముందె స్త్రీలు – సిద్ధపరచిన సుగంధమును
శ్రద్ధతోడ తెచ్చి యేసుకు – రుద్దుదామని వచ్చి చూడ ॥లేచి॥

4. చూడవెళ్ళిన స్త్రీలను దూత – చూచి యపుడే వారితోడ
లేడు గలిలయముందుగ పోతున్నాడు అపుడే లేచినాడని॥లేచి॥

5. చచ్చిపోయి లేచినాడు – స్వామిభక్తులు కగుపడినాడు
చచ్చినను ననులేపుతాడు – చావుఅంటే భయపడరాదు ॥లేచి॥

6. నేను చేసె పనుల నెరుగు – నేను నడిచె మార్గమెరుగు
నేను చెప్పు మాట లెరుగు – నేను బ్రతికె బ్రతుకునెరుగు ॥లేచి॥

7. నేను లేచిన యేసునందు మానక మది నమ్ముకొందు
తానునాలో యుండినందున దయను జేర్చును మోక్షమందు ॥లేచి॥

8. పాప భారము లేదు మనకు – మరణభయము లేదు మనకు
నరక బాధ లేదు మనకు – మరువకండి యేసుప్రభుని ॥లేచి॥

9. యేసునందే రక్షణ భాగ్యం – యేసునందే నిత్యజీవం
యేసునందే ఆత్మశాంతి – యేసునందే మోక్షభాగ్యం ॥లేచి॥

10. పాపులకై వచ్చినాడు – పాపులను కరుణించినాడు
పాపులను ప్రేమించినాడు – ప్రాణదానము చేసినాడు ॥లేచి॥

**125. (543)** "అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" 1కొరింథీ 15:57

పల్లవి: ప్రభుకే స్తోత్రము మృతిని గెల్చెను ప్రభుయేసు యెల్లవేళ విజయమిచ్చును ఘన విజయమిచ్చును

1. ఓ సమాధి విజయమేది మరణమా ముల్లెక్కడ మ్రింగె జయము మరణమున్ ఫలించె సత్య వాక్యము
జై ప్రభు జై ప్రభు విజయులం విజయులం ॥ప్రభు॥

2. దైవజన్మమొందువారె లోకమున్ జయింతురు లోకమున్ జయించు విజయమే మన విశ్వాసము
జై ప్రభు జై ప్రభు విజయులం విజయులం ॥ప్రభు॥

3. శ్రమయు బాధ హింసలైన కరువు వస్త్రహీనతల్ క్రీస్తు ప్రేమనుండి మనల నేదియు నెడబాపదు
జై ప్రభు జై ప్రభు విజయులం విజయులం ॥ప్రభు॥

4. అన్నిటిలో పొందెదము ఆయనతో విజయము అధిక విజయమొందెదం ప్రేమించు క్రీస్తు ద్వారానే
జై ప్రభు జై ప్రభు విజయులం విజయులం ॥ప్రభు॥

5. జయము పొందువారెల్లరు తన రాజ్యవారసుల్ దేవుడే వారికి తండ్రి వారాయన పుత్రులు
జై ప్రభు జై ప్రభు విజయులం విజయులం ॥ప్రభు॥

**126. (732)**

"మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" 1కొరింథీ 15:57

పల్లవి: విజయుండు క్రీస్తు ప్రభావముతో ఘన విజయుండాయెను
సాతానుని తలను చితుక ద్రొక్కెను – సదా రాజ్యమేలును

1. ఓ మరణమా నీ ముల్లు యెక్కడ? ఓ సమాధి నీ విజయమెక్కడ?
సిలువ శక్తితో విరుగగొట్టెను విజయుండు సర్వంబులో ॥విజయుండు॥

2. యూదా గోత్రంపు సింహమాయానే గ్రంథమును విప్ప యోగ్యుండు తానే
ఏడు ముద్రలను విప్పెడివాడు యోగ్యుండు సర్వమందు ॥విజయుండు॥

3. ఆయనే శిరస్సు తన సంఘమునకు మృతులలోనుండి ప్రధముడై లేచె
మన ప్రభుయేసే మరణమును గెల్చె సర్వములో ప్రధానుడై ॥విజయుండు॥

4. సింహాసనమందు వున్న మన ప్రభువే పద్మరాగముల మరకతముల బోలి
సూర్యకాంతివలె ప్రకాశించెను జయమని పాడెదము ॥విజయుండు॥

5. ఆయన యెదుట సాగిలపడిరి నాలుగు జీవులు పెద్దలందరును
సర్వసృష్టికి దేవుండవని ఆరాధించి మ్రొక్కిరి ॥విజయుండు॥

6. క్రీస్తుయేసు ద్వారా దేవునికే స్తుతులు విజయమునిచ్చె తన ద్వారా మనకు
అధిక విజయము మనకిచ్చు ప్రభువే అందరిలో అతి శ్రేష్ఠుండు ॥విజయుండు॥

**127. (737)** "మా ద్వారా ప్రతిస్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానముయొక్క సువాసన కనుపరచు ఆయనయందు మిమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము"2కొరింథీ 2:14

పల్లవి: జయశీలుడవగు ఓ మా ప్రభువా జయ గీతముల్ పాడెదమ్

1. పాపంబు చేత పడిచెడిన మమ్ము కరుణించి రక్షించితివి
కృతజ్ఞతచే హృదయము నిండె స్తుతియింతుమో మా ప్రభు ॥జయ॥

2. నీతియే లేని మా నీచ బ్రతుకుల్ నీయందు స్థిరమాయెను
ఉదయించె మాపై నీతి సూర్యుండు ముదమారప్రణుతింతుము

3. అవిధేయతతో అవివేకులమై కోల్పోతిమి భాగ్యంబును
నీ జ్ఞాన ఘనత ఐశ్వర్యములను దయతోడ నొసగితివి ॥జయ॥

4. శత్రుని వురిలో చిక్కిన మాతో నా సొత్తు మీరంటివి
భయభీతిలోన అభయంబు నిచ్చి విడిపించితివి మా ప్రభో ॥జయ॥

5. యుద్ధంబు నాది నిలుచుండి చూడుడి నేనిచ్చు రక్షణను
అని ప్రభూ నీవు పోరాడితివి మా పక్షమందు నీవే ॥జయ॥

6. క్రీస్తేసుప్రభులో ప్రతిస్థలమందు విజయోత్సహముతో మమ్ము
ఊరేగించుచు మహిమ నొందుచున్న దేవా స్తోత్రములు ॥జయ॥

7. పరిపూర్ణ కృపతో నీ విశ్వాస్యతను కనుపరచు కొంటివి నీవు
విడువబడిన మమ్ము వివాహితగా జేసె హల్లెలూయ పాడెదము ॥జయ॥

**128. (254)** "ఆమేన్ ప్రభువైన యేసూ, రమ్ము" ప్రకటన 22:20

పల్లవి: రాజాధిరాజా రావే – రాజు యేసు రాజ్యమేల రావే
రాజులకు రాజువై రావే – రవి కోటి తేజ యేసు రావే
ఓ.... మేఘ వాహనంబు మీద వేగమే
ఓ.... మించు వైభవంబుతోడ వేగమే ॥రాజాధి॥

1. ఓ.... భూజనంబులెల్ల తేరి చూడగా
ఓ.... నీ జనంబు స్వాగతంబు నీయగా
నీ రాజ్య స్థాపనంబు చేయ – భూరాజు లెల్ల గూలిపోవ
భూమియాకసంబు మారిపోవ –నీ మహాప్రభావమున వేగ ॥రాజాధి॥

2. ఆ....ఆకసమున దూతలార్భటింపగా
ఆ...ఆది భక్త సంఘ సమేతంబుగా
ఆకసంబు మధ్యవీధిలోన – ఏకమై మహాసభ చేయ
లోకనాథ! నీదు మహిమలోన – మాకదే మహానందమౌగా ॥రాజాధి॥

3. ఓ...పరమ యెరూషలేము పుణ్య సంఘమా!
ఓ...గొఱ్ఱెపిల్ల క్రీస్తు పుణ్యసంఘమా!
పరమదూతలారా! భక్తులారా! పౌలపోస్తులారా! పెద్దలారా!
గొఱ్ఱెపిల్ల యేసు రాజు పేర క్రొత్త గీతిమెత్తి పాడరారా ॥రాజాధి॥

**129. (256)** "మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" ఆమోసు 4:12

పల్లవి: ప్రభుని రాకడ ఈ దినమే పరుగులిడి రండి సుదినమే

అ॥ప॥ పరమునందుండి మన ప్రభువు – ధరకునరుగును పాలనకై – బూరశబ్ధముతో – జనులారా

1. సిద్ధులగువారిన్ – మన యేసు – శుద్ధిజేయునిలన్ – పరమునకై
బుద్ధిహీనులను – శ్రమలచేత – బద్ధులుగజేయున్ – వేదనతో
బాధ కలిగించున్ సాతాను ॥ప్రభుని॥

2. స్వరముతో వచ్చున్ – అధికారి – మహిమతో మరలున్
తన దూత – సూర్యచంద్రునిలన్ తారలతో జీకటుల్ క్రమ్మన్
ప్రభురాక – పగలు రాత్రియగున్ – త్వరపడుము ॥ప్రభుని॥

3. మొదట లేతురు సజీవులై – ప్రభుని యందుండు – ఆ మృతులు
మరల అందరము ఆ ధ్వనితో – పరము జేరుదుము – ధరనుండి
ధన్యులగుదుము – పరికించు ॥ప్రభుని॥

4. వెయ్యియేండ్లు పాలించెదరు ప్రియుని – రాజ్యమున ప్రియులు
సాయంసమయమున – చేరి నెమలి కోకిలలు రాజున్
పాడి స్తుతించును – ఆ దినము ॥ప్రభుని॥

5. గొఱ్ఱెమేకలును – ఆ చిఱుత సింహజాతులును ఒకచోట
భేదములేక బరుండి గరిక మేయును – ఆ వేళ
కలసి మెలగును – భయపడక ॥ప్రభుని॥

6. న్యాయ నీతులన్ – మన ప్రభువు ఖాయముగ దెల్పున్ – ఆనాడు
సాక్షులుగ నిలుతుం అందరము – స్వామియేసునకు
ధ్వజమెత్తి చాటి యేసునకు – ఓ ప్రియుడా ॥ప్రభుని॥

**130. (259)** "ఇదిగో పెండ్లికుమారుడు, అతనిని ఎదుర్కొనరండి" మత్తయి 25:6

పల్లవి: సోదరులారా లెండి – రాకడ గుర్తులు చూడండి దివిటీల నూనెతో నింపి – సిద్ధపడండి

1. అర్ధరాత్రివేళలో – ప్రభురాకడ ధ్వని మ్రోగెను సోమరితనము విడిచి – (రెండుసార్లు)
నడుమున దట్టి గట్టి – ప్రభుని కెదురుచూడుము ॥సోదరు॥

2. సర్వత్రయుద్ధాలు భూకం–పములును ఘోర వ్యాధులు ఘోరముగ ప్రబలెను – (రెండుసార్లు)
యేసుని రాకడ సమీపం–బాయెనో సోదరా ॥సోదరు॥

3. రాజ్యాలు అధికారాలన్ని – కదలిపోవుచున్నవి కలవర మధికంబాయె – (రెండుసార్లు)
కన్నులు తెరచి చూడుమా ప్రభు వచ్చే వేళాయె ॥సోదరు॥

4. చెదరిన యూదులు స్వదేశానికి చేరుటే యొక సూచన క్రీస్తు యుగమారంభము – (రెండుసార్లు)
రానైయున్న వేళిదే – కనిపెట్టుము సోదరా ॥సోదరు॥

5. తలుపు వేయబడిన లోన – ప్రవేశించనేరవు పశ్చాత్తాప పడుము – (రెండుసార్లు)
యేసుపై నాధారపడి సంసిద్ధపడుమా ॥సోదరు॥

**131. (263)** మహాశ్రమ అనుభవించి వచ్చినవారు, గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని తెలుపు చేసికొనిరి" ప్రకటన 7:13

1. పరిశుద్ధులెల్లరు యేసున్ పొగడి పాడి యార్భటించి పరముననుండ
పరమానంద గీతమచ్చట ధ్వనింప నీవచట నుందువా?... (3సార్లు) నా మానసమా!

2. గొఱ్ఱెపిల్లయు రాజ్యమేలుచుండ నాశ్రితులెల్లరు నాయనను చేర
మిత్రులెల్ల కన్నీటి దుడుచుచుండ నీవచట నుందువా? నా మానసమా!

3. పేతురు పౌలు యోహాను నచట పితామహులు యపొస్తులులందరు
హతసాక్షులెల్లరు సమావేశింప నీవచట నుందువా? నా మానసమా?

4. జగములో సిలువను మోసినచో కిరీటము ధరియించి భాసిల్లుదురు
దేవ పుత్రులుగా నెల్లరు మారగా నీవచట నుందువా? నా మానసమా!

5. శోధనల జయించిన వీరులెల్ల కష్టశ్రమలోర్చిన మహాత్ములు
జ్యోతిర్మయులుగా నొప్పారుచుండ నీవచట నుందువా? నా మానసమా!

6. కన్యకరణినాడు ప్రభుసంఘము రాజు యేసు పెండ్లి కుమారునికి
భార్యగా ప్రకాశింప దాని రుచింప నీవచట నుందువా? నా మానసమా!
నేనచట నుండెదను నా యేసుతోడ

**132. (264)** "నేను మీతో చెప్పుచున్నది అందరితోను చెప్పుచున్నాను,
మెళుకువగా నుండుడి అని యేసు చెప్పెను"మార్కు 13:37

పల్లవి: యేసు శీఘ్రముగా వచ్చున్ ఆశతో కనిపెట్టుడి

1. గురుతులెల్ల లోకమంతా – సరిగజూడ కాననగున్
పరిశుద్ధమైన ప్రవర్తనతో – ప్రభుకై కనిపెట్టుడి ॥యేసు॥

2. ప్రొద్దు గ్రుంకి వచ్చునేమో – అర్ధరాత్రి యందేమో
ఉదయంబు కోడికూతలప్పుడు – వచ్చునేమో కనిపెట్టుడి ॥యేసు॥

3. సిద్ధపడుడి మీరిలలో – మీరు దేవుని సంధింప
సిద్ధపడుడి తీర్పునకై – ప్రభువుకై కనిపెట్టుడి ॥యేసు॥

4. పరిశుద్ధులై జీవించుడి – ప్రభుని చిత్తము చేయుడి
మరణమేసు నందె సుమ్మా– మేలుకొని కనిపెట్టుడి ॥యేసు॥

5. యేసువలె జీవించుడి – తీసివేయుడి మలినములన్
మోసంపుటాశల నన్ని విడిచి – ఆశతో కనిపెట్టుడి ॥యేసు॥

6. వేషధారణ విడిచి – యేసు ముద్రల ధరించి
పెండ్లి కుమారుని సంధింప – అందరు కనిపెట్టుడి ॥యేసు॥

7. మేఘములపై వెళ్ళిన ప్రభు – వేగముగ వచ్చునిల
సకల శ్రమలను భరించి – హల్లెలూయ పాడుడి ॥యేసు॥

## 133. (269)

"ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక" మత్తయి 21:9

పల్లవి: జయమని పాడు ప్రభుయేసునకే హోసన్నాజై ప్రభు వచ్చుచుండె యెంతో సంతసము
మధ్యాకాశమందు సంధించెదము

1. మనము మారెదము మర్మమిది గొప్పదే బూరధ్వని మ్రోగగానే మన మెత్తబడెదము
ప్రియయేసుని సంధింప, మనమాయనవారమే ॥జయ॥

2. ప్రభుని పోలియుందుము ప్రభుని సంతతిగా ప్రభువు ప్రత్యక్షమైనప్పుడు అమర్త్యత ధరింతుము
పొందెదము ప్రభువునే, మనమాయనవారమే ॥జయ॥

3. మన నిరీక్షణయే ప్రభుని చూతుమని తృప్తిచెంది నింపబడెదం వాంఛలు తీరును
ప్రభుని రుచించెదము, మనమాయనవారమే ॥జయ॥

4. దైవ సంకల్పమే ప్రభువుతో నుండుటే దేవుని గృహమానంద మహిమతో నిండియుండును
ప్రభువు మనవాడు, మనమాయనవారమే ॥జయ॥

## 134. (270)

"పునాదిమీద ఒకడు కట్టినపని నిలిచిన యెడల
వాడు జీతము పుచ్చుకొనును" 1 కొరింథీ 3:14

పల్లవి: కాలము సమీపము ప్రభుయేసు వచ్చున్ జీతము పొందును నిజదాసుడు
ఆనందమొందెదరు ఆనందమొందెదరు

1. బయలుపడు ప్రతివాని క్రియలు కర్రగడ్డి కొయ్యకాలైనను వెండి బంగారము విలువ రాళ్ళైనను
అగ్నియే తెల్పును – (2) అప్పుడే కనుగొందువు ॥కాలము॥

2. పందెమందు నీకు పాలున్నదా – పొందువాడొక్కడే బహుమతిని యోధుడవై మంచి బుద్ధిని కలిగిన
వాడబారని – (2) కిరీట మొందెదవు ॥కాలము॥

3. ఆత్మల కొరకై భారమున్నదా – ఫలితమున్నదా నీ సేవలో ప్రభుని రాకలో అందరి యెదుట
ఆనందమహిమ – (2) కిరీట మొందెదవు ॥కాలము॥

4. సంఘము నడిపే సేవకుడా మందను నడుపుము ప్రేమతోడ ఆదర్శుండవై మందను కాచిన
మహిమ కిరీటం – (2) నీవు పొందెదవు ॥కాలము॥

5. మంచి పోరాటము పోరాడుము – కాపాడుకొను విశ్వాసమును తన ప్రత్యక్షత నపేక్షించుము
నీతి కిరీటము – (2) నీకివ్వబడును ॥కాలము॥

6. భక్తితో బ్రతుక గోరినచో సిద్ధపడు పొంద హింసలను అంతము వరకు నమ్మికయుంచిన
జీవ కిరీటము – (2) పొందెద వెరుగు ॥కాలము॥

7. దయచేయు శ్రేష్ఠదీవెనలు అంగీకరించు నీ ప్రార్థనలు ప్రార్థనయందు మేల్కొని యుండుము
స్వర్ణకిరీటము – (2) ధరింపజేయును ॥కాలము॥

## 135. (273)

"ఆర్భాటముతో.....ప్రభువు దిగివచ్చును....మొదట లేతురు" 1థెస్స 6:16

పల్లవి: జాగ్రత్త, భక్తులార పిలుపిదే ప్రభుయేసు వేగవచ్చును
వందనం, హోసన్నా, రాజాధిరాజు వచ్చును
వినుమార్భాటము బూర ధ్వనియు – ప్రధానదూత శబ్దము

1. చాలారాత్రి గడిచిపోయె చూడు పగలు వచ్చెనుగా
విడువు అంధకార క్రియలు తేజో ఆయుధముల ధరించుము

2. గుర్తులన్ని నెరవేరినవి నోవహు కాలము తలచుము
లోతు భార్యను మరచిపోకు మేలుకొనెడి సమయమువచ్చె

3. మన దినములు లెక్కింపబడెను మేల్కొనువారికి భయమేమి
ఘనముగ వారెత్తబడుదురు యెవరు ప్రభువుతో నడిచెదరో

4. దైవజనులు కలుతురు గగనమున ప్రభునందు మృతులు జీవింతురు
మేఘమునందు ఎల్లరు చేరి అచ్చటనే ప్రభుని గాంతురు

5. క్రియలనుబట్టి ప్రతిఫలమిచ్చును విజయులే దాని పొందెదరు
ప్రితిగ పల్కును ప్రభువే మనతో నావన్నియు మీవేయనుచు

## 136. (274)

"సీయోను నీ రాజు గాడిదపిల్లను యెక్కి వచ్చుచున్నాడు" జెకర్యా 9:9

పల్లవి: సీయోనురాజు వచ్చును మదిన్ సిద్ధపడు
మీ తనువుల్ శుద్ధిచేయుడి మీ రాజుకొరకే

1. లోకస్తులు ప్రశ్నింతురు మరి మీ రాజు యెవరని
తన శక్తిని విన్నవారు చూడ నాశింతురుగా
క్రీస్తే మన రారాజని ఉత్సహించెదము ॥సీయోను॥

2. వాహనములు ఎన్నియున్న గార్ధభమును యెక్కెను
తా నెవరియింట నుండునో వారిని యుద్ధరించును
పరీక్షించ ఆయనను చేర్చుకో నీయందు ॥సీయోను॥

3. యేసుని స్వీకరించెడు వారేగుదు రాయనతో
తృణీకరించువారలు నశింతురు నిక్కంబుగ
ప్రాముఖ్యమౌ ప్రశ్నయిది యోచించి చూచుకో ॥సీయోను॥

4. రాజులరాజు ఆయనె ప్రభుల ప్రభువాయెనె
న్యాయవంతుడు ఆయనె మహాత్ముడైన దేవుడు
సదా రాజ్యంబాయనదే ఆనంద మొందుడి ॥సీయోను॥

**137. (276)**

"ఇదిగో త్వరగా వచ్చుచున్నాను" ప్రకటన 22:12

పల్లవి: క్రీస్తు యేసు వచ్చును ఆయత్తముగ నుండుడి
అ॥ప॥ సూచనలు చూపుచున్నవి – వేచియుండుడి ఆయనకై

1. రక్షణ సంపూర్తి చేయుటకై – అక్షయుడేసు వచ్చును
రక్షణ పొందిన వారెల్లరు – తక్షణమే ఎత్తబడెదరు

2. పరిశుద్ధులందు మహిమ నొంద – పరమ యేసు వచ్చును
పరిశుద్ధులు వింతపడునట్లు – అరయునేసు వేగమే

3. మరుగైనవి బయలు పరచ – వరుడు యేసు వచ్చును
హృదయ ఆలోచనలెల్ల – సదయుడు బయలుపరచును

4. వేయేండ్ల పాలన చేయుటకై – రయముగ యేసు వచ్చును
సర్వరాజ్యములు అన్నియు – సర్వేశుడేసుని రాజ్యమగున్

**138. (277)** 1 థెస్సలోని 4:17

1. బూర శబ్దంబు నింగిన్ ధ్వనింప గాంచెదమేసున్ మా ఎదుట
ఓర్పుతో మేము వేచియుంటిమి నిద్రించే వారు నిలతురిలన్

పల్లవి: ప్రాణప్రియుడా – ప్రాణప్రియుడా
రమ్ము మా యేసు – పాడెదము
హల్లెలూయ – ఎంతో సంతోషం
ఎగిరి పోయెదం – పాటలతో

2. భక్తులకై వచ్చు తస్కరివలె – శుద్ధులు మాత్రమే మారెదరు
దూతలు నింగిన్ ఏకమైకూడి – పాటతో బూర ధ్వనింతురు

3. వేకువ చుక్క కాంతిని బోలి– సౌందర్యమైన మాధుర్యుడు
పరలోకమందు హెచ్చయినవాడు నా కొరకై శ్రమ సహించెను

4. రెప్పపాటుతో శుద్ధులు లేచి మరుగైపోదు రాయనతోనుండన్
మధురగుంపు మేఘము చేరి – సంధించెద మే –సునచ్చట

5. పరమందు శుద్ధుల్ మకుటముల్ బొంద
దూతలు కాచి నిల్చుదినం – సంఘవధువు ధవళవస్త్రంబు
ధరించి ఘనత నొందె దినం

6. హల్లెలూయా – ఆనందించెదం హల్లెలూయా – ఆర్భాటింతుం
హల్లెలూయా – ధన్యులైతిమి – హల్లెలూయా ఆమెన్ ఆమెన్

## 139. (279)

“ఇక కాలము బహుకొంచెముగా ఉన్నది
వచ్చుచున్నవాడు ఆలస్యము చేయకవచ్చును”హెబ్రీ 10:37

పల్లవి: కొంత సమయమే మిగిలినది క్రీస్తేసు ప్రభువు తిరిగివచ్చున్ లేశమైనను జాగుచేయడు

1. ప్రభు వచ్చువరకు కనిపెట్టుము నిశ్చయముగా ఆయన వచ్చును
ప్రభురాక నెవరు ప్రేమింతురో వారిని ప్రభువు కొనిపోవును ॥కొంత॥

2. ఆయన రాకడ సమీపము సహవాసములో నిలిచియుండి
ప్రభు వాక్యమునకు లోబడియు ఆయన కొరకై కనిపెట్టెదం ॥కొంత॥

3. అడుగంటుచున్నది ఆత్మీయత అందరి ప్రేమలు చల్లారెగ
కన్నులు తెరచి మేల్కొనుడి విడువబడిన మీ గతి యేమగున్ ॥కొంత॥

4. తమ స్వంత పనులలో విశ్వాసులు కొందరు నిద్రించు చున్నారుగా
మేల్కొను వారెత్తబడెదరు విడువబడిన వారి గతియేమగున్ ॥కొంత॥

5. నోవహు కాలమున్ స్మరియింతము సమస్తమును దిద్దుకొని
విదుదల దిన మాసన్నమాయె విమోచనా విశ్రాంతి నిచ్చు ॥కొంత॥

## 140. (739)

1 థెస్సలోనిక 4:13-18

పల్లవి: జయించువారిని కొనిపోవ ప్రభుయేసు వచ్చును
స్వతంత్రించు కొనెదరుగ వారె సమస్తమున్

1. ఎవరు యెదురుచూతురో సంసిద్ధులౌదురు
ప్రభురాక నెవరాశింతురో కొనిపోవ క్రీస్తు వచ్చును ॥జయిం॥

2. యేసు శిష్యులతో పల్కె తిరిగివత్తునని
సిద్ధపరతు స్థలమును నేనున్నచోట మీరుండ ॥జయిం॥

3. యెవరేసునితో నడతురో ప్రత్యేకమవుదురు
మేల్కొనియున్న వారిని ప్రభుక్రీస్తు కొనిపోవును॥జయిం॥

4. క్షణములోనె మార్పుచెంది ఎత్తబడెదము
మమ్మును సిద్ధపరచిన శ్రీయేసును సంధింతుము ॥జయిం॥

5. తన సన్నిధిలో మనల నిలుపు నిర్దోషులనుగా
బహుమానముల్ పొందెదము ప్రభుని కోరిక యిదే ॥జయిం॥

6. సదా ప్రభుని తోడనుండి స్తుతిచెల్లింతుము
అద్భుతము ఆ దినమును ఎవరు వర్ణింపలేరుగా ॥జయిం॥

**141.**

పల్లవి: రాజులకు రాజైన యేసుప్రభు రానైయున్నాడు ఎత్తబడెదవా లేక విడువబడెదవా

1. తెలుసుకొంటివా నీవెంత ఘోరపాపివో సిలువపై తీర్చెగా నీ పాప ఋణమున్
ఒప్పుకొనిన పాపమున్ క్షమించును యేసు లేనియెడల విడువబడెదవు సిద్ధపడుమా ॥రాజులకు॥

2. బుద్ధిలేని కన్యలవలె మోసపోతివా చేయలేవు ప్రభుసేవ నీ శక్తితో
నూనె లేక భ్రమతో బ్రతికెదవా లేనియెడల విడువబడెదవూ సిద్ధపడుమా ॥రాజులకు॥

3. వాక్యముకై జీవితం అప్పగింపక దాచితివా తలాంతులను లెక్కచేయక
మొదటి ప్రేమను తిరిగిపొందుమా లేనియెడల నష్టపోదువూ సిద్ధపడుమా ॥రాజులకు॥

4. ప్రాణమిచ్చి విమోచించి నీ ప్రేమతో కృపను బట్టి నడిపితివి నాదు యాత్రలో
ముగియు వరకు సిద్ధపరచు నీ రాకకై హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ॥రాజులకు॥

**142. (280)** “మనమింక పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను” రోమా 5:5,8

పల్లవి: పరమ తండ్రి సుతుడు ప్రాణమిచ్చెనే - పాపికొరకై

1. వినుము సోదరా - వింతవార్తను దేవదేవుడే - త్యాగమాయెను ఆ - దేవుడే దయతో నన్ను వెదకి వచ్చెగా॥పరమ॥

2.కల్వరి ప్రభున్ - గాంచు సోదరా వ్రేలాడెను -యేసునాధుడు నా పాపముల్ సిలువలో మోసె నేసు కల్వరిన్ ॥పరమ॥

3. దేహమంతయున్ గాయమొందెనే నా రోగమున్ బాగుచేసెనే నా శాపమున్ బాపెను మోసె నెల్ల బాధలన్ ॥పరమ॥

4.మహిన్ ప్రేమచే మహిమ విడిచెనే మాత వలెనే మమ్ము బ్రోచెనే ఇ మ్మహియందు ఎన్నడు కాననట్టి కార్యమె ॥పరమ॥

5. యేసు ప్రభుకై - ఏమి చేతును - దీన మనసుతో సేవ జేతునునన్ - నిరతము గాచును ఎల్లవేళ కొల్లగన్॥పరమ॥

**143. (283)** “నేనే మార్గమును సత్యమును జీవమునై యున్నాను” యోహాను 14:6

పల్లవి: పరలోక రాజ్యము చేరుటకు - ప్రభుయేసే మార్గంబు
మార్గ సత్య జీవము నేనేయని యేసే పల్కెను

1. సర్వలోకుల పాప - పరిహారార్ధము శ్రీ యేసు
పరిశుద్ధ రక్తము చిందించి - బలియాయెను శ్రీయేసు ॥పర॥

2. పాపపరిహారార్ధము - పావన రక్తము నిచ్చిన
యేసుని చేర ప్రియుడా - సంశయమదియేల ॥పర॥

3. నిను ప్రేమించి ప్రాణము - నీకై పెట్టిన యేసుని
నాకు వలదంచు వెళ్ళుట - న్యాయమా ప్రియుడా ॥పర॥

4. మరణించిన యేసు ప్రభువు - మూడవనాడు లేచెను
మహిమా ప్రభావముతో యేసు - మరణము గెల్చెను ॥పర॥

5. తక్షణమే మారుమనస్సు - నొంది యేసును నమ్మిన
రక్షణ నొందెదవు - నిశ్చయముగనో - ప్రియుడా ॥పర॥

## 144. (290)

"యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి"యెషయా 55:6

పల్లవి: పరుగిడరా సోదరుడా – ప్రభు సన్నిధి నీవు జేరుటకై

1. యుగసమాప్తికి ఆగమనమునకు సూచనలెన్నో చూడుమురా
వేదనలెన్నో మీదికి వచ్చురా కలవర మొందక కనిపెట్టుమురా ॥పరు॥

2. ఇండ్లను గట్టుచు పెండ్లికి యిచ్చుచు నారును నాటుచు త్రాగుచు తినుచు
జగములో జనులు దిగులు లేనప్పుడు దొంగవలె యిల దొరయై వచ్చురా ॥పరు॥

3. ఆ దినమైనను ఆ గడియైనను పరమున దూతలు ధరణిలో మనుజులు
ఎవరును గాని ఎరుగనె ఎరుగరు మెలకువతో యేసు పిలుపును వినుచు ॥పరు॥

4. ఆ దినముల శ్రమ అంతము కాగ సూర్యుని చంద్రుని చీకటి కమ్ము
ఆకసమందలి శక్తులు కదలును మహిమతో యేసు యిమ్మహి దిగురా ॥పరు॥

5. ఆర్భాటముతో ఆశ్చర్యముతో దేవుని బూరతో మనప్రభు దిగురా
క్రీస్తునందున్న మృతులగువారు ఏకముగ ప్రభు యేసుని జేర ॥పరు॥

6. ఎటుచూచిన నీకటు కనిపించును కొండల బండల నుండినను
కొదమ సింహమై కోపాగ్నియై ఎదురుగ వచ్చిన కదలగ లేవురా ॥పరు॥

7. ఎత్తబడుట కాయత్తమా నీవు తరుణము యిదియే తడవు చేయకురా
రక్షణలో నిరీక్షణ కలిగి రక్షకు డేసుని రాజ్యము చేర ॥పరు॥

## 145. (291)

"పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను" 1 తిమోతి 1:15

పల్లవి: వినుడి సోదరులారా మన యేసుప్రభు – ఇలకేతెంచెన్

1. ఇలకేతెంచెన్ – ముక్తిని దెచ్చెన్ పాపుల విడిపించెన్ – విడిపించ నేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

2. స్వర్గీయ తండ్రికి – ఏక కుమారుడు మనుష్య పుత్రుండాయెన్– పుత్రుండుగా యిలకేతెంచెన్ ॥వినుడి॥

3. గ్రుడ్డికి కన్నులు – మూగకి మాటలు చెవిటికి చెవుల నిచ్చెన్ – యిచ్చుట కేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

4. కుష్ఠురోగుల – శుద్ధుల జేసెను చచ్చినవారిని లేపెన్– లేపుటకేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

5. పాపములో నీవు – పడియుండగా పవిత్ర ప్రేమను జూపెన్ – జూపించనేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

6. పాపుల కొరకై సిలువను మోసెన్ రక్తమును చిందించెన్ – చిందించ నేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

7. యేసు నామమున – విశ్వాసముంచుము నిశ్చయముగ రక్షించున్ – రక్షించనేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

8. మహిమ ఘనత – మా యేసు ప్రభునకే మమ్ముల తండ్రితో జేర్చెన్ – జేర్చుటకేసు యిలకేతెంచెన్ ॥వినుడి॥

**146. (292)** “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను” యోహాను 3:16

పల్లవి: రండి రండి రయమున యేసుని  రక్షకునిగ నంగీకరించుడి

అ॥ప॥ ప్రీతితో – ప్రభుని చేరుడి ప్రభుల ప్రభువే రాజుల రాజువే – రాబోవునతడే

1.ప్రయాసపడి భారము మోయువారల అతిప్రేమతో నాహ్వానించెను భారమంత పారద్రోలును,
విశ్రాంతినిచ్చును  వేగమే రారమ్ము, ఈ మాట నిక్కము ॥రండి॥

2. పాపపు జీతము నిత్యనరకము, ఓ పాపి నీకిక దిక్కెవ్వరు నిత్యజీవ మియ్యవచ్చెను, నీ కొరకు వచ్చెను
తన ప్రాణమిచ్చెను, నిన్ను రక్షింపను ॥రండి॥

3. మాయలోకం మోసముజేసెను  మరణసమయము సమీపించెను తన్ను చేరువారి నెవ్వరిన్, తృణీకరించడు
నిను త్రోసివేయడు ఈ మాట నమ్ముము ॥రండి॥

4. క్రీస్తుయేసు నిను ప్రేమించి నీ కొరకై తానేవచ్చెన్  నీదు దోషమంతటికై, రక్తము కార్చెను
శిక్షను పొందెను, శ్రీ యేసున్ చేరుము ॥రండి॥

5. పాపులారా పరుగిడిరండి పాపుల మిత్రుడేసుని చేరుడి శక్తితో నిన్ను రక్షించును సంతోషమిచ్చును
సందేహపడకు, సువార్తన్ నమ్ముము ॥రండి॥

6. నీదు పాపమునంతటిని నీవు నిక్కముగ నొప్పుకొనిన ఆయనే తన రక్తముతో, కడుగు ప్రేమతో
కాపాడు నేర్పుతో, కరుణశక్తితో ॥రండి॥

**147. (297)** “ఈ నామముననే మనము రక్షణపొందవలెను……” అపో.కార్య 4:12

పల్లవి: యేసు ప్రభువే గాక – వసుధలో రక్షకుడే లేడు

1. సార్వత్రికమున – సర్వజగమున
వెదకిన గాని – వేసారినను ॥యేసు॥

2. బైబిలు చూపెడు – జీవమార్గము
భువిలో నెచ్చట – కనుగొన లేము ॥యేసు॥

3. కులములు స్వార్థుల – కల్పనగాని
పరలోక మిడిన – పద్ధతి గాదు ॥యేసు॥

4. తిరిగెదవేల – పొరపాటులలో
త్వరపడి సత్యము – జేరుము నేడే ॥యేసు॥

5. యేసుకు నేను – నివాసము కాగా
సుస్థిరమాయెను – నా రక్షణ ॥యేసు॥

6. మానవజీవిత – మనియెడు నావ
పాప భరితమై – మునిగెడు వేళ ॥యేసు॥

7. స్వయంకృషులు – సహస్రములు
చేసినను – దోషముపోదు ॥యేసు॥

8. యేసులో గాక – మోక్షము లేదు మరువకు మనసా – కరుణామయుని ॥యేసు॥

**148. (301)** "దేవుడు ప్రేమాస్వరూపి" 1యోహాను 4:8

1. ప్రేమామృత ధారలచిందిన మన – యేసుకు సమమెవరు?
ప్రేమయె తానై నిలచి – ప్రేమోక్తులనె పల్కి
ప్రేమతో ప్రాణముబెట్టి – ప్రేమనగరికి చనియె ॥ప్రేమా॥

2. నిశ్చలమైన ప్రేమ జీవికి – ఇలలో తావేది
ప్రేమద్రోహులేగాని – ప్రియమున జేరరు వాని
చేరిన చెలికాడగురా – సమయమిదే పరుగిడరా ॥ప్రేమా॥

3. ఎంత ఘోరపాపాత్ములనైన – ప్రేమించును రారా
పాపభారముతో రారా – పాదములపై బడరా
పాపుల రక్షకుడేసు – తప్పక నిను రక్షించు ॥ప్రేమా॥

4. ఇంత గొప్ప రక్షణను – నిర్లక్ష్యము చేసెద వేల
రక్షణ దినమిదియేరా – తక్షణమే కనుగొనరా
ఇదియే దేవుని వరము – ముదమారగ చేకొనుము ॥ప్రేమా॥

**149. (302)** "సమస్తమైన వారలారా నా యొద్దకురండి" మత్తయి 11:28
పల్లవి: రమ్మనుచున్నాడేసు రాజు – రండి సర్వ జనులారా

1. ఇల్లు వాకిలి లేనివారలు – ఇహాన నమ్మదగని వారలు
తన రాజ్యము మీకిచ్చును యేసు ॥రండి॥

2. కరువుచే కృశించుచున్న – మరణించుచున్న ప్రజలారా
ఆకలి దప్పులు తీర్చును మీకు ॥రండి॥

3. ముండ్ల మకుటము ప్రక్కన గాయము–పాదహస్తములలో గాయములు
పొందిన ప్రభువే పిల్చెను మిమ్ము ॥రండి॥

4. రయమున ప్రియులారా కూడి – రండి పరీక్ష చేయండి
భరించును మీ భారములన్ని ॥రండి॥

**150. (303)** "నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును" మత్తయి 11:28
పల్లవి: రండి రండి యేసుని యొద్దకు – రమ్మనుచున్నాడు
అ॥ప॥ ప్రయాసపడి భారము మోయువారలు ప్రభుని చెంతకు పరుగిడి వేగమే ॥రండి॥

1. యేసుని పిలుపు వినియు నింక – యోచింపరేల అవనిలో అగచాట్లపాలైన
అబ్బదు శాంతి ఆత్మకు నిలలో ॥రండి॥

2. కరువు రణము మరణము చూచి – కలుగదు మారుమనసు ప్రవచనములు సంపూర్ణము లాయెను
యూదులు తిరిగి వచ్చుచున్నారు ॥రండి॥

3. ప్రభుయేసు నీ కొరకై తనదు ప్రాణము నిచ్చెగదా సిలువను రక్తము చిందించియును
బలియాయెను ఆ ఘనుడు మనకై ॥రండి॥

4. యేసుని నామమునందే పరమ-నివాసము దొరుకును ముక్తిని పాప విమోచనమును
శక్తిమంతుడు యేసే యిచ్చును ॥రండి॥

5. నేనే మార్గము నేనే సత్యము - నేనే జీవమును నేనే గాకింకెవ్వరు లేరని
యెంచి చెప్పిన యేసుని యొద్దకు ॥రండి॥

## 151. (306)

"అల్ఫాయు ఓమేగయు నేనే... అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు
సెలవిచ్చుచున్నాడు" ప్రకటన 1:8

పల్లవి: క్రీస్తే సర్వాధికారి - క్రీస్తే ఆల్ఫా ఓమేగ
ఆది యంతము క్రీస్తే - యుగాయుగములు క్రీస్తే

1. మనల రక్షించనెంచి - సిలువలో ప్రాణమిచ్చె
తగ్గించుకొనిన వాడై - తన ప్రేమనెంతో జూపె ॥క్రీస్తే॥

2. నీదు రక్షణ కొరకై - ప్రభు సమయ మిచ్చుచుండె
నేడే రక్షణ దినము - అంగీకరించు మిపుడే ॥క్రీస్తే॥

3. ఆయన ప్రత్యక్షత - ప్రేమించువారి కొరకు
ప్రభు తిరిగి వచ్చుచుండె - పరలోక మహిమతోడ ॥క్రీస్తే॥

4. ఎవ్వరెవ్వరి వస్త్రములు - పరిశుద్ధపరచబడెనో
వారే ప్రభురాక యందు - సంతోషించెదరు మిగుల ॥క్రీస్తే॥

5. ప్రభు సేవలోని శ్రమలు - కఠిన దుఃఖబాధల్
బహుమానములుగ మారి - కాంతి కిరీటమౌను ॥క్రీస్తే॥

6. ఆనంద బాష్పములతో - హల్లెలూయ పాటలు
పాడుచు ప్రభుని మహిమ - పరతురు హల్లెలూయ ॥క్రీస్తే॥

## 152. (307)

"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు
లోకమునకు వచ్చెను" లూకా 19:10

పల్లవి: అంధకార లోకమునకు - వెలుగునివ్వ ప్రభువు వచ్చెను స్తుతి మహిమ ప్రభువునకే

1. నిష్కళంక బలి నిర్దోష ప్రభువే అమూల్య రక్తమేగ ముక్తిమార్గము
ఏమి యర్పించెదము దానికి బదులుగా స్తుతి మహిమ ప్రభువునకే ॥అంధ॥

2. మృత్యువుపై జయమునొంది మన ప్రభువు ప్రార్థించుచుండె తండ్రి కుడిప్రక్కను
ఏమి యర్పించెదము దానికి బదులుగా స్తుతి మహిమ ప్రభునకే ॥అంధ॥

3. జీవజ్యోతి రక్షకా నీవే ప్రతిఫలం నీవే ప్రేమ సత్యానంద ధైర్యము
సర్వమందు నమ్మదగిన వాడవు నీవే స్తుతి మహిమ ప్రభునకే ॥అంధ॥

**153. (308)** "ఈయన నిజముగా లోకరక్షకుడు" యోహాను 4:42

పల్లవి: మానవ రూపమును ధరించి అరుదెంచె యేసు ఇహమునకు ఈ పాపలోకమునకు రక్షకుండు ఆయనే

1. క్రూరసిల్వనెక్కి తానె యోర్చె దుఃఖబాధలన్ శరీరమంతటినుండి కార్చెనమూల్య రక్తమున్
వేరేదిక్కిక లేదుగా ప్రియులారా – చూడండి సిల్వన్ ఈ పాప లోకమునకు రక్షకుండు ఆయనె ॥మానవ॥

2. చేసెను వెల్లడి పరమ తండ్రి గొప్ప ప్రేమన్ మనకై యేసు ప్రాణమిచ్చెను నీచులైన పాపులకై
యేసును స్వీకరించుము నీ – స్వంత రక్షకునిగా ఈ పాపలోకమునకు రక్షకుండు ఆయనే ॥మానవ॥

3. సణుగుచును శాంతిలేక పాపభారము క్రిందను కన్నీటిని విడుచుచును దూరముగా నీవుందువా?
నిన్ను యేసు నేడే పిలిచెన్ ఆయన యొద్దకురా ఈ పాప లోకమునకు రక్షకుండు ఆయనే ॥మానవ॥

**154. (309)** "ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా జేయును" 1 యోహాను 1:7

పల్లవి: సాటిలేనిది యేసుని రక్తము పాపమును కడుగును ప్రియుడా పాపమును కడుగును

1. చూడుము సోదరా దేవుడు ఎంతో ప్రేమించె యీ జగతిన్ ప్రియుడా ప్రేమించె యీ జగతిన్
సిలువలో ప్రాణము నర్పించ క్రీస్తు యేసుని పంపెను ప్రియుడా యేసుని పంపెను ॥సాటి॥

2. లోకమునకరుదెంచి క్రీస్తు ప్రభువు ప్రాణము బలిగానిచ్చె ప్రియుడా ప్రాణము బలిగానిచ్చె
లోకపాపమెల్ల సిలువలో మోసి తొలగించె శాపమున్ ప్రియుడా తొలగించె శాపమున్ ॥సాటి॥

3. వినుము సోదరా ప్రభుయేసు క్రీస్తుని పరలోక వార్తను ప్రియుడా పరలోక వార్తను
ఉన్నతమైన పరలోక ప్రేమను చాటించు చుంటిమి ప్రియుడా చాటించు చుంటిమి ॥సాటి॥

4. యేసుని నీవు క్షమించుమని వేడు విరిగిన హృదయముతో ప్రియుడా విరిగిన హృదయముతో
యేసుని అమూల్య రక్తధారలే కడుగును పాపమెల్ల ప్రియుడా కడుగును పాపమెల్ల ॥సాటి॥

5. పాప భారమును మోసికొని నీవు ప్రయాసమొందెదవా? ప్రియుడా ప్రయాస మొందెదవా?
పాపమొప్పుకొని యేసు పాదముల చెంతకు జేరుము ప్రియుడా చెంతకు జేరుము ॥సాటి॥

6. గతించుచున్నది స్వల్ప జీవితము శీఘ్రముగా రమ్ము ప్రియుడా శీఘ్రముగా రమ్ము
కర్త యేసునందు విశ్వాసముంచి రక్షణ పొందుము ప్రియుడా రక్షణ పొందుము ॥సాటి॥

7. కృపయానందము పవిత్ర ప్రేమలో భాగము పొందుము ప్రియుడా భాగము పొందుము
పాప సాగరమును దాటించ గలడు యేసు రక్షకుడే ప్రియుడా యేసు రక్షకుడే ॥సాటి॥

**155. (310)** "ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి" యెషయా 55:6

పల్లవి: రక్షణ నొసగెడు యేసుని ప్రేమను లక్ష్యము చేయుము ఓ ప్రియుడా
అక్షయ రాజ్యము నీయను వచ్చిన రక్షకున్ బొగడుము స్నేహితుడా

1. లోకపు ప్రేమను యేమని తెల్పెద నీకవమానంబే దలచినచో
ఆకలి జెందని రక్షకున్ ప్రేమ తాకుడు నొందుము ఓ ప్రియుడా ॥రక్షణ॥

2. పాపపు ప్రేమలో విడువక నిలిచిన తాపము చెందెద వో నరుడా
పాపిని గావను ప్రేమ స్వరూపుడు శాపము నోర్చెను కల్వరిలో ॥రక్షణ॥

3. చచ్చిన పాపిని వెదకి రక్షింప చచ్చి బ్రతికిన ఘనుడెవడు?
వచ్చిన పాపిని వద్దని త్రోయని  నిశ్చల ప్రేమామయుడు యేసే  ॥రక్షణ॥

4. నమ్ముము సోదరా నిన్ను రక్షించునునెమ్మది నొందెదవు నిజము
నమ్మనిచో ప్రభుప్రేమను గానవు నమ్ముము ప్రభుప్రేమ నీదినమే  ॥రక్షణ॥

5. ఘన ధనికుల మత సౌందర్యంబులన్ గానవు నిజ ప్రేమాదరణల్
ఎన్నిల నున్నను నిలచునే నిత్యము పెన్నుగ బొందుము ప్రభు ప్రేమన్  ॥రక్షణ॥

6. తండ్రి కుమార శుద్ధాత్మల చిత్తమున్ దండిగ నెరవేర్చుచు ఘనులు
ఎందరో నేగిరి పొందను మకుటము పొందుము ప్రభు ప్రేమ హల్లెలూయ॥రక్షణ॥

## 156. (311)

" ఆ ప్రియుని యందు.... మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" ఎఫెసీ 1:7

పల్లవి: పాపుల కొరకు ప్రభుయేసు – సిలువలో బలియాయె పాపికి రక్షణనిచ్చెను – పావన రక్తము కార్చి

1. దుష్ట జగమున ఏల తిరిగెదవు ప్రియుడా? మునిగెదవేల ఎన్నడు పాపములో?
దాచిన నీవు నీ పాపమును ప్రియుడా నిత్యజీవమును ఏలాగు పొందెదవు?  ॥పాపుల॥

2. పాపభారము క్రింద పడియున్న ప్రియుడా ప్రభునికడకు రమ్ము విశ్రాంతికై
నెమ్మది నిచ్చును దీనులకు ప్రియుడా యిదియే యేసుని వాగ్దానము నమ్ము  ॥పాపుల॥

3. నరక మార్గము విశాలము ప్రియుడా జీవమునకు పోవుమార్గము ఇరుకు
ప్రభుయేసువే నిజమార్గము ప్రియుడా పరము చేరుదువు యేసుని ద్వారానే॥పాపుల॥

4. ఇహలోక నీ బ్రతుకు నీడయే ప్రియుడా  పాప దుఃఖముతో నిండియున్నది
దీనుడవై నీవు శుద్ధిని కోరుము ప్రియుడా దొరుకును రక్షణ యీ క్షణమే  ॥పాపుల॥

## 157. (312)

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" యోహాను 3:16

పల్లవి: దేవుడు లోకమును యెంతో ప్రేమించెను అద్వితీయ కుమారుని అనుగ్రహించెను

1. ఎవరాయనను విశ్వసించెదరో  నశింపక నిత్యజీవము పొందెదరు  ॥దేవుడు॥
2. తన ప్రేమ యెంతో శాశ్వతమైనది రక్తము కార్చి ప్రాణమునిచ్చె  ॥దేవుడు॥
3. ప్రభువు పిలిచెను పాపులనెల్ల వచ్చినవారె కడుగబడెదరు  ॥దేవుడు॥
4. తప్పిన వారిని వెదకుచున్నాడు వచ్చిన వారె ముక్తి పొందెదరు  ॥దేవుడు॥
5. పాపముచేత చచ్చిన మిమ్ము  ప్రభు కోరుచుండె జీవమునివ్వ  ॥దేవుడు॥
6. నలిగిన మనస్సు కలిగిన వారె  గొప్ప రక్షణను పొందెదరిలలో  ॥దేవుడు॥
7. క్రొత్త జన్మమును ఎత్తనివారు  ప్రవేశింపలేరు ప్రభు రాజ్యమందు  ॥దేవుడు॥

**158. (313)** "వ్యర్ధము, వ్యర్ధము సమస్తము వ్యర్ధమే" ప్రసంగి 1:2
పల్లవి: మాయలోకము – మోసపోకుము యేసునందే రక్షణ దొరుకును నీకు

1. బంధుమిత్రులు, భార్యబిడ్డలు – ధనము ఘనము అందచందము
అవి అన్నియును – నీటి బుడగలె సమాధితోనే – సమాప్తమౌను

2. పడగవిప్పిన–పామువలె నీ – పాపము నిన్ను వెంబడించును
పాప ఫలితము – మరణమే గదా దాని అంతము నిత్య నరకము

3. నిన్ను రక్షింపనెంచి ప్రభువు – పరమును విడిచి – ధరకు వచ్చెను
నీకు బదులుగా – శ్రమలనోర్చెను– సిలువలోనే బలియాయెనేసు

4. ఇప్పుడైనను – ఒప్పుకొనుమిక – నీ పాపజీవితమునంతయు
నిన్ను క్షమించును కృపతో ప్రభువు – ఇదియే నీ రక్షణ దినముగా

5. దేహమంత ప్రభు గాయముల్ పొందె– పరిశుద్ధ రక్తమును
కార్చెను – నిత్యజీవము నీకు నీయను – మృతిని గెల్చితిరిగి లేచెను

**159. (320)** "నీ జీవమేపాటిది" యాకోబు 4:14
పల్లవి: నీ జీవితము క్షణభంగురమే ఒక ఘడియలోనే గతియించెదవు

1. నీటి బుడగవలె నీ జీవితము – సంపూర్ణముగా నశియించు
సాగిపోయెడు నీడలవలెనే – నీదు బ్రతుకు వున్నదిగా ॥నీ ॥

2. ధన సంపదలు గౌరవములు – ధరలోనున్న సర్వమును
వ్యర్ధము వీటి వైభవమంతయు–విడిచెదవు ఒక దినమందేనీవు ॥నీ॥

3. మోసపోతివిగా నీవు యిలలో – నష్టపడితివి పాపములో
నేడే రమ్ము యేసుని కడకు– నీకై రక్తము చిందించెనుగా
నిన్ను పిలుచుచున్నాడు ॥నీ॥

**160. (321)** "ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము" హెబ్రీ 2:3
పల్లవి: ఎంతో గొప్ప నిత్యమైన పూర్ణ రక్షణ యిదే నిర్లక్షించిన తప్పించుకొనవు పొందు ప్రభు రక్షణ

1. మన ప్రభువే రక్షణ శృంగమాయె శత్రువు నోడించ శక్తిమంతుడు మనకు జయము నిచ్చును ॥ఎంతో॥
2. ప్రభువే మన రక్షణ శైలమాయె ధృడపరచె నాయనె మనల పాదముల స్థిరపరచెను ॥ఎంతో॥
3. ప్రభువే మన రక్షణ దుర్గమాయె తనయందే మనకు పూర్ణ భద్రత ప్రియమార దయచేయును ॥ఎంతో॥
4. ప్రభువే మన రక్షణకేడెమాయె దుష్టుని బారినుండి తప్పించి పదిలముగా రక్షించును ॥ఎంతో॥
5. ప్రభువే మన రక్షణ శిరస్త్రాణము జీవము ద్వారా రక్షణ కనుపరచ ఆశతోడ నుందుము ॥ఎంతో॥
6. రక్షణ పాత్ర పొంగిపొర్లుచున్నది రక్షణ ఊటచే సంతృప్తి కలిగె పరిపూర్ణత నీవెగా ॥ఎంతో॥
7. రక్షణ వస్త్రము ధరింపజేసెనుగా నీతి వస్త్రమును ధరింపజేసి ఆనందింప జేసెను ॥ఎంతో॥

## 161. (322)

"ఆ కాలమందు....నిరీక్షణ లేనివారును....క్రీస్తుకు దూరస్థులై యుంటిరి. ఇప్పుడు క్రీస్తుయేసునందు సమీపస్థులై యున్నారు" ఎఫెసీ 2:12,13

పల్లవి: యేసు లేనిచో పాపికాశ్రయమే లేదు

1. లోకము నాలుగు దినములనటనే నికరము గాదెవరికిని
దారిని తప్పి తిరిగెదవేల ఎరిగితివా నీ గురిని కడకీలోకము వదలెదవు ॥యేసు॥

2. కూర్చుకొంటివి పాపమునిలలో కాలము వ్యర్థంబాయె
ప్రభువును నీవు మరచిపోతివి పాడైపోయె నీ రూపం కడకీలోకము వదలెదవు ॥యేసు॥

3. ప్రభుయేసు సిలువలో వ్రేలాడె పాపిని రక్షించుటకు
పాట్లుపడె తన రక్తము కార్చె పాపపు ముల్లును విరిచె కడకీలోకము వదలెదవు ॥యేసు॥

4. ప్రేమతో క్రీస్తు నిన్ను పిలిచెను ప్రియుడా త్వరపడి రమ్ము
ఆయన యందు నమ్మికయుంచిన ఆయనే నీ శరణగును కడకీలోకము వదలెదవు॥యేసు॥

## 162. (327)

"......ఇదే రక్షణ దినము" 2కొరింథీ 6:2

పల్లవి: ఇదియే సమయంబు రండి యేసుని జేరండి ఇక సమయము లేదండి రండి రక్షణ పొందండి

1. పాపులనందరిని తన దాపున జేర్చుటకై ప్రాణము దానముగా తన ప్రాణము నిచ్చెనుగా
మరణపు ముల్లును విరిచి విజయము నిచ్చెనుగా ॥ఇదియే॥

2. రాజులకు రాజైన యేసు రానైయున్నాడు గురుతులు జరిగెనుగా మీరు సరిగా చూడండి
తరుణముండగానే - మీరు - తయ్యారవ్వండి ॥ఇదియే॥

3. బుద్ధిలేని కన్యకలవలె మొద్దులుగానుంటే సిద్దెలలోని నూనె పోసి సిద్ధపడకపోతే
తలుపును తట్టినను మీకు తెరువడు సుమ్మండి ॥ఇదియే॥

4. వెలుపట నుంటేనూ మీరు వేదననొందెదరు ప్రభువా ప్రభువనుచు - యెలుగెత్తి పిలచినను
మిమ్మును ఎరుగనూ మీ రెవరో పొమ్మనును ॥ఇదియే॥

5. నమ్మినవారికి క్రీస్తు నెమ్మది నిచ్చెనుగా నమ్మనివారికి నిత్య నరకము తప్పదుగా
నిర్లక్ష్యము చేయకను రండి రక్షణ పొందండి ॥ఇదియే॥

6. సందియపడకండి మీరు సాకులు చెప్పకను సత్యవాక్యమును మీరు సరిగా చూడండి
మరణ దినమును మన మెరుగము సుమ్మండి ॥ఇదియే॥

7. జాలము చేయకను మీరు హేళన చేయకను కులము స్థలమనుచు మీరు కాలము గడుపకను
తరుణముండగానే మీరు త్వరపడి రారండి ॥ఇదియే॥

## 163.

**(328)** "మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును" ప్రసంగి 12:7

1. మాయలోక మాయలో నేల ముగ్గి తిరిగెదవు కాయము నిన్ను మోసము చేయు కాలమాయెను

పల్లవి: మరణము వచ్చును మరణము వచ్చును లోకము ముగియున్
మానవులకు కృపాకాలము – దాటిపోవును

2. పాతాళము నిన్ను మ్రింగ కాచి నిల్చెను ప్రాణనాథుడేసు నిన్ను రక్షింప వచ్చెను ॥మరణ॥

3. వేదవాక్యము మారక – పూర్తియగును దేవ కోపము మానవులపై – పోయబడును ॥మరణ॥

4. లోకము దిగుల్ కలహములతో తత్తరిల్లును మేఘమందు యేసురాజు కానిపించును ॥మరణ॥

5. యేసు నేనే మార్గం సత్యం జీవము నేనే మోసపోకు డెందుమార్గం – వేరే లేదనెన్ ॥మరణ॥

6. పాపికై మరణించిన యేసు కాచి నిల్చెను పాపీ! నిన్ను పిలుచుచున్నాడు చెంత జేరుమా ॥మరణ॥

## 164. (332)

"బోధకుడు వచ్చి నిన్ను పిలుచుచున్నాడు" యోహాను 11:28

పల్లవి: ప్రేమతో యేసు – పిలుచుచున్నాడు రమ్మురక్షణను పొంది – లక్షణముగా వెళ్ళుము

1. పాపమెరుగని ప్రభు నీ కొరకు పాపముగను చేయబడెను
శాపగ్రాహియాయె సిలువలో శాపగ్రాహియాయె సిలువలో పరుగిడి రమ్ము॥ప్రేమతో॥

2. ముండ్ల కిరీటమును ధరించి ముఖముపై నుమ్మి వేయబడె
ప్రాణమిడె నేసు సిలువలో ప్రాణమిడె నేసు సిలువలో పరుగిడి రమ్ము ॥ప్రేమతో॥

3. సిలువలో నీకై దప్పిగొని కలుష నీ క్షమకై ప్రార్థించి
సహించి ప్రాణమిడె నీ కొరకు సహించి ప్రాణమిడె నీ కొరకు పరుగిడి రమ్ము ॥ప్రేమతో॥

4. తప్పిన గొర్రెను రక్షింప తనదు రక్తమును చిందించె
కాపరి స్వరము ధ్వనించె కాపరి స్వరము ధ్వనించె పరుగిడి రమ్ము ॥ప్రేమతో॥

5. తామసించ తగదిక ప్రియుడా త్వరపడుము నీ రక్షణ కొరకు
నేడే నీ రక్షణ దినము నేడే నీ రక్షణ దినము పరుగిడి రమ్ము ॥ప్రేమతో॥

6. తానె కడుగును తన రక్తముతో తండ్రివలె నీ పాపమునంత
తనయుడవై పోదు విపుడే తనయుడవై పోదు విపుడే పరుగిడి రమ్ము ॥ప్రేమతో॥

7. ప్రేమవార్త ప్రకటించబడె ప్రియుడు యేసుని యొద్దకు రమ్ము
కృపాకాలమిదే జాగేల కృపాకాలమిదే జాగేల పరుగిడి రమ్ము ॥ప్రేమతో॥

**165. (333)** "నా కుమారుడా నీ హృ దయము నాకిమ్ము" సామె 23:26

పల్లవి: ఇమ్మగ నీ హృదయము నిమ్ము ఇమ్మనెన్ నీ ప్రభు
నావలో నిను యావల జేర్చును – నాధుని నామము

1. లోక సముద్రము దాటునపుడు దుఃఖ సంకటములకు జడియకు
నావలో నిను యావల జేర్చును నాధుని నామము ॥ఇమ్మగ॥

2. లోకమంతా యురులే నీకు లోకాశలకు లొంగెదవేల
లోక రక్షకుడేసుని మాటకు లోబడు మిప్పుడే ॥ఇమ్మగ॥

3. పాపమును జేర కూర్చితి నీవు పాపమును జేయ నేర్చితి నీవు
పావనమగు ప్రభు నామమును ప్రాపుగా వేడుము ॥ఇమ్మగ॥

4. శాంతి నియ్యని కారెడి తొట్లన్ వాంఛతో నీవు తొలిపించితివి
పూర్ణశాంతిని ప్రభు నీకిచ్చున్ పూజ్యుని వేడుము ॥ఇమ్మగ॥

5. లోకమును నీవు వీడవలయును లోక మాయలో నిలిచెదవేల
జాగుచేయక జీవముండగనే జేరుము యేసుని ॥ఇమ్మగ॥

**166. (338)** "ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన
యెడల ఏలాగు తప్పించుకొందుము? హెబ్రీ 2:4

పల్లవి: యేసుప్రభువే – నీకు రక్షణ నిచ్చును ఇంత గొప్ప రక్షణ నిర్లక్ష్య పెట్టకు

1. మృతియే పాపపు జీతము – ప్రభుని వరము జీవము క్రీస్తు నంగీకరించిన – నిత్య జీవమిచ్చును
ప్రాణమున్ ఆ సిలువపైని – బలిగా నిడినిన్ కొనెగదా మరతువా యేసుని ప్రేమను – మరువకు ॥యేసు॥

2. కంటికి కనబడనివెన్నో – చెవికి వినబడనివెన్నో గ్రహింప శక్యము కానివి – నీకై సిద్ధపరచెను
ప్రాణమున్ ఆ సిలువపైని – బలిగా నిడి నిన్ కొనెగదా పెడచెవిన్ బెట్టకు యేసుని – మాటను ॥యేసు॥

3. మరణబలము గలవానిన్ – నాశనంబు చేసెను మరణభయములో నున్న – వారిని విడిపించెను
ప్రాణమున్ ఆ సిలువపైని – బలిగా నిడి నిన్ కొనెగదా హృదయమున్ తెరువుము యేసును – చేర్చుకో ॥యేసు॥

4. సిలువ రక్తము చేతను – నిర్దేవులైన వారిని మధ్యపు గోడను పడగొట్టి – ఐక్యపరచె దేవునితో
ప్రాణమున్ ఆ సిలువపైని – బలిగా నిడి నిన్ కొనెగదా సమాధానపడు మిక దేవునితో – యీ క్షణమే ॥యేసు॥

5. దైవ స్వభావంబులో – పరిశుద్ధాత్ముని యందు పరలోక పిలుపులో – పాలివారల జేసెను
ప్రాణమున్ ఆ సిలువపైని – బలిగా నిడి నిన్ కొనెగదా పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలిభాగ – మొందుము ॥యేసు॥

6. దేవుని పరిశుద్ధతలో – కలుగబోవు మహిమలో క్రీస్తుయేసు ప్రభువులో – పాలివారల జేసెను
ప్రాణమున్ ఆ సిలువపైని – బలిగా నిడి నిన్ కొనెగదా త్వరపడు నీదు భాగమును – పొందను ॥యేసు॥

7. పరలోకములో కనబడు – తెల్లనైన వస్త్రముల్ ధరించుకొను సమూహము – ఖర్జూరమట్టలు చేబూని
దేవునికి గొఱ్ఱెపిల్లకును– స్తోత్రములు చేయుచుండ నీవు నీ రక్షణకై పాడుము – హల్లెలూయ ॥యేసు॥

## 167. (342)

"ఇదిగో పెండ్లికుమారుడు, వచ్చుచున్నాడు" మత్తయి 25:6

పల్లవి: చూడుము నీవు మేలుకొనుము యేసు వచ్చుచున్నాడు
అంధకార రాజ్యమున కా రాజు మహిమతో వచ్చును

1. హృదయ ద్వారమును తెరువు యేసు తట్టుచున్నాడు
నేడే నిన్ను పిలుచుచుండె ఆలస్యము చేయకుము ॥చూడుము॥

2. నేడే వినుము సువార్తను పొందు గొప్ప రక్షణ
రాదు తరుణము లేదు మరల–మరణము నిన్ను కొనిపోవున్

3. విడువుము అంధకార త్రోవ విడువుము నీ చెడు జీవితము
నేడే యేసును విశ్వసించి – నడువ నాయత్తపడుము ॥చూడుము॥

4. పాపడాగులనేకములు అపాయ మతి నీచములు
పాపములేని యేసు రక్తము – పాపములన్ని కడుగును ॥చూడము॥

5. కల్వరి సిలువపై చూడుమా జీవమైన రక్షకుని
నీవు పొందుము నిత్యజీవము – లేచిపాడుము హల్లెలూయ

## 168. (343)

"తన్ను ఎందరంగీకరించిరో వారందరికి..... దేవుని పిల్లలగుటకు
అధికారము అనుగ్రహించెను" యోహాను 1:12

పల్లవి: యేసుని స్వీకరించు – క్రీస్తేసుని స్వీకరించు నీ హృదయపు ద్వారము తెరువుము
త్వరితము తానె ప్రవేశించును

1. కనికరమందైశ్వర్యుండు – నిను వాత్సల్యముతో విమోచించును
భయంకరమైన పాపమునుండి విడిపింప నిన్ను వెదకివచ్చె ॥యేసుని॥

2. మన్నించు సర్వ పాపములన్ – తానే మాన్పును సర్వరోగములన్
కృప కనికరముల మకుటము నీకు ధరియింప జేసి ఘనపరచున్ ॥యేసుని॥

3. అంధులకు దృష్టి కలుగజేసె – అంగ హీనులను లేపి నడువజేసెన్
పలువిధములగు వ్యాధి గ్రస్తులకు స్వస్థత నిచ్చెను తక్షణమే ॥యేసుని॥

4. పాపపు భారము భరియించెన్ – నీ రోగములన్నిటి తొలగించన్
సహించెను కొరడా దెబ్బల బాధను జయించెను అన్ని శోధనలన్॥యేసుని॥

5. కలువరి సిలువలో వ్రేలాడి – తనరక్తము చిందించె ధారలుగా
చేతులలో తన కాళ్ళలో చీలలు ముండ్ల కిరీటము ధరియించె ॥యేసుని॥

6. జీవమిచ్చుటకు ప్రాణమిడె – మరి జయించెను ప్రతివిధ శోధనలు
నీ కొరకై మరణించి లేచెను శక్తిమంతుడై నిను రక్షింప ॥యేసుని॥

**169. (345)** "బోధకుడు వచ్చి నిన్ను పిలుచుచున్నాడు" యోహాను 11:28

పల్లవి: యేసు నిన్ను పిలిచెను – వాసిగా స్వరము విను

1. కార్చె రక్తము కల్వరిలో – కఠిన బాధలెల్ల నోర్చి చూపె ప్రేమ నుర్వికొరకు
జాపె బాహువుల్ కరుణతోడ – చేర దీయును ॥యేసు॥

2. క్రీస్తు ప్రేమ తెలిసి కొనుము – రయముతోడ మనసు నిల్పి దాని పొడవు వెడల్పు లోతు
నెత్తు గ్రహించు తెలివితోడ – చెంత చేరుము ॥యేసు॥

3. ప్రీతి తోడ యేసు ప్రభువు – ప్రాణము నర్పించె నీకై దీని వలన ప్రేమ యెట్టిదో
తెలిసికొనుము బుద్ధి తోడ – పాప మొప్పుకో ॥యేసు॥

4. బల్లెములతో పోట్లు పొడువ – బాధ సహించె ప్రేమ తోడ సమాప్తమని తలను వంచె
సర్వలోక సృష్టికర్త – చాటు జేరుము ॥యేసు॥

5. లోకమంత జయించుకొన్న – లోభివలె నశించెదవుగా స్వంత ప్రాణమును కాపాడు
స్వరక్షకుని చెంతజేరి – సేద దీర్చుకో ॥యేసు॥

**170. (346)** "వారు కల్వరి అనబడిన స్థలమునకు వచ్చినప్పుడు" లూకా 23:33

పల్లవి: చూడుము ఈ క్షణమే కల్వరిని ప్రేమా ప్రభువు నీకై నిలుచుండెను
గొప్ప రక్షణనివ్వ శ్రీ యేసుడు సిలువలో వ్రేలాడు చున్నాడుగా

1. మానవులెంతో చెడిపోయిరి మరణించెదమని తలపోయక
ఎరుగరు మరణము నిక్కమని నరకమున్నదని వారెగరు ॥చూడుము॥

2. ఇహమందు నీకు కలవన్నియు చనిపోవు సమయాన వెంటరావు
చనిపోయినను నీవు లేచెదవు తీర్పున్నదని ఎరుగు ఒక దినమున ॥చూడుము॥

3. మనలను ధనవంతులుగ చేయను దరిద్రుడాయెను మన ప్రభువు
రక్తము కార్చెను పాపులకై అంగీకరించుము శ్రీ యేసుని ॥చూడుము॥

4. సిలువపై చూడుము ఆ ప్రియుని ఆ ప్రేమకై నీవు ఏమిత్తువు
అర్పించుకో నీదు జీవితము ఆయన కొఱకై జీవించుము ॥చూడుము॥

**171. (350)**"నా యొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును బయటికి త్రోసివేయను" యోహాను 6:37

పల్లవి: ప్రభుయేసు రమ్మనుచుండె – పాపులనెల్లరిని వచ్చిన వారికి ప్రభుయేసుండే – విశ్రాంతి నిచ్చు

1. లోకములో మానవులెల్ల ఘోర పాపములు జేసి
దేవుని మహిమకు దూరమై పోయిరి
మానవుల నీతిక్రియలు – మురికి పేలికలే ॥ప్రభు॥

2. ప్రభుయేసుక్రీస్తునందు ఏ పాప దోషము లేదు
మ్రానుపై వ్రేలాడెనుగా మన దోషముల కొరకై మరణము
గెల్చి విజయమును నిచ్చి – నీతిగా తీర్చె ॥ప్రభు॥

3. ఎందరు విశ్వసింతురో ప్రభువైన క్రీస్తుని
వారె పొందెదరుగా నిత్యమైన రక్షణ నేడే
మీ కనుకూల సమయము – రక్షణ దినము ॥ప్రభు॥

4. పాపమును క్షమించుటకు – ప్రభుకే అధికారము కలదు
ఎవరి పాపదోషములు పరిహరింపబడునో
వారె ధన్యులు పరలోకములో నిశ్చయముగా ॥ప్రభు॥

5. పరలోకపు తండ్రికి పుత్రులు విశ్వసించిన వారెగ
తీర్పు మరణము లేక జీవము పొందెదరు
పరిపూర్ణులుగా కడుగబడుడి యేసుని రక్తములో ॥ప్రభు॥

## 172. (352)

"..... క్రీస్తు యేసునందలి రక్షణ......" 2తిమోతి 2:10

పల్లవి: తెరువు నీ హృదయ ద్వారంబు నేడే
ప్రభుయేసునందే రక్షణ కలదు
నిర్లక్ష్యముగా జీవించనేల – (2)
వేచియున్నది తీర్పు నీ కొరకై
పరమునకేగుట కాయత్తపడుము
తెరువు నీ హృదయంబును

1. జన్మంబుతోనే పాపివి నీవు నీతిమంతుడే లేడు
కామ, క్రోధ, లోభ, మోహ పాపపు డాగులివియే ॥తెరువు॥

2. ధర్మకర్మల వస్త్రంబు నీవు కప్పుకొన్నదాగవు
నీ పాపము కడిగి నీతిగా తీర్చె ఔషధంబేమి లేదు ॥తెరువు॥

3. తెలియదు నీకు నీ మరణ దినము నిశ్చింతగా నుండెదవా
పాప ఫలితము నరకమే వినుము విడిపించెడి వారెవ్వరు? ॥తెరువు॥

4. పాపమువలన నీ జీవితమును నష్టపరచుకొందువా?
భరింపలేని నరకబాధ ఏడ్పెగా నీ ఫలితము ॥తెరువు॥

5. పాపపు శిక్ష నీదై యుండ నిన్ను రక్షింపనెంచె
సిలువ శ్రమలు భరించెనేసు నీకై రక్తము కార్చెగా ॥తెరువు॥

6. ఒప్పుకొనుము నీ పాపములను అపరాధినంచు వేడు
తన రక్తమందు కడుగును నిన్ను రక్షణనొందెదవు ॥తెరువు॥

**173. (353)** "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము"
2 కొరింథీ 6:2

పల్లవి: కృపకాలములో – ప్రభుయేసుని అంగీకరించుము – ఓ ప్రియుడా

1. సర్వలోకము సంపాదించి నీ ఆత్మను కోల్పోయిన
మిత్రుడా నీకేమి లాభముండును (2) ఈలాటి జీవముతో
యేసుని ప్రేమ స్వరము విని – తెరువు నీ హృదయము
ప్రభుయేసుని చరణముల్ చేరి అనంత ముక్తి పొందు ॥కృప॥

2. ధర్మకర్మ సంస్కారము వలన పరిశుద్ధుడవు కానేరవు
భక్తి వేషాలు ధరించుకొన్న (2) పరలోకము చేరవు
కాగా మిత్రుడా నీ పాపములను ఒప్పుకొను యేసునొద్ద
మహా ప్రభుని చరణముల్ చేరి అర్పించుకో నిన్నే ॥కృప॥

3. ప్రభుయేసుక్రీస్తు నిత్య రక్షణకు ఏకైక మార్గం గ్రహించుకో
పాపమార్గం వదలి పశ్చాత్తాపముతో (2) ప్రభు చరణము చేరి
నీ పాపములను ప్రభురక్తమందు కడిగి శుద్ధిచేసుకో
పరలోక ఆశీర్వాదములు నిత్య జీవము పొందు ॥కృప॥

4. క్రీస్తులో పూర్ణ నిత్యజీవం పరలోక ఆశీర్వాదములు
ఓ మరణమా నీ ముల్లెక్కడ (2) క్రీస్తునందు విజయమే
శిక్ష దండన తొలగింపబడె ప్రభుయేసు క్రీస్తునందే
ప్రభుశక్తిచే పాతాళ ద్వారం సదా ఓడింపబడె ॥కృప॥

**174. (354)** "యేసు–నేనే మార్గమును, సత్యమును, జీవమును" యోహాను 14:6

పల్లవి: క్రీస్తు చెంతకు రమ్ము ప్రియుడా యేసు చెంతకు రమ్ము ప్రియుడా
జీవజలమును త్రాగి నీ దాహము తీర్చుకొనన్

1. ఆయనే జీవజలము – నిత్యమైన తృప్తినిచ్చును నీవు ఆ జలము త్రాగిన – ఇంకెన్నడు దప్పిగొనవు
యుగయుగముల వరకు ॥క్రీస్తు॥

2. ఆయనే జీవాహారము – నిత్యమైన తృప్తినిచ్చును జీవాహారము భుజించిన – ఆకలిగొనవెప్పుడు
యుగయుగముల వరకు ॥క్రీస్తు॥

3. ఆయనే జీవమార్గము – స్వర్గరాజ్యమును చేరను ఆయన నంగీకరించిన – తండ్రి యొద్దకు చేరెదవు
యుగములు రాజ్యమేలను ॥క్రీస్తు॥

4. ఆయనే ఏకైక ద్వారం స్వర్గరాజ్యము చేరను నీవందు ప్రవేశించిన – చేరుదువు నిశ్చయముగా
నిత్య సుఖములొందెదవు ॥క్రీస్తు॥

5. ఆయనే నిత్య సత్యము – సర్వలోకమును రక్షింప ఆయనను స్వీకరించిన – నిత్య శిక్ష నుండి తప్పించున్
సదా ఆయనతో నుందువు ॥క్రీస్తు॥

## 175. (355)

"పెండ్లి కుమారుడు వచ్చెను, అప్పుడు సిద్ధపడియున్నవారు అతనితో కూడ పెండ్లి విందుకు లోపలికి పోయిరి" మత్తయి 25:10

పల్లవి: తెరువబడియున్నది కృపద్వారము
త్వరపడి రమ్మని పిలచె నేసు

1. ఎవరును నశియింప వలదని ఓరిమి ప్రభువు వహియించును
మారుమనస్సును పొందు సమయమిదే
మక్కువతో ప్రభువు పిలుచుచున్నాడు ॥తెరు॥

2. ద్వారము తెరువబడియుండగా
దయచూపి నిన్ను రమ్మనె ప్రభువు
దీనిని నీవు అంగీకరించిన దేవుని దీవెనలు పొందెదవు ॥తెరు॥

3. రాత్రి గడచిపోయి పగలాయెను
అతిక్రమములను వీడుమనె ప్రభు
నీతిసూర్యుండు ఉదయించును భీతిని విడచి సిద్ధపడుము ॥తెరు॥

4. అర్ధరాత్రి వేళ గొప్ప సందడాయెను
అదిగో పెండ్లి కుమారుండు వచ్చెననియు
సిద్ధముగా నున్నవారే వెళ్ళెదరుగా
ఆ ద్వారము మూయబడు త్వరపడుమా ॥తెరు॥

5. వెళ్ళగోరియున్న సిద్ధపడవలెను యేసు రక్తమందు శుద్ధికావలెను
ఘనముగ మీరు ప్రవేశింపవలెను
మన తండ్రియొక్క పూర్ణ సంకల్పమిదే ॥తెరు॥

## 176. (357)

"దేవా నీ కృప చొప్పున నన్ను కరుణింపుము, నీ వాత్సల్యబాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము" కీర్తనలు 51:1

పల్లవి: నాదు హృదయపు ద్వారము తెరచెదను యేసు పాపపు రోగికి నీవెగతి

1. యేసు చచ్చిన వారిని లేపితివే మరి కుంటికి కాళ్ళను యిచ్చితివే
నేను పాపిని రోగిని నీవేగతి నాకు దిక్కిక లేదిక వేరెక్కడ ॥నాదు॥

2. ప్రభు కుష్ఠును ప్రేమతో ముట్టితివి మరి దుష్టుల చెంతను చేరితివి
నాదు పాపపు కుష్ఠును పారద్రోలి పరిశుభ్రత నియ్యుము నీవేగతి॥నాదు॥

3. యాయీరు కుమార్తెను లేపితివి మరి మృతుడగు లాజరు బ్రతికెనుగా
నేను చచ్చిన పాపిని శరణు ప్రభూ నాకు వేరొక మార్గము లేదికను ॥నాదు॥

4. ప్రభు మార్గము ప్రక్కన కూర్చొనిన ఆ అంధుని ధ్వనిని వింటివిగా
నేను పాపిని అంధుని యేసుప్రభు నను దాటకు దిక్కిక లేదు ప్రభు ॥నాదు॥

**177.** (358) “మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?” 1కొరింథీ 3:16

పల్లవి: ప్రియ యేసు నిర్మించితివి – ప్రియమార నా హృదయం ముదమార వసియించు నా – హృదయాంతరంగమున

1. నీ రక్త ప్రభావమున – నా రోత హృదయంబును
పవిత్రపరచుము తండ్రీ – ప్రతి పాపమును కడిగి ॥ప్రియ॥

2. అజాగరూకుడనైతి – నిజాశ్రయమును విడిచి
కరుణారసముతో నాకై – కనిపెట్టితివి తండ్రి ॥ప్రియ॥

3. వికసించె విశ్వాసంబు – వాక్యంబును చదువగనె
చేరితి నీదు దారి – కోరి నడిపించుము ॥ప్రియ॥

4. ప్రతిచోట నీ సాక్షిగా – ప్రభువా నేనుండునట్లు
ఆత్మభిషేకము నిమ్ము – ఆత్మీయ రూపుండా ॥ప్రియ॥

**178. (362)** “నేను పాపములో పుట్టినవాడను” కీర్తనలు 51:5

పల్లవి: నేను ఘోరపాపిని చేరి వేడుచుంటిని క్షమించుము

1. ఆదాము హవ్వలందున ఏదేనులో నే పొందిన ఆది దోషము అంటియుండెనయ్యా
దాని నిర్మూలించు మేసయ్యా ॥క్షమించు మేసయ్యా॥

2. నా తల్లి గర్భమందున అవతరించుట తోడనే
పాపము తోడనే పుట్టితి నేసయ్యా
దాని పరిహరింపుము ॥క్షమించు మేసయ్యా॥

3. నా యపరాధము చేతను నే జేసిన పాపమందున
సత్యములేక నే జచ్చిన వాడను
నను జీవింపజేయు మేసయ్యా ॥క్షమించు మేసయ్యా॥

4. పాపములు దాచుకొంటిని శాపమును గూర్చుకొంటిని
ఆపద గుర్తించలేక నే గడిపితిని
దాపు జేరితి ప్రాపునీయుము ॥క్షమించు మేసయ్యా॥

5. అరికాలు మొదలుకొని తల వరకు స్వస్థత లేకను
పచ్చిపుండ్లు గాయములతో నేసయ్యా
వచ్చి నీ ప్రాపున జేరితి ॥క్షమించు మేసయ్యా॥

6. లోకానంద యంద మందున వీకతో వీక్షింపనేగితి
దావీదువలె బత్షెబా బారిలో నుంటి
దేవా విమోచించు మేసయ్యా ॥క్షమించు మేసయ్యా॥

7. ఎన్నెన్నోమార్లు నీ సన్నిధిన్ నేను విడిచి ఏతెంచితి
యోనావలె మీనాగర్భములో నుంటి
నన్ను నీదరి జేర్చు మేసయ్యా ॥క్షమించు మేసయ్యా॥

**179. (364)**"నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము"
కీర్తనలు 51:10

పల్లవి: జీవపు దాత నా హృదయములోనికి రా

నూతన వెలుగు నూతన యనుభవమందరికి నిమ్ము

1. నూతన జన్మమును మా కొసగి – నూతనముగ మముచేయన్
నూతన ఆత్మ హృదయమునిమ్ము – నిను నే స్తుతియింపన్ ॥జీ॥

2. నూతన వ్యక్తిగ చేయుము ప్రభువా – లోకము చూచునట్లు
నూతన వస్త్రాహారము నిచ్చి – సుందరునిగ చేయుము ॥జీ॥

3. నూతన వాక్కులను మా కొసగి – నూతన గీతము నేర్పు

నూతన రాగమును మా కొసగి – నిత్యము స్తుతి పొందుము ॥జీ॥

4. నూతన శక్తిని అందరికొసగి – నూతన మార్గము జూపు
నీదు మహిమ కొరకై నాకు – నూతన నడకను నేర్పు ॥జీ॥
5. నూతన పాత్రగను నను జేసి – నీదు మహిమతో నింపు
నూతన ఆయుధముగ మము జేసి – శత్రువును ఓడించు ॥జీ॥

**180. (365)** "యెహోవా పడిపోవువానిని ఉద్దరించి లేవనెత్తువాడు" కీర్తనలు 145:14
పల్లవి: విడువవు నన్నిక ఎన్నడైనను
పడిపోకుండా కాయు రక్షకా
పడిపోవు వారెల్లరిని లేపెడి వాడవు నీవె ప్రభూ

1. ప్రభువా నీకవిధేయుడనై పలుమారులు పడుసమయములో
ప్రేమతో జాలి దీనస్వరముతో ప్రియుడా నను పైకెత్తితివి

2. ఆదాము హవ్వలు ఏదేనులో ఆశతో ఆజ్ఞమీరినను
సిలువకు ఛాయగ బలి నర్పించి ప్రియముగా విమోచించితివి

3. మోషేకు నీ దర్శనమిచ్చి నీ ప్రజలను నడిపించుటకై
సాకులు చెప్పిన విడువక తననే నాయకునిగ నియమించితివి

4. స్వంత తలంపున దావీదు మందసమును తెచ్చునపుడు
ఉజ్జా మరణముచే దావీదు హృయమును కదిలించితివి

5. నీ మాటలు వినక యోనా తర్షీషుకు తరలినపుడు
సముద్రములో మునుగుచుండగ చేపద్వారా దరిచేర్చితివి

6. నిన్నెన్నడు యెడబాయనని నిక్కముగా పేతురు బలికె
ముమ్మారు బొంకినను విడువక – ప్రేమతోను రక్షించితివి

7. మా శక్తియు మా భక్తియు కాదు ఇలలో జీవించుట ప్రభువా
కొల్లగ నీ యాత్మను నొసగితివి హల్లెలూయ పాడెదను

## 181. (366)

"ప్రభువా నన్ను రక్షింపుము" మత్తయి 14:31

పల్లవి: పాపిని నేను తప్పితి – భువిలో రక్షించెడి వారెవరు
ఓ ప్రభు యేసు నిరీక్షణతో – నీ దరికి జేరితిని

1. ప్రభువా పాపిని రక్షించుటకు – ఈ భువి కరుదెంచితివి
దౌర్భాగ్యుడను వేడితి శరణం – వేరేమి చేయలేను

2. జీవము నివ్వవచ్చితివి – చచ్చియుంటి నేను
బంధింపబడితిని మరణ బంధముతో – విడిపించెడి వారెవరు

3. జన్మముతోనే అపవిత్రుడను – నా స్వభావమే పాపం
క్రియలలోను మాటలయందు – నీకు విరోధినైతిని

4. స్వంత నీతితో నిండిన పనులు – మరి పుణ్యకార్యములు
ఆచారములతో చిక్కుకొన్నాను – తప్పించెడి వారెవరు

5. భరియించితివి పాపపు శిక్ష – ప్రాణమిచ్చితివి నాకై
రక్తము కార్చి సర్వమిచ్చితివి – నన్ను రక్షించుటకై

6. ఓ ప్రభు యేసు దయాళుడ వీవు – కృంగివచ్చుచున్నాను
నా పాపములు క్షమియించు ప్రభువా – గొప్ప రక్షణకర్త వీవె

## 182. (367)

"తన అతిక్రమములకు.....పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు"
కీర్తనలు 32:1

పల్లవి: నేడు నే నా రక్షకుని నా మదిలో చేర్చుకొన్నాను
సమాధాన సంతోషము అనుభవించితి నేను

1. ప్రభువాక్యము నా పాపము చూపె హృదయము విరిచె ఆయన ఆత్మ
గ్రుచ్చబడి నేను ఒప్పుకొంటిని కోరితి రక్తము మదిలో ॥నేడు॥

2. ప్రభు నా పాపము చూపించగానే ఒప్పుకొంటిని కప్పుకొనక
విశ్వాసముతో కన్నీటితో – ఒప్పుకొనగ క్షమియించె ॥నేడు॥

3. పడమటికి తూర్పెంత దూరమో నా పాపమునంత దూరపరచితివి
సముద్ర అగాధములలోన – నా పాపము పడవేసె । ।నేడు॥

4. మిక్కిలి శ్రమలో నెమ్మదికలిగె నాశన గోతిలోనుండి లేపి
నీ వీపు వెనుక నా పాపములు – పారవేసితి వీవు ॥నేడు॥

5. తుడిచితిననె ప్రభు నా పాపములు జ్ఞాపకముంచుకొనననె చెప్పె
మంచు వీడిపోయిన రీతి – నా పాపము తొలగించె ॥నేడు॥

## 183. (760)

"యేసు ఎవరోయని చూడగోరెను" లూకా 19:3

పల్లవి: ఎవరో తెలుసా యేసయ్యా చెబుతా నేడు వినవయ్యా
పెడచెవి పెట్టక త్వరపడి వచ్చి రక్షణ పొందయ్యా

1. దేవాది దేవుడు యేసయ్యా - మానవ జన్మతో వచ్చాడయ్యా
మరణించాడు మరిలేచాడు - నీ నా పాప విమోచనకే ॥ఎవరో॥

2. ధనవంతుడై యుండి యేసయ్యా
దరిద్రుడై ఇలాపుట్టాడయ్యా
రూపురేఖలు కోల్పోయాడు - నీ నా పాపవిమోచనకే ॥ఎవరో॥

3. పాపుల రక్షకుడేసయ్యా - కార్చెను రక్తము పాపులకై
తన దరిజేరిన పాపులనెల్ల - కడుగును తనదు రక్తముతో ॥ఎవరో॥

4. యేసే దేవుడు ఎరుగవయ్యా రాజుల రాజుగా వస్తాడయ్యా
నమ్మినవారిని చేర్చును పరమున నమ్మని వారికి నరకమేగా

5. యేసుని తరపున ప్రతినిధియై దేవుని ప్రేమకు ప్రతిరూపమై
అతివినయముగా బ్రతిమాలుచున్నాను
నేడే నమ్ముము యేసు ప్రభున్ ॥ఎవరో॥

## 184. (742)

"ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును
పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?" మత్తయి 16:26

పల్లవి: నీ జీవితములో గమ్యంబు ఏదో - ఒకసారి యోచించవా
ఈనాడే నీవు ప్రభుయేసు కొరకు - నీ హృదయమర్పింపవా

1. నీ తల్లి గర్భమున నుండి నపుడే - నిను చూచె ప్రభు కన్నులు
యోచించినావా ఏ రీతి నిన్ను - నిర్మించె తన చేతులు ॥నీ॥

2. నీలోన తాను నివసింపగోరి - దినమెల్ల చేజాచెను
హృదయంపు తలుపు - తెరువంగలేవా యేసు ప్రవేశింపను ॥నీ॥

3. తన చేతులందు రుధిరంపు ధారల్ - స్రవియించె నీ కోసమే
భరియించె శిక్ష నీ కోసమేగా - ఒకసారి గమనించవా ॥నీ॥

4. ప్రభుయేసు నిన్ను సంధించునట్టి - సమయంబు ఈనాడేగా
ఈ చోటనుండి ప్రభుయేసు లేక - పోబోకుమో సోదరా॥నీ॥

**185.** "అనుకూల సమయమందు నీ మొర నాలకించితిని రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని" 1కొరింథీ 6:2

పల్లవి: చూడుము ప్రియుడా ప్రభుయేసు నిలుచుండెను ప్రేమతో నీకై వీక్షించుచూ

1. బలియాయెను – సిలువలో నీ కోసమే బలపరచను రక్తము – నీ కోసమే
ఇలతానే భరించును – నీ భారములన్ని సిలువలో నీకు – జయము నొసగును ॥చూడుము॥

2. పాపమునకు జీతము – మరణము శాపమంటే నిత్యము నరకము
పాపమును కడుగును పావన ప్రభు రక్తమే పాపములో పడక ప్రభుని చేరుము ॥చూడుము॥

3. నరలోక మహిమ వాడిపోవును పరలోక మహిమయే నిలుచును
సురక్షణను త్రోసివేయకుము నరక శిక్ష తప్పించుకొందువు ॥చూడుము॥

**186.** "నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు.... నిత్యము సుఖములు కలవు" కీర్తనలు 16:11

పల్లవి: శాంతి సంతోషం సమాధానములు సదా యేసులో దొరుకున్ చేరువారికి కోరువారికి అనుగ్రహింపబడున్

1. కొంత కాలంబే ఈ లోకము అంతలో కనబడి మాయమగున్
చింతలన్నియు వీడి – ప్రభు చెంత చేరిన సంతసముగ యిచ్చు – నిత్య సుఖముల్ ॥శాంతి॥

2. సకల సంపదలు – ఆస్తులుయున్నన్ సకలంబు ఒకనాడు – సమసిపోవున్
సర్వంబు నీవె – అని మోసపోకుము సర్వంబు నీకు – ప్రభువే నమ్ము ॥శాంతి॥

3. సంపూర్ణ రక్షణ – ప్రభు యేసు యిచ్చును సంపూర్ణ తృప్తి – ప్రభులో దొరుకున్
పూర్థ భాగ్యం – నీకు సిద్ధపరచెను పూర్ణ మనసుతో పరుగిడి రమ్ము ॥శాంతి॥

**187.**

పల్లవి: శ్రమలను పొందె శ్రీయేసుడు నీ కొరకై సిలువలో

1. సదయుడు ప్రేమించె – శత్రువైన నిన్ను దూరస్తుడవైన నీ యెడల దయ చూపించె
వహించె నీ శాపం – సహించె నీ పాపం నీ మనసు మార్చుకొనిన – సంతసించును ప్రభుయేసు ॥శ్రమ॥

2. దొంగవై నీవున్నా – దురితంబులెన్నున్నా దోషంబుల క్షమియించు తన సిలువ రక్తముతో
తెరచునుగా నీ కొరకు పరలోక ద్వారము నెమ్మది నిచ్చును నీకు – యేసుని విశ్వసించిన ॥శ్రమ॥

3. ఎవరేసు రక్తములో కడుగబడెదరో వారే చేరెదరు – తన సంఘమునందు
అంగీకరించుము యేసుని నీవు కలిగించు నీకు తృప్తిని – నేడే నీవాయనను వేడు ॥శ్రమ॥

4. సిలువపై యేసు సర్వమర్పించె నీ రక్షణ కొరకు క్రయము చెల్లించె
యేసునకు నీవు ఏమియ్యగలవు? తెరువు నీ హృదయ ద్వారమును నేడే ప్రవేశించును తాను ॥శ్రమ॥

5. దప్పిగొన్నాడు – నీ కొరకు ప్రభువు రక్షింపబడుము తన దాహము తీరు
యేసును అడుగుము జీవజలమిచ్చును మెచ్చును ప్రభువు నిన్నెంతో పరమందు నిన్ను పదిలపరచి ॥శ్రమ॥

**88.** (378)

"సీయోను పట్టణము.....సర్వభూమికి సంతోషకరముగా నున్నది" కీర్తనలు 48:2

పల్లవి: సీయోను పురమా – సర్వోన్నతుని
శృంగార పురమా – సీయోను పురమా

అ॥ప॥ శాశ్వతముగ దైవ – సంకల్పంబైతివి
స్వర్ణాలంకార సీయోను
సతతము నీదే యనుభవ భాగ్యము ॥సీ॥

1. షాలేము రాజు సంతోషముగా
సంధించెను నిన్ను – షాలేమురాజు
అర్పించెను నీలో – అబ్రహాం కొమరుని
స్వర్ణాలంకార సీయోను – దావీదు పట్టణమనబడెదు ॥సీ॥

2. ఉత్తర దక్కున ఎత్తయిన శృంగార నగరమా – ఉత్తరదిక్కున
సర్వభూమికి సంతసమిడుచున్నావు
స్వర్ణాలంకార సీయోను–రమ్యముగా రంజిల్లు నగరమా ॥సీ॥

3. నీ నగరులయందు – నివసించుచున్నాడు
నీ ప్రభువు నీ నగరులయందు
రాజులు కూడిరి – నీ తేజము జూచిరి
స్వర్ణాలంకార సీయోను భ్రమపడి త్వరగా –పరుగిడిపోయిరి ॥సీ॥

4. నిత్యుండగు తండ్రి – నీ నిర్మాణకుడు
శిల్పియు తానె – నిత్యుండగు తండ్రి
ప్రభుయేసే నిన్ను పరిణయమాడను కోరెన్
స్వర్ణాలంకార సీయోను వైవాహికానందము నీదే ॥సీ॥

5. రక్షణ వార్తలు – రమ్యముగా
నీలో వినబడుచున్నది – రక్షణ వార్తలు
జనులెల్ల నీలో – జన్మించెనందురు
స్వర్ణాలంకార సీయోను జనముల తల్లియని నిన్నందురు॥సీ॥

6. నిండియున్నవి – నీలో దైవోద్దేశము
లెన్నెన్నో – నిండియున్నవి
ఘనకార్యము లెన్నో – గొప్పగ జరిగెను నీలో
స్వర్ణాలంకార సీయోను విభవమును వివరింపంగలేము ॥సీ॥

7. సొంపుగ పాడుడి – సంతసముగ
సీయోను పాటలను – సొంపుగ పాడుడి
యేసునకే మహిమ – భాసురముగా చెల్లించి
స్వర్ణాలంకార సీయోను – హల్లెలూయ యేసుప్రభునకే ॥సీ॥

**189.** (382)

"నేను నా సంఘమును కట్టుదును....?" మత్తయి 16:18

పల్లవి: శక్తిగల షాలేము రాజా షారోను రోజా
స్తుతియించెదము యేసు

1. పూర్వమున పల్కిన నీ ప్రవచనోక్తులన్ని
చక్కగను మక్కువతో చేసితివి నీవు – చేసితివి నీవు
పూర్వమున చూపిన నీ ప్రత్యక్షతలన్ని
వరుసగను జరిపితివి నిన్ను పోలినవాడు వేరెవ్వరు లేరు ॥శక్తి॥

2. బయలు పరచినట్టి నమూనాను పోలినాడు
బలముగను నీదు ప్రత్యక్షత గుడారమును – నీ గుడారమును
కట్టితివి నీ దాసుడైనట్టి మోషే ద్వారా
నింపితివి నిండైన నీ ప్రభావ మహిమను ప్రభావ మహిమను ॥శక్తి॥

3. షాలేము యెరూషలేములోని ఆలయము
సొలొమోను ద్వారా కట్టించిన మహారాజా – కట్టించిన రాజా
ఆలయమును నిర్మించినట్టి మహారాజా
నింపితివి నిండైన నీ ప్రభావ మహిమను ప్రభావమహిమను ॥శక్తి॥

4. కాలము సంపూర్ణముగా పరిణమించగానే
కన్య గర్భమున ప్రభో జన్మించితి వీవు – జన్మించితి వీవు
కట్టెదను నా సంఘము నని సెలవిచ్చి
కట్టుచున్నావు మమ్ముల నీ స్వరూపమునకు నీ ఆలయముగను ॥శక్తి॥

5. హస్తకృతాలయములో వసించని నీవు
వింతగాను మా మధ్యను ఉండగోరినావు – ఉండగోరినావు
కాంతివంతమైన నీదు మహా మహిమతోనే
స్వంత వారినంత నింప తీర్మానించినావు – తీర్మానించినావు ॥శక్తి॥

6. అక్కడను ఇక్కడ నొక్కొక్కరిని యేరి
అద్భుతముగను జత చేయువాడ వీవు – చేయువాడ వీవు
నూతన దంపతులను వింతగా దీవించి
అంతకంతకు వర్ధిల్ల చేయువాడ వీవే కాయువాడ వీవే ॥శక్తి॥

7. వ్యక్తులను కుటుంబములనుగ మార్చి వేసి
శక్తిగల సంఘ వధువుగ మార్చివేసి – నీవే మార్చి వేసి
వింతగా నా వధువునకు వరుండవై నావు
అంతము లేదహా నీ మహిమ రాజ్యమునకు హల్లెలూయా ఆమెన్॥శక్తి॥

**190. (387)**

"గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది"

ప్రకటన 19:7

పల్లవి: గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చెను రండి

1. సర్వాధికారియు – సర్వోన్నతుండైన
మన తండ్రిని ఘనపరచి – మన ముత్సహించెదము ॥గొర్రె॥

2. సిద్ధపడెను వధువు– సుప్రకాశము గల
నిర్మల వస్త్రములతో – నలంకరించు కొనెన్ ॥గొర్రె॥

3. పరిశుద్ధుల నీతి – క్రియలే యా వస్త్రములు
గొర్రెపిల్ల రక్తములో శుద్ధి నొందిన వారు ॥గొర్రె॥

4. తెల్లని గుర్రముపై కూర్చుండిన వాడు
నమ్మకమై యున్నట్టి – పెండ్లి కుమారుండు ॥గొర్రె॥

5. దేవుని వాక్యమను – నామము గలవాడు
రక్తములో ముంచిన – వస్త్రముల్ ధరియించె ॥గొర్రె॥

6. ప్రేమించి సంఘముకై – ప్రాణంబునిడె ప్రభువు
పరిశుద్ధ పరచుట కొరకై – తానప్పగించుకొనెన్ ॥గొర్రె॥

7. శ్రీ యేసుక్రీస్తుండె – సంఘంబునకు శిరస్సు
వాక్య ఉదకముతోడ – శుద్ధిపరచుచుండె ॥గొర్రె॥

**191. (390)**

"మీరు దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు"

ఎఫెసీ 2:22

పల్లవి: నిర్మింపబడితిమి మనము దైవగృహముగా
తన కృపచే స్థిరపరచబడితిమి

1. కార్చెను యేసు రక్తము మనకై – కూర్చెను సంఘముగా
కృతజ్ఞతలు చెల్లించెదము – మనప్రభు యేసునకే ॥నిర్మింప॥

2. పరిశుద్ధుల సహవాసము నిచ్చి పరలోకమునిచ్చె
పూజనీయుని పూజించెదము – మనసార మనము ॥నిర్మింప॥

3. పరదేశులమై యున్న మనల – తన ఇంటికి జేర్చె
ప్రాపుగ మనము ప్రస్తుతింతుము – భక్తపాలకుని ॥నిర్మింప॥

4. తన కార్యమును మనలో జేసి – తన సేవకు పిలచె
తనివి దీరగ స్తుతులర్పింతము – వినయముగా మనము ॥నిర్మింప॥

5. సంఘంబునకు శిరస్సైయున్న – శ్రీ యేసు ప్రభునే
సర్వకాలము జయశబ్దముతో – సన్నుతించెదము ॥నిర్మింప॥

## 192. (395)

"కాబట్టి మీరికమీదట .....దేవుని యింటివారునై యున్నారు" ఎఫెసీ 2:19

పల్లవి: మనమే ప్రభుని పరలోక గృహము తానె వసించును దానియందు

1. ఎంత సుందరమో ప్రభుని గృహము నలుదిక్కుల నుండి కూర్చెనుగా
ఏక శరీరము రక్తబంధముచే వేలాది భాషల నుండినను ॥మనమే॥

2. ఒక నూతన వ్యక్తిగా మముజేసె పరమ గృహమునకు చెందితిమి
ఐక్యతతో స్థిరముగ నమర్చబడి దేవుని గుడారముగా నైతిమి ॥మనమే॥

3. నల్లని, తెల్లని వారని లేదు ధనికులు దరిద్రులనియు లేదు
పామరులని జ్ఞానులనియు లేదు యేసు ప్రభువే సర్వముగా ॥మనమే॥

4. ప్రభుని గృహమున కలహము లేదు ఈర్ష్య కపట భేదము లేదు
శాంతి ఆనందము నిజ ప్రేమయుండును నేర్పుతో నడుపును మన ప్రభువే ॥మనమే॥

5. ప్రభుని గృహము యిద్దరియందున్నది తన దాసుల కధికారమిచ్చె
ప్రతివానికి వాని పని నియమించె కావలి యుండుము మెలకువతో ॥మనమే॥

6. ధృఢ విశ్వాసము మదినందుంచి విజయులై యాత్రలో సాగెదము
ఆదర్శులమై ఈ జగమందున పూర్తిగ శత్రువు నోడింతుము ॥మనమే॥

7. ప్రియుని దినము సమీపించుచున్నది చెప్పెను మేల్కొని యుండుమని
విశ్వాస యోగ్యులముగ జీవించి ఓరిమితో వేచియుండెదము ॥మనమే॥

## 193. (397)

"వీరు అపోస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన...... ఉండిరి" అపో.కా 2:42

పల్లవి: క్రీస్తేసు ప్రభువు తన రక్తమిచ్చి కొన్నట్టి సంఘమున
యెవరు చేరెదరో వారె ధన్యులు పరలోకమే వారిది

1. అపోస్తలుల బోధను నమ్మి స్థిరపరచ బడిన వారె
ఆత్మ శక్తితో వారు యెల్లప్పుడు సంఘములో నిలిచెదరు ॥క్రీస్తేసు॥

2. పరిశుద్ధులతో సహవాసమును ఎవరు కలిగియుందురో
వారే పొందెదరు క్షేమాభివృద్ధి క్రీస్తేసు ప్రభువునందు ॥క్రీస్తేసు॥

3. ప్రభుదేహరక్తమును తినిత్రాగువారె తనయందు నిలిచెదరు
ప్రకటించెదరు ఆయన మరణ పునరుత్థానమును వారు ॥క్రీస్తేసు॥

4. పట్టువదలక సంఘముతో కూడి ఎవరు ప్రార్థించెదరో
ప్రార్థన ద్వారా సాతాను క్రియలు బంధించెదరు వారె ॥క్రీస్తేసు॥

5. క్రీస్తేసు ప్రభుని రాకడ కొరకు ఎవరెదురు చూచెదరో
నిత్యానందముతో సాక్ష్యమిచ్చెదరు సర్వలోకమునందు ॥క్రీస్తేసు॥

## 194. (745)

ప్రకటన 21:1-17

పల్లవి: పరిశుద్ధ పట్టణము క్రొత్త యెరూషలేము పరమునుండి వచ్చుట చూచితిమి
భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తెగా చూచితిమి

1. సింహాసనమందు గొప్ప శబ్దముతో బలముగ పలికిన స్వరము వింటిన్
దేవుడు నివసించు మానవులతో తానే వారితో సదా వసించున్ ॥పరిశుద్ధ॥

2. దేవుడు తానే వారితో నుండి ఆయన వారికి తండ్రియగును
ప్రతి భాష్పబిందువుల తుడిచివేయున్ మరణము దుఃఖము ఏడ్పునిక నుండదు ॥పరిశుద్ధ॥

3. మొదటి సంగతులు గతించుచుండె పరికించుము సర్వము క్రొత్తవాయె
సింహాసనమందుడి ప్రభువే పలికె నూతనముగా నే చేసితి ననెను ॥పరిశుద్ధ॥

4. ఈ వాక్యము విశ్వాసులకు యోగ్యము సత్యమై మారనిదై యుండునెప్పుడు
ఆది యంతము అల్ఫా ఓమేగ దప్పిగొన్నవానికి జలములిచ్చున్ ॥పరిశుద్ధ॥

5. జయించువారు వీటన్నింటిని వారసులై స్వతంత్రించుకొందురు
ఆయన వారికి దేవుడైయుండి వారాయనకు పుత్రులవుదురు ॥పరిశుద్ధ॥

## 195. (747)

"యెహోవా తేజస్సుతో మందిరము నిండినందున......" 2దినవృ 7:2

పల్లవి: ప్రభుని గృహము ఆయన మహిమతో పరిపూర్ణముగా నిండెను

1. అపరాధములచే ప్రజలందరును దేవుని మహిమను కోల్పోయిరి
తన మహిమను మనకిచ్చుటకు యేసుప్రభువే బలియాయెన్ ॥ప్రభుని॥

2. కృపా సత్యములు సంపూర్ణముగా మన మధ్యలో వసించెను
తండ్రి మహిమను తన సుతునిలో మన మందరము చూచితిమి ॥ప్రభుని॥

3. ప్రభువు యింటిని నిర్మించుచుండె సజీవమైన రాళ్ళతో
ఆయన మహిమ దానియందుండ తన సంకల్పమై యున్నది ॥ప్రభుని॥

4. శాంతిరాజు యిల్లు కట్టుచున్నాడు మానవ హస్తము అందుండదు
క్రయము నిచ్చి స్థలము కొనెను తాను కోరిన స్థలమదే ॥ప్రభుని॥

5. ప్రత్యేక పరచిన ఆత్మీయ యింటికి తనపునాదిని వేసెను
రక్షణ జీవిత సాక్ష్యము ద్వారా ప్రభువే సర్వము చేసెను ॥ప్రభుని॥

6. సింహాసనముపై కూర్చున్న ప్రభువే అణగ ద్రొక్కెను శత్రువును
సంపూర్ణ జయముతో ఆర్భాటముతో వెలిగించెను తన యింటిని ॥ప్రభుని॥

7. దేవుని యిల్లు ముగించబడగా పైనుండి అగ్ని దిగివచ్చున్
దహించబడును సర్వమలినము ఇంటిని మహిమతో నింపును ॥ప్రభుని॥

**196. (749)** "దేవుడు దేనికి శిల్పియు, నిర్మాణకుడునై యున్నాడో..... ఆ పట్టణము కొరకు.... ఎదురు చూచుచుండెను" హెబ్రీ 11:10

పల్లవి: దేవుడొక నగరము మన కొరకై సిద్ధపరచుచుండె నుండుటకై మనము వెళ్ళెదం నిశ్చయముగా

1. మేలిమి బంగారము అద్భుత నగరం విలువైన రాళ్ళతో పునాది వేసెను
రక్తముచే శుద్ధులై క్షమించబడితిమి మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥

2. నగర ప్రాకారములు ఎత్తైనవి సూర్యకాంతములచే కట్టబడెను
ప్రభువే విమోచించి అధికారమిచ్చెను మనము వెళ్లెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥

3. ముత్యాల గుమ్మములు పండ్రెండు గలవు పన్నిద్దరు దూతలు అచ్చట నుండిరి
పరిశుద్ధ జీవితం నేర్పించెను ప్రభువు మనము వెళ్లెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥

4. ఆ నగర వీధులు మేలిమి బంగారం ద్వారములు ఎప్పటికి మూయబడవు
ఆర్భాటంతో ప్రవేశించి విజయోత్సవంబుతో మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥

5. గొఱ్ఱెపిల్ల సింహాసన మచ్చటుండును ఆయనే దీపము నాలయమై యుండును
జీవ గ్రంథమందున పేరులున్నవనుచు మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥

6. జయవంతుల కొఱకే ఆ నగరం పాపాత్ములు ఆచ్చటకు వెళ్ళనేరరు
విజయుల మోదము క్రీస్తుని రక్తముచే మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥

**197. (771)** "యేసుక్రీస్తు నిన్న, నేడు...యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును" హెబ్రీ 13:8

పల్లవి: యేసుక్రీస్తు నిన్న నేడు ఏకరీతిగానే యున్నాడు
యుగయుగముల వరకు తానే ఒక్కటే రీతిగా నుండును

1. అన్నిటికంటే ముందుగ నున్న – అల్ఫాగా తానైయుండి
తనయందు మనల పూర్ణుల జేసె – ఓమేగ తానైయుండి ॥యేసు॥

2. లోకము పుట్టక మునుపే తాను – మహిమలో తండ్రితో నుండి
ప్రేమను పొందిన తానే మనకై – శాశ్వత ప్రేమను జూపె ॥యేసు॥

3. అనేకులైన కుమారులను – మహిమకు తెచ్చుటకై
రక్షణ కర్తను శ్రమల ద్వారా – సంపూర్ణుని జేసె తండ్రి ॥యేసు॥

4. జగదుత్పత్తి మొదలుకొని – వధియింపబడియున్న
దేవుని గొర్రెపిల్లగ తానై – పరమందారాధన నొందు ॥యేసు॥

5. నిత్యము నిలచు తన నామంబు – నూతన సృష్టియందు
తన సేవకుల సంతతి తనతో– తరతరముల వరకుండున్ ॥యేసు॥

6. అధికంబైన కృపమహిమన్ – యుగయుగములయందు జూపన్
మనలను లేపి కూర్చుండబెట్టె – క్రీస్తుతో మన తండ్రి ॥యేసు॥

7. ఇట్టి మహిమన్ పొందుటకై – మనమంత తనతో కూడ
శిబిరము వెలుపట నిందల నోర్చి – వెళ్ళుదమాయనతో॥యేసు॥

## 198. (399)

"యెహోవా స్వరము" కీర్తనలు 29

పల్లవి: క్రీస్తుని స్వరము విందును ప్రభువే పలికినపుడు మధుర స్వరమేయది మెల్లని స్వరమేయది

1. యెహోవా నీ స్వరము జలములపై వినబడెను మహిమగల దేవుడు ఉరుమువలె గర్జించెను ॥క్రీస్తుని॥
2. బలమైన నీ స్వరము బహుప్రభావము గలది దేవదారుల విరచును ప్రజ్వలింప చేయునగ్నిని ॥క్రీస్తుని॥
3. అద్భుత ప్రభు స్వరము అరణ్యము కదిలించును ఆకుల రాలజేయును లేళ్ళ నీనజేయును ॥క్రీస్తుని॥
4. ఆలయమందన్నియు ఆయననే ఘనపరచున్ ఆశీర్వాదము శాంతి నొసగునాయన స్వరమే ॥క్రీస్తుని॥
5. నీ మధుర స్వరము నీ వాక్యమున విందున్ ప్రార్థనలయందున ప్రతి దినము పల్కెదవు ॥క్రీస్తుని॥
6. నీ మధుర స్వరము నీ చిత్తము తెల్పును అనుదిన జీవితములో అనుసరించెద నిన్ను ॥క్రీస్తుని॥
7. నీ మధుర స్వరము నీ మార్గము జూపును కుడి యెడమల తిరిగిన నీ స్వరమే వినబడును ॥క్రీస్తుని॥
8. తుఫానులు కలిగి భయభీతులలో నుండ భయపడకు మనిపలికె ప్రేమగల నీ స్వరము ॥క్రీస్తుని॥
9. మరణాంధకార లోయలో నేనుండ నీకు తోడైయుంటిననెడి స్వరమును వింటిన్ ॥క్రీస్తుని॥
10. ప్రభువా సెలవిమ్ము నీ దాసుడాలించున్ దీనుడనై నీ మాట అంగీకరించెదను ॥క్రీస్తుని॥

## 199.

"నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ యిమ్ము" 1 సమూ 3:10

పల్లవి: నీ స్వరము వినిపించు ప్రభువా నీ దాసుడాలకించున్
నీ వాక్యమును నేర్పించు దానియందు నడుచునట్లు నీతో

1. ఉదయమునే లేచి నీ స్వరము వినుట నాకు ఎంతో మధురము
దినమంతటి కొరకు నను సిద్ధపరచు రక్షించు ఆపదలనుండి ॥నీ స్వరము॥

2. నీ వాక్యము చదివి నీ స్వరము వినుచు నేను సరిజేసికొందు
నీ మార్గములో నడుచునట్లుగా నేర్పించుము ఎల్లప్పుడు ॥నీ స్వరము॥

3. భయభీతులలో తుఫానులలో నీ స్వరము వినిపించుము
అభయము నిమ్ము ఓ గొప్ప దేవా ధైర్యపరచుము నన్ను ॥నీ స్వరము॥

4. నాతో మాట్లాడు స్పష్టముగా ప్రభువా నీ స్వరము నా కొరకే
నీతో మనుష్యులతో సరిజేసికొందు నీ దివ్య వాక్యము ద్వారా ॥నీ స్వరము॥

5. నీ వాక్యము అగ్ని సుత్తె వంటిది అది రెండంచులు గల ఖడ్గం
నీ వాక్యమేగా అద్భుత అద్దం నిజ స్వరూపమును చూపించున్ ॥నీ స్వరము॥

6. నేర్చుకొన్నాను నా శ్రమల ద్వారా నీ వాక్యమును ఎంతో
నన్నుంచుము ప్రభువా నీ విశ్వాస్యతలో నీ యందు నిలుచునట్లుగా ॥నీ స్వరము॥

7. నా హృదయములోని చెడు తలంపులను ఛేదించు నీ వాక్యము
నీ రూపమునకు మార్చును నన్ను నీదు మహిమ కొరకేగా ॥నీ స్వరము॥

## 200. (227)

"యేసు తప్ప మరి యెవరును వారికి కనబడలేదు"

మత్తయి 17:8

పల్లవి: వింటిమయ్యా నీ స్వరము కంటిమయ్యా నీ రూపమును
ప్రియప్రభూ నిన్ను గాక వేరెవరిని చూడము వినము

1. భక్తి మర్మము గొప్పది యెంతో శరీరుడుగా మారిన దేవా, దూతలకు కనబడితివి
లోకమందు నమ్మబడియున్న దేవా ॥వింటి॥

2. భయపడవలదని దూతలు తెల్పె మహా సంతోషకరమైన వార్త, రక్షకుడు పుట్టెనని
పరమందు మహిమ భువికి శాంతియనిరి ॥వింటి॥

3. నరరూపధారివియైతివి ప్రభువా అద్భుతములు చేసి యున్నావు, వేరెవ్వరు చేయలేరు
అద్భుతకరుడ ఘనత కలుగును గాక ॥వింటి॥

4. మూగవారికి మాటలిచ్చితివి గ్రుడ్డికుంటిని బాగు చేసితివి, మృతులను లేపితివి
పరాక్రమశాలివి నీవే ఓ ప్రభువా ॥వింటి॥

5. ప్రేమించి ప్రభువా ప్రాణమిచ్చితివి అధికారముతో తిరిగి లేచితివి, మరణపు ముల్లు విరిచితివి
సమాధి నిన్ను గెలువక పోయెను ॥వింటి॥

6. ఇహము నుండి పరమునకేగి మా కొరకై నీవు రానైయున్నావు ఆనందముతో కనిపెట్టెదము
మదియందే నిరీక్షణ కలిగి స్తుతింతుమ్ ॥వింటి॥

## 201. (319)

"ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన
ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను" ఎఫెసీ 1:3

పల్లవి: మన ప్రభువైన యేసునందు – ఎన్నో దీవెనలు

1. ముందుగా నిర్ణయించబడి – తనచే ఏర్పరచబడిన
తనయులుగాను స్వీకరించబడి – ధన్యులయ్యెదరు వారే

2. అపరాధములు క్షమించబడి – ప్రభు రక్తముచే కొనబడిన
కృప ద్వారా రక్షింపబడెదరు – ధన్యులయ్యెదరు వారే

3. మనోనేత్రములు వెలిగింపబడి – ఘనముగా ప్రభుచే పిలువబడి
తన భక్తులతో స్వాస్థ్యము పొంది – ధన్యులయ్యెదరు వారే

4. నిర్మలము మరి అక్షయము – విరివిగా వాడబారనిది
పరలోకములో స్వాస్థ్యము కలిగి – ధన్యులయ్యెదరు వారే

5. కన్నులకు కనిపించనివి – వినిపించనివి చెవులకును
మనో గోచరము కానివి పొంది – ధన్యులయ్యెదరు వారే

## 202. (408)

“నీతిమంతులు ఖర్జూర వృక్షము వలె మొవ్వ వేయుదురు” కీర్తనలు 92:12

పల్లవి: యేసుని నమ్మెడివారు ఆయన ఉచిత కృపతో
నీతిమంతులయ్యెదరు – యేసుని నమ్మెడివారు

1. ఖర్జూరపు చెట్టువలె – మొవ్వ వేయుచుండెదరు
ఖర్జూరపు మట్టలతో – రక్షణకై స్తుతించెదరు ॥యేసుని॥

2. లెబానోను దేవదారు – చెట్టువలె ఎదుగుదురు
ప్రభు కృపజ్ఞానములో – ఎదుగుచు నుందురువారు ॥యేసుని॥

3. యెహోవా మందిరములో – నాటబడి యుండెదరు
సహనముతో నిలిచెదరు – కదలక స్థిరులై యుండెదరు ॥యేసుని॥

4. దేవుని యావరణములో – వర్ధిల్లుచు నుండెదరు
సేవింతురు తమ ప్రభుని – ఘనపరతురు నిరతంబు ॥యేసుని॥

5. వారు ముసలితనంబున – చిగురుపెట్టి ఫలింతురు
ప్రసిద్ధిచేతురు ప్రభుని – యధార్ధవంతుడనుచు ॥యేసుని॥

6. నీటి కాలువ యోరను – నాటబడిన వారలై
మేటిసారము కలిగి – పచ్చగ నుందురువారు ॥యేసుని॥

7. హల్లెలూయ పాటపాడి – వల్లభుని స్తుతింతురు
చల్లని ప్రభురాకడకై – మెల్లగా వేచియుండెదరు ॥యేసుని॥

## 203. (410)

“నిలువరమైన పట్టణము మనకు ఇక్కడ లేదు” హెబ్రీ 13:14

పల్లవి: సీయోను పాటలు – సంతోషముగా
పాడుచు సీయోను వెళ్ళుదము

1. లోకాన శాశ్వతానందమేమియు – లేదని చెప్పెను ప్రియుడేసు
పొందవలె నీ లోకమునందు– కొంతకాలమెన్నో శ్రమలు ॥సీయోను॥

2. ఐగుప్తును విడిచినట్టి మీరు – అరణ్యవాసులే యీ ధరలో
నిత్య నివాసము లేదిలలోన – నేత్రాలు కానానుపై నిలుపుడి

3. మారాను పోలిన చేదైన స్థలముల ద్వారా పోవలసి యున్ననేమి
నీ రక్షకుండగు యేసే నడుపును – మారని తనదు మాటనమ్ము

4. ఐగుప్తు ఆశలనన్నియు విడిచి – రంగుగ యేసుని వెంబడించి
పాడైన కోరహు పాపంబు మాని – విధేయులై విరాజిల్లుడి

5. ఆనందమయ పరలోకంబు మనది – అక్కడ నుండి వచ్చునేసు
సీయోను గీతము సొంపుగ కలసి – పాడెదము ప్రభుయేసుకు జై

## 204. (411)

"ఇదిగో నేనొక నూతన క్రియ చేయుచున్నాను" యెషయా 43:19

పల్లవి: ఇదిగో నేనొక నూతన క్రియను చేయుచున్నాను

అ॥ప॥ ఈనాడే అది మొలచును దాని నాలోచింపరా

1. అడవిలో త్రోవను జేసి – ఎడారిలో నదులను నేను ఎల్లప్పుడు సమృద్ధిగా – ప్రవహింప జేసెదను ॥ఇదిగో॥
2. నాదు ప్రజలు త్రాగుటకు – నేనరణ్యములో నదులు సమృద్ధిగా పారునట్లు – సృష్టించెదను నేను ॥ఇదిగో॥
3. అరణ్యములో జంతువులు – క్రూరపక్షులు సర్పములు ఘనపరచును స్తుతియించును– దీని నాలోచించుడి॥ఇదిగో॥
4. నూతన సృష్టిగ నిను జేసి – నీ శాంతిని నదివలె జేసి నను జూచి మహిమపరచి – స్తుతిబాడ జేసెదను ॥ఇదిగో॥
5. నేనే దేవుడనని దెలసి – నా కార్యములను నెరవేర్చి ముందున్న వాటికన్న – ఘనకార్యములను జేతున్ ॥ఇదిగో॥
6. మరుగైన మన్నానిచ్చి – మరితెల్లని రాతినిచ్చి చెక్కెదనా రాతిమీద – నొక క్రొత్త నామమును ॥ఇదిగో॥
7. పరలోక భాగ్యంబులు – నరలోకములో మనకొసగెన్ కరుణాసంపన్నుడగు – మన ప్రభునకు హల్లెలూయ॥ఇదిగో॥

## 205. (412)

"యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నిటిలో ఏదియు
తప్పియుండలేదు. అంతయు నెరవేరెను" యెహో 21:44

పల్లవి: స్వచ్ఛంద సీయోను వాసి – సర్వాధికారి – కస్తూరిపూరాసి

అ॥ప॥ వర్తమాన భూతభవి – ష్యత్కాలవాసి అల్ఫా ఓమేగ తానె – ఆద్యంతము మన యేసే

1. ఇదిగో నేనొక నింబంధనను – అద్భుతముల జేతున్ నీ ప్రజలందరి యెదుట
పరిశోధింపజాలని మహా – పనులెల్ల ప్రభువే లెక్కలేని అద్భుతముల్ – మక్కువతో చేయువాడు ॥స్వ॥

2. సంగీతనాదములతోడ – సీయోను పురము సొంపుగను చేరితిమి శాశ్వత సంతోషము మా –
శిరములపై వెలసెన్ దుఃఖము నిట్టూర్పును పోయెన్– మిక్కిలి ఆనందము గల్గెన్ ॥స్వ॥

3. నీలముల పునాదులు వేసి – నీలాంజనములతో మాణిక్య మణులతో సువర్ణ శునీయముల –
సూర్యకాంతముతో ప్రశస్త రత్నములతో – ప్రవిమలముగ నిను గట్టెదను ॥స్వ॥

4. సుమముల హారము – సంతోషానంద తైలము నీదే స్తుతి వస్త్రమును నీదే
ఉల్లాస వస్త్రంబు నీదే – విడుదలయు నీదే హితవత్సరము విముక్తి – ఆత్మాభిషేకము నీదే ॥స్వ॥

5. జలములలోబడి దాటునప్పుడు – బలమై యుండెదను నీ తోడై యుండెదను
నదులలో వెళ్ళునప్పుడు – నీపై పారవు అగ్ని మధ్యను నడచినను – జ్వాలలు నిన్ను కాల్చగలేవు ॥స్వ॥

6. ఇత్తడి తలుపుల బగులగొట్టెద – నినుప గడియలను విడగొట్టెదను నేను
అంధకార స్థలములలో ను–న్నటి నిధులను రహస్యములో మరుగైన – ధనమును నీ కొసంగెదను ॥స్వ॥

7. గర్భమున పుట్టినది మొదలు తల్లి యొడిలోన కూర్చుండినది మొదలు
నేను చంకబెట్టుకొన్న – నాదు ప్రజలారా ముదిమి వచ్చువరకు నిన్ను – ఎత్తుకొనువాడను నేనే ॥స్వ॥

## 206. (413)

"యెహోవాయందు ఆనందించుట వలన మీరు బలమొందుదురు"

నెహెమ్యా 8:10

పల్లవి: యెహోవాయందానందమే మహా బలము మీకు

అ॥ప॥: ఈ దినము సుదినము ఆనందము ప్రభుని జనమా

1. నీరు కట్టిన తోటవలె నీటి ఊటవలె నుండెదవు ॥ఈ॥
2. నీ దేవుడే నిన్ను తృప్తి చేసి నీ ఎముకలను బలపరచును ॥ఈ॥
3. ఉన్నత లోకాన మీ పేరు ఉన్నదనుటే మన సంతోషము ॥ఈ॥
4. ఆనందమొందుము యెహోవాలో ఆయన తీర్చును నీ వాంఛలు ॥ఈ॥
5. దేవుని చిత్తమును చేయుట జీవార్థమగు మన సంతోషము ॥ఈ॥
6. సంపూర్ణముగ మన సంతోషము సొంపుగ యేసునిలోనున్నది ॥ఈ॥
7. వేడిన దొరకు నేడే మీకు నిండైన సకల సంతోషము ॥ఈ॥
8. జీవ జలముల బుగ్గలకు దేవుడే నిన్ను నడుపును ॥ఈ॥
9. కన్నుల నుండి తుడుచును కన్నతండ్రివలె కన్నీటిని ॥ఈ॥

## 207. (414)

"దేవుడు మీకు తోడుగా నున్నాడను సంగతి మాకు వినబడినది" జెకర్యా 8:23

పల్లవి: దేవుడు మీకు ఎల్లప్పుడు తోడుగ నున్నాడు..... (3సార్లు))

1. ఏదేనులో ఆదాముతో నుండెన్ హానోకు తోడనేగెను దీర్ఘ దర్శకులతో నుండెన్
ధన్యులు దేవుని గలవారు – తోడుగ నున్నాడు॥దేవుడు॥

2. దైవాజ్ఞను శిరసావహించి దివ్యముగ నాబ్రాహాము కన్న కొమరుని ఖండించుటకు
ఖడ్గమునెత్తిన యపుడు– తోడుగ నున్నాడు ॥దేవుడు॥

3. యోసేపు ద్వేషించబడినపుడు గోతిలో త్రోయబడినపుడు శోధనలో చెఱసాలయందు
సింహాసనమెక్కినయపుడు – తోడుగనున్నాడు ॥దేవుడు॥

4. ఎర్రసముద్ర తీరమునందు ఫరోతరిమిన దినమందు యొర్దాను దాటిన దినమందు
యెరికో కూలిన దినమందు తోడుగనున్నాడు ॥దేవుడు॥

5. దావీదు సింహము నెదిరించి – ధైర్యాన చీల్చినయపుడు గొల్యాతును హతమార్చినయపుడు
సౌలుచే తరుమబడినపుడు – తోడుగనున్నాడు॥దేవుడు॥

6. సింహపు బోనులో దానియేలు – షద్రకు మేషా కబెద్నగో అగ్ని గుండములో వేయబడెన్
నల్గురిగా కనబడినపుడు తోడుగనున్నాడు ॥దేవుడు॥

7. పౌలు బంధించబడినపుడు పేతురు చెరలోనున్నపుడు అపోస్తలులు విశ్వాసులు
హింసించబడినయపుడు – తోడుగనున్నాడు ॥దేవుడు॥

**208. (420)** "దేవుడు ప్రేమయై యున్నాడు" 1యోహాను 4:8

పల్లవి: ప్రేమా ప్రేమా – ప్రేమా ప్రియుడవు నీవే
ఆనంద మానందమే

1. నీ ప్రేమ రుచియించిననాడే – నన్ను నేను మరచితినయ్యా
నీ ప్రేమధికమయ్యా – నాపై – నీ ప్రేమధికమయ్యా ॥ప్రేమా॥

2. పరలోక ప్రశస్తరాజా – ప్రేమతో నేతెంచినావా
ప్రేమ తెలియగలనా – నీ ప్రేమ లోతు నెరుగగలనా? ॥ప్రేమా॥

3. ద్రోహినై ఎన్నాళ్ళో నిన్ను – గాంచక తిరిగితినయ్యా
ప్రేమతో నా ప్రియుడా – నన్ను కౌగలించితివే॥ప్రేమా॥

4. ఇహలోక సకల మహిమ – పువ్వులవలె వాడిపోవున్
వాడదే అయ్యా – నీ ప్రేమ – వాడిపోదయ్యా ॥ప్రేమా॥

5. నీ ప్రేమ మాధుర్యమును – వివరింప తరమౌనే నాకు
అతి సులభముగానే – పరమున – వివరించగలను ॥ప్రేమా॥

**209. (422)** "నేను లోకమునకు వెలుగునైయున్నాను. నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలవాడై యుండును" యోహాను 8:12

1. నే యేసుని వెలుగులో నడిచెదను
రాత్రింబగలాయనతో నడిచెదను
వెల్గున్ నడిచెదను – వెంబడించెదను యేసుడే నా రక్షకుడు

పల్లవి: నడిచెద నే ప్రభుయేసునితో – నడిచెద నే ప్రభు హస్తముతో
కాంతిలోనుండగ జయంగాంతును – యేసునే నే వెంబడింతును

2. నే యేసుని వెలుగులో నడిచెదను
గాఢంబగు చీకటిలో భయపడను
ఆత్మతో పాడుచు సాగిపోవుదును యేసుడే నా ప్రియుండు ॥నడి॥

3. నే యేసుని వెలుగులో నడిచెదను
వెల్గులో ప్రభు స్వరమునే వినుచుందును
సర్వమిచ్చెదను చెంతనుండెదను యేసుడే ప్రేమామయుడు ॥నడి॥

4. నే యేసుని వెలుగులో నడిచెదను
దిన సహాయము నే పొందెదను
సుఖదుఃఖమైన మరణంబైన యేసుడే నా యండనుండును ॥నడి॥

5. నే యేసుని వెలుగులో నడిచెదను
నా దృష్టిని ప్రభుపై నుంచెదను
సిల్వ ధ్వజమునే బట్టి వెళ్ళెదను యేసుడే నా చెంతనుండును॥నడి॥

**210. (429)** "ఆయనే మనకు సమాధాన కారకుడై యున్నాడు" ఎఫెసీ 2:16

పల్లవి: సమాధాన – గృహంబులోను సమాధాన కర్త స్తోత్రములు

1. క్రీస్తు యేసు – మనకీలలో నిత్య సమా–ధానము
మధ్యపు గోడను – కూలద్రోసెను – నిత్య శాంతిని మనకొసగెన్

2. నదివలె సమాధానం వడిగా ప్రవహించుచున్నది
అడ్డుల ద్రోసి – మధ్యను నిలిచె శ్రద్దతో – మధ్యకు చేర్చెన్ ॥సమా॥

3. లోకమిచ్చు – నట్లుగా కాదు – ప్రభు సమాధానము
సత్యమైనది నిత్యము నిల్చును నిత్యుడేసుచే కల్గెన్ ॥సమా॥

4. దేవుని రాజ్య–మిల కావు భోజన పానముల్
నీతియు సమాధానము నిల పరిశుద్ధాత్మలో – ఆనందం॥సమా॥

5. పర్వతములు తొలగినను – తత్తరిల్లిన కొండలు
నాదు కృప నిన్ను – విడువదనెను నా సమాధానము – ప్రభువే

6. ఆశ్చర్యకరుడేసువే – ఆలోచన కర్తయు
బలవంతుడేసు సమాధాన ప్రభు బలపరచు తన ప్రజలను ॥సమా॥

**211. (430)** "కాబట్టి నీవు లేచి నీవును ఈ జనులందరును ... వెళ్ళుడి" యెహో 1:2

పల్లవి: లేచిరండి విశ్వాసులారా యోర్దాన్ నదిని దాటను విడిచి పెట్టుడి మిశ్రాయిం సుఖవిలాస మాయలన్

1. సందేహించక లేశమైన – యేసుని వాగ్దానముల్
ముందంజ వేసి నిరాశవీడి – ప్రభుపై నమ్మిక యుంచుడి ॥లేచి॥

2. యాత్రలో సముద్రముల్ ఘోషించి పర్వతముల్ కంపించినన్
సొదొమ వైపు తిరిగి చూడక – వెళ్ళుడి సీయోన్ నగరునకు ॥లేచి॥

3. పరికించుడి యేసుని కల్వరిలో కన్నులతో
దూరపరచి బంధకముల నశింపజేసె మరణమున్ ॥లేచి॥

**212. (433)** "చిన్నమందా భయపడకుడి, .. మీ తండ్రికి యిష్టమైయున్నది" లూకా 12:32

పల్లవి: భయపడకుము ఓ చిన్న మందా దయగల మీ తండ్రి పిలచుచున్నాడు

1. తన రాజ్యమంత నీ కీయగోరి ఉన్నత పిలుపు నీకు నిచ్చెను తన రక్తమిచ్చి నిన్ను కొన్నాడు ॥భయపడకుము॥
2. దేవుని రాజ్య మహిమను బొందసువార్త ద్వారా నిన్ను పిలిచెనునీవు నడువుము తగినట్లు ప్రభుకు ॥భయపడకుము॥
3. పరిశుద్ధులలో పాత్రుని జేయ పరలోక పిలుపు నీకు నిచ్చెనుప్రభుని స్వాస్థ్యమును నీకిచ్చున్ ॥భయపడకుము॥
4. అక్షయ నిర్మల వాడబారని రక్షణ స్వాస్థ్యము భద్రపరచి నిశ్చయముగా నిన్ను పిలిచెను ॥భయపడకుము॥
5. తన కుమారుని నీ కొరకీయ వెనుదీయలేదు నీ ప్రియతండ్రి తన స్వాస్థ్యమంత నీ కొరకిచ్చున్ ॥భయపడకుము॥
6. పరిశుద్ధాత్మలో నిన్ను శుద్ధిజేసి పరిశుద్ధుల స్వాస్థ్యము నీ కీయ తెరువజేసెను నీ కన్నులను ॥భయపడకుము॥
7. సిలువలోయేసు చనిపోయి బ్రతికె గెలిచెసమాధి బలమీయ నీకు హల్లెలూయయని పాడుము నీవు॥భయపడకుము॥

## 213. (434)

"మనమాయన మహిమను కనుగొంటిమి" యోహాను 1:14

పల్లవి: మన మేసుని వారలము తన వారిగానే యుందుము
మనలను రక్షించెను తనకే స్తుతిపాడెదము

1. కృపాసత్య సంపూర్ణ వాక్యము నరరూపియాయెను
కనుగొంటిమి తండ్రి మహిమను జనితైక కుమారునిలో
తన ప్రేమ అద్భుతమైనది – మనము కొనియాడెదము ॥మన॥

2. వారు ఆయన తట్టు చూడగా వెలుగు కల్గెను
మనలను తానే వెలిగించెను తన వాక్యము ద్వారానే
ప్రభువుత్తముడని యెరిగి – తనకే స్తుతి పాడెదము ॥మన॥

3. దైవ పుత్రుండు సజీవరాళ్ళతో యింటిని కట్టుచున్నాడు
దేవుని తేజము రాగా మహిమతో నిండె గృహము
ఆయన మందిరములో – తన మహిమను పాడెదము ॥మన॥

4. ఎందరిని ప్రభు ముందు యెరిగెనో వారిని నిర్ణయించెను
పిలిచి నీతిగా తీర్చి మహిమ పరచెను
తన తనయుని రూపమిచ్చె – మనమానంద మొందెదము ॥మన॥

5. పూర్ణ మహిమతో మన ప్రభు యేసు దూతలతో వచ్చును
కనిపెట్టు వారెత్తబడుదురు తన మహిమ పొందెదరు
తన రాజ్యముగా జేసె – హల్లెలూయ పాడెదము ॥మన॥

6. మహిమ నివసించు మహిమ రాజ్యము మహిమతో నిండియుండును
మన ప్రభువే దీపమై యుండును – తన వెలుగు ప్రచురమగున్
యుగయుగములు మనమంతా–ప్రభుయేసుతో నుండెదము ॥మన॥

## 214. (449)

1దినవృ 28:20; నెహెమ్యా 6:16; సంఖ్యా 13:24

పల్లవి: ఇమ్ముగ నడిపించితివి నెమ్మదిగల ఈ స్థలమునకు ప్రభూ

1. మాకున్న స్థలము ఇరుకనియు నీకు మొరలిడగా మరియొక స్థలము మాకొసగితివి నీ కృపకై స్తుతులు ॥ఇమ్మ॥
2. బలపరచి మరి ధైర్యము నిచ్చి అభయము నిచ్చితివి ఇల నీ మందిరమును నిర్మింప –జనులను కూర్చితివి ॥ఇమ॥
3. ప్రభువా నీకై నిర్మింపబడిన నీ మందిర ఘనత సకల దేశ నివాసులయందు భాసిల్ల గోరితివి ॥ఇమ్ముగ॥
4. మీ మధ్యలో నా ఆత్మ యున్నదని సెలవిచ్చిన యేసు ప్రభువా మాకు తోడైయుండి పని జరిగించితివి ॥ఇమ్ముగ॥
5. పుష్కలమై బహుజలమయమైన తావుకు తెచ్చితివి ఎష్కోలు ద్రాక్షఫలములుగ ఫలియింప గోరితివి ॥ఇమ్ముగ॥
6. అన్యజనులు బహు ఆశ్చర్యపడిరి నీ ఘన కార్యముకై గుర్తించిరిగా నీ అద్భుతములు దేవా స్తోత్రములు ॥ఇమ్ముగ॥
7. వెండి బంగారములన్నియు నీవి దండిగ నిచ్చెదవు మెండుగ నీదు మేలుల కొరకై హల్లెలూయ పాడెదము ॥ఇమ్ముగ॥

**215.** **(450)** “మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను” యోహాను 15:11

పల్లవి: ఆనంద మహానందం ప్రభువే మనకానందం మనయందు నిలిచి యుండును పరలోకపు ఆనందం

1. దూతలు తెచ్చిరి శుభవార్త యెంతో గొప్పానందము
కుమ్మరించును మదిలో పరమునుండి పాపి నలిగినప్పుడే ॥ఆనం॥

2. ఆనందించుడనే ప్రభువే పరమందున మీ పేరుల్
గొఱ్ఱెపిల్ల జీవగ్రంథమందు వ్రాయబడియున్నవని ॥ఆనం॥

3. నీ సన్నిధియందే కలవు నిత్యసంతోషములు
నీ చిత్తము నెరవేర్చు వారెల్లరు ఆనందించెందరు సదా ॥ఆనం॥

4. ఇదివరకును మీరేమియును అడుగలేదు నన్ను
మీ సంతోషము పూర్ణమగునట్లు అడిగిపొందుమనెను ॥ఆనం॥

5. యెహోవా విమోచించిన వారే పాటలు పాడి
శిరములపై నిత్య సంతసము గలవారై వచ్చెదరు ॥ఆనం॥

6. ఆయన కొరకవమానమును మరినిందకు పాత్రులము
తన వాక్యమెవ్వరి మదియందుండునో సంతోషింతురు మిగుల

7. ఆత్మలు రక్షింపబడిన అధికముగా సంతసించు
సర్వకాలము సంతోషము కలిగి హల్లెలూయ పాడెదరు ॥ఆనం॥

**216. (451)** “మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు” యోహాను 15:8

పల్లవి: మీరు బహుగా ఫలించినచో మహిమ కలుగును తండ్రికి ఈ రీతిగా ఫలించినచో శిష్యులై యుండెదరు

1. నీరు కట్టిన తోటవలె నీటివూటవలె నుండెదరు
క్షామములో తృప్తినిచ్చి క్షేమముగా మిము నడిపించును
బలపరచును మీ యెముకలను అధికముగా ఫలించుడి ॥మీరు॥

2. చెట్లులేని మెట్టలలో నదుల ప్రవహింపజేయు ప్రభువు
ఎండియున్న నేలనెల్ల నీటిబుగ్గలుగా చేయువాడు
మన ప్రభువైన యేసునందు అధికముగా ఫలించుడి ॥మీరు॥

3. వడిగా ప్రవహించు నదినిబోలి విస్తరింపజేయు తన శాంతిని
ఐశ్వర్యముతో నింపు మిమ్ము ముదిమి వరకు మిమ్ము మోయువాడు
మన ప్రభువైన యేసునందు అధికముగా ఫలించుడి ॥మీరు॥

4. పాడెదరు మూగవారు గంతులు వేసెదరు కుంటివారు
పొగడెదరు ప్రజలెల్లరు ప్రభుని ఆశ్చర్యకార్యములను
మహిమ ఘనత చెల్లించుచు హల్లెలూయ పాడెదరు ॥మీరు॥

**217. (453)** "నేను మీకాజ్ఞాపించు..... వినిన యెడల దీవెన" ద్వితీయ 11:27

పల్లవి: అద్భుత దీవెనలు ప్రభువా కుమ్మరించితివి
నీదు ప్రేమ అపారము ప్రభువా మాపై జూపితివి

1. మానవుని చేసినావు నీ స్వంత రూపమునకు
నీ కిష్టులముగా బ్రతికి దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

2. నూతన జన్మవలన ఆశీర్వాదములు దొరికె
శాపమును దూరపరచి సర్వంబు క్రొత్త జేసె ॥అద్భుత॥

3. లోకము నుండి వేరై సిలువను మోయవలెను
అప్పుడే ప్రభు దీవించు స్వాస్థ్యమును గాంతుమెంతో॥అద్భుత॥

4. తన సుతులుగాను మెలిగి తన చిత్తమందు నిలిచి
జీవ జలమును పొంది దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

5. ఆత్మీయముగ నడిచి శరీర క్రియలను విడిచి
ఆయన స్వరము వినుచు దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

6. ఆశీర్వాదముల కొరకు పిలువబడియున్న మనము
ఆజ్ఞలను నెరవేర్చినచో దీవెనలెన్నో పొందెదము ॥అద్భుత॥

**218. (496)** "గుణవతియైన భార్య దొరుకుట అరుదు. అట్టిది ముత్యము కంటె అమూల్యమైనది" సామెతలు 31:10

పల్లవి: గుణవంతురాలైన ఘనమైన స్త్రీయే గొప్పది యెంతో వెలగల ముత్యము కన్న

1. క్రీస్తేసు రక్తములో కడుగబడి కృపద్వారా రక్షణ పొందిన స్త్రీయే
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

2. నీ జనమే నా జనమని ఎంచుకొని నిజదేవుని వెదకి వెంటాడిన రూతు
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

3. దేవుని సన్నిధిలో ప్రార్థించగా దేవుడు హన్నా ప్రార్థన వినెను
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

4. ఇశ్రాయేలు ప్రజలకు న్యాయము తీర్చి యుద్ధము జయించెను దెబోరా
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

5. నేను నశించిన నశించెదనని తన ప్రజలకై ఎస్తేరు ప్రార్థించె
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

6. ఆభరణ వస్త్రాలంకారము గాక అక్షయాలంకారము కల్గిన స్త్రీయే
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

7. ప్రభుయేసుని గుణములను కల్గి పృధివిపై ప్రభు కొరకై నిలిచెడు స్త్రీయే
కొనియాడ తగినది ధన్యురాలు తానే ॥గుణ॥

**219. (568)** "నా ఆత్మ మీ మధ్య ఉన్నది గనుక భయపడకుడి" హగ్గయి 2:5

పల్లవి: ప్రభువా నీ పరిపూర్ణత నుండి పొందితిమి కృప వెంబడి కృపను

1. ప్రభువైన యేసుక్రీస్తు– పరలోక విషయములో
ప్రతి ఆశీర్వాదమును – ప్రసాదించితివి మాకు ॥ప్రభువా॥

2. జనకా నీ వెన్నుకొనిన – జనుల క్షేమము జూచి
సంతోషించునట్లు – నను జ్ఞాపకముంచుకొనుము ॥ప్రభువా॥

3. నీదు స్వాస్థ్యమైనట్టి – నీ ప్రజలతో కలిసి
కొనియాడునట్లుగా – నను జ్ఞాపకముంచుకొనుము ॥ప్రభువా॥

4. దేవా నీ ప్రజల యెడల – దిన దినము నీకున్న
ఘనుడా నీదు దయతో – నను జ్ఞాపకముంచుకొనుము॥ప్రభువా॥

5. దేవా నీదు స్వరూప – దివ్య దర్శనమును
దినదినము నా కొసగి – నను జ్ఞాపకముంచుకొనుము ॥ప్రభువా॥

6. మీ మధ్యన నా ఆత్మ – ఉన్నది భయపడకు
డనిన మహోన్నతుడా – నను జ్ఞాపకముంచుకొనుము ॥ప్రభువా॥

7. ముదమార నన్నెన్నుకొని – ముద్రయుంగరముగను
చేతుననిన ప్రభువా – నను జ్ఞాపకముంచుకొనుము ॥ప్రభువా॥

8. కృప సత్య సమ్మిళిత – సంపూర్ణ స్వరూప
హల్లెలూయ నీకే ప్రభో – ఎల్లప్పుడు కలుగును గాక ॥ప్రభువా॥

**220. (579)** "మీకు నీతి సూర్యుడు ఉదయించును అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును" మలాకి 4:2

పల్లవి: నీతి సూర్యుడు నీపై నుదయించును అతని రెక్కలు నారోగ్యము నిచ్చును

1. పాపపు టంధకారమందుంటివి శాప శిక్ష పొంద తగియుంటివి
దాపున జేరిన నీతి సూర్యుడు నీపై ప్రకాశించు నిత్యము ॥నీతి॥

2. కృపయు సత్యము యేసు ద్వార కల్గెన్ కృపను బొందగ వేగమే రారమ్ము
అపరిమిత కృపనుండి నీవు కృపవెంబడి కృపబొందెదవు ॥నీతి॥

3. వారాయన తట్టు తేరి చూడగా వారి ముఖము బహు ప్రకాశించెను
పరమప్రభుని చూడు నీతి సూర్యుని కిరణంబులు వెల్గునిచ్చును ॥నీతి॥

4. మందిరమంత యెహోవా తేజస్సు అందరు చూడ నిండియుండెను
సుందరమగు క్రీస్తు తేజస్సును పొంది యారాధించి స్తుతించు ॥నీతి॥

5. తన మహిమకు రాజ్యమునకును మనలను పిలిచిన దేవునికి
వినయముతోడ విధేయులమై నడుచుకొందుము నిత్యము ॥నీతి॥

## 221. (581)

"యెహోవానైన నేను మార్పులేనివాడను" మలాకీ 3:6

1. యేసుని నిత్యము స్తుతియించెదము భుమి ఆకాశము సృజించినాడు
మనలో దేవుని సంకల్పము యేసుని బయలు పరచుటయే
పల్లవి: యేసు మారడు – యేసు మారడు విశ్వమంత మారినను – మాట తప్పడు
2. ఎందరిని ప్రభుముందు ఎరిగెనో అందరిని ప్రభు నిర్ణయించెను
పొందుగ పిలిచి నీతిగా తీర్చె సుందరముగ మహిమపర్చు ॥యేసు॥

3. చేసెను మనలను తన రూపమున బాసెను పాపముచే నా రూపం
యేసులో నొసగె మరల మనకు వాసిగ కాచును పుత్రులుగా ॥యేసు॥

4. దేవుని ప్రేమించువారందరికి భువిలో జరుగునన్ని మేలుకై
కావవి యెన్నదగిన శ్రమలు భావి మహిమతో పోల్చుటకై ॥యేసు॥

5. శ్రమయు బాధ హింసయైనను కరువు వస్త్రహీనతయును
ఉపద్రవమైనను ఖడ్గమైనను ఎడబాపునే ప్రభు ప్రేమనుండి ॥యేసు॥

6. మరణము జీవమైనను – దేవదూతలు ప్రధానులు
అధికారులు మరి ఎవరైనను ఎడబాపరు ప్రభు ప్రేమనుండి ॥యేసు॥

7. అనాది దేవుని ఆ సంకల్పం మనలో ప్రభుని బయలుపరప
మానవలెను – మన పాపములు పూనికతో పూర్ణ ఐక్యతకు ॥యేసు॥

## 222. (602)

"మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక" 2పేతురు 1:3

పల్లవి: నేనే భయపడవలదని పలికెను
మన రక్షకుడు యేసుప్రభూ

1. తన సమాధానము నీ కిచ్చి కృపలనెన్నో చూపెనుగ
తనివి తీర స్తుతి చెల్లించుము తనదు ప్రేమదయకొరకు ॥నేనే॥

2. శాశ్వతంబగు జాలి జూపి శాశ్వత రక్షణ నొసగి
విశ్వాసముతో నిలిచిన యెడల శాశ్వత రాజ్యంబొసగు ॥నేనే॥

3. నరుడు కాడు దేవుడతడు నరుడు ఆయెను నీ కొరకు
కరుణతో నిను రక్షించుటకు సర్వమిచ్చెను శ్రీయేసు ॥నేనే॥

4. మరణించెను ప్రభు నీ కొరకే తిరిగి లేచెను కాపాడన్
త్వరగ వచ్చును కనిపెట్టుము నిరతమాయనతోనుండ ॥నేనే॥

5. ఎంత పాపివైన నిలలో చింతలేదిక నమ్మినచో
వింత రక్షకుడేసు ప్రభువు స్వంత ప్రాణమునర్పించె ॥నేనే॥

6. నీదు యాత్రలో బలమిచ్చుటకు తనదు దేహ రక్తమును
ముదముతో అర్పించిన ప్రభుకే హల్లెలూయా పాడుము ॥నేనే॥

**223. (606)**

"తమ నిమిత్తము మృతిపొంది లేచిన వాని కొరకే జీవించుటకు......." 2 కొరింథీ 5 :15

పల్లవి: ప్రభూ నీ వాడను నీవు నా ప్రభుడవని నీ కొరకై జీవింతును మిగిలిన జీవితమును నీ కొరకే గడిపెదను

1. ప్రభువా యెరిగితిని లోకమంత మోసమని చూపితివి సమాధాన నిరీక్షణ నా కిలలో
కృతజ్ఞత కలిగి - (2) నీ వైపే చూచెదను నీయందే నిలిచి యుండి నీ యాజ్ఞల పాలింతును ॥ప్రభూ॥

2. నా ముందు నడిచే ప్రభూ నిన్ను వెంబడించెదను నీవు నా తోడనుండ మరచెదను దుఃఖమును
నెమ్మదిని పొంది యిల - (2) కన్నీరు కార్చనిక నీవే నా సర్వమని నీయందే బలపడెద ॥ప్రభూ॥

3. యేసుని సిలువ జూచి విజయమును పొందెదను సహింతును సంతసముగ నీ కొరకు అన్నింటిని
నిన్ను నే నమ్మెదను - (2) నీతోనే సాగెదను నీ రెక్కలచాటు నేనుండ భయపడను ॥ప్రభూ॥

4. మరణనది యొద్దకు సంతసముగ వచ్చెదను మృత్యువు బారినుండి జీవమునకు దాటింతువు
రక్షకుని చూచెదను - (2) నన్నాయన చేర్చుకొనున్ తక్షణమే తన రూపమునకు మార్పుచెందెదను ॥ప్రభూ॥

5. అగమ్య జ్యోతియందు ఘనముగ నే ప్రవేశించి దూతలు, పరిశుద్ధులు, భక్తులనే చూచెదను
నే సంతసించెదను - (2) ప్రభువు తోడ నుండెదను నిరీక్షణ యిదియే ఆయనతో నేనుందును ॥ప్రభూ॥

**224. (750)**

"గురి యొద్దకే పరుగెత్తుచున్నాను" ఫిలిప్పీ 3:14

పల్లవి: ఈ లోక యాత్రలో నే సాగుచుండ (2)
ఒకసారి నవ్వు ఒకసారి యేడ్పు (2)
అయినను క్రీస్తేసు నాతోడ నుండు (2)
జీవిత యాత్ర యెంతో కఠినము (2)
ఘోరాంధకార తుఫానులున్నవి (2)
అభ్యంతరములు యెన్నెన్నో వుండు (2)
కాయువారెవరు రక్షించేదెవరు (2) ॥ఈలోక॥

2. హృదయము శుద్ధిపరచుకొన్నాను నా చేతులెంతో పరిశుద్ధపరచ
అనుకొనని రీతి అపవాది వచ్చి నా జీవితమును నిరాశపరచె ॥ఈలోక॥

3. నీవే ఆశ్రయం క్రీస్తేసు ప్రభువా అనుదినము నన్ను ఆదరించెదవు
నీతో ఉన్నాను విడువలేదనెడు నీ ప్రేమ మధుర స్వరము విన్నాను ॥ఈలోక॥

4. ఈ అనుభవముతో నేనడచుకొందు ప్రియయేసు వైపు నేను చూచుచు
గతమునంత నేను మరచిపోయెదను కన్నీరు తుడుచు నా ప్రియ ప్రభువు ॥ఈలోక॥

5. తోడైయుండెదవు అంతము వరకు నీవు విడువవు అందరు విడిచినను
నూతన బలమును నా కొసగెదవు నే స్థిరముగ నుండ నీ కోరిక యిదియే ॥ఈలోక॥

## 225. (753)

"నిన్ను ఆశీర్వదించి..... నీ యందు ఆశీర్వదింపబడుదురు"

ఆది 12:2,3 17:2-6

పల్లవి: నిశ్చయముగ నిన్ను దీవించెదను (2)
నిశ్చయముగ నిన్ను వృద్ధిపొందింతున్ (2)

1. ప్రత్యక్షమై పలికెనుగ ప్రభువు సర్వశక్తిగల యెహోవాను నేను
నా సన్నిధిన్ నిర్దోషిగా నడిచిన నీతో నిబంధన నియమింతును

2. నీ సంతానమును దీవించి నిన్ను ఫలియింపజేసెదను
నీలో నుండి జనములు వచ్చును నీతో నిబంధన స్థిరపరతున్

3. యుగయుగములు నీకు దేవుడను కనాను దేశము నీకొసగెదను
నిత్య స్వాస్థ్యమును నీ కొసగెదను నీలో మహిమనే పొందెదను

4. గొప్ప జనముగా జేసెదనిన్ను నిశ్చయముగా ఆశీర్వదింతున్
నీ నామమును గొప్ప జేసెదను ఆశీర్వాదముగ జేసెదను

5. నిన్నాశీర్వదించువారిని నేను ఆశీర్వదించెదను
దూషించువారిని నే శపించెదను నీ ద్వారా దీవింపబడెదరు

## 226. (754)

"వారు యేసుతో కూడ ఉండినవారని గుర్తెరిగిరి" అపో.కా 4:13

పల్లవి: యేసు మనతో నుండగ ధైర్యముతో సాగుచు  కఠిన మార్గమైనను వెనుకకు తిరుగము

1. పాత సంగతులన్నియు గతించె మరల రావుగ యేసునందు క్రొత్తవై నూతనముగ నడుపును
యేసుప్రభుని యాజ్ఞలు అద్భుతముగ దొరికెను పరమ దర్శనమందుండి తొలగిపోము యెన్నడు ॥యేసు॥

2. సైతాను శరీరము లోకముతో పోరాడుచు యెంత క్రయమునైనను సంతోషముగ చెల్లింతుము
యుద్ధమందు జయమొంద ప్రభుని శక్తి పొందెదం యేసు జయము పొందుచు సాతాను రాజ్యమణచెదం ॥యేసు॥

3. దుఃఖరోగ బాధలు కలిగిన చింతించక యేసు నామమందున పొందెదము శక్తిని
అల్పకాల యాత్రలో గొణుగు సణుగులుండక ప్రతి పరిస్థితియందు తృప్తిచెంది యుందుము ॥యేసు॥

4. క్రీస్తు యేసు మనసునే మనము కలిగియుందుము ఈర్ష్య క్రోధ విరోధముల్ విడిచి ప్రేమ చూపెదం
నాగటి మీద చేతిని వుంచి వెనుక తిరుగము యేసు వైపు చూచుచు ఆయనతోడ నడిచెదం ॥యేసు॥

5. మనలో పాత పురుషుని చంపెదం సిలువతో అంతరంగ పురుషునందు బలమును పొందెదము
ఆత్మీయ జీవితంబులో ఉన్నత స్థానము పొందెదం శరీర యిచ్ఛలన్నియు అణగద్రొక్కి వేసెదం ॥యేసు॥

6. విడిచెదం ఈ లోకము యాత్ర పూర్తి చేసెదం పరమ రాజ్యమందున పరమ గృహము చేరెదం యేసు
ప్రభుని సంధించెదం ఆనందముతో నిండెదం బహుమానములు పొందెదం సదా ఆయనతో నుండెదం ॥యేసు॥

**227. (756)** యెషయా 61:6-11

పల్లవి: ఆనందించెదము యెహోవాలో అతిశయించును మాదు ఆత్మ
రక్షణ వస్త్రములతో యెహోవా మమ్ము నీతి వస్త్రమున్ ధరింపజేసె

1. పరదేశులము మమ్ము ప్రభువా దేవా నీదు యాజక సేవకులనెదరు
జగమున జనముల భాగ్యంబిచ్చి ప్రభవింతురంటివి ప్రభావముతో ॥ఆనంది॥

2. అన్యులు చేసిన అవమానమునకు ప్రతిగా మాకు రెట్టింపు ఘనతను
నిందకు ప్రతిగా పొందిన భాగము అనుభవించుచు హర్షింతురంటివి ॥ఆనంది॥

3. వారు తమదు దేశమునందు రెట్టింపు భాగము - నకు కర్తలౌదురు
నిత్యానందము వారికి కలుగును ఎన్నడు వారిని విడువనంటివి ॥ఆనంది॥

4. న్యాయము చేయుట నాకెంతో ప్రీతి అన్యాయపు సొత్తు నా కసహ్యము
సత్యము బట్టి ప్రతిఫల మిచ్చుచు నిత్యనిబంధన చేసెదనంటివి ॥ఆనంది॥

5. జనములకు వారి సంతతి తెలియును జనముల మధ్యను ప్రసిద్ధినొందును
యెహోవా ఆశీర్వ-దించిన జనమని ఒప్పుకొందురు చూచినవారు ॥ఆనంది॥

6. భూమి మొలకను మొలిపించునట్లుగా తోటలో మొలిచిన విత్తనమువలె
జనముల యెదుట ప్రభు యెహోవానీతి స్తోత్రములను ఉజ్జీవింపజేయును ॥ఆనంది॥

7. క్రీస్తునందు మాకిచ్చినయట్టి ఆత్మ బంధిత ప్రతి ఆశీస్సులకై
సర్వోన్నతుడా సన్నుతించుచు హల్లెలూయ స్తోత్రముల్ ఆరోపింతుము ॥ఆనంది॥

**228.** "క్రీస్తుయేసు నందున్న-కృపచేత బలవంతుడవు కమ్ము"

2 తిమోతి 2:1

పల్లవి: జయము పొందు - ఆత్మీయ యుద్ధములో ప్రభుయేసు నీకు - తోడైయుండున్

1. శారీర ఆశలు - నీలో చెలరేగగా శారీరమే నీకిలలో - శత్రువై నిలుచున్
మరణ పునరుత్థానపు ప్రభుని పరికించి పొందు జయము ॥జయము॥

2. ఇహలోక మహిమలు - నిన్ను భ్రమపరచి మహానాశనమునకు - నిన్ను ఈడ్చును
మహిమగల ప్రభు - యేసును చూచిన సహ జయ - మొందెదవు ॥జయము॥

3. దుష్టుడు సాతాను - గర్జించుచు వచ్చి శిష్టులలో కలవరము - కలిగించినప్పుడు
ఇష్టుండైన యేసులో నిలిచిన భ్రష్టుడు పారిపోవున్ ॥జయము॥

**229.** "నా కొండ నా కోట నీవే......నా ఆశ్రయ దుర్గము నీవే" కీర్తనలు 31:3

పల్లవి: నా జీవిత సాగరమున - నను నడిపించుము ప్రభువా కుడి యెడమకు తొలగకుండ నను చక్కగా నడిపించు

1. అంధకార లోకములో -అంధుడనై నేనుండగా పందెరంగములో నేను గెలువ - నా ముందుగ నడువుము॥నా॥

2. లోకములో మాయలకు లోకులమోమాటముకు లోకువ నేను కాకుండునట్లు మెలకువ నొసగుము ప్రభువా॥నా॥

3. ఆత్మీయ యుద్ధములో శత్రువును ఓడిపింపన్ సత్యవాక్య విశ్వాసములు - నిత్యము నొసగుము ప్రభువా ॥నా॥

## 230. (457)

"యేసు వైపు చూచుచు.....పందెములో ఓపికతో పరుగెత్తుదము...." హెబ్రీ 12:2
పల్లవి: ప్రభుయేసు నా రక్షకా – నొసగు కన్నులు నాకు నిరతము నే నిన్ను చూడ
అల్ఫయు నీవే – ఓ మేగయు నీవే

1. ప్రియుడైన యోహాను – పత్మాసులో ప్రియమైన యేసూ – నీ స్వరూపము
ప్రియమార జూచి – బహు ధన్యుడయ్యె ప్రియ ప్రభు నిన్ను – జూడనిమ్ము ॥ప్రభు॥

2. లెక్కలేని మార్గ్ల – పడిపోతిని దిక్కులేని వాడ – నేనైతిని
చక్కజేసి నా – నేత్రాలు దెరచి గ్రక్కున – నిన్ను జూడనిమ్ము ॥ప్రభు॥

3. ఎఱిగి యెఱిగి నే – చెడిపోతిని యేసు నీ గాయము – రేపితిని
మోసపోతి నేను – దృష్టి దొలగితి దాసుడ నన్ను – జూడనిమ్ము ॥ప్రభు॥

4. ఎందరేసుని వైపు – చూచెదరో పొందెదరు వెల్గు – ముఖమున
సందియంబు లేక – సంతోషించుచు ముందుకు – పరుగెత్తెదరు॥ప్రభు॥

5. విశ్వాసకర్తా – ఓ యేసు ప్రభూ కొనసాగించువాడా – యేసూ ప్రభూ
వినయముతో నేను – నీవైపు జూచుచు విసుగక – పరుగెత్త నేర్పు ॥ప్రభు॥

6. కంటికి కనబడని – వెన్నియో చెవికి వినబడని – వెన్నియో
హృదయ గోచరము – కాని వెన్నియో సిద్ధపరచితివా – నాకై ॥ప్రభు॥

7. లోక భోగాలపై – నా నేతాల్రు సోకకుండునట్లు – కృపచూపుము
నీ మహిమ దివ్య – స్వరూపమును నిండార నను – జూడనిమ్ము॥ప్రభు॥

## 231. (458)

యిర్మియా 33:3; ఎఫెసీ 3:20; యెషయా 65:24
పల్లవి: ఓ సర్వశక్తుడా నా సత్య దేవుడా సర్వదా నిను నే స్మరియింతును
అ॥ప॥ ఆనందమే మహదానందమే ఆశ్చర్యకరుడు యేసుండు
నా పాపముల క్షమియించెను

1. చెరనుండి నేను – మొరపెట్టగా పరము నుండి – ఉత్తరమిచ్చెను ॥ఆనంద॥
2. గూఢమైన – సంగతులన్ గ్రహించునట్లు – ప్రభుచేయున్ ॥ఆనంద॥
3. అడుగువాటికన్న – ప్రభువు అత్యధికముగా – దయచేయును ॥ఆనంద॥
4. ఊహకు మించిన – కార్యములన్ మహా ప్రభు నడిగిన – నెరవేర్చును॥ఆనంద॥
5. వేడుకొనక – మునుపే ప్రభు వడిగా మాకు – ఉత్తరమిచ్చును ॥ఆనంద॥
6. మునుపటికన్న – అధికముగా మేలుల మాకు – కలుగజేయున్ ॥ఆనంద॥
7. ప్రార్థనకు – ప్రతిఫలముల్ ప్రియముగ నొసగును – హల్లెలూయ ॥ఆనంద॥

## 232. (459)

"నీతిమంతులు ఖర్జూర వృక్షమువలె మొవ్వు వేయుదురు" కీర్తన 92:12

పల్లవి: నీతిమంతుల ప్రార్ధన దేవుడాలకించును
వారు తమాల వృక్షమువలె మొవ్వు వేయుదురు – (2)

1. మొరపెట్టుము గ్రాహ్యము కాని గొప్ప సంగతులు
మరియు గూఢమైన సంగతుల దేవుడే తెలుపున్ ॥నీతి॥

2. గత కాలమున క్రీస్తు పేరట అడుగకుంటిరి
సతతము ఆనందమొంద అడుగుడి దొరుకున్ ॥నీతి॥

3. యెహోవా కొరకు ఎదురు చూచి పొందుడి బలము
ఇహము నందు పక్షిరాజువలె పై కెగురుదురు ॥నీతి॥

4. ఊహించలేనిది శక్యము గానివైనట్టి క్రియలను
యెహోవా చేయ శక్తిమంతుడు అత్యధికముగా॥నీతి॥

5. మిమ్ము విడువనెన్నడు నెడబాయననెగదా
నమ్ముము నరమాత్రుండెపుడే హాని చేయడు ॥నీతి॥

6. ఆ ప్రభు తన ఐశ్వర్యమందు క్రీస్తు యేసులో
మీ ప్రతి అవసరము తీర్చి కాచు నిరతమున్ ॥నీతి॥

7. నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును
నిశ్చయముగా వృద్ధి పొందింతుననె నీ దేవుడు॥నీతి॥

## 233. (466)

"క్రీస్తు యొక్క మంచి రాణువ వానివలె నాతో కూడ శ్రమను అనుభవించుము"2 తిమోతి 2:3

పల్లవి: నీ వాత్మ యుద్ధములో జయమొందుముఓ నా సోదరా వెనుకంజ వేయకు ఓ నా సోదరి వెనుకంజ వేయకు

1. స్వామి యేసు తన సిలువను మోసి సైతాను రాజ్యము పూర్తిగా జయించె నీవును యేసుని వెంబడి వెళ్ళుమా
ఓ నా సోదరా వెనుకంజ వేయకు ఓ నా సోదరి వెనుకంజ వేయకు॥నీ వాత్మ॥

2. శిరమున ముండ్ల మకుటము ధరించి సిపాయిచే తలపై కొట్టబడె నీ శిరస్సునట్లే సమర్పించు ఓ నా సోదరా
వెనుకంజ వేయకు ఓ నా సోదరి వెనుకంజ వేయకు ॥నీ వాత్మ॥

3. కల్వరి పైకి – ఒంటరిగానే వెళ్ళెను యేసు – త్యాగ సహితుడై నీవును ఆ దారినే వెళ్ళుమా ఓ నా సోదరా
వెనుకంజ వేయకు ఓ నా సోదరి వెనుకంజ వేయకు ॥నీ వాత్మ॥

4. లోకస్తులంతా – నిద్రించుచుండగా మోకాళ్ళపై యేసు – కొండపై నుండె నీవును ప్రార్ధన శక్తి నొందుమా
ఓ నా సోదరా వెనుకంజ వేయకు ఓ నా సోదరి వెనుకంజ వేయకు ॥నీ వాత్మ॥

5. సాహసమున నీ – వాత్మ ఖడ్గమున సైతాను బంధము – ఖండించి వేసి క్రీస్తుని సంఘమా – ముందంజ వేయుమా
ఓ నా సోదరా వెనుకంజ వేయకు ఓ నా సోదరి వెనుకంజ వేయకు ॥నీ వాత్మ॥

## 234. (467)

"యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక" సంఖ్యా 6:24

పల్లవి: పరమాశీర్వాదము కోరి పరలోక పితా అరుదెంచితిమి

1. తండ్రీ యోగ్యతలేని మాకు నేడే దయచేయుము నీ శక్తి
హృదయముల ఖాళీజేసి పరలోక పితా అరుదెంచితిమి ॥పర॥

2. ఎన్నెన్నో పాపాలు జేసి అపరాధమున సిగ్గునొంది
మాదు శిరములను వాల్చి పరలోక పితా అరుదెంచితిమి ॥పర॥

3. బలవంతుడవు నీవే యేసు ప్రభువా సర్వశక్తియు నీవే
నిన్నే సదా స్తుతియించెదము పరలోక పితా అరుదెంచితిమి ॥పర॥

4. ఇలలో శ్రమలనోర్చిన ప్రేమ అదే ప్రేమను కోరియున్నాము
నీ దాసులను మరువకుము పరలోక పితా అరుదెంచితిమి ॥పర॥

## 235. (472)

"దావీదు సమస్తమును సమకూర్చుకొనెను"

1సమూ 30:19

పల్లవి: కరుణించి తిరిగి – సమకూర్చు ప్రభువా క్షమాపణ నిన్ను – వేడుచున్నాను

1. దావీదు రాజు దీనుడై వేడ అవనిలో బొందిన – నష్టములన్నియు
దేవా నీవు – సమకూర్చితివే ॥కరుణించి॥

2. శత్రుసమూహపు – కుతంత్రములతో బొత్తిగ నేను – నష్టపడితిని
మిత్రుడేసులో – సమకూర్చుము తండ్రీ ॥కరుణించి॥

3. పసరు గొంగళి – చీడపురుగులు నాశనము చేసిన – పంటను కూర్చుమా
యేసుప్రభూ – నిన్ను వేడుచున్నాను ॥కరుణించి॥

4. ప్రేమ సంతోషా–నందములను ప్రధాన యాజకా – పోగొట్టుకొంటిని
ప్రేమతో నీవు – సమకూర్చుమా ॥కరుణించి॥

5. పాపపు విషముతో – నా పాత్ర నిండెను ప్రభు యేసుండను – పిండిని కలుపుము
పాప మరణమును – తొలగించుమా॥కరుణించి॥

6. ఆత్మీయ సోమరి – తనములో నుండి ఆత్మ నష్టముల – నెన్నియో బొందితి
ఆత్మ దేవా నీవు – సమకూర్చుమా ॥కరుణించి॥

7. పాపము చేసి – పడియున్న చోటున్ ప్రాపుగ నీవు – జూపుమో ప్రభువా
కోపగించక నాపై – కృపజూపుమా ॥కరుణించి॥

8. చేసిన పాపము – కప్పుకొనక విశ్వాసముతో – ఒప్పుకొందున్
సిలువ రక్తముతో – శుద్ధి చేయుమా ॥కరుణించి॥

**236. (476)** "నీ ప్రజలు నీ యందు సంతోషించునట్లు నీవు మరల మమ్మును బ్రతికింపవా?" కీర్తన 85:6
పల్లవి: ఓ ప్రభువా ఉజ్జీవము నిమ్ము విరిగిన మనస్సుతో నే వేడెదను

1. కోల్పోయితిని మొదటి ప్రేమను చల్లిరిపోయె నీ ప్రేమ నాలో నాలో నిలుపుము నీదు ప్రేమ ॥ఓ ప్రభువా॥
2. పడినవారి యాశ్రయమా విడువబడిన వారి సహాయుండా గాయపు చేతితో లేపుమా ॥ఓ ప్రభువా॥
3. శత్రుని యురిలో చిక్కియున్నాను నాదు బంధకమును తెంపుము నీవు ఆనందము నిమ్ము మరల నాకు ॥ఓ ప్ర॥
4. దోషిని నేను నీకు సఖులకు అడుగుచుంటిని మన్నన మిమ్ము కదుగుము నీదు రక్తములోన ॥ఓ ప్రభువా॥
5. ఐక్యతయే నాయభిలాష నాదు చేదును తొలగించుము శత్రుని శక్తిని ఓడించుము ॥ఓ ప్రభువా॥
6. పడిన సాక్ష్యము లేపెడి ప్రభువా వడిగా నీవు ఉజ్జీవము నిమ్ము బూడిత చేయుము నాలోని మష్టన్ ॥ఓ ప్ర॥
7. ఆత్మ ఉజ్జీవ జ్వాలలు జగమున కదలింపగ వ్యాపింప జేయుము హృదయమును ఫలియింప జేయుము ॥ఓ ప్ర॥

**237. (478)** "మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా....." ఎఫెసీ 3:18
పల్లవి: నింపుము ఓ ప్రభువా! సర్వ సంపూర్ణతతో మేము నిండియుండెదము – పరిపూర్ణత నొందెదము

1. పాప క్షమాపణ నిచ్చి – జీవముతో నింపుము ఆత్మీయ వరమిచ్చిన – బలముతో నిండెదము ॥నింపుము॥
2. పరమ సంతోషమిచ్చి – సమాధానంబిమ్ము చూపించు పరలోక మహిమ – ప్రకాశముతో నింపు ॥నింపుము॥
3. ఆత్మ ఫలములతో నింపి – ప్రేమ సంతోషము మంచితనము సాత్వీకము – విశ్వాసముతో నింపు॥నింపుము॥
4. నింపు సత్యముతో మమ్ము నిల్పు – ప్రత్యక్షతలో నీ జ్ఞానముతో నింపిన స్తుతితో నిండెదము ॥నింపుము॥
5. పరమాశీర్వాదమిచ్చి –తప్పించు యిహమునుండి అర్హులుగ చేయు పరమునకై ఆశించుచున్నాము॥నింపుము॥

**238. (481)** "దేవుడు తాను ఏర్పరచుకొనినవారు దివారాత్రులు తన్ను గూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా న్యాయము తీర్చడా" లూకా 18:7
పల్లవి: కరుణించుము నా యేసువా – కనికరమందైశ్వర్యుడా
రేయింబగళ్ళు నే నెలుగెత్తి మొరబెట్టు ప్రార్థనకు చెవియొగ్గుమా

1. నిత్యము మాకై విజ్ఞాపన చేయు– నిశీదరాత్రిన్ ప్రియుడా
   ప్రేమాపితా నేడు మీ ఎదుట ప్రార్థించే ప్రియుల ప్రార్థన వినుమా ॥కరు॥
2. మా బంధు జనులు మా తల్లి దండ్రులు మా ప్రియులు నశియించుట
   చూచి సహింపక కన్నీటితో చేయు – మా ప్రార్థన వినుమా ॥కరు॥
3. నీనెవె పట్టణ దుర్గతిని జూచి – కరుణించి కాపాడితివే యోనా మొరకొసగిన
   ఆలోచన నా కొసగ నా బీదమనవి వినుమా ॥కరు॥
4. శ్రమలెన్నో సహించి రక్షించితివే ఇవియన్నియు వ్యర్థంబౌనా?అంజూరపు చెట్టుకై
   ప్రార్థించినా యట్టి ఆ ప్రార్థన వినుమా ॥కరు॥
5. శోధన నుండి రక్షించితివే – సొదొమలో భక్తుని అబ్రాహాం ఆనాడు
   విన్నవించినట్టి – ఆది ప్రార్థన వినుమా ॥కరు॥

## 239. (482)

"…….కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము" హెబ్రీ 4:16

పల్లవి: నీ పాద సన్నిధికి – కృపామయ యేసయ్యా నీ ప్రేమ కనుగొనుచు – దేవా నే వచ్చితిని

1. విశ్రాంతి నిచ్చెదు దేవా – శ్రమలెల్ల తీర్చుమయ్యా సిలువయే నా ఆశ్రయము – హాయిగా నచటుండెదను ॥నీ॥

2. ప్రార్థించుమంటివి ప్రభువా సంకట సమయములో దయజూపి నను కరుణించిప్రేమతో ఆదరించుమయ్యా॥నీ॥

3. నరమాత్రుడవు నీవు కావు – మొఱనాలకించుము మనస్పూర ప్రార్థించుచు – యేసు నీ దరి చేరెదను ॥నీ॥

4. నన్ను చేయి విడువకు నాథా – నిందలెన్నో పొందినను నీకై సహించెదనంత – నీ బలము నాకిమ్ము ॥నీ॥

5. ఆశతో నీ ముఖమును నేను – ఆసక్తితో చూడ సిగ్గుపడనుగా నేను – నీ ప్రకాశము నాపైనుండ ॥నీ॥

6. శత్రువు నోడించుటకు – నీ శక్తిని చూపు నన్నాదరించి నీవు – ఆవరించి కాపాడుము ॥నీ॥

7. జీవించి ఎదుగునట్లు – జయ జీవితంబిమ్ము ఫలించి వర్ధిల్లుటకై – ప్రభువా నీ కృప నిమ్ము ॥నీ॥

8. సీయోను మూలరాయి – అయ్యున్న ఓ ప్రభువా  కలతను చెందక నేను – నీకై కనిపెట్టెదను ॥నీ॥

## 240. (484)

"మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు……
కృపాసనము నొద్దకు చేరుదము" హెబ్రీ 4:16

పల్లవి: వెళ్ళెదము మరి ధైర్యముతో కృపాసనము చేరను
తన కనికరము కృపలను పొంద తానె సహాయకుడు

1. మన ప్రార్థన ప్రభువాలకించి అత్యధికముగా మనకిచ్చును
మేల్కొని మనము ప్రార్థించిన ఆశీర్వదించునుగా ॥వెళ్ళెదము॥

2. ఆత్మలనెల్ల ప్రభు రక్షించి తన మందిరమునకు తెచ్చి
తన ఆలయములో మేలుపొంద వేడెదము మనము ॥వెళ్ళెదము॥

3. అందరికి రక్షణ కలుగ రాజులకు అధికారులలో
సర్వలోకుల ఉజ్జీవముకై వేడెదము ప్రభునే ॥వెళ్ళెదము॥

4. వాక్యము వర్ధిల్లి వ్యాపింపను శత్రుని రాజ్యము కూలునట్లు
సేవకులాత్మతో నింపబడ వేడెదము మనము ॥వెళ్ళెదము॥

5. ఆత్మతో ప్రభుయింటిని కట్టి దానియందు ప్రభు మహిమనిండి
తన ఘనత వర్ధిల్లునట్లు వేడెదమాయనను ॥వెళ్ళెదము॥

6. సజీవరాళ్ళతో యిల్లుకట్టి నీ అధికారము నిలుచునట్లు
దేవా నీ హృదయానుసారులను లేపమని వేడెదం ॥వెళ్ళెదము॥

## 241. (485)

"విస్తారమైన వర్షము వచ్చునట్లుగా ధ్వని పుట్టుచున్నది" 1 రాజులు 18:41

పల్లవి: ప్రభువా పంపు వర్షమును – నీ వాగ్ధానములు స్థిరపరచి భీకర ధ్వనితో రానిమ్ము

1. ఏలీయా మొరపెట్టగానే – మేఘములు కారుగమ్మెను
మోపైన వాన – భువిపైన గురిసే మా దీన ప్రార్ధన వినుమా ॥ప్రభువా॥

2. కడవరి వానా కాలమున – వర్షము దయచేయుమిలలో
పైరు మొలచునట్లు ప్రతి చేనిలోను మెరుపులను పుట్టించుము ॥ప్రభువా॥

3. దేవా! నీ స్వాస్థ్యము మీద – సమృద్ధిగా కురిపించుము
దాహముతోను – డస్సిన మమ్ము బలపరచి స్థిరపరచుము ॥ప్రభువా॥

4. ఆత్మీయ గొడ్డు తనములో – నలమటించుచున్న మాకు
ఉపదేశమిచ్చి పరిశుద్ధ పరచి ఉజ్జీవింప జేయు మమ్ము ॥ప్రభువా॥

5. మా నోట నగ్ని తగిలించి – మా దోషమంతా తొలగించి
పంపుము దేవా – నిను సేవించుటకు ప్రాపుగ ప్రకటింప నిమ్ము ॥ప్రభువా॥

## 242. (494)

"వారు విసుగక నిత్యము ప్రార్ధన చేయవలెనని చెప్పెను"
లూకా 18:2

పల్లవి: విసుగకుండా నిత్యము – ప్రార్ధించవలెనని
విశదముగా నుడివితివి – విసుగకుండా నిత్యము

1. ఏకీభవించి భువిపైన యిద్దరు – వేడుకొను సంగతులను గూర్చి
నా తండ్రివలన దొరుకునని
నొక్కి చెప్పిన గొప్ప ప్రభువా ॥విసుగ॥

2. ఆది అపోస్తలులు యేకభావముగా ఎడతెగక నిను ప్రార్ధించగా
వారి మొఱనాలించిన ప్రభువా
మా మొఱ నీ చెంతకు రానిమ్ము ॥విసుగ॥

3. పేతురపోస్తలుడు చెరసాలలో నుండ
అత్యాసక్తిగా ప్రార్ధించగా
ఆనాటి శిష్యులు కనిరి – నీ గొప్ప మహాత్మ్యమును ॥విసుగ॥

4. నా యందు మీరు మీలో నా వాక్యము
నిలిచి యుండిన యెడల మీకు
ఏది ఇష్టమో దాని నడిగి –పొందుమంటివి క్రీస్తు ప్రభువా ॥విసుగ॥

5. ఇద్దరు ముగ్గురు నా నామమున యెక్కడ
విసుగక కూడియుందురో
అందరి మధ్యనుండే ప్రభువా– రమ్ము మా మధ్యకు నేడే ॥విసుగ॥

**243. (742)**

"నాదేవా, మేలుకై, నన్ను జ్ఞాపకముంచు కొనుము" నెహెమ్యా 13:31

పల్లవి: దేవా నీ సన్నిధిలో నిలిచి దీనులమై మొఱపెట్టుచున్నాము

1. అపరాధులగు నీదు ప్రజల నెపములన్నియు బాపి
కృపాళుండగు యేసు ప్రభువా కృపను జూపి రక్షించుమయా ॥దే॥

2. చేసియున్నాము నేరములెన్నో చేసిన మేలులను మరచి
మోసములలో బడియున్నాము యేసుప్రభు జయమునిమ్ము ॥దే॥

3. లోకపు మర్యాదలకు లొంగి లోకుల మాటలను వినియు
నీ కట్టడలను మరచితిమి కట్టుము మమ్ము నీ వాక్యముచే ॥దే॥

4. నిస్వార్థులగు నీ దాసులను విశ్వాస ప్రమాణికులన్
శాశ్వతమైన ప్రేమతో నింపు విశ్వాసులు స్థిరపడి నడువ॥దే॥

5. సహవాసములో మమ్ము నిలిపి సహనము మాకు నేర్పించి
మహిమాపూర్ణుడ యేసు నిన్ను ఈ మహిలో చాటించుటకు ॥దే॥

**244. (743)**

"అడుగుడి మీకు దొరకును" యోహాను 16:24

పల్లవి: ప్రార్థన వినెడు దేవా ప్రార్థించుమనిన ప్రభువా
స్వార్థమునెల్లను ద్రోసి దరిజేరితిమి మముజూడు (2)

1. పొందిన మేలుల మరచి మందిర సమృద్ధిన్ విడిచి
పొందితిమిలలో బాధల్ నిందను తెచ్చితిమయ్యా ॥ప్రార్థన॥

2. ఒప్పుకొనుచుంటి మిలలో మా పితరులవలె మేము
అపవిత్రులమై నీదు కోపము రేపితిమయ్యా ॥ప్రార్థన॥

3. ఇరుకున పడియుంటిమి పరులెల్లరు మముజూచి
పరిహాసమును చేయ తరుణము నిచ్చితిమయ్యా ॥ప్రార్థన॥

4. ఆశించితిమి నిన్ను శాశ్వత కృపగల దేవా
త్రోసివేయని మా దేవా నీ చెంత జేరితిమయ్యా ॥ప్రార్థన॥

5. నీ ముఖమును దాచకుము నీ మార్గమును నేర్పించు
నింపు నీ యాత్మనుమాలో సంపూర్ణులుగా జేయుమయ్యా ॥ప్రార్థన॥

**245. (499)** "నడచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు" అపో.కా 3:8
పల్లవి: ఆహా యేమానందం మహా యేమానందం చెప్పశక్యమా
ఆహా నా రాజగు యేసు నా వృజినముల మన్నించి వేసెను

1. ముదముతో నాడుచు కూడుచు పాడుచు ఆర్భటించెదము
వెదకుచు వచ్చిన యేసును హృదయాన కోరి స్తుతింతుము ॥ఆహా॥

2. పాపము శాపము కోపములనెల్ల పరిహరించెను
దేవాది దేవుడు నా హృదయములో వచ్చి ఓదార్చెను ॥ఆహా॥

3. అక్షయుడు ప్రేమతో రక్షణ మాకనుగ్రహించినందున
రక్షకుడు యేసునుగూర్చి మా సాక్ష్యము నిశ్చయముగ నిత్తుము

4. తెల్లంగి, వాద్యము, స్వర్ణకిరీటము, మేడపై జయజండాల్
ఉల్లసించి మంటినుండి మింటకేగిన రాజున్ స్తుతింతుము ॥ఆహా॥

**246. (500)** "చెప్పనశక్యమును మహిమా యుక్తమునైన సంతోషము"1 పేతురు 1:9
పల్లవి: కృపకనికరముల మా దేవా – కృతజ్ఞత నర్పింతు

1. యెహోవా చేసిన – ఉపకారములకై ఆయనకేమి చెల్లింతును
యెహోవా నామమున – ప్రార్థన జేసెదను రక్షణ పాత్రచేబూని

2. యెహోవాకు నా – మ్రొక్కుబడి చెల్లింతు యెహోవా
దాసుడను నేను – యెహోవా ప్రజలలో
యెరూషలేములో ఎల్లప్పుడు స్తుతింతు ॥కృప॥

3. తల్లి గర్భమున రూపింపబడక – మునుపె నన్ను ఎరిగితివి
తల్లి గర్భమునుండి – బయలుపడకముందే ప్రతిష్టించితివి ॥కృప॥

4. పూర్ణ మనస్సుతో – నన్ను వెదకిన నన్ను కనుగొందురంటివి
కరుణతో నీవే – నన్ను వెదకి రక్షించితివి ప్రభువా ॥కృప॥

5. దూషకుడను – హింసకుడను హానికరుడనై యుంటిని
దాసునిగా నన్ను – జేసికొంటివి దోషముల బాపి ॥కృప॥

6. ఇది నీ కొరకై విరువబడిన నా శరీరమనియంటివి
ఇది నీ పాప క్షమ కొరకై చిందిన రక్తమంటివి ॥కృప॥

7. నీదు కృపతో నాదు యేసు నన్ను నీవు రక్షించితివి
కాదు నాదు క్రియలవలన ఇది దేవుని వరమే ॥కృప॥

8. చెప్పనశక్యము – మహిమాయుక్తము నీ వొసంగిన సంతోషము
తప్పకుండ హల్లెలూయ పాటపాడెదన్ ॥కృప॥

## 247. (501)

"అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు
క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నారు" ఎఫెసీ 2:13

పల్లవి: అమూల్య రక్తము ద్వారా రక్షణ పొందిన జనులారా
సర్వశక్తుని ప్రజలారా పరిశుద్ధులారా పాడెదము
ఘనత మహిమ స్తుతులను పరిశుద్ధులారా పాడెదము

1. మన యౌవ్వన జీవితముల్ – శరీరాశకు లోబరచి
చెడుమాటలను పలుకుచు – శాంతిలేక యుంటిమిగా ॥అమూల్య॥

2. చెడు మార్గమున పోతిమి – దాని యంతము మరణము
నరక శిక్షకు లోబడుచు –పాపపు ధనము పొందితిమి ॥అమూల్య॥

3. నిత్య సత్య దేవుని – నామమున మొరలిడక
స్వంత నీతితోడనే – దేవుని రాజ్యము కోరితిమి ॥అమూల్య॥

4. కనికరముగల దేవుడు – మానవ రూపము దాల్చెను
ప్రాణము సిలువను బలిజేసి – మనల విమోచించెను ॥అమూల్య॥

5. తన రక్తధారలలో – మన పాపములను కడిగి
మన కన్నులను తెరచి – మనల నింపెను జ్ఞానముతో ॥అమూల్య॥

6. పాపులమైన మనమీద – తన యాశ్చర్య ఘనప్రేమ
కుమ్మరించెను మన ప్రభువు – కృతజ్ఞత చెల్లింతుము ॥అమూల్య॥

7. మన రక్షకుని స్తుతించెదము – మనలను జేసెను ధన్యులుగా
మన దేవుని కర్పించెదము – జీవాత్మ శరీరములన్ ॥అమూల్య॥

## 248. (502)

"బోధకుడా, మేము నశించి పోవుచున్నాము" మార్కు 4:38

పల్లవి: పాప సముద్రమందు పగిలె నా హృదయనావ
నావను దరికి యేసు – నడిపించు చక్కజేసి

1. ప్రక్కలో కారిన రక్త – చుక్కల దర్శనమిమ్ము
నా తండ్రి నడుపు సత్య – నూతన మార్గమందు ॥పాప॥

2. నజరేయుడా యేసు నీదు – నాణ్యంపు ముఖమును జూపి
స్వస్థపర్చు రోగుల – సర్వజనుల బ్రతికించు ॥పాప॥

3. సీయోను పర్వత మహిమ – చూపించుము ఎల్లరికి
నా హృదయముపై నున్న – నల్ల తెరను చింపుము ॥పాప॥

4. నా ప్రాణప్రియుడా యేసు – నా ప్రార్థన వినుమా
సంపూర్ణునిగా చేయు – నీ చక్కని దర్శనమిచ్చి ॥పాప॥

**249. (504)** "క్రీస్తుయేసు యొక్క మంచి రాణువవాడు" 2 తిమోతి 2:3

పల్లవి: విశ్వాస సహితముగను – ప్రకటించుడి యేసుని

1. నిత్య జీవము చేపట్టి – సత్య వేదము చేబూని (2)
పవిత్ర హృదయములతో పోరాడుడి విజయముతో (2) ॥విశ్వాస॥

2. నీతిని భక్తిని గోరి – నిజమైన విశ్వాసులుగా
ఓర్పును ప్రేమను గల్గి – పోరాడుడి విజయముతో ॥విశ్వాస॥

3. ఆకాశమున నుండి – కలిగిన దర్శనమునకు
అవిధేయత చూపకను – పోరాడుడి విజయముతో ॥విశ్వాస॥

4. క్రీస్తేసు మనసు కలిగి – సత్క్రియలను జరిగించి
యోధులుగా నిలుచుండి – పోరాడుడి విజయముతో ॥విశ్వాస॥

5. దీన మనసు కలిగి – ప్రియులారా లోబడియు
మహిమ కిరీటముకై – పోరాడుడి విజయముతో ॥విశ్వాస॥

6. ఆత్మల రక్షణ కొరకై – అర్పించుడి జీవితము
అంతము వరకు నిలిచి – పోరాడుడి విజయముతో ॥విశ్వాస॥

7. యేసుని జీవము కలిగి – ఇలలో శ్రమ నోర్చుచు
విజయోత్సాహముతోడ – హల్లెలూయ పాడెదము ॥విశ్వాస॥

**250. (505)** "క్రీస్తే నా యందు జీవించుచున్నాడు" గలతీ 2:20

పల్లవి: జీవించుచున్నాడు యేసుప్రభు నా హృదయములో ఉన్నాడు కష్టములలో నా సహాయుడై నిత్యము జీవించును

1. మాటచే సాగరము పాయలైపోయె కోటగోడలు కూలి మట్టమైనవి
గ్రుడ్డివాడు దృష్టిపొందె ప్రభు మాటచే కుష్ఠురోగి శుద్ధుడాయె ప్రభు ముట్టగా ॥జీవించు॥

2. నన్ను వదలక పట్టుకొనుము నిన్ను విడువక వెంబడింతును
మరణించువేళ పరలోకపు ఇంటికి నడుపు విమోచకుడా ॥జీవించు॥

**251. (506)** "నీవు నా పాప దోషమును పరిహరించి యున్నావు" కీర్తన 32:5

పల్లవి: నా పాపములను క్షమియించెన్ ప్రభు నా నేత్రములను వెలిగించెన్
ప్రభు యేసే నన్నెంతో ప్రేమించెన్ ప్రాణమును నా కొరకొసగెన్

1. మలిన వస్త్రములతో నేను – చెడిన హృదయముతో నేను కలువరి సిలువను జేరన్ ॥ప్రభు॥

2. మరణమునుండి నా ప్రాణమును – కన్నీటినుండి నా కన్నులను తప్పించెను నా తండ్రి ॥ప్రభు॥

3. నా జీవిత కాలమంతయును – నే నాయనకు మొరపెట్టెదను నా ప్రభు నా మొర వినును ॥ప్రభు॥

4. యెహోవా బహుదయాళుండు – నీతి న్యాయముగల దేవుండు సాధువులను గాపాడున్ ॥ప్రభు॥

5. మందిర ఆవరణములో నేను – యెరూషలేమా నీ మధ్యను నా ప్రభునే స్తుతియింతున్ ॥ప్రభు॥

6. యెహోవా తన స్వాస్థ్యముగానన్–బహుగా తన మహిమను జూపించన్ – బహు ప్రియమున నన్ బిలచెన్ ॥ప్రభు॥

## 252. (507)

"నేను ఆ రక్తమును చూచి మిమ్మును నశింపచేయక దాటిపోయెదను" నిర్గమ 12:13

పల్లవి: నా సంకట దుఃఖము లెల్ల తీరిపోయెగా నశింపజేయు దూత నన్ను దాటిపోయెను

1. విలువైన గొఱ్ఱెపిల్ల రక్తము ద్వారా కలిగియున్న రక్షణలో దాగియుంటిని ॥నా॥
2. ఇంకా నేను ఫరోకు దాసుడను గాను ఇంకా నేను సీయోను కన్యుడను కాను ॥నా॥
3. మార్చబడు నాదు మారా మధురముగా పారు జలము బండనుండి త్రాగుచుందును ॥నా॥
4. సౌందర్యమయమగు పరమ కానాను నా నిత్యమైన స్వాస్థ్యమది మార్పుజెందదు ॥నా॥
5. ఆనందమే పరమానందమే కానాను జీవితము నా కానందమే ॥నా॥
6. నా దేవుడే ఎడారిలో నాదు ప్రభువు నా దేవుడిచ్చు క్రొత్త మన్నా నాకు చాలును ॥నా॥
7. నా యేసు ప్రభువే నా బలము గానము నా యేసు ప్రభువే నా రక్షణ హల్లెలూయా ॥నా॥

## 253. (508)

"దేశము యొక్క ఉన్నత స్థలముల మీద నేను నిన్నెక్కించెదను"
యెషయా 58:14

పల్లవి: రక్షణ ఔన్నత్యము రక్షకుడే తెలుపును
పర్వత శిఖర శ్రేణులవలెనే నిశ్చలమైనది

1. మలిన వస్త్రమువలెనే – నిండియుంటిమి నిందలతో
తండ్రి మాదిరిగా మము వెదకి వచ్చి వింతగా మము రక్షించెన్

2. అరణ్య ప్రదేశములో – పాడైన యెడారిలో
కనుగొనెను, పరమర్శించెన్ కనుపాపవలె గాచెన్

3. యాకోబువలె నుంటిమి – ఇశ్రాయేలుగ మార్చెను
తన స్వాస్థ్యముగా, తన భాగముగా తన జనముగా నైతిమి

4. పర్వతములను సృజించెన్ – శ్రేష్టమైనవి నిచ్చెన్
అబ్రహాం మోషే ఏలియా యేసు ఎక్కిరి శిఖరములను

5. పక్షిరాజువలె ప్రభువు – రెక్కలతో మము మోయున్
అలసట లేక, మము పట్టుకొని ఆకసమున నడుపును

6. యేసుని సత్యములు – పర్వత శిఖరములు
పరిపూర్ణమగు ప్రభు రక్షణను పరికింప జేయును

7. యెషయా ప్రవచనములు – రక్షణ వివరములు
శిఖర శ్రేణి అనుభవములు శిఖరముపై పొందుము

**254. (509)** "క్రీస్తు...భక్తిహీనుల కొరకు చనిపోయెను" రోమా 5:6

1. పరమ జీవము నాకునివ్వ తిరిగి లేచెను నాతోనుండ నిరంతరము నడిపించును మరల వచ్చి యేసు కొనిపోవును

పల్లవి: యేసు చాలును – యేసు చాలును యే సమయమైన యే స్థితికైనా నా జీవితములో యేసు చాలును

2. సాతాను శోధన అధికమైన – సొమ్మసిల్లక సాగివెళ్ళెదను
లోకము శరీరము లాగినను – లోబడక నేను వెళ్ళెదను ॥యేసు॥

3. పచ్చిక బయలులో పరుండజేయున్ శాంతి జలముచెంత నడిపించును
అనిశము ప్రాణము తృప్తిపరచున్ మరణలోయలో నన్ను కాపాడును ॥యేసు॥

4. నరులెల్లరు నన్ను విడిచినను శరీరము కుళ్ళి కృశించినను
హరించినన్ నా ఐశ్వర్యము విరోధివలె నన్ను విడిచినను ॥యేసు॥

**255. (510)** "నేను గ్రుడ్డివాడనై యుండి యిప్పుడు చూచుచున్నాను" యోహాను 9:25

1. నా హృదయము వింతగ మారెను (3) నాలో యేసు వచ్చినందున పల్లవి:సంతోషమే సమాధానమే (3)
చెప్పనశక్యమైన సంతోషం

2. తెరువబడెను నా మనోనేత్రము యేసు నన్ను ముట్టినందున ॥సంతోషమే॥

3. ఈ సంతోషము నీకు కావలెనా నేడే యేసు నొద్దకు రమ్ము ॥సంతోషమే॥

4. సత్యసమాధానం నీకు కావలెనా నేడే యేసునొద్దకు రమ్ము ॥సంతోషమే॥

5. నిత్య జీవము నీకు కావలెనా నేడే యేసునొద్దకు రమ్ము ॥సంతోషమే॥

6. మోక్ష భాగ్యము నీకు కావలెనా నేడే యేసునొద్దకు రమ్ము ॥సంతోషమే॥

7. యేసు క్రీస్తును నేడే చేర్చుకో ప్రవేశించు నీ యుల్లమందు॥సంతోషమే॥

**256. (516)** "నీకు వెలుగు వచ్చియున్నది లెమ్ము తేజరిల్లుము" యెషయా 60:1

పల్లవి: లెమ్ము తేజరిల్లుము నీకు – వెలుగు వచ్చియున్నది
అ॥ప॥ యెహోవా మహిమ నీపై – ప్రకాశముగా నుదయించె

1. జనములు నీదు వెలుగునకు – పరుగెత్తి వచ్చెదరు
రాజులు నీదు ఉదయ – కాంతికి వచ్చెదరు ॥లెమ్ము॥

2. సముద్ర వ్యాపారము – నీ వైపు త్రిప్పబడును
జనముల ఐశ్వర్యము – నీ యొద్దకు వచ్చును ॥లెమ్ము॥

3. దేవదారు సరళగొంజి – చెట్లు నా ఆలయమునకు
తేబడును నాదు పాద – స్థలము మహిమ పరచెదను ॥లెమ్ము॥

4. నిన్ను శాశ్వతమైన – శోభాతిశయముగా జేతున్
బహు తరములకు సంతోష – కారణముగ జేసెదను ॥లెమ్ము॥

5. వారిలో ఒంటిరియైన –వాడు పది వందలగును
ఎన్నిక లేనివాడు – బలమైనట్టి జనమగును ॥లెమ్ము॥

**257. (519)** "…….సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు….
జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" ఎఫెసీ 5:16

పల్లవి: సిలువను మోసి ఈ లోకమును తలక్రిందులు చేయు తరుణమిదే

1. లే లెమ్ము సోదరుడా నిద్రనుండి ప్రకటించను యేసు నామమును
సోమరి యేల నిద్రించెదవు ఈ ధరను లేపెడు సమయమిదే ॥సిలువను॥

2. పరిశుద్ధాత్మ కవచము తొడిగి నీ నడుము కట్టి తయ్యారగుమా
సోదరుడా ప్రతి వీధికి వెళ్ళి సువార్తను చాటెడు సమయమిదే ॥సిలువను॥

3. లోక రక్షణకై ప్రభుయేసు వీకతో నరుడెంచెను ఈ ధరకు
వెలుగును మనకు నిచ్చెను యేసు తన స్తుతులను పాడెడు సమయమిదే ॥సిలువను॥

4. పాతాళమునకు కొనిపోయెడి నీ పాప నిద్రను విడనాడు మిక
సిలువ మర్మము నెరుగు మిపుడే కునికెడు సమయము కాదిది ప్రియుడా ॥సిలువను॥

5. రక్షింపబడుట కాశించినచో పశ్చాత్తాప పడు మీ దినమే
కలుషాత్ముండా తడవేల నికన్ కనుమా నీ తీర్పు సమయమిదే ॥సిలువను॥

**258. (524)** "నిద్రించుచున్న నీవు మేల్కొనుము" ఎఫెసీ 5:14

పల్లవి: లేలెమ్ము సోదరి సోదరుడా వేళాయె యేసుని సేవింపను

1. నిదుర మేల్కొనెడి – వేళాయెను నిద్రించిన శత్రు – విజృంభించున్
భద్రము మేల్కొని – సేవింపుము ॥లేలెమ్ము॥

2. కీడులెన్నో చేసి – చెడిపోతిమి పాడెను ముట్టిన – యేసుప్రభు
నీడవలె అంటి – వెంటాడెను ॥లేలెమ్ము॥

3. దేవునికే యిల – లోబడుచు కావించుము – పనులు యేసునకై
సేవించుము ప్రభుని చిత్తముతో ॥లేలెమ్ము॥

4. ఏల ముఖము – లింక నేల మోపి కాల యాపన చే–తు రెందుకయ్యో
కాల విలువ నెరిగి సాగిరండి ॥లేలెమ్ము॥

5. సాగిపోవుడంచు – సెలవిచ్చెను ఆగి పోవుట యేల – సోదరుడా
సాగరము చూడు – పాయలాయె ॥లేలెమ్ము॥

6. నేను భయ పడకుడనెను తన వాగ్దానము లన్ని నెరవేర్చెను
కను పాపవలె మనల కాపాడెను ॥లేలెమ్ము॥

7. పరిశుద్ధ పిల్పులో – పాల్పొందిన పరిశుద్ధ సోదరీ – సోదరుడా!
పరిశుద్ధుడేసుపై – లక్ష్యముంచి ॥లేలెమ్ము॥

8. హల్లెలూయ పల్లవిని పాడుచు యెల్లజనుల కిలలో చాటెదము
వల్లభుండు యేసు వచ్చుచుండె ॥లేలెమ్ము॥

**259. (527)** "కావలివాడా, రాత్రి యెంత వేళైనది" యెషయా 21:11

పల్లవి: మేల్కొమ్ము ఓ కావలి యేసుని యోధుడవు
పోరాడవలె నీవె – ప్రభు శక్తితో పోవలెన్

1. శత్రువు లెందరో నీ చుట్టు చేరియున్నారు
తప్పించుకొందువెట్లు? ప్రభువాజ్ఞను పాలించు॥మేల్కొమ్ము॥

2. ఆయుధములు తీసుకో పొందుము ప్రభు శక్తిని
స్థిరుడవై నిలువవలె – శత్రువులందరి యెదుట ॥మేల్కొమ్ము॥

3. సిద్ధపడు మిప్పుడే ఆయుధము పట్టుకో
ఆత్మీయ యుద్ధం నీది – భయపడ కెవ్వరికిన్ ॥మేల్కొమ్ము॥

4. సత్యము నీ నడికట్టు తొలగు అబద్ధమునుండి
తొడుగుకో మైమరువును – ఆత్మ రక్షణ పొందను ॥మేల్కొమ్ము॥

5. పాదరక్షలు ధరించు అందించు సువార్తను
విశ్వాసమను డాలుతో – దుష్టుని అగ్నినార్పు ॥మేల్కొమ్ము॥

6. శిరస్త్రాణము ధరించు కనుపరచు నీ రక్షణ
ఆత్మ ఖడ్గము తీసుకో – వాక్యమే ఆ ఖడ్గము ॥మేల్కొమ్ము॥

7. ప్రార్థించు మెల్లప్పుడు శ్రేష్ఠాయుధమదియే
గురి యెన్నడు తప్పవు – మెలకువగా నుండిన ॥మేల్కొమ్ము॥

**260. (528)** "రాత్రి వచ్చుచున్నది అప్పుడెవడును పనిచేయడు" యోహాను 9:4

1. చీకటి కాలము వచ్చుచుండె – కృపకాలమునుపయోగించు
తలుపులు తెరచియుండగనే విరిగిన మనస్సుతో సాగెదవా?

పల్లవి:తలుపులు తెరచియుండగనే విరిగిన మనస్సుతో సాగెదవా?
కాలమపాయముగా నుండె సమయము సద్వినియోగించు

2. బీడుభూములధికముగా – చూచిన నీవు సాగిరా
యేసుని వారికి చూపించు – ప్రేమ వార్తను చాటించు

3. ఎన్నో రాజ్యములీనాడు – దేవుని పనికి మూయబడెన్
తెరచిన తలుపులు యెదురుండన్ – ప్రవేశింతురు జ్ఞానులు

4. విశ్వాసుల సహవాసమున – ప్రేమా ఐక్యత గలదు
అని చెప్పెడి దినములు – మన మధ్యకు రావలెను

5. రానైయున్న బాధ్యతలు – మనకధికము ప్రియులారా
మనకు జయము కలుగుటకై – వినయమున పోరాడెదము

6. మాదు హృదయముల నింపు – నీదు ప్రేమతో మా ప్రభువా
హిందూ దేశపు వీధులలో – నాథా నిన్నే చాటెదము

**261. (536)**

"నీ మందిరము యొక్క సమృద్ధివలన ....వారికి త్రాగించుచున్నావు" కీర్తనలు 36:8

పల్లవి: యెహోవా నీ కృపాతిశయమును నిత్యము కీర్తింతున్

1. తరతరములకు నీ విశ్వాస్యత – తెలియపరచెదను
కలువరి సిలువ రక్తముతో నిబంధన స్థిరపరచి పాపము క్షమియించె (2) ॥యెహోవా॥

2. ప్రతి శోధనపై నీవు నాకు – విజయము నిచ్చెదవు
నన్ను విడిపించుటకు నీవు – నమ్మదగిన వాడవు ॥యెహోవా॥

3. నీదు వాత్సల్యము నాపై – నూతనముగా నుండున్
నీదు విశ్వాస్యత గొప్పదై – మారనిదై యుండున్ ॥యెహోవా॥

4. నీదు రాకడవరకు నన్ను నిందారహితునిగా
నమ్మకమైయున్న నా ప్రభువా – నన్ను కాచెదవు ॥యెహోవా॥

5. మంచి పోరాటము పోరాడి – జయమును పొందెదను
మహిమ మకుటము నిచ్చెడు ప్రభునకు హల్లెలూయ పాడెదన్ ॥యెహోవా॥

**262. (537)**

"దావీదు సమస్తమును రక్షించెను" 1 సమూ 30:19

1. ఆనందించెదము – ప్రభు యేసునిలో అంతయు మరలార్జించు కొంటిమి
ఆదామునుండి పోయిన దెల్లయుఅనుభవించుచున్నామిప్పుడు

పల్లవి: నష్టమునంతటిని మరల మా యేసునిలో ఆర్జించితిమి
ఎల్లప్పుడు జీవితమంతయు హల్లెలూయ పాడెదము

2. దావీదువలె అంత నష్టపడితిమి దుఃఖపడి బహుగా ఏడ్చితిమి
దావీదువలె ప్రభుని వెదకగ తిరిగి ఆర్జించుకొంటిమి ॥న॥

3. పూర్వమునైక్యములేక పోయెను పేదలమైయుంటిమి అపుడు
మనలను ఖాళీ చేసికొనగా మరల నొందితిమి పూర్ణత ॥న॥

4. మొదటి ప్రేమను కోల్పోతిమిల వ్యర్ధమైనట్టి ప్రేమ నొందితిమి
పొందితిమి యేసు ప్రభువులో నిండుగను దైవప్రేమను ॥న॥

5. దేవుని కల్గియుండకుంటిమి దైవ సమాధాన మొందకుంటిమి
పాపములలో మరణించియుంటిమి పరమజీవమొందితిమి ॥న॥

6. నిరీక్షణయేమి లేక యుంటిమి నరకమున కర్పులమై యుంటిమి
ఘనుడగు యేసు నంగీకరింపగా నన్నును విమోచించెను ॥న॥

7. పాపము వలనెంతో నష్టపోతిమి ప్రభులో సకలము సంపాదించితిమి
శాపమునందు చుట్టబడితిమి సర్వమొందెదము మరల ॥న॥

**263. (542)** "భూమియొక్క ఉన్నత స్థలములమీద వాని నెక్కించెను" ద్వితి 32:7-14

పల్లవి: ఉన్నత స్థలములపై నెక్కించి చూపించు ప్రభు
ఎన్నతగిన మహా రక్షణ శిఖరము సుందరమొందు సదా

1. మరణము మ్రింగబడె – ఘన విజయము ప్రాప్తమాయె
మరణపు ముల్లును విరచి జయంబును యేసు అనుగ్రహించెన్

2. ఎవరు మనస్సు ప్రభుపై – నిశ్చలముగా నిల్పెదరో
దైవశాంతి నొంది క్రీస్తుతో నిలిచి సంతస మొందెదరు ॥ఉన్నత॥

3. ఆశ్చర్యకరుడాయెనే – ఆలోచక కర్తయును
నిశ్చయముగా బహు బుద్ధి వివేకము లిచ్చి నడుపు సదా ॥ఉన్నత॥

4. చంచల హృదయులును – ముష్కరులగు పాపులును
వంచనలేక వాక్యమునకు తలవంచి విధేయులౌదురు ॥ఉన్నత॥

5. కుడికి తిరిగినను – మరి యెడమకు తిరిగినను
నడువుడి త్రోవయిదేయను శబ్దము చెవులకు వినబడును ॥ఉన్నత॥

6. పక్షిరాజు తనదు – పిల్లల కాచెదు రీతి
రక్షణ కర్త యెహోవా నిన్ను కాచి రక్షించు సదా । ।ఉన్నత॥

7. సుందరమగు రాజున్ – నీ కనులతో చూచెదవు
అందమైన యా పరలోక రాజ్యము ప్రబలుట చూచెదవు ॥ఉన్నత॥

**264. (551)** "నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని" యోహాను 10:11

పల్లవి: క్రీస్తే ఈ జీవితములో ఎంతైన మంచికాపరి
దుఃఖ సుఖంబులలో ఆయనే సహాయకుడు మనకు

1. కష్టబాధలలో మన ప్రభువు – సమీపముగా నుండెనెంతో
గాలి తుఫానులను గద్దించుచు – మనతోనుండు యాత్రలో ॥క్రీస్తే॥

2. ఇహలోక సాగరము దాటునప్పుడు – అలలెంతో మనలను కదలింపగా
మునుగునప్పుడు మొరపెట్టిన – మనల రక్షించు తానే ॥క్రీస్తే॥

3. జీవితనావపై దాడిచేసే – సాతాను క్రియలకు భయపడక
ధైర్యము కొరకై ప్రార్థించిన – ప్రభువే మనల నడుపున్ ॥క్రీస్తే॥

4. జీవితములో నిరాశచే – కృంగిపోయి మనమున్నప్పుడు
విజయము నిచ్చి బలపరచి – జీవకిరీటమిచ్చును ॥క్రీస్తే॥

5. యేసు ప్రభువే మన దుర్గము – ఆయనయందే నిలచినచో
నిశ్చయముగ జయింతుము – ఓడిపోవును శత్రువు ॥క్రీస్తే॥

## 265. (552)

"ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందుతప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక" గలతీ 6:14

పల్లవి: మన జీవితమంతయు – అనుక్షణము యుద్ధమే ఇదియే సిలువ మార్గము – మహిమ రాజ్యమొందను

1. ఈ యాత్రలో ముందుకు – సాగిన తోడ్పడి యేసుడే నడుపును మనలను – తన మార్గమునందున ॥మన॥
2. ఆ సిలువ మార్గము – ఎంతో యిరుకైనది క్రీస్తునే గురిగా నుంచిన – విజయము నిశ్చయము ॥మన॥
3. ఇహమందు శ్రమలు – రానున్న మహిమలో ఎన్నదగినవి కావుగా – క్రీస్తే దుఃఖము బాపును ॥మన॥
4. ఈ జగతిలో కష్టముల్ – బాధలు కలిగిన ధైర్యము విడువక యుందుము జయించె ప్రభువు ఇహమును॥మన॥

## 266. (554)

"నే నెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను" కీర్తనలు 34:11

పల్లవి: ఎల్లవేళలందు –కష్టకాలమందు వల్లభుండ యేసు స్తుతింతున్
ఎల్లను నీవే నా కెల్లెడల వల్లపడదే వివరింప

1. విమోచకుడా – విమోచన మీవే రక్షకుడవు – నా రక్షణ నీవే ॥ఎల్ల॥
2. సృష్టికర్తవు – సహాయము నీవే ఇష్టుడ వీవు – త్రిత్వము నీవే ॥ఎల్ల॥
3. జ్ఞానము నీవే – నా పానము నీవే దానము నీవే – నా గానము నీవే ॥ఎల్ల॥
4. జ్యోతియు నీవే – నా నీతియు నీవే ఆదియు నీవే – నా అంతము నీవే ॥ఎల్ల॥
5. నిత్యుడ నీవే – నా సత్యుండ నీవే స్తోత్రము నీవే – నా నేత్రము నీవే ॥ఎల్ల॥
6. జీవము నీవే – నా దేవుడ వీవే పావన మీవే – నా కావలి వీవే ॥ఎల్ల॥
7. కాంతియు నీవే – నా శాంతియు నీవే సంతస మీవే నా కంతయు నీవే ॥ఎల్ల॥

## 267. (556)

"వారు తమ తలల మీద సువర్ణ కిరీటములు పెట్టుకొన్నవారై కూర్చుండిరి" ప్రకటన 4:4

1. మహిమ రాజు సన్నిధిన్ – మకుటధారులై నిత్య జీవ శాంతిలో – నిలిచియుందుము

పల్లవి: హల్లెలూయ పాట పాడెదము హల్లెలూయ పాట పాడెదము
పాడెదము పాడెదము హల్లెలూయ పాట

2. శాంతి నాధుడేసుని – సముఖములో సంతసమె నిత్యము – చింతలేదుగా ॥హల్లెలూయ॥
3. నా ప్రభువు తుడుచును – నా కన్నీటిని ప్రేమతోడ మందను – పోషించును ॥హల్లెలూయ॥
4. సంతసమున దూతలు – సంస్తుతించగా పాడి మోక్షమందున – మోదమొందెదన్ ॥హల్లెలూయ॥
5. శత్రువునకు వెరువనేల – సోదరులారా దైవపుత్రులారా నిద్ర – లేచి పాడుడి ॥హల్లెలూయ॥
6. యేసురాక వార్త మ్రోగె – భాసురంబుగా వచ్చుచున్నాడేసు సంఘ – వధువు కొరకు ॥హల్లెలూయ॥
7. తెల్లవస్త్రములు లేక – వెళ్ళజాలవు రక్తములో కడుగుము – వస్త్రములను ॥హల్లెలూయ॥

**268 (560)**

"…….వ్యర్థము వ్యర్థము సమస్తము వ్యర్థమే"

ప్రసంగి 1:2

పల్లవి: దాటుము యోర్దానున్ యాత్రికుడా
నాలుగు ఘడియలకే అతిదివి నీవిచట

1. ఇహలోకములో సుఖమే లేదు – గడ్డిని బోలినదే
జీవిత మంతయును ॥దాటుము॥

2. నీడలు క్షణములో మారినరీతిన్ – జీవితముండుగదా
ఆవిరిసమమే గదా॥దాటుము॥

3. వ్యర్థము వ్యర్థము మాయలోకములోని సర్వమును
చెత్తను బోలినదే ॥దాటుము॥

4. కన్నులెత్తి చూడుము క్రీస్తున్ – ఆయనే సర్వములో
మహోన్నతుండు ॥దాటుము॥

5. సిలువను మోసి సాగుము ప్రియుడా – చేరుదువు నీవు
కానాను దేశమున॥దాటుము॥

6. వాక్యము మార్గము జూపును నీకు – క్రీస్తునే గురిగా
నుంచుకొనుము సదా ॥దాటుము॥

**269 (575)**

"పునాదులు గల ఆ పట్టణము కొఱకు……ఎదురుచూచుచుండెను"

హెబ్రీ 11:10

పల్లవి: వెళ్ళెదం శ్రేష్టదేశం నిజము
వుండెదం ప్రభుతోనే నిత్యము పరలోక దేశము వుత్తమం
ఆ మన దేశం అతి ఉత్తమం

1. తండ్రి కోరికయే – మనకొక రాజ్యమివ్వ
లోకసృష్టి క్రితము – యేర్పాటైన పట్టణం ॥వెళ్ళెదం॥

2. అద్భుత నగరమది – ప్రభు నిర్మించినది
ధృఢమైన పునాది – స్థిరపరచబడినది ॥వెళ్ళెదం॥

3. పవిత్ర నగరమది – నీతికి స్థానమది
పరమ స్వభావముతో – నిర్మింపబడినది ॥వెళ్ళెదం॥

4. నిరంత రాజ్యమది – యుగంబు లుండునది
నిత్యముండెదరచట – యేర్పరచబడినవారు ॥వెళ్ళెదం॥

5. ప్రభుని చూచెదము – ఆనందమొందెదము
ప్రభు సమానముగా – మనముండెదమచట ॥॥వెళ్ళెదం॥

**270. (576)** "మన పౌరస్థితి పరలోకమందున్నది" ఫిలిప్పీ 3:20

పల్లవి: ప్రకాశమైన ఆశ్చర్యదేశము ప్రియుని దేశము - నా ప్రియ దేశము

1. పాప రహిత దేశము ఏ శాపము కనబడదు నిత్యానందము ఆగని గీతము
ఆకాశమందు హోసన్నా హల్లెలూయా ॥ప్రకాశ॥

2. సూర్యచంద్రులు లేరు కాని చీకటి కనబడదు దైవకుమారుడు తేజోమయుడు
నిత్యము వెలుగిచ్చును పగలెప్పుడు ॥ప్రకాశ॥

3. పలువిధ బోధలతో నుండు గుంపుల పేరుండదు యేక కుటుంబము ఒక నాయకుడే
ప్రేమామయ దేశము ప్రియులు వెళ్లు॥ప్రకాశ॥

4. ప్రశ్నలు యేవుండవు ఎట్టి కలవరమే వుండదు జాతి, రంగు, భాష భేదము
కలవారెవరు లేరు ప్రేమే పల్కున్ ॥ప్రకాశ॥

5. పలువిధ ప్రణాళికలు పరిపాలించు చట్టములు చెరసాలలును శిక్షయులేదు
నరుల పరిపాలన అందుండదు ॥ప్రకాశ॥

6. సంత వీధులు లేవు కర్మాగారములే లేవు ధనికులు దరిద్రులు చిన్నలు పెద్దలు
అనుభేదము లేదు అందరు సమం ॥ప్రకాశ॥

7. యేసుని రక్తమందు పాపం కడిగిన చేరుదువు ఈ గొప్ప ధన్యత పోగొట్టుకొనువా
రెవరును కావలదు నేడే రమ్ము ॥ప్రకాశ॥

**271. (584)** "నీ దృష్టికి అతిధివంటి వాడను నా పితరులందరివలె నేను పరవాసినై యున్నాను" కీర్తనలు 39:12

పల్లవి: పరవాసిని నే జగమున ప్రభువా - నడచుచున్నాను నా దారిన్
నా గురి నీవే నా ప్రభువా - నీదరి నే జేరెదను - నేను

1. లోకమంతా నాదని యెంచి బంధుమిత్రులే ప్రియులనుకొంటిని
అంతయు మోసమేగా - వ్యర్థము సర్వమును ఇలలో ॥పర॥

2. ధన సంపదలు గౌరవములు - దహించిపోవు నీ లోకమున
పాపము నిండె జగములో -శాపము చేకూర్చుకొనె - లోకము ॥పర॥

3. తెలుపుము నా అంతము నాకు - తెలుపుము నా ఆయువు ఎంతో
తెలుపుము ఎంత అల్పుడనో- విరిగినలిగి యున్నాను- నేను ॥పర॥

4. ఆ దినము ప్రభు గుర్తెరిగితిని - నీ రక్తముచే మార్చబడితిని
క్షమాపణ పొందితివనగా - మహానందము కలిగె-నాలో ॥పర॥

5. యాత్రికుడనే నీలోకములో - సిలువమోయుచు సాగెదనిలలో
అమూల్యమైన ధనముగ - పొందితిని నేను - యేసునె ॥పర॥

6. నా నేత్రములు మూయబడగా - నాదు యాత్ర ముగియునిలలో
చేరుదున్ పరలోకదేశము-నాదు గానము యిదియే-నిత్యము ॥పర॥

**272. (585)** "మిమ్మును పిలుచువాడు నమ్మకమైనవాడు" 1థెస్స 5:24

పల్లవి: ప్రభువా నీవే నమ్మకమైన సామర్థ్యుడవు
ఎంతో గొప్ప అద్భుతమైన ప్రశాంతుడా దయాళుడా

1. ఇహపరమందు నివశించువారు నీ నామమున మోకరింతురు
మహిమ పరతురు దేవుని
అంగీకరించు ప్రతివాని జిహ్వ నీవే క్రీస్తువనుచు ॥ప్రభువా॥

2. అపారమైన క్రియలు చేయుచు మమ్మెల్ల పరిపాలించుచున్నావు
ప్రేమగల ప్రభువా
పాపిని రక్షింప యిహమున కరిగి గొప్ప రక్షణనిచ్చె ॥ప్రభువా॥

3. ఐగుప్తునుండి విడిపించిన వారిని నలువది వత్సరములు నడిపించితివి
కాచితివి కనుపాపగ
వుంచియున్నావు మాదిరిగా వారిన్ నీ ఆలోచన గొప్పది ॥ప్రభువా॥

4. పరమునుతెరిచి మన్నా కురిపించి అందరికి జీవజలమిచ్చితివి
పొందిరి తృప్తి నీయందు
అగ్ని స్థంభము మేఘ స్తంభమును నిత్యము నడపించును ॥ప్రభువా॥

5. తుఫాను రేగి నిరాశపరచ శత్రువు మామధ్య చెలరేగగ
మమ్మును రక్షించితివి
వాగ్ధానములు నెరవేర్చి నీవే స్వాస్థ్యము నిచ్చితివి ॥ప్రభువా॥

**273. (598)** "ఆర్భాటముతో దేవుని బూరతోను.......ప్రభువు దిగివచ్చును" 1 థెస్స 4:16

1. అంత్య దినమందు దూత బూర నూదుచుండగా
నిత్య వాసరంబు తెల్లవారగా
రక్షణందు కొన్నవారి పేర్లు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చటన్

పల్లవి: నేను కూడ – చేరియుందున్ నేను కూడ – చేరియుందున్
నేను కూడ – చేరియుందున్ నేను కూడ – చేరియుందు నచ్చటన్

2. క్రీస్తునందు మృతులైనవారు లేచి క్రీస్తుతో
పాలుపొందునట్టి యుదయంబునన్
భక్తులారా కూడిరండి యంచు బిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చటన్ ॥నేను॥

3. కాన యేసు సేవ ప్రత్యహంబు చేయుచుండి నే
క్రీస్తునద్భుతంపు ప్రేమ చాటుచున్
కృపనొందు వారి పేర్లు యేసు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందునచ్చటన్ ॥నేను॥

## 274. (603)

"నేను మేల్కొనునప్పుడు నీ స్వరూప దర్శనముతో
నా ఆశను తీర్చుకొందును" కీర్తనలు 17:15

పల్లవి: ప్రియయేసు రాజును నే చూచిన చాలు  మహిమలో నేనాయనతో నుంటే చాలు
నిత్యమైన మోక్ష గృహమునందు చేరి  భక్తుల గుంపులో హర్షించిన చాలు

1. యేసుని రక్తమందు కడుగబడి వాక్యముచే నిత్యం భద్రపరచబడి
నిష్కళంక పరిశుద్ధులతో పేదన్ నేను బంగారు వీధులలో తిరిగెదను  ॥ప్రియ॥

2. దూతలు వీణలను మీటునపుడు గంభీర జయధ్వనులు మ్రోగునపుడు
హల్లెలూయ పాటలు పాడుచుండ ప్రియయేసుతోను నేను యుల్లసింతున్ ॥ప్రియ॥

3. ముండ్లమకుటంబైన తలను జూచి స్వర్ణకిరీటం బెట్టి యానందింతున్
కొరడాతో కొట్టబడిన వీపున్ జూచి ప్రతియొక్క గాయమును ముద్దాడెదన్ ॥ప్రియ॥

4. హృదయము స్తుతులతో నింపబడె నా భాగ్య గృహమును స్మరించుచుంటే
హల్లెలూయ ఆమేన్ హల్లెలూయ వర్ణింప నా నాలుక చాలదయ్యా  ॥ప్రియ॥

5. ఆహా యా బూర యెపుడు ధ్వనించునో ఆహా నా యాశ యెపుడు తీరుతుందో
తండ్రి నా కన్నీటిని తుడుచు నెపుడో ఆశతో వేచియుండె నా హృదయం ॥ప్రియ॥

## 275. (605)

"ఈ నిరీక్షణ మన ఆత్మకు లంగరు" హెబ్రీ 6:19

పల్లవి: యేసుప్రభువే మహిమ నిరీక్షణ మనలో వున్నాడు
జయధ్వనులతో హర్షించెదము ప్రభువే నిరీక్షణ

1. ఈ నిరీక్షణచే రక్షణ కలిగె విడిపించెను మనల
జీవపు నిరీక్షణ మనకిచ్చుటకు క్రొత్తజన్మము నొసగె  ॥యేసు॥

2. మనలనెంతో ప్రేమించి ప్రభువు శుభనిరీక్షణ నిచ్చె
అనంతకాల దయను జూపి ఆయనే స్థిరపరచెన్  ॥యేసు॥

3. క్రీస్తేసే మనకు సర్వాధికారి మనమాయన గృహము
అంతము వరకు స్థిరముగ నిలిచి మనమానందింతుము॥యేసు॥

4. ఈ నిరీక్షణను కలిగినవారే శుద్ధిపరచుకొందురు
సరిజేసికొనుడి ఆయనతో కూడ సమానులగునట్లు  ॥యేసు॥

5. ప్రభువు యిచ్చిన ఈ నిరీక్షణ లంగరువంటిది
నిశ్చలముగా స్థిరముగా మిమ్ము ప్రభుచెంత చేర్చునుగా ॥యేసు॥

6. ప్రభుయేసు మహిమతో వచ్చునప్పుడు మనలను కొనిపోవును
శుభప్రద నిరీక్షణ కలిగిన మనము ఎదురుచూచెదము ॥యేసు॥

**276. (607)**

“అయినను....క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము” 2 పేతురు 3:13

పల్లవి: పరలోకము నా దేశము – పరదేశి నేనిల
మాయ లోకమేగా – నేను యాత్రికుడను

1. ఎంతో అందమైనది – పరలోకము అసమానమైనది నా దేశము
ఎల్లప్పుడు విశ్వాసముతో యాత్రను సాగింతును ॥పర॥

2. దూతలు పాడుచుందురు – పరమందున దివారాత్రములందు పాడుచుందురు
పావనుని చూచి నేను హర్షింతును నిత్యము ॥పర॥

3. రక్షకుని చెంతకు – యెప్పుడేగెదన్ వీక్షించెద నెప్పుడు – నాదు ప్రియుని
కాంక్షించెద నా మదిలో – ఆయన చెంతనుండ ॥పర॥

4. అద్దరికి ఎప్పుడు నేను వెళ్ళెదన్ అగపడు చున్నది గమ్యస్థానము
అచ్చటనే చూచెదను – పరిశుద్ధులెల్లరిన్ ॥పర॥

5. నిత్యానంద ముండును –పరమందున నీతి సమాధానము – ఉండునచ్చట
పొందెదను విశ్రాంతిని – శ్రమలన్నియు వీడి ॥పర॥

**277. (609)**

“దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో.....
ఎదురు చూచుచుండెను” హెబ్రీ 11:10

పల్లవి: ఎదురు చూచెదము దృఢ పునాది గల పట్టణమునకై
దేవుడే దాని శిల్పి నిర్మాణకుడు మన ముల్లసించెదము

1. ఆ నగరములో ప్రభు మహానీయుడు స్తుతులకు పాత్రుడు తానే
దేవుడా పట్టణమందున గలడు – కదలదు ఎన్నటికిన్ ॥ఎదురు॥

2. ధృఢముగా నున్న దేవుని నగరుకు చుట్టు ప్రాకారము గలదు
తన సింహాసనమందున గలదు రాజాధి రాజాయనే ॥ఎదురు॥

3. ప్రభు పట్టణమున నిత్య సంతోష శాంతి విజయములు గలవు
నీతిమంతులు సదా స్తుతులు పాడెదరు ప్రభువారి తోడ నుండ

4. జయవంతులందరు ఆ నగరమున నిత్యము నివసించెదరు
భూమి పునాదులు వేయకమునుపే వారికై సిద్ధపరచెన్ ॥ఎదురు॥

5. ప్రభు పట్టణము ప్రియమైనదియు పరిశుద్ధముగా నుండు
వెళ్ళగోరినచో యేసునినమ్మి రక్షణ పొందుము ॥ఎదురు॥

## 278. (611)

"మనము నిశ్చలమైన రాజ్యమును పొంది......." హెబ్రీ 12:28

పల్లవి: నిశ్చలమైనది యేసు రాజ్యము ప్రకాశించే రాజ్యము యుగయుగములు నిలుచును
ప్రభుని రాజ్యము

1. క్రీస్తు రాజ్య సింహాసనమెంతో గొప్పది కనకంబునకన్న బహు ప్రకాశించును
దానిచుట్టు దేవుని మహిమ యుండును దీక్షతోడ జయించెడువారె పొందెదరు ॥నిశ్చల॥

2. నాశనము లేనిది యేసు రాజ్యము నిత్యుడగు తండ్రి దాని స్థిరము జేసెను
ప్రభుని రాజ్యము యెంతో అనంతమైనది పరిపాలించు తానె తరతరంబులు ॥నిశ్చల॥

3. తన రాజ్యమహిమకు మిమ్ము పిలిచెను వినయముగా నీతి భక్తి కలిగి నిలువుడి
కడవరకు విశ్వాసము కలిగి యుండిన క్రీస్తుయేసు మీకు నీతి మకుటమిచ్చును ॥నిశ్చల॥

4. యేసురక్తమందు యెవరు కడుగబడెదరో వారె హృదయశుద్ధిని పొందెదరిలలో
పరలోక రాజ్యములో ప్రవేశింతురు ప్రవిమలుని ముఖముజూచి సంతసింతురు ॥నిశ్చల॥

5. భూలోక రాజ్యములు అంతరించును ప్రభుయేసు రాజ్యము నిలుచు స్థిరముగా
నీతి సమాధానములతో దేవుడేలును నేడే చేరవా నీవు ఆ రాజ్యములో? ॥నిశ్చల॥

## 279. (529)

"సహోదరులారా దేవునికి......సజీవ యాగముగా.....సమర్పించుకొనుడి"
రోమా 12:1

పల్లవి: నీ ప్రియ ప్రభుని సేవకై అర్పించుకో నీవే
పవిత్ర ప్రజలైన మీరు సేవించుడాయనను

1. అంధకార జీవితమునకు వెలుగు తెచ్చెను తానే
ఆ వెలుగు ద్వారానే నూతన మార్గము కలిగె
సజీవ బలిగా నర్పించు నీ జీవితమాయనకే ॥నీ॥

2. తప్పిపోతివి గతమందు తప్పుదారిని నడిచితివి
తన ప్రేమాహస్తమే నిన్ను కాపాడి తెచ్చెను
యెంతైన స్మరియించు నీవు వింతైన తన ప్రేమన్ ॥నీ॥

3. ఓ ప్రియుడా తలచితివా నీ జన్మమే పాపమని
ప్రభువే తన రక్తముతో నీ పాపము క్షమియించె
నీ యుల్లము ఆయన కాలయమే జ్ఞాపకముంచుకొనుము ॥నీ॥

4. యెవరతని సేవించెదరో ఫలమొందెదరంతమందు
ఇతరులకు లేనట్టి ఆ ఘనతను నీ కిచ్చె
కృతజ్ఞుడవై కొనియాడు ప్రభుపాద సన్నిధిని ॥నీ॥

**280. (530)**"నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ....నడుచుకొనుడి"1 కొరింథీ 11:1

1. యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతో సాగెదము
మనమందరమును ఆయన సేవను ఏకమై సదా జేసెదము

పల్లవి: మన యేసు ప్రభువు శీఘ్రముగా వచ్చును అతి వేగముగ సేవ చేతుము
యేసు క్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతో సాగెదము

2. అందరి యెడల ప్రేమ జూపెదం యేసు చెంతకు పిలిచెదము
అతి శీఘ్రంబుగా ఉత్సాహంబుతో రాజ మార్గమును చూపెదము ॥మన॥

3. సాతాను దుర్గమును పడగొట్టి ఇక యేసు కొరకే జీవింతుము
ఈ లోకమంతటన్ ప్రభుయేసు నామమున్ ఎల్లవేళలందు చాటెదము ॥మన॥

4. ప్రాణాత్మ దేహములు ప్రభు సేవకే ఇక జీవించుట తన కొరకే
అని నిశ్చయించుచు అందు నిలిచియుండి ప్రభు దినమందు హర్షింతుము॥మన॥

**281. (531)**"ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు" యోహాను 10:16

పల్లవి: మందలో చేరని గొఱ్ఱెలెన్నో – కోట్ల కొలదిగా కలవు యిల
ఆత్మలకొరకై వేదనతో – వెదకెదము రమ్ము ఓ సంఘమా
మందలో చేరని గొఱ్ఱెలెన్నో రమ్మనె యేసు – ప్రార్థించుము – నడిపించును

1. అడవులలో పలుస్థలములలో నా ప్రజలెందుకు చావవలెన్
వారి నిమిత్తమే శ్రమపడితిన్ మరి వారిని వెదకెడి వారెవరు ॥మందలో॥

2. ప్రకటించని స్థలములు కలవు నన్ను చాటించువారు కలరిచట
పిలువబడిన వారందరును మన ప్రభువాజ్ఞకు లోబడిరండి ॥మందలో॥

3. నాకై పలికెడి నాలుకలు నావలె నడిచెడి పాదములు
నన్ను ప్రేమించెడి హృదయులును కావలె నాకివి నీవిచ్చెదవా? ॥మందలో॥

**282. (615)** "క్రీస్తు విషయమైన నిందగొప్ప భాగ్యమని యెంచుకొని......." హెబ్రీ 11:26

1. నా యేసు మార్గమందున వెళ్ళ నాయత్తమా? గొల్గొతాకొండ బాధలో – పాలు పొందెదవా?

పల్లవి: సిలువను వీడను – సిలువను వీడను
సిలువను వీడను సిలువను వీడను – సిలువను వీడను
సిలువను సిలువను వీడను

2. బంధుమిత్రుల మధ్యను శ్రమ సహింతువా? మూర్ఖ కోపిష్టుల మధ్యను దిట్టముగ నుందువా? ॥సిలువను॥

3. ఆకలి దాహ బాధలో ధైర్యంబుగ నిల్తువా?అవమానము వచ్చినన్– సిల్వను మోతువా? ॥సిలువను॥

4. పాపాత్ములు గుణపడన్ – దత్తము చేతువా?భయస్థులు ధైర్యపడన్ – యుద్ధము చేతువా? ॥సిలువను॥

5. లోకులు నాశమైరిగా – వీరులు లేకయే విమోచకుడు సిల్వలో – వ్రేలాడి మృతి పొందెను ॥సిలువను॥

6. జీవాంతరము వరకు – నిల్చి పోరు సల్పి దైవకృపచేగెల్చి నే – మోక్షము చేరుదున్ ॥సిలువను॥

**283. (626)**

"క్రీస్తు సిలువయందు అతిశయించుదును" గలతీ 6:14

పల్లవి: నీ సిలువే నాకు శరణు యేసుప్రభో!

1. దురితదూరుడా – నీ దరి జేరగ నాదు పాప
శాపము దీర్చి దరిజేర్చితివి కృపతో ॥నీ సిలువే॥

2. శాశ్వతముగ నన్ను ప్రేమంచితివి
నీదు ప్రేమకు – నేనే సాక్షిని బలమగు నీదు – కృపతో ॥నీ సిలువే॥

3. నా హృదయములో – భారములెల్లను
సిలువను జూడగ – సమసిపోయెను శక్తిగల నీ కృపతో॥నీ సిలువే॥

4. రక్తముకార్చి – మరణము గెల్చి శత్రు సైతానును
ఓడించి – విజయమిచ్చితివి – కృపతో ॥నీ సిలువే॥

5. నీవు పొందిన – బాధల వలన నిత్యసుఖంబులు
సంపూర్ణముగ – పొందితి నీదు కృపతో ॥నీ సిలువే॥

6. యేసు నా సిలువను – నే మోసి ఇలలో నిన్ను
వెంబడించుటకు – ధైర్యమిచ్చితివి – కృపతో ॥నీ సిలువే॥

7. నీ రాకడకై నిరీక్షించు నిత్య కృపను నే
పొందితినంచు పాడెదను హల్లెలూయ ॥నీ సిలువే॥

**284. (634)**

రోమా 12:1,2

పల్లవి: నా సర్వమైన ప్రభు – అర్పించుకొందు నీకై
అంగీకరించు నేడే – నీ సేవ చేయుటకై

1. ఆత్మ ప్రాణ దేహము – తలంపులు క్రియలు
అన్నియు నీ కొరకే – గైకొనుము ఓ యేసువా
జీవించగోరితి నీ కొరకే – నీకే మహిమ ఘనత ॥నా సర్వ॥

2. వెలిగించు నా జీవము – నింపుము నీ ప్రేమతో
నీ కృపతో నడిచెదను – మెండైన నీ శక్తితో
ఘనపరచ గోరితిని నీ నామమును నీకే మహిమ ఘనత ॥నా సర్వ॥

3. నా కాళ్ళు చేతులెల్ల – నీ సేవ కర్పింతును
నా నాలుక నిత్యము నిన్ను – స్తుతింపనిమ్ము
మనస్సార ప్రేమింతు నిను ప్రభువా–నీకే మహిమ ఘనత॥నా సర్వ॥

**285. (636)** "మనకు జీవమైయున్న క్రీస్తు" కొలస్సై 3:4

పల్లవి:మనకు జీవమైయున్న రక్షకుడు ప్రభుయేసే

1 .దేవుని దీవెనలు పొంద – యౌవనులారా యేసుని సన్నిధికి రారండి
దైవకుమారుడు పావన క్రీస్తుని జీవము పొంది నడువుడి ౹౹మనకు౹౹

2. యేసు నంగీకరించెడి వారి పేరులు జీవగ్రంధమునందు వ్రాయబడున్
నమ్మకమైయున్న పావనక్రీస్తుని జీవముపొంది నడువుడి౹౹మనకు౹౹

3. దేవుని స్వరూపము కల్గిన యేసుప్రభు మనుజరూపంబున జన్మించెను
చావును గెల్చిన పావనక్రీస్తుని జీవముపొంది నడువుడి ౹౹మనకు౹౹

4. యేసు రక్తములో కడుగబడిన తెల్లని వస్త్రముల్ ధరియించి రారండి
గొప్ప కృపానిధి పావన క్రీస్తుని జీవముపొంది నడువుడి౹౹మనకు౹౹

5. క్రీస్తుయేసుని యౌవన జనమా ఆయనకు ప్రాణములర్పించను నిలువుడి
సత్యరూపియగు పావనక్రీస్తుని జీవముపొంది నడువుడి ౹౹మనకు౹౹

6. రాజులరాజు ప్రభులప్రభువు అనుపేరు ఆయన వస్త్రముపై వ్రాయబడెన్
సర్వశక్తిగల పావన క్రీస్తుని జీవముపొంది నడువుడి ౹౹మనకు౹౹

7. ప్రభుని పిలుపు పొందియున్న యౌవనులార విశ్వసించి జయము పొందుడి
శత్రువునోడించి యేసు నామమున హల్లెలూయ పాట పాడుడి౹౹మనకు౹౹

**286. (637)** "మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" ఆమోసు 4:12

పల్లవి: నీ దేవుని సన్నిధిని – కనబడను నీవు సిద్ధపడుమా

1. నీ యౌవనముతో – నీ హృదయమును సంతృప్తిగా నుండనిమ్ము – అయితే వీటినిబట్టి దేవుడు
తీర్పులోనికి తెచ్చు నిన్ను ౹౹నీ౹౹

2. దుర్దినంబులు రాకముందే – వాటిలో సంతోషములేదని చెప్పుసమయము రాక మునుపే
సృష్టికర్తను స్మరియించుమా ౹౹నీ౹౹

3. నీ యౌవన జీవితమును బట్టి – తృణీకారము నొందకుమా ప్రభువునుబోలి నడుచుకొనుమా
మాదిరి కరముగా జీవించుమా ౹౹నీ౹౹

4. వినయ విధేయత కలిగి యుండి – ఒకరి నొకరు యోగ్యులుగా మన్నన చేయుచు పరుల కార్యముల
స్వకార్యములవలె భావించుమా ౹౹నీ౹౹

5. ప్రేమ సంతోష సమాధానము – ధీర్ఘశాంత దయాళుత్వము మంచితనము సాత్వీక విశ్వాసము
కలిగియుండి జీవించుమా ౹౹నీ౹౹

6. మేలుచేయుటయందు నీవు– విసుగక యుండుము ఎల్లప్పుడు సహనముతో ప్రభు సేవచేసిన
ఫలము ననుభవించెదవు ౹౹నీ౹౹

7. హల్లెలూయ పాటలు పాడుచు – ఎల్లప్పుడు ప్రభు రాకడకై ఉల్లమునందు సంతసించుచు
పాడుము ప్రభునకు హల్లెలూయ ౹౹నీ౹౹

## 287. (638)

"ప్రభువా! నీవే అయితే నీళ్ళ మీద నడిచి నీ యొద్దకు వచ్చుటకు
నాకు సెలవిమ్మని ఆయనతో అనెను" మత్తయి 14:23

పల్లవి: సిలువే నీ గురిగా నడువు యౌవనుడా వెనుకంజ వేయకయే – నిలువు యేసు బండపై

1. మునుగుచుండె – నీ జీవనావ దాటించువారెవ్వరు? యేసుప్రభుండె దాటించువాడు
నీదు చుక్కాని యేసే ॥సిలువే॥

2. వచ్చెను యేసు – ఈ లోకమునకు తెచ్చె నీకు రక్షణ అక్షయుడు తెరచె నిశ్చయముగ
మోక్షద్వారము నీకే ॥సిలువే॥

3. సిలువలో యేసు నీ పాపములకై రక్తము కార్చెను విమోచించును విశ్వసించిన
ముక్తిని పొందెదవు ॥సిలువే॥

4. ప్రేమ వార్త ప్రకటింపబడెను ప్రియులారా రండి నేడే మీ ఉల్లములకు ప్రియమైన యేసే
శాంతి నిచ్చెడిరాజు ॥సిలువే॥

## 288. (659)

"ప్రభువునకు తగినట్టుగా నడువుము" కొలస్సై 1:12

పల్లవి: ప్రభువుకు తగినట్టు – పృధివిలో ప్రియుడా పదిలముగా జీవించవా?

1. ఆదామవ్వలవలె నీవు సహ – కేవలము దిగంబరివై యుండ ఆ
దేవగొఱ్ఱెపిల్ల చావొంది సిలువలో పావన వస్త్రములనిచ్చె ॥ప్రభువుకు॥

2. శ్రేష్ఠబలి నిచ్చి హేబెలు – సృష్టికర్త యొక్క సాక్ష్యము పొందె అట్టి సాక్ష్యము
పొందను అవనిలో ప్రియుడా హతసాక్షిగా నీవుండెదవా? ॥ప్రభువుకు॥

3. ప్రభుయడుగుజాడలను పరికించి ప్రభుకనుకూలంబుగా నడచినచో
హనోకువలె ఆ రెండవ మరణము నొందక ప్రభుతో నుండెదవు ॥ప్రభువుకు॥

4. పరిశుద్ధమైన ప్రవర్తనలో ప్రభు సర్వాంగ కవచమున్ కల్గి
నీతిన్ ప్రకటించిన నోవహున్ బోలి ఖ్యాతి సువార్తను చాటుమిలన్ ॥ప్రభువుకు॥

5. మృతులను సహలేపు మహాత్ముడని తన సుతునర్పించె నబ్రాహాము
మృతికి లోనగు నీ శరీరంబును అతనికె బలిగా నర్పించు ॥ప్రభువుకు॥

6. తన తండ్రి ఖడ్గమునకు ఇస్సాకు మౌనమున్ జూపి మరణము గోరె
కడు శ్రమకాలములో ఖండించె ఖడ్గము ముంగిట నీవట్లుండెదవా? ॥ప్రభువుకు॥

7. యెహోవా భయమునొంది యోసేపు ఎంతవైభవ మనుభవించెనో గాంచు
నీ జీవితంబులో దైవభయము నొంది అక్షయ కిరీటమున్ బొందు ॥ప్రభువుకు॥

## 289.

పల్లవి: నీ యౌవ్వనమును  ఓ యౌవ్వనుడా   చేయకు వ్యర్ధము చేయకుము

1. దైవభక్తి యుండుటే జ్ఞానమునకు మూలము దేవుని గూర్చిన తెలివి వివేచన కాధారము
జ్ఞానియైన యెడల నీకే లాభమగును ॥నీ॥

2. తృణీకరింపనీయకు నీ యౌవ్వనమును మాటల ప్రవర్తన ప్రేమ పవిత్రతలో
మాదిరిగా నుండుము విశ్వాసులకు ॥నీ॥

3. సిలువయే నీ శక్తి గురిగా నుంచుము ప్రభు వాక్యము నీలో నివసింపనీయుము
సాతానును జయించి బలము నొందుము ॥నీ॥

4. నీ యౌవ్వనములో జ్ఞాపకముంచుకో ప్రభువు చూచి వినుచున్నాడని
నీ సృష్టికర్తను స్మరియించుము ॥నీ॥

5. ప్రభుని సేవకై అర్పించుకొనుము ఆత్మల రక్షణకై చాటించు సువార్తను
నీ సేవ ద్వారా ప్రభు తృప్తి నొందును ॥నీ॥

## 290.

పల్లవి: తరుణముండగా త్వరపడుము ప్రభు రాకడ సమీపమాయె
ఏ జామో మరి ఏ క్షణమో – జాగుచేయక సిద్దపడుము

1. బుద్ధిమాలిన కన్యకలు – నిర్లక్షించి విడువబడిరి
బుద్ధికలిగి కునుకుమాని – నిరీక్షించు ప్రభురాకడకై
ఓ ……. యువతి – ఓ ……….. యువకా
నీ దేవుని – సన్నిధిని చేరుటకై సిద్ధపడుము ॥తరుణ॥

2. లోతు భార్య లోకము కొరకై – వెనుదిరిగి ఉప్పు స్థంభమాయె
లోకాశలకు లోబడక సాగి వెళ్ళుము ప్రభు యేసుతో ॥ఓ యువతి॥

3. ఆత్మ దీపమును ఆర్పకుము – అంతము వరకు వెలుగనిమ్ము
అన్నిటి అంతము సమీపమాయె – మెలుకువ కలిగి ప్రార్ధించుము ॥ఓ యువతి॥

## 291. "యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు" కీర్తనలు 23

పల్లవి: సన్నుతింతు దేవా! కృపా సత్య సంపూర్ణా! నాదు రక్షణ కర్తా! నాదు ప్రభువా! సర్వేశ్వరా ఆ.. ఆ

1. మంచి కాపరివైతివి – మందలో నన్ను జేర్చితివి  పరుండ జేయుచున్నావు – పచ్చికబయళ్ళలో
సమృద్ధితో ఆ…….. ఆ……… ॥సన్ను॥

2. శాంతి జలముల చెంత – సేదను దీర్చుచున్నావు  నీతిగా నను జేసినావు – నీదు రక్తముతో
పరిశుద్ధునిగా ఆ……… ఆ…….. ॥సన్ను॥

3. గాఢాంధకారంపు లోయ–లందు నేను నడచిననూ నిర్భీతుని జేయుచున్నావు – నిజమైన ప్రేమతో
నిరపాయముగా ఆ………. ఆ………… ॥సన్ను॥

4. భోజనము సిద్ధపర్చితివి – నాదు శత్రువుల యెదుట నా తలను అభిషేకించితివి – నీదు తైలముతో సంపూర్ణునిగా ఆ............ ఆ................ ॥సన్ను॥

5. నా బ్రతుకు దినములన్నియు – కృపాక్షేమము లిచ్చుచున్నావు నివసింతు నీదు సన్నిధిని – నీదు సహవాసములో సదాకాలం ఆ......... ఆ................ ॥సన్ను॥

## 292.

పల్లవి: యౌవన జనమ – జయమొందుమ విజయుండు క్రీస్తేసుని పొంది
పరుగిడుము – పందెము నందు ॥యౌవన॥

1. పాప భారముతో – ప్రయాసపడుచు గురిలేక నీవు – తిరిగితివి (2) పరుగిడుచు రారమ్ము –
ప్రభు చెంతకు పొందెదవు – ఆత్మ శాంతిన్ పొందెదవు – ఆత్మ శాంతిన్ ॥యౌవన॥

2. ప్రార్ధన యందు – నిలకడ కలిగి వాక్యము నందు – కదలక నిలిచి
మంచి పోరాటము – పోరాడుము జయమొందు – సాతానుపై జయమొందు – సాతానుపై ॥యౌవన॥

3. యౌవనేచ్ఛల నుండి – పారిపొమ్ము ప్రభుసేవ చేయ – కోరి రమ్ము
ఆత్మలను చేర్చు ప్రభు చెంతకు పొందెదవు – బహుమానమున్ పొందెదవు – బహుమానమున్ ॥యౌవన॥

4. సంఘమునందు– అంగముగ నిలచిసహవాసమందు – స్థిరముగ నుండివేచియుండుము –
ప్రభు రాకకై హల్లెలూయ – గీతములతో హల్లెలూయ – గీతములతో ॥యౌవన॥

## 293.

పల్లవి: దైవ పుత్రులార రారండి దైవ విజయము చాటెదము

1. క్రీస్తు యేసు మరణము – శత్రుని గెల్చి జయమొందెను
సంతోషముగా పాడుడి – శత్రునిపై విజయం పొందుడి ॥దైవ॥

2. దేవునికి నీవు లోబడుము– కావించును ప్రభు విజయమును
సేవించుడి తన సత్యముతో – కావలియుండి రక్షించును ॥దైవ॥

3. సర్వశక్తుడు ఏలియాతో– కర్మెలులో చూపిన
మర్మమైన శక్తిని – నిర్మల హృదయులమై చాటెదం ॥దైవ॥

4. కొరతలున్న క్రమపరచు – మరణము నుండి విడిపించును
కరుణతో విధముల కరుణించెను–కర్మెలులో ఏలియా దేవుడు ॥దైవ॥

5. పలువిధ శోధనల నుండి – కలువరి నాధుడు విడిపించును
కలుషములెల్లను కడుగును– ఫలముతో నింపును మనలను ॥దైవ॥

6. ఘనమైన ప్రభువు కర్మెలులో – తన భక్తులను కాయును
తనయులమై కొనియాడెదము – వినయులమై ఇల జీవింతుము ॥దైవ॥

7. సర్వము తానె నొసగెను – కొరతలెల్ల దీర్చెను
కరమును యిచ్చి బ్రోచెను– పరమప్రభునకే హల్లెలూయ ॥దైవ॥

## 294.

పల్లవి: అడవి చెట్ల నడుమ – ఒక జెల్దరు వృక్షం వలె
పరిశుద్ధుల సమాజములో యేసు ప్రజ్వలించుచున్నాడు

అ॥ప॥: కీర్తింతున్ నా ప్రభుని – జీవకాలమెల్ల ప్రభుయేసుని
కృతజ్ఞతతో స్తుతించెదను

1. షారోను రోజాయనే – లోయ పద్మమును ఆయనే
అతి పరిశుద్ధుడు ఆయనే – పదివేలలో అతి శ్రేష్టుడు ॥కీర్తిం॥

2. పరిమళతైలం నీ నామం – దాని వాసన వ్యాపించెగా
నింద శ్రమ సంకటములలో –నను సుగంధముగా చేయున్ ॥కీర్తిం॥

3. మనోవేదన సహించలేక – సిలువవైపు నే చూడగా
లేవనెత్తి నన్నెత్తుకొని – భయపడకుమని యంటివి ॥కీర్తిం॥

4. నా త్రోవకు దీపం నీవే – నా బ్రతుకుకు జీవం నీవే
నా సేవకు బలము నీవే – నా ఆత్మకాదరణ నీవే ॥కీర్తిం॥

5. ఘనమైన నా ప్రభువా – నీ రక్త ప్రభావమున
నా హృదయము కడిగితివి – నీకే నా స్తుతి ఘనత ॥కీర్తిం॥

## 295.

1. స్తోత్రించి పాడి – కొనియాడెద కీర్తింతుము – ఘనపరచెదము
క్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక

పల్లవి: పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన
ప్రతి ఆశీర్వాదమును మనకు అ....ను గ్రహించెను

2. కృప మహదైశ్వర్యమును బట్టి ప్రియుని యందు విమోచనము
కలిగియున్నది క్షమాపణ – అపరాధములకు ॥పరలోక॥

3. మనలను ముందుగా నిర్ణయించి ఏ....ర్పరచును స్వాస్థ్యముగా
యేసుక్రీస్తునందు ఆత్మ చేత ముద్రింపబడితిరి ॥పరలోక॥

4. సంఘము ఆయన శరీరము ఆత్మమూలముగా దేవునికి
నివాస స్థలమైయుండుటకు కట్టబడుచున్నారు ॥పరలోక॥

5. పిలువబడిన పిలుపునకు తగినట్లుగా ప్రేమ కలిగి
సమయము...ను పోనియ్యక జ్ఞానివలె నడుపుము ॥పరలోక॥

6. అపవాది తంత్రము నెదిరించి శ...క్తి మంతులగునట్లుగా
సర్వాంగ కవచము ధరియించుడి ప్రార్థించి జయమొందుడి ॥పరలోక॥

## 296.

పల్లవి: ఓ అబ్రాహాం, ఇస్సాకు ఇశ్రాయేలు దేవా నిత్య నివాసి నీవు

1. ఏలోయి అదోనియా – త్రియేక దేవా ప్రభుడవు సృష్టి కర్తవు నీవు
ఎల్లరి అద్భుత రక్షకుడవు (2) ॥ఓ అబ్రాహాం॥

2. యెహోవా దేవా – ప్రభువుల ప్రభువా దర్శనమిచ్చు దేవుడవు
ఉన్నవాడవు – నిత్యుడవు ॥ఓ అబ్రాహాం॥

3. ఎల్ షద్దాయ్ – ప్రభువా సర్వశక్తిమంతుడా సంపూర్ణ తృప్తినిచ్చు – ప్రభువు నీవే
సమృద్ధిని రక్షణను యిచ్చువాడవు ॥ఓ అబ్రాహాం॥

4. యెహోవా యీరే – చూచుకొనువాడవు యెహోవా రోపె – స్వస్థపరచువాడవు
యెహోవా నిస్సీ – విజయమిచ్చువాడవు ॥ఓ ఆబ్రాహాం॥

5. యెహోవా కాదేషు – శుద్ధి చేయువాడవు యెహోవా షాలేము – శాంతి కర్తవు
యెహోవా సిద్కెను – మా నీతియు నీవే ॥ఓ అబ్రాహాం॥

6. యెహోవా రోహి – లోక సంరక్షకుడా గొఱ్ఱెల నెన్నటికి – నెడబాయవు
వాటిని విడువక – నడిపెదవు ॥ఓ అబ్రాహాం॥

7. యెహోవా షమ్మా – ఇచ్చుటున్న వాడవు జీవింతువు ప్రభు – యుగయుగముల్
సదా మమ్ము నీతోనే నుంచెదవు ॥ఓ అబ్రాహాం॥

## 297.

పల్లవి: నిత్య జీవంబును నీకిచ్చుటకు నిత్యుడైన యేసు నిన్ను పిలుచుచుండెను
నీవు నమ్మిన యెడల పొందెదవు – నిత్య జీవంబును నిశ్చయంబుగా

1. ప్రయాసపడి మోయుదువా – పాప భారమున్ (2)
ప్రభు యేసుపై వేయుమా– ఆ భారమున్ (2)
పశ్చాత్తాపపడుమా నీవు నేడే పొందెదవు రక్షణ ఈ దినమే ॥నిత్య॥

2. కార్చెనేసు సిలువలో – పావన రక్తం కాంక్షించెను తనదు – జీవము నివ్వ
త్వరపడి వచ్చిన యేసు నొద్దకు త్రోసివేయడు నిన్ను నిక్కంబుగా ॥నిత్య॥

3. యేసు కాడిన్ మోయుటకై – నేర్చుకొనుమా చేయును సుళువుగా – ఆ కాడిని
సాత్వీకుండేసు దీనమనస్కుడు సంపాదింతువు నీవు వీటన్నింటిన్ ॥నిత్య॥

4. త్రాగుటకై యిచ్చును – జీవజలం తప్పక తీర్చును నీ దప్పిక
విశ్వసించిన వాని హృదయము నుండి పారును జీవజల నదులు ॥నిత్య॥

5. నీతిని, భక్తిని, విశ్వాసమును ప్రేమను, ఓర్పును, సాత్వీకంబును
సంపాదించుటకు ప్రయాసపడుమా పోరాడుము విశ్వాసపోరాటం ॥నిత్య॥

298.

పల్లవి: దైవకుమారుడు – ప్రభు క్రీస్తే (2)
ఏమనుకొనుచున్నారు మీరతనిని ఎవరనుకొనుచున్నారు మీరతనిని

1. ధన ఘనములను – నీకిచ్చుటకు (2) నీ దారిద్ర్యము – పొందెను వినుమా (2)
కనుగొనుమా ధనవంతుడు యేసుని ॥దైవ॥

2. నానా విధమగు జ్ఞానము దేవుడు (2) సంఘము ద్వారా బయలు పరచెను (2)
క్రీస్తేసుని మహాదైశ్వర్యమును ॥దైవ॥

3. సంఘములో ఒక అంగమై యుండిన (2) భంగము రాదు నీ జీవితమునకు (2)
సంఘమునకు క్రీస్తేసే శిరస్సు ॥దైవ॥

4. పాపక్షమాపణ పొందుము నీవు (2) దేవుని వాక్యము చదువుము నీవు (2)
నిన్నతడు అతి శుద్ధి పరచును ॥దైవ॥

299.

పల్లవి: హల్లెలూయ పాడెద.... ప్రభు నిన్ను కొనియాడెదన్
అన్ని వేళలయందున్ – నిన్ను పూజించి కీర్తింతును
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్

1. వాగ్దానముల నిచ్చి – నెఱవేర్చువాడవు నీవే
నమ్మకమైన దేవా – నన్ను కాపాడు వాడవు నీవే
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లెలూయ॥

2. నాదు శత్రువులను – పడద్రోయు వాడవు నీవే
మహా సామర్థ్యుండవు – నా రక్షణ శృంగము నీవే
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లెలూయ॥

3. ఎందరు నిను చూచిరో – వారికి వెలుగు కల్గెన్
ప్రభువా నే వెలుగొందితిన్ – నా జీవంపు జ్యోతివి నీవే
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లెలూయ॥

4. భయమును పారద్రోలి – అభయము నిచ్చితివి
ఎబినెజరు నీవై ప్రభు – నన్ను సంరక్షించుచుంటివి
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లెలూయ॥

5. కష్టములన్నింటిని – ప్రియముగ భరియింతును
నీ కొరకే జీవింతును – నా జీవంపు దాతవు నీవే
ప్రభువా – నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లెలూయ॥

## 300.

పల్లవి: నా మనోనేత్రము తెరచి – నా కఠిన హృదయమును మార్చి అంధకారములో నేనుండ – వెదకి నన్ రక్షించితివి

1. నే పాప భారముతోడచింతించి వగయుచు నుంటి కల్వరి సిలువలో నా శ్రమలన్ –పొంది నన్ విడిపించితివి॥నా॥

2. వేరైతి లోకమునుండి – నీ స్వరమును విని నిను చేర సర్వము నే కోల్పోయినను–నీ స్వరమే నా స్వాస్థ్యమయ॥నా॥

3. ఎన్నాళ్ళు బ్రతికిన నేమి – నీకై జీవించెద ప్రభువా భాదలు శోధనలు శ్రమలలో– ఓదార్చి ఆదుకొంటివయా॥నా॥

4. ఏమి నీ కర్పించగలను – ఏమి లేనివాడనైతిని విరిగి నలిగిన హృదయముతో– అర్పింతు ఆత్మార్పణను ॥నా॥

5.నీ సన్నిధిని నే కోరి నీ సన్నిధిలో నే మారి స్తుతి పాత్రగ ఆరాధింతున్ –యుగయుగములు సర్వయుగములు॥నా॥

## 301. (474) "యేసు – నేను లోకమునకు వెలుగైయున్నాను" యోహాను 8:12

పల్లవి: ఆత్మదీపమును వెలిగించు – యేసు ప్రభో – ఆత్మ దీపమును

1. మార్గంబంతయు చీకటిమయము స్వర్గనగరికి మార్గంబెటులో
సదయా నీవే నను పట్టుకొని సరిగా నడుపుము – ప్రేమ పధమున ॥ఆత్మ॥

2. వసియించుము నా హృదయమునందు వసియించు నా నయనములందు
వసియించు నా నయనములందు అన్నియు నిర్వహించు చున్నావు నన్నును నిర్వహించుము ప్రభువా ॥ఆత్మ॥

3. కలుషాత్ములకై ప్రాణముబెట్టి కష్టములంతరింపజేసి
కల్వరి సిలువలో కార్చిన రక్త కాలువయందు కడుగుము నన్ను ॥ఆత్మ॥

## 302. (727) "వీటికంటె నన్నెక్కువగా ప్రేమించుచున్నావా" యెహాను 21:15

పల్లవి: ఆది ప్రేమను విడిచి పెట్టితివా ఓ నాదు ప్రియుడా మాదిరిగా జీవించమానితివా (2)

1. నీవే నా రక్షకుడవనియు దేవుని క్రీస్తుండవనియు
నిశ్చయముగా ఒప్పుకొంటివి స్వంత పనులకు సాగిపోతివా ॥ఆది॥

2. సిలువ మోయుచు యేసు ప్రభుకే కాలమెల్ల సేవచేయుచు
ఎల్ల ప్రజలకు సాక్ష్యమిచ్చుచు వెళ్ళెదనని పలికితివిగా ॥ఆది॥

3. మనుష్య సంగతులను తలంచి మనస్సేచ్ఛలకు లొంగిపోయి
యేసుప్రభుని అనుమానించి ధనమోసంబులో చిక్కుకొంటివి ॥ఆది॥

4. ఏమి తిని త్రాగుచుందునో ఏమి ధరించుదునో యని
నమ్మకత్వము కోల్పోయి అమ్ముకొంటివా నీదు ప్రభుని ॥ఆది॥

5. యేదమిద్దెల పొలము ఆస్తుల పుడమి నికనెన్నో ఘనతలకు
ఇదియే సమయమని తలంచి నీదు ప్రభునెదిరించి పోదువా ॥ఆది॥

6. యేసుక్రీస్తుని సేవయందు ఏమి కొదువను చూచియిట్లు
మార్చుకొంటివి నీదునడతను నాధుడేసుడు ఏడ్చుచుండె॥ఆది॥

7. నీదు దీపము యింక యిలలో ఆరిపోవక ముందెనెరిగి
సాధువై ప్రార్థించు యేసుని ఆది ప్రేమతో సేవ జేయుము ॥ఆది॥

## 303. (268)

"ఇదిగో త్వరగా వచ్చుచున్నాను" ప్రకటన 22:12

పల్లవి: ఇదిగో నేను వచ్చుచున్నాను త్వరగా వచ్చుచున్నాను
ఎవని క్రియల ఫలితము వానికియ్య వచ్చుచున్నాను

1. మేఘారూఢుడనై నిక్కముగా – తిరిగి వచ్చుచున్నాను
ప్రతి నేత్రము వీక్షించును – పరిశుద్ధులై యుండుడి ॥ఇదిగో॥

2. నేను త్వరగా వచ్చుచున్నాను – ఎవడు నీ కిరీటమును
అపహరింప కుండునట్లు – జాగ్రత్తగా చూచుకో ॥ఇదిగో॥

3. యేసుప్రభువే సర్వమును – నూతన పరచుచున్నాడు
క్రీస్తుని రాకడను ప్రేమించి – కాయువారే ధన్యులు ॥ఇదిగో॥

4. వేవేగరా మా ప్రభు యేసు – వేచియున్నాము నీ కొరకే
నీ దూతలతో వినుతించుచు – హల్లెలూయ పాడెదము ॥ఇదిగో॥

## 304. (14)

"యెహోవా నాకు వెలుగు రక్షణయునైయున్నాడు"
కీర్తన 27:1

పల్లవి: ఉదయ సాయంత్రములనెల్ల వేళల ప్రభువా నే ధ్యానించి పాడెదన్
పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుండని దూతలు పాడుట వినబడుచుండున్

1. యెహోవాయే నాకు వెలుగు రక్షణయునే నెవరికి వెరతును
యెహోవాయే నా ప్రాణదుర్గంబాయె శత్రువులు తొట్రిల్లిరి ॥ఉదయ॥

2. యుద్ధము చేయుటకు దండు దిగినను నా హృదయము భయపడదు
యుద్ధము రేగినను దీనియందు నే ధైర్యము విడువకుందున్ ॥ఉదయ॥

3. యెహోవా యొద్ద వరమొక్కటడిగితిని దానిని వెదకుచున్నాను
యెహోవా ప్రసన్నత జూచి ఆలయమున ధ్యానించుటయే నా ఆశ ॥ఉదయ॥

4. తన పర్ణశాలలో నను జేర్చి కాచును నా ఆపత్కాలమునందు
తన గుడారములోన నను దాచియుంచును దుర్గముపై నెక్కించును ॥ఉదయ॥

5. నా సన్నిధి వెదకి నా స్వరము వినుమని నీవు పల్కితివి గాన
నీ సన్నిధిని వెదకి నీ స్వరమే వినెదను నీ సముఖమును దాచకు ॥ఉదయ॥

6. నా తల్లిదండ్రులు నన్ను విడచినను యెహోవాయే చేరదీయున్
నే ధైర్యము కలిగి నిబ్బరముగ నుండెద నీ కొరకు కనిపెట్టెదన్ ॥ఉదయ॥

7. యెహోవా నాకై యుద్దేశించినది ఆయనయే నెరవేర్చును
మహోన్నతుని మాటకు భయపడెడి పరిశుద్ధుల కోరికలు నెరవేర్చును ॥ఉదయ॥

## 305. (415)

"ఎల్లప్పుడు సంతోషముగ ఉండుడి" 1 థెస్స 5:16

పల్లవి: ఎల్లపుడు ఎల్లప్పుడు ఎల్లప్పుడు సంతోషము యేసు నాతో కూడ నున్నందున

1. ఎల్లను పెంటతోడ తుల్యము నరులెల్లరు మన్నైపోవుదురు
రంగుగ ప్రియయేసు మిత్రుడు నాకుండ మంగళముగ నుందు కొదువలేక ॥ఎల్లప్పుడు॥

2. తల్లి దండ్రులాప్తుల్ మరణమైన – నింక నెల్ల స్నేహితులు గతించినన్
రాజు యేసుక్రీస్తు ప్రకాశమిత్రుడు కొదువలేదు నాకు దిగులు లేదు ॥ఎల్లప్పుడు॥

3. కావలివాడు నిద్రపోడు కున్కడు ఆశ ప్రేమ కలిగినవాడు
పదివేలు కత్తివాతన్ ప్రక్క కూలిన దిగులొందను నేను భయమొందను ॥ఎల్లపుడు॥

4. ఇహలోక సత్రంబునందున్నను – స్వర్గ గృహముపైన నాకు నిత్యముండున్
అచ్చట శాశ్వతంబుగ నుందుగాన నా కిచ్చట సతతమని ఎటులందును ॥ఎల్లపుడు॥

5. ఈ నరులు నన్ను బహుతిట్టి దూషించిన నా పేరు చెరుప ప్రయత్నించిన
బదులు చెప్పను నా నాలుక నెత్తను యేసువలె వారిని కరుణింతును ॥ఎల్లపుడు॥

6. ఎట్టి శ్రమలు కష్టనష్టములున్న దుష్టసైతానుడు ఎదిరించిన
భయపడను నా కపాయము కలుగదు నా యేసు నాకు జయవీరుడు ॥ఎల్లపుడు॥

7. ఆదరించు వారలాప్తులెల్లరు ఈ భూతలమును వీడిపోయినను
పరమ ఆదరణ కర్త యేసు వెంట ప్రేరేపితుడనై ఏగుదు నెల్లడన్ ॥ఎల్లప్పుడు॥

8. నా మిత్రుని చేయిబట్టి – నే నిల్తును నా శత్రుని జయింతు – ప్రభు శక్తిచే
వాక్య ఖడ్గంబును – విల్లును ధరియించి విజయంబు నొందెద – వీరునిగా ॥ఎల్లప్పుడు॥

## 306. (492)

"ఎడతెగక ప్రార్ధన చేయుడి" 1థెస్స 5:16

1. ఓ ప్రార్ధనా సు ప్రార్ధనా – నీ ప్రాభవంబున్ మరతునా? నా ప్రభువున్ ముఖాముఖిన్ – నే బ్రణుతింతు నీ ప్రభన్
నా ప్రాణమౌ సు ప్రార్ధనా – నీ ప్రేరణంబుచే గదా నీ ప్రేమధార గ్రోలుదు – నో ప్రార్ధనా సు ప్రార్ధనా – నీ

2. పిశాచి నన్ను యుక్తితో – వశంబుచేయ జూచుచో నీ శాంతమైన దీప్తియే – నా శంకలెల్ల మానుపున్
నీ శక్తి నేను మరతునా – నా శైలమైన ప్రార్ధనా నా శోక మెల్లదీర్చెదు – విశేషమైన ప్రార్ధనా – నా శోక

3. నీ దివ్యమైన రెక్కలే – నా దుఃఖభారమెల్లను నా దేవుడేసు చెంతకు – మోదంబు గొంచుబోవును
సదాశుభంబులొందను – విధంబు జూపనీవెగా నాధైర్యమిచ్చు ప్రార్ధనా – సుధాసుధార ప్రార్ధనా – నా ధైర్య

4. అరణ్యమైన భూమిలో – నా రమ్యమౌ పిస్గానగం బురంగుగాను నెక్కి నా – చిర గృహంబు జూతును
శరీరమున్ విదల్చి నే – బరంబు బోవు వేళలో కరంబు నిన్ను మెచ్చెదన్ – బరే శు ధ్యాన ప్రార్ధనా – కరంబు

## 307. (225)

"శిశువును చూచి సాగిలపడి ఆయనను పూజించిరి" మత్తయి 2:11

1. ఓ సద్భక్తులారా లోక రక్షకుండు బేత్లెహేమందు నేడు జన్మించెన్
రాజాధిరాజు ప్రభువైన యేసు నమస్కరింప రండి నమస్కరింప రండి
నమస్కరింప రండి యుత్సాహముతో

2. సర్వేశ్వరుండు నరరూపమెత్తి కన్యకుబుట్టి నేడు వేంచేసెన్
మానవజన్మ మెత్తిన శ్రీయేసు నీకు నమస్కరించి నీకు నమస్కరించి
నీకు నమస్కరించి పూజింతుము

3. ఓ దూతలారా యుత్సహించి పాడి రక్షకుండైన యేసున్ స్తుతించుడి
పరాత్పరుండ నీకు స్తోత్రమంచు నమస్కరింపరండి నమస్కరింపరండి
నమస్కరింపరండి యుత్సాహముతో

4. యేసు ధ్యానించి నీ పవిత్రజన్మ మీ వేళ స్తోత్రము నర్పింతుము
అనాది వాక్యమాయె నరరూపు నమస్కరింపరండి నమస్కరింపరండి
నమస్కరింపరండి యుత్సాహముతో

## 308. (296)

"సిలువనుగూర్చిన వార్త.......దేవుని శక్తి" 1 కొరింథీ 1:18

పల్లవి: కలువరిలో విముక్తి – కలిగెనో ప్రియుండా

1. పాపమెరుగని యేసు – పాపముగ జేయబడి
శాపంబు వహించి – శ్రమల సహించెను ॥కలువరి॥

2. పాదహస్తముల నుండి – ప్రక్క గాయమునుండి
ప్రవహించెను పుణ్య – ప్రణయామృత ధార ॥కలువరి॥

3. ప్రభు యేసుని రక్తమే – ప్రేమామృత ధార
ప్రియమారగ త్రాగు – ప్రభు సన్నిధి జేరి ॥కలువరి॥

4. ఘన ప్రేమను జూపి – తన రక్తము చేత
తానే కడుగును – మన పాపమునంత ॥కలువరి॥

5. సర్వజనులకు– సువార్త నందించి
సరియైనట్టి దారి – జూపింతుము వేగ ॥కలువరి॥

6. ప్రాపంచసాగరాన – ప్రభువా నేను దుమికి
పాపులను రక్షించు – ప్రాదేహత నిమ్ము ॥కలువరి॥

## 309. (133)

"తనకు స్తోత్ర రూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నా నోట నుంచెను"
కీర్తనలు 40:3

1. క్రొత్త గీతముచే నా యుల్లముప్పొంగ యేసుని కీర్తింతును
పరిమళ తైలమును పోలిన నీ నామమునే ప్రేమింతును

పల్లవి: హల్లెలూయ స్తుతి హల్లెలూయ
నా ప్రభుయేసుని గూర్చి పాడెదను
ఇట్టి కృపను నాకు నిత్యము నిచ్చిన – ప్రభుని కీర్తింతును

2. గత కాలమంతయు కాపాడెన్ – కష్టబాధలు కలుగకుండ
తన ఆశీర్వాదంబులు నా కొసగి సుఖభద్రత నిచ్చెన్ ॥హల్లె॥

3. కొన్నివేళలు క్షణకాలము – తన ముఖమును కప్పుకొనెను ప్రభువే
తన కోపము మాని తిరిగి నా యెడల – కుమ్మరించును కృపను ॥హల్లె॥

4. కరువు లధికంబగు చుండినను – ప్రభు ఆశ్రయముగనుండు
పలు స్థలములలో వ్యాధులు వ్యాపింపగ – ప్రభు మమ్ము కాపాడెన్ ॥హల్లె॥
5. ప్రభు త్వరగా వచ్చును సంతసముగ – మమ్ము జేర్చను పరమందు
కనిపెట్టెద మనిశం నింగిని జూచుచు ఆశతో గాంచెదము ॥హల్లె॥

## 310. (460)

"చెట్లులేని మెట్టలమీద నేను నదులను పారజేసెదను" యెషయా 41:19
పల్లవి: చెట్లులేని మెట్టలందు నదుల పారజేయు దేవా

1. అడవి బీడుల ఎడారులను ఎండిపోయిన నేలను
ఏదెనుగా మార్చువాడా నా హృదయము మార్చుము ॥చెట్లు॥

2. ఎండియున్న లోయలందు దండిగ జీవనదిన్
మెండుగ ప్రవహింపచేయుము బండయైన క్రీస్తును ॥చెట్లు॥

3. నీటి కాలువ యోరనుండి జీవ వృక్షపుటాకుగా
సాటి మానవకోటిమధ్యను నిల్పుకొమ్ము నీ శక్తితో ॥చెట్లు॥

4. శక్తిహీనుడ శాంతిలేక అలసి సొలసియుంటిని
ముక్తిదాత పీషోను గీహోను నదుల పారచేయుము ॥చెట్లు॥

5. సంకుచితమై సమృద్ధిలేక సారహీనుడనైతినే
ఇంక హిద్దెకెలు ఫరాతు నదుల పారచేయుము ॥చెట్లు॥

6. మరణమునకు పాత్రుడనై నిష్ఫలితముగా నుంటిని
పరమ జీవ వృక్షఫలములు ఫలింపజేయు నెలనెలన్ ॥చెట్లు॥

### 311. (549)

"జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును" ప్రకటన 21:7

పల్లవి: జయము పొందుమని యేసు చెప్పెను జయించువారె స్వాస్థ్యమొందెదరు

1. జయవంతులే దైవ పరదైసులోనున్న జీవవృక్షఫలమును భుజియింతురు
రెండవ మరణమును దాటెదరు ॥జయము॥

2. మరుగైన మన్నానిచ్చి మరి తెల్లరాతినిచ్చు ఆ రాతి మీద క్రొత్త పేరుండును
ఎరిగెదరు దాని పొందువారలె ॥జయము॥

3. ఎవరు అంతమువరకు స్థిరముగ నిలిచెదరో ఏలెదరు జనులను అధికారులై
ఇనుప దండముతో పరిపాలించెదరు ॥జయము॥

4. ధవళ వస్త్రములను ధరింపజేయువారికి జీవగ్రంధమున పేరు తుడువబడదు
దేవదూతలయెదుట ఘనత కలుగును ॥జయము॥

5. ఆలయ స్థంభముగా వారిని దేవుడు నిలిపి స్థిరపరచి దీవించును
నూతన యెరూషలేమని వ్రాయువారిపై ॥జయము॥

6. వారిని దేవుడు సింహాసనముపైన కూర్చుండ బెట్టి జీవమకుట మిచ్చును
వారసులై నిత్యముగా జీవింతురు ॥జయము॥

### 312. (344)

"నీవు సిద్ధపరచినవి యెవనివగునని అతనితో చెప్పెను"

లూకా 12:20

పల్లవి: జీవితమెవ్వరికి, నీ జీవితమెవ్వరికి?
ఈ లోకములో జీవించు జీవితమంత
జీవితమెవ్వరికి, నీ జీవితమెవ్వరికి?

1. శరీరేచ్ఛలపై ఆశలుండు – ఈ ధరణియందు సుఖభోగులుగా జీవింతురు – ఈ ధరణియందు
వారి యూహలు దినమెల్ల చెడియున్నవి వారి పాప జీవితమంత శాపమెగ ॥నీ జీవిత॥

2. ధనాపేక్షకులెందరో గలరు – ఈ ధరణియందు ధనముపై మనస్సు నిల్పెదరు – ఈ ధరణియందు
వారి కలవరమంత ధనము ధనమే వారు బ్రతికెడు బ్రతుకంత క్షీణతయే ॥నీ జీవిత॥

3. స్వంత బోధలకై బ్రతికెదరు – ఈ ధరణియందు గర్వమునకు అమ్మబడి యుందురు – ఈ ధరణియందు
వారి మనసులు సంకుచితములై యుండువారి జీవిత ప్రయాసము – పతనమేగా ॥నీ జీవిత॥

4. విరిగిన హృదయులు కలరెందరో – ఈ ధరణియందు కరిగెడు ఉప్పుగ నుండెదరు – ఈ ధరణియందు
వారు ప్రభుకై దాగియే నిలచెదరు దైవ వాక్కుగ దినమెల్ల సేవింతురు ॥నీ జీవిత॥

**313. (558)**"…….దేవుని నది నీళ్ళతో నిండియున్నది……." కీర్తనలు 65:9

పల్లవి: దాహముగల వారెల్లరు – నీళ్ళయొద్దకు రారండి

1. దేవుని నది నీళ్ళతో నిండి భువికి సారమునిచ్చుచున్నది – రారండి
దేవుని దీవెనల వలన నీవు తృప్తి పొందెదవు ॥దాహము॥

2. ఆనంద ప్రవాహ నదిలో పానముతో దప్పి తీర్చును రారండి
భూనివాసులు దాహముతో ప్రాణము విడుచుచున్నారు ॥దాహము॥

3. మంచితనముతో వత్సరమునకు మకుటము ధరింప చేసెను – రారండి
మహిమతో నిండిన తన మార్గములో మేలులు ప్రవహింప జేసెను ॥దాహము॥

4. ప్రయాసభారము మోయువారు యేసునొద్దకు ఆశతోడను – రారండి
తీసివేయును మీ భారము నొసగు మీకు విశ్రాంతి ॥దాహము॥

5. సకలము సిద్ధముగా నున్నది – శక్తిగల దేవుని విందునకు – రారండి
సహవాసంబున భుజియించును చేర్చుకొనిన క్రీస్తు ప్రభుని ॥దాహము॥

6. సత్యమును తెలిపెను ప్రభువు ప్రత్యేక జీవము జీవింపను – రారండి
ప్రత్యక్షపరచెను తన వెలుగు నిత్యము యేసుతో జీవించుడి ॥దాహము॥

7. దేవుని నది జీవజల నది ప్రవహించుచున్నది పల్లమునకు – రారండి
దేవుని కృప పూర్ణతను బొందగ నీవును విధేయుడవై యుండుము ॥దాహము॥

**314. (518)**"అయితే తమ దేవుని ఎరుగువారు బలము గలిగి గొప్ప కార్యములు చేసెదరు"దానియేలు 11:32

పల్లవి: తమ దేవునెరుగువారు చేసెదరు – శక్తితో గొప్ప కార్యములు

1. ఇచ్ఛకపు మాటలవలన – అక్షయుని విడువరు
తప్పుబోధలనెప్పుడు తృణీకరించెదరు॥తమ॥

2. సత్యమును విడువరు – ఉత్తములుగ నడిచెదరు
అతల్యాను హతము చేసెదరు శుద్ధులై యుండెదరు ॥తమ॥

3. మనుజ భయము జెందరు – మాన్యులై యుండెదరు
మంచి సాక్ష్యమును విడువరు ఏకాంతులు కారు ॥తమ॥

4. ద్వేషించెదరు విగ్రహముల్ – శిరములు ఖండించినను
పర్వతమువలె కదలక వారు స్థిరముగ నుండెదరు ॥తమ॥

5. అగ్నిలో వేయబడినను – విఘ్నంబులు కలిగినను
సింహపుబోనులో వేసినను – సిగ్గునొందరు ॥తమ॥

6. శోధనలను జయించెదరు – బాధలను సహించెదరు
నాధుడేసుని సదా వెదకి సాధించి ప్రకటింతురు ॥తమ॥

7. అధిక జ్ఞానమును పొంది – తగ్గించుకొనెదరు తామే
యేసుప్రభువును హెచ్చించెదరు – హల్లెలూయ పాడెదరు ॥తమ॥

**315.** **(427)** “దేవా నీ తలంపులు నాకెంతో ప్రియమైనవి” కీర్తనలు 139:17

పల్లవి: దేవా! నీ తలంపులు నా – కెంతో ప్రియము ఎంతో ప్రియము
వాటి మొత్తము దాసుడనగునే – నెంచి చెప్పెద గొప్పది గొప్పది

1. పాతాళపు పాశములు – నన్ను అరికట్టగా
ఆవరించె మరణ ఉరులు
క్రుంగిపోతినో దేవా – క్రుంగిపోతినో దేవా
ప్రార్థనలో మొఱ్ఱపెట్ట – వింటివి నా దీనధ్వని
అందుకే నే పాడెద – కీర్తించెద ॥దేవా॥

2. నా మీదికి లేచువారు – నన్ను బెదరించెడు వారు
దేవా నీ రక్షణ నా నుండి
దాటిపోయెననె వారు – దాటిపోయెననె వారు
ప్రార్థనలో మొఱ్ఱపెట్ట – వింటివి నా దీనధ్వని
అందుకే నే పాడెద – కీర్తించెద ॥దేవా॥

3. నీవే నా కాపరినంటివి – కాపుదలలో రాలేక యుంటిని
పాపినై యుండి పాపమెరుగనంటి
శాపగ్రస్తుడనైతి దేవా – శాపగ్రస్తుడనైతి దేవా
ప్రార్థనలో మొఱ్ఱపెట్ట – వింటివి నా దీనధ్వని
అందుకే – నే పాడెద – కీర్తించెద ॥దేవా॥

4. మూతవేసిన నా మూర్ఖతయును – దాగియుండిన నా పాపమును
విప్పిచూపి శిక్షింపనంటివి
కక్షలేని నా దేవా – కక్షలేని నా దేవా
అర్హతలేనివాడను – సర్వముపోయినవాడను
అందుకే నే పాడెద – కీర్తించెద ॥దేవా॥

5. నేను నీ కట్టడలను – నేర్చుకొనునట్లును
శ్రమపొంది యుండుట నాకు
మేలని నేర్పించితివి – మేలని నేర్పించితివి
నీ ధర్మశాస్త్రము నాకు ప్రియము – దినమెల్ల నేను
ధ్యానింతును అందుకే నే పాడెద – కీర్తించెద ॥దేవా॥

6. పర్వతములు తొలగిపోయినను – తత్తరిల్లిన మెట్టలు మట్టమై
ఒట్టుపెట్టుకొని నేను చెప్పెద
విడిచిపోదు నిన్ నాదు కృప – విడిచిపోదు నిన్ నాదు కృప
నీ వాగ్దానములకే నా స్తోత్రము – నా ఆర్తధ్వనులు
నా హృదయ ధ్యానమ్ – అంగీకరించు దేవా – కీర్తించెద ॥దేవా॥

**316. (216)** "ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"
మత్తయి 28:20

పల్లవి: దేవా – సంవత్సరమును దయాకిరీటముగా నిచ్చియున్నావు
దేవా – నీదు జాడలు సారమును వెదజల్లుచున్నవి

1. నీ మీద నా – దృష్టి నిలిపి – నీకాలోచన – నే చెప్పెదను
అనిన మహోన్నతుడా ॥దేవా॥

2. సతతము మీతో – కూడా నేను – ఉన్నాననిన – మా ప్రభు
యేసు అభయంబొసగిన మా ॥దేవా॥

3. తలవెంట్రుకలు – నెరయు వరకును – నేను నిన్ను
ఎత్తికొనుచును రక్షించెద ననిన ॥దేవా॥

4. నీవే నాదు – సొత్తని పిలచి – శాశ్వతముగ నిను
ప్రేమించితిని – అనిన ప్రేమామయుడ ॥దేవా॥

5. మా కాపరివై – మాదు ప్రభుడవై జీవజలముల
చెంతకు మమ్ము – నడిపించెద ననిన ॥దేవా॥

6. పలువిధములగు – బాధలు పొంది – రక్తము కార్చి
ప్రాణము నిచ్చి – రక్షించిన మాదు ॥దేవా॥

7. మా ప్రభుయేసు – మహిమయు నీదే – నీ నామమునే
పాడెద మెపుడు – హల్లెలూయా ఆమెన్ ॥దేవా॥

**317. (287)** "ఆయన మహిమగల నామము నిత్యము స్తుతింపబడును గాక"
కీర్తనలు 72:19

పల్లవి: ధన్య ధన్య యేసు నామము
జయజయ ప్రభు నామము

1. యేసు పేరట – ముక్తి దొరకున్
ప్రభునామమె – శుద్ధి పరచున్ ॥ధన్య॥

2. యేసు నామమె – ఎంతో ప్రియము
దుఃఖితుల – కాశ్రయ నామం ॥ధన్య॥

3. రమ్యమైనది – యేసుని నామం
మనశ్శాంతి – నిచ్చు నామం ॥ధన్య॥

4. యేసు నామమె – శక్తి గలది
ప్రభు పేరున – భూతము తొలగెన్ ॥ధన్య॥

5. ఇహపరములలో – యేసు నామం
మహోన్నతమైన నామం ॥ధన్య॥

**318. (166)** కీర్తనలు 103

పల్లవి: నా ప్రాణమా నా సర్వమా ఆయన పరిశుద్ధ నామమునకు
సదా స్తుతులను చెల్లించుమా మరువకు ఆయన మేలులను

1. క్షమించును నీ పాపములను కుదుర్చును నీ రోగములను
కీడునుండి – నీ ప్రాణమును రక్షించి కరుణా కిరీటము దయచేయును ॥నా ప్రాణమా॥

2. పడమటికి తూర్పెంత దూరమో పాపములన్నియు దూరపరచెను
తండ్రి తన తనయులపై జాలిపడునట్లు భక్తులయెడల జాలిపడును ॥నా ప్రాణమా॥

3. నిన్ను మేలులతో తృప్తి పరచున్ నీ యౌవనము నూతన పరచును
బాధితులకు బహు న్యాయము తీర్చు యెహోవా యెంతో దయాళుడు ॥నా ప్రాణమా॥

4. మనము నిర్మింప బడిన రీతి మంటివారమని ప్రభు యెరుగును
గడ్డిపువ్వువలె నున్నది మన బ్రతుకు గాలి వీచగ అది యెగిరిపోవున్ ॥నా ప్రాణమా॥

5. స్థిరపరచె తన సింహాసనము సర్వలోకమును యేలుచుండె
నీ యాజ్ఞలను పాలించెదము నా ప్రాణమా ప్రభున్ స్తుతించుమా ॥నా ప్రాణమా॥

**319. (356)** "నేడు మీరాయన శబ్దమును వినిన యెడల.........." హెబ్రీ 3:8

పల్లవి: నా మాట వినుమని ప్రభువనెను
నిను రక్షింపను పిలుచుచుండె

1. పాపుల రక్షకుడు యేసు ప్రభుండు
నీతిమంతుల కాదు పాపుల పిలిచెన్
నిను హృదయంబార ప్రేమించును – ప్రేమించును ॥నా మాట॥

2. తప్పిన వారిని వెదకవచ్చెన్
తానె వెదకె నిన్ పరికించుము
దాపున నిలిచెను రక్షింపను – రక్షింపను ॥నా మాట॥

3. జీవన దాతగా ప్రభుయేసు వచ్చెన్
నిత్య జీవము నీకు కలిగించును
కావున ప్రభు నీ దరిజేరెను – దరిజేరెను ॥నా మాట॥

4. జీవన జ్యోతిగా జగమునకొచ్చెన్
నీ వెరిగితివా నీ స్థితిని
నీ చీకటిని పోగొట్టును– పోగొట్టును ॥నా మాట॥

5. పాత వాటిని పారగ ద్రోలన్
నూతన పరచును సర్వమును
పరికించుము నీ స్థితిగతిని – స్థితిగతిని ॥నా మాట॥

**320. (209)** "యేసు....వారితో కూడ నడిచెను" లూకా 24:15

1. పగటిలో మేఘ స్థంభముగా – రాత్రిలో యగ్ని స్థంభముగా
రక్షకుడవుగా నుండి ప్రభువా – సుఖశాంతితో గాచితివి

పల్లవి: ధన్య ధన్య ధన్య ప్రభుకు – తానే రక్షణ మన కొసగే
నీ సన్నిధికి నడిపి – ప్రభువా – రాత్రింబవళ్ళు గాచితివి

2. వాక్యమన్నాతో పోషించి – బండనీళ్ళను త్రాగించితివి
ఆత్మకు తృప్తినిచ్చి – ప్రభువా – శాంతిని నా కిచ్చితివి ॥ధన్య॥

3. ఆత్మీయ సుందర హృదయములో – ఆత్మ ప్రాణ శరీరములో
ఆత్మీయజీవ మొసగి – ప్రభువా– ఆత్మను మేల్కొలిపితివి ॥ధన్య॥

4. కానానులోనికి తెచ్చితివి – పరిశుద్ధులతో జేర్చితివి
ప్రణుతించెదను నిన్ను ప్రభువా – సాగిలపడి పూజింతున్ ॥ధన్య॥

**321. (477)** "యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు" యెషయా 40:31

పల్లవి: పరమతండ్రి కరములెత్తి – స్తుతులనర్పింతుము శిరములెత్తి స్వామి నీకై చూచుచుంటిమి
ఉజ్జీవ నాత్మ నొసగు నిలువ సజీవ సాక్షిగ

1. పాప శాపములందు మేము – పడిచెడి యుండగా
దేవ మాదు దరికి జేరి – లేవ నెత్తితివి
ఎంత జాలి ఎంత ప్రేమ – స్తుతులనర్పింతుము ॥పరమ॥

2. దినదినము నిను శోధించి – దుఃఖపెట్టితిమి
కేవలము శరీరులమని – కనికరించితివి
క్షమించి మమ్ము కడిగితివి – స్తుతుల నర్పింతుము ॥పరమ॥

3. నింద వేదన శ్రమలు బహు – నిట్టూర్పులయందు
విసుగకుండ సేవచేయ – నొసగు నోర్పును
నింపు నీ శుద్ధాత్మతోను – స్తుతుల నర్పింతుము ॥పరమ॥

4. సూర్యచంద్ర తారలందు – వింత సూచనలు
జరుగ జనుల ధైర్యము చెడి – కూలి చూచెదరు
అయితే నీకై చూచు మేము – బలము నొందెదము ॥పరమ॥

5. సమాజముగ కూర్చి నీదు – సన్నిధియందు
ప్రార్థన సహవాసములలో – స్థిరులజేయుము
తేరి చూస్తూ నీ రాకడకై – స్తుతుల నర్పింతుము ॥పరమ॥

6. శత్రుటురులు త్రుంచివేసి – జీవమిచ్చితివి
ఆహా! యేమర్పింతుము – నీ ఉపకారములకై
చేతబట్టి రక్షణపాత్ర – స్తుతులనర్పింతుము ॥పరమ॥

**322. (464)** "ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును"మత్తయి 3:11

1. పరిశుద్ధ అగ్నిని పంపు దేవా – రాజిల్లి వ్యాపింపజేయు దేవా
2. కరుణతో అగ్ని కణములను – కరిగించి హృదయము తాకించుము
3. దేశమెల్లడలను దివ్యాగ్నిచే – దోషమెల్లను కాల్చి వేయుటకు
4. కన్యక వృద్ధులు యౌవనులు – ఉన్నత ఆత్మచే నింపబడన్
5. పాపులు పశ్చాత్తాపపడన్ – శుద్ధుల మలినము పోగొట్టన్
6. పాపము శాపము లన్నియును – భస్మమై కాలి నశించునట్లు
7. యేసుని ప్రేమను రుచిచూడను – విశ్వాసమునందు వర్ధిల్లను

**323. (300)**"మేలు కలుగు మార్గమేది యని యడిగి అందులో నడుచుకొనుడి"యిర్మియా 6:16

పల్లవి: ప్రజలారా వేగమే రారే – నిజదైవమును కనుగొనరె
అ॥ప॥ ప్రతివాడు మోక్షము జేర – ప్రభుయేసు వార్తను వినరె

1. పాపాత్ములనబడువారి – భారంబు దీయనుగోరి
ప్రభుయేసు జూపిన దారి – పరమందు సుఖమిడు దారి ॥ప్రజ॥

2. యేజాతి వారలనైనన్ – యే దేశవాసులనైనన్
యేమైన భేదములేక – యేసయ్య బ్రోచును వేగ ॥ప్రజ॥

3. పాపాత్ములే తన సుతులు – ప్రభుయేసునికి స్నేహితులు
నీ పాపమెల్ల బోయెన్ – నీకింక మోక్షము కలుగున్ ॥ప్రజ॥

4. ప్రయాసపడి భారమును – మోసెడి ఓ ప్రజలారా
ప్రభుయేసు క్రీస్తే మీకు – ప్రశాంతి నిచ్చును రండి ॥ప్రజ॥

5. యేసయ్యగాకను వేరే – యెవరైన లేరిక రారె
దోషంబులెల్లను బాపి – ఆశీర్వదించును గాచి॥ప్రజ॥

**324. (265)**"నేను మీతో చెప్పుచున్నది అందరితోను చెప్పుచున్నాను,
మెలకువగా నుండుడి అని యేసు చెప్పెను" మార్కు 13:37

పల్లవి: మేలుకో! మహిమ రాజు వేగమే రానై యున్నాడు

1. పరమునుండి – బూరధ్వనితో అరయునేసు – ఆర్భాటముతో
సర్వలోకము – తేరిచూచును – త్వరపడు ఓ ప్రియుండా ॥మే॥

2. గురుతులెల్ల – ధరణియందు – సరిగ చూడ – జరుగుచుండ
చిరునవ్వుతో – చేర ప్రభుని త్వరపడు ఓ ప్రియుండా ॥మే॥

3. క్రీస్తునందు – మృతులెల్లరు కడబూర – మ్రోగగానే
క్రీస్తువలె – తిరిగి లేతురు – లేతువా? నీవు ప్రియుడా ॥మే॥

4. అరయంగ – పరిశుద్ధులు మురిసెదరు – అక్షయ దేహులై
పరమందు – ప్రభుక్రీస్తు నిరతము – ఓ ప్రియుండా ॥మే॥

5. కరుణలేని – ఓ మరణమా నిరతం నీకు జయమగునా
మరణ సంహా – రుండేసు త్వరగా – రానైయున్నాడు ॥మే॥

6. మాంసలోక – పిశాచాదులు హింస పరచ – విజృంభించిన
లేశమైనను – జడియకుము ఆశతో – కాచుకొనుము ॥మే॥

7. పాపమును – చేయకుమా రేపకుమా – దైవకోపమును
శాపమును – తప్పుకొని శ్రద్ధతో – కాచుకొనుమా ॥మే॥

## 325. (621) “కాబట్టి మనమాయన నిందను భరించుచు శిబిరము వెలుపలికి ఆయన యొద్దకు వెళ్ళుదము” హెబ్రీ 13:13

పల్లవి: యేసుని నిందను భరించి ఆయన యొద్దకు వెళ్ళుదము

1. సన్నుల్లట్టు టోబియా చేయు హేళనలు వారలు పెట్టు శ్రమల భరించి
ఆయనతో సంతోషముగ భరించి బయలుదేరి వెళ్ళుదము ॥యేసుని॥

2. స్తెఫను చావును మదిలో దలచి పేతురు చెఱలో నుండుట దలచి
మోసములెన్నియో కల్గినగాని బయలుదేరి వెళ్ళుదము ॥యేసుని॥

3. కపట సోదరుల వలన బాధలు అపనిందలు మా కెన్నియున్న
యేసుప్రభువునే ద్వేషించినను బయలుదేరి వెళ్ళుదము ॥యేసుని॥

4. కఱ్ఱలతోనే మము కొట్టినను కత్తులతో మము ఖండించినను
ప్రజల వలన బహుగా నలిగినను బయలుదేరి వెళ్ళుదము ॥యేసుని॥

5. ఉపవాసములతో యున్నను గాని జాగరణములతో యున్నను గాని
దిగంబరత్వముతో మేమున్నన్ బయలుదేరి వెళ్ళుదము ॥యేసుని॥

6. అగ్నిలో నడువవలసిన గాని పలువిధ శ్రమలు మాపై బడినన్
చంపబడిన గొఱ్ఱెపిల్లను జూచి బయలుదేరి వెళ్ళుదము ॥యేసుని॥

7. నిబ్బరముగ నిలుచుందుము మేము యెహోవాయే మా పక్షము జేరి
పోరాటములో జయము చేకూర్చున్ హల్లెలూయ పాడుదము॥యేసుని॥

## 326.

పల్లవి: యేసుప్రభు – పిలుచుచుండె నూతనజీవం – నీకిచ్చుటకు ప్రేమతో నిన్ను – పిలుచుచుండెన్
దొరుకు ముక్తి – ప్రభుచెంతనే రండి రండి – సర్వజనమా వెళ్ళెదము మనమందరము

1. అందరిలో ఉన్నతుడు – ఆయనన్ నీవు చేర్చుకొను
రక్షణ నీవు పొందు నేడే ॥రండి॥

2. నీ జీవము ఏ పాటిది – ఒక నాడిది విడువవలెన్
వ్యర్థం వ్యర్థం ఈ లోక మాయ ॥రండి॥

3. నీ కొరకేతెంచెనిల – ముక్తినిచ్చే యేసుప్రభు
ఒప్పుకొను తప్పిదములన్ ॥రండి॥

**327. (272)**

"రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు" ప్రకటన 19:16

పల్లవి: రాజుల రాజు – ప్రభువుల ప్రభూ ఈ జగతికి – అరుదెంచె ప్రభూ

1. ప్రభావంపు దూతలతోడ ప్రభువేతెంచున్ అగ్ని జ్వాలలలో
ఆ దినమున పవిత్ర జనమున మహిమాశ్చర్యకరుడగు ప్రభు

2. ప్రభు యేసు తానే స్వర్గమునుండి ఆర్భాటముతో పిలుచుచు వచ్చున్
ప్రభు జీవితులను మృతులైన వారిని దేవుని ప్రజలను తనచెంతన్ జేర్చున్ ॥రాజుల॥

3. ధన్యులు ప్రభుకై జూచెడివారు మిన్నున ప్రభుతో కలిసి వెళ్ళెదరు
విశ్వాసులను ప్రేమతో ప్రభువు ఆహ్వానించును తన సన్నిధికి ॥రాజుల॥

4. అనంత జీవము నీకిచ్చును ఘనత మహిమ ప్రభు నీకిచ్చున్
తండ్రితో నిన్ను జేర్చును ప్రభువు జీవ కిరీటము నీకిచ్చును ॥రాజుల॥

**328. (522)**

"నీవు మేల్కొని ....... లెమ్ము" ఎఫెసీ 5:14

పల్లవి: లేలెమ్ము సోదరీ సోదరుడా – రక్షకుడేసుని సేవింప

1. సత్యముతో ఆత్మతో దేవుని – సన్నిధిని జేరి ఆరాధింప
ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త బలవంతుడు ప్రభుయేసు

2. రాజాధిరాజు మన ప్రభుయేసు – రాజ్యమునీయ మనకై వచ్చున్
రాజైన యేసు విజయము కల్గి – విజయుండు యేసుని చాటెదము

3. షద్రకు మేషాకబేద్నగో – పౌరుషముతోడ ప్రభుశ్రమ నోర్చె
కరువైనను మీకు శ్రమలైన – కరుణించుచు ప్రభు మీతో నడుచున్

4. స్తెఫనాది అపోస్తలులంత – అపవిత్రమైన ప్రజల మధ్య
కృపాళుడైన యేసుని చాటె – కృపనొందుచు ప్రభుని చాటండి

5. అర్పించుడి మీదు హృదయములన్ – నెరవేర్చను దేవుని చిత్తమును
కర్తను సేవింపగను లెండి – వీరులుగా దావీదు వలెను

6. యౌవనేచ్ఛలను విసర్జించి – యౌవనరక్తముతో మిము గొన్న
పావనుడగు యేసు ప్రభువునకై – చావను వెనుదీయక రారండి

7. జీవించువాడనే కానంచు – జీవించుట ప్రభు కొరకే యంచు
గావించుము ప్రభు పనులిలలోన – జీవించుము ప్రభుకొరకే యిలలో

**329. (324)** "వర్ధము, వ్యర్ధము, సమస్తము వ్యర్ధమే" ప్రసంగి 1:2

పల్లవి: వ్యర్ధం, వ్యర్ధం, సర్వము వ్యర్ధం
నశించు లోకం నాశము తథ్యం

1. దుష్టలోకములో సర్వము చెడెను
దీని యందంవాడి పోవుచున్నది – పోవుచున్నది ॥వ్యర్ధం॥

2. చూడన్ మనసేలాగు నాశనమైపోయెన్
నిండియున్నదిపుడే పాపపుపాత్ర, పాపపుపాత్ర ॥వ్యర్ధం॥

3. నలుదిశల చూడుమా పాపము కలదు
కలహ కలవరములతో నిండియున్నది, నిండియున్నది ॥వ్యర్ధం॥

4. లోకంలో నన్ని గతించిపోవునవి
లోకంయెంతో అయోగ్యంబైయున్నది, అయోగ్యంబదే ॥వ్యర్ధం॥

5. యిద్దరలో మనకేమియు లేదు
స్వార్ధము, శతృత్వము, ఈర్ష్యమయము, ఈర్ష్యమయము ॥వ్యర్ధం॥

6. ఒకనాడీ మహిని ప్రభువు దహించును
సకలంబును నాశనంబు చేయును, నాశనము చేయును॥వ్యర్ధం॥

7. ఒక రాజ్యము వచ్చునందు దీవెన కలదు
సకల శాంతి సంతోషమందు కలదు, అందునగలదు ॥వ్యర్ధం॥

8. ఆ రాజ్యంలో నీవు ప్రవేశించుటకు
మారుమనస్సునొంది యేసుని నమ్ము, యేసుని నమ్ము ॥వ్యర్ధం॥

**330. (455)** "క్రొత్త ఆకాశముల కొరకు క్రొత్త భూమి కొరకు కనిపెట్టుచున్నాము"2 పేతురు 3:13

పల్లవి: వెళ్ళెదము కూడి వెళ్ళెదము
శ్రేష్టదేశమును చేరుటకు – నీతి నివసించును అందున

1. భయమును కలిగి బ్రతికెదము పరదేశులమని యెరుగవలె
ప్రవేశించవలె విశ్రాంతిలో – తప్పిపోదుము మరచినచో ॥వెళ్ళె॥

2. ప్రభువాజ్ఞలను పాలించుటకు – ప్రయాసపడెదము మనమిలలో
పదిలముగా అంతము వరకు–పడిపోకుండా చూచుకొందుము ॥వెళ్ళె॥

3. ప్రభువు మనకప్పగించినవి – పట్టుకొని మనముండెదము
దుష్టుని బారిని తప్పించుకో – దోచుకొన నివ్వకు మకుటము ॥వెళ్ళె॥

4. సులువుగా ఉరియొడ్డు – ప్రతి పాపమున్ సంపూర్ణముగను తొలగించుచు
సహనముతోడ పరుగెత్తుచు – స్వర్గదేశము చేరవలెన్ ॥॥వెళ్ళె॥

5. సంపూర్ణత పొందసాగెదము – సమర్పించుకొని పూర్ణముగా
సహించిన కష్టదుఃఖములు– బహుగా ఫలమొందెదము ॥వెళ్ళె॥

**331. (418)** "ప్రేమ శాశ్వత కాలముండును" 1 కొరింథీ 13:8

పల్లవి: శాశ్వతమైనది ప్రేమ – యెహోవా తండ్రి ప్రేమ

అ॥ప॥: ప్రేమలో భయమేమియు లేదు ప్రేమ పరిపూర్ణంబైయున్న భయమును పారగద్రోలున్ ॥శాశ్వ॥

1. దీర్ఘకాలము ప్రేమ – దయచూపి సహించును మత్సరపడదీ యుత్తమ ప్రేమ
దంబముగా నడువనిదీ ప్రేమ – ఉప్పొంగనిదీ ప్రేమ ॥శాశ్వ॥

2. స్వప్రయోజనమును – ఎప్పుడు కోరనిదీ ప్రేమ మర్యాదగ నడువని ప్రేమ
త్వరగా కోపపడని ప్రేమ – తలచదు అపకారమును ॥శాశ్వ॥

3. దుర్నీతిలో గాక – సత్యాన సంతోషించున్ అన్నిటిని తాళుకొను ప్రేమ
అన్నిటినమ్మియోర్చెడి ప్రేమ – అన్నిటి నిరీక్షించున్ ॥శాశ్వ॥

4. నిలుచును విశ్వాసము – నిరీక్షణయు మరి ప్రేమ వీటిలో శ్రేష్టమైనది ప్రేమ
ప్రేమను కల్గియుండుటకు – ప్రయత్నించుడి మీరు ॥శాశ్వ॥

5. ప్రేమలేనివాడు – దేవుని ఎరుగనివాడు మన దేవుడు ప్రేమస్వరూపి
తన ప్రేమ మనలో సంపూర్ణ – సిద్ధిని పొందవలయు ॥శాశ్వ॥

6. నిన్నడుగుచున్నాడు – నిను ప్రేమించిన ప్రభు యేసునన్ను ప్రేమించుచున్నావా?
వీరికంటె నాపై నీకుఎక్కువ ప్రేమగలదా? ॥శాశ్వ॥

7. నను ప్రేమించిన యెడల నా యాజ్ఞలను గైకొనుము మీలో మీరు ఒకరినొకరు
ప్రేమించుకొనుచున్న ఎడల – అదియే మహదానందం ॥శాశ్వ॥

**332. (99)** ప్రకటన 22:1; కీర్తనలు 88:16; యెషయా 41:19

పల్లవి: సర్వోన్నత స్థలంబులో – దేవునికే మహిమ సర్వాధికారి యేసుని – సిలువచే కలిగెను

అ॥ప॥: సర్వోన్నతుండగు దేవుని – సేవకులై యుండియు సర్వోన్నతుని చిత్తంబున – సర్వదా స్తుతియించెదము

1. పరలోక యెరూషలేమున – పరిశుద్ధుల సంఘంబు మురియుచు భర్త యేసుకై – అరుదెంచుచుండెను
పరిశుద్ధ పట్టణమందున – ప్రభుయేసు క్రీస్తుండు ప్రకాశమానదీపమై – ప్రజ్వలించుచు నుండె ॥సర్వో॥

2. దేవుని సింహాసనమున – దేవుని మహిమలో సువర్ణ కిరీటంబుల ధరించిన పెద్దల
జీవుల మధ్యనుండెను – దేవుని గొర్రెపిల్ల ఘనత మహిమ ప్రభావము – యుగయుగములు ఆయనకే॥సర్వో॥

3. స్పటికంబు బోలినట్టి మెరయు – జీవజలనది పట్టణపు వీధులలో– ప్రవహించుచుండెను
స్పటికంపు నది కిరుప్రక్కల – జీవ ఫలవృక్షంబు స్వస్థత కలిగించును – వృక్షంపు యాకులు ॥సర్వో॥

4. బండలో నుండి నీటి కాల్వల నిండుగ రప్పించెన్ మెండైన నదుల నీళ్ళను – దండిగ పారించెన్
బండైన క్రీస్తును చీల్చెను – ప్రభుదేవుండే మనకు నిండార నింపు నాత్మను – తండ్రి విధేయులన్॥సర్వో॥

5. మెట్టల స్థలమందున – నదుల పారజేతున్ ఊటలనెన్నో లోయల – నుబుకంగ జేతును
నీటిమడుగులుగా మార్చెద – నరణ్యము నంతటిని నీటి బుగ్గలుగా చేతును – ఎండిన నేలను ॥సర్వో॥

## 333. (88)

"ఈయన నా ప్రియ కుమారుడు" మత్తయి 17:5

పల్లవి: ఆనందమానంద మాయెను – నాదు ప్రియకుమారునియందు – మహానంద
అ॥ప॥ నా తనయుని మాట వినండని శబ్దమొక్కటి యా మేఘములో ఉద్భవించె నద్భుతముగా ॥మహదానంద॥

1. ప్రేమించుచున్నావు నీతిని – దుర్నీతిని ద్వేషించినావు – నీవు
అందుచే నీ తోటివారికంటే – ఆనందతైలములో తండ్రి నిన్ను అధికంబుగ నభిషేకించెను ॥మహదానంద॥

2. అంత్యదినముల యందున – ఆ – వింత కుమారుని ద్వారా – ఈ
మానవులతోడ మాట్లాడెను – సర్వంబునకు తండ్రి తనయుని వారసునిగా నియమించెను ॥మహదానంద॥

3. తనయుండె ఆ తండ్రి మహిమ ఆ తత్త్వంపు రూపంబు తానే
మహాత్మ్యమైనట్టి మాటచేత – సమస్తమును నిర్వహించుచు అందరిలో అతి శ్రేష్ఠుడాయె ॥మహదానంద॥

4. నీవు నాదు కుమారుడవు – నిన్ను ప్రేమించికొన్నాను నేను–
నేడు దండిగ తనయుని ముద్దాడుడి – నిందుగాయన నాశ్రయించుడి రండి రండి ధన్యులు కండి ॥మహదానంద॥

5. విజ్ఞానసంపద లెల్లను – ఆ సుజ్ఞానిలో గుప్తమాయెను – ఆ
సంతోషమును పరిశుద్ధత – సమాధానము నీతి శక్తియు విమోచనమాయెను యేసు ॥మహదానంద॥

6. అందరికన్నా నీవెంతనో అతి సుందరుడవైయున్నావు – నీవు
నీ పెదవుల మీద పోయబడి – నిండియున్నది దయారసము నిన్నాశీర్వదించెను తండ్రి ॥మహదానంద॥

8. దివ్యరారాజై కుమారుడు – ఒక వెయ్యి వర్షాలు పాలించును – మహా
అంతములేని రాజ్యమేలును – ఎందరు జయంబు నొందుదురో అందరును పాలించెదరు ॥మహదానంద॥

## 334. (6)

దా.కీ 20

పల్లవి: యాకోబు దేవుడాపద కాలంబుల యందు నిన్నుద్ధరించి నీ కుత్తరము నిచ్చును గాక!

1. పరిశుద్ధ స్థలమునుండి నీకు సాయమిచ్చును సీయోను నుండి యెహోవా నిన్నాదరించును ॥యాకోబు॥
2. నీ నైవేద్యములన్ని జ్ఞప్తి నుంచుకొనుచు నీ దహన బలులను అంగీకరించును గాక ॥యాకోబు॥
3. నీ కోరిక సిద్ధింపజేసి నీ యాలోచన యంతటిని సఫలము చేసి నిన్ను గాచును ॥యాకోబు॥
4. నీ రక్షణను బట్టి మేము యుత్సహింతుము మా దేవుని నామమున ధ్వజము నెత్తెదము ॥యాకోబు॥
5. నీ ప్రార్థనలన్ని యెహోవా సఫలపరచును యెహోవా తన అభిషిక్తుని రక్షించును గాక ॥యాకోబు॥
6. రక్షించి దక్షిణ హస్తబలమును చూపును యుత్తరమిచ్చును పరిశుద్ధ స్థలము నుండి ॥యాకోబు॥
7. అతిశయ పడుదురు రథ గుఱ్ఱములతో యెహోవా నామములో మనము అతిశయింతుము ॥యాకోబు॥
8. వారు కృంగి నేల మీద పడి లేవకున్నారు మనము లేచి చక్కగా నిలుచుచున్నాము ॥యాకోబు॥

**335. (34)** దా.కీ 76:1-12

పల్లవి: యూదాలో దేవుడు ప్రసిద్ధుడు ఇశ్రాయేలులో తన నామము గొప్పది

అ॥ప॥ షాలేములో తన గుడారమున్నది సీయోనులోన తన ఆలయమున్నది ॥యూదా॥

1. అక్కడ వింటి యగ్ని బాణములను తాను అక్కడ కేడెముల కత్తులను
అక్కడ యుద్ధ ఆయుధములను తాను అక్కడి వాటిని విరుగగొట్టెను
దుష్ట మృగములను పర్వతముల యందము కన్నను నీవెంతో తేజోమయుడవు ॥యూదా॥

2. కఠిన హృదయులు దోచుకొనబడి వారు గాఢంబుగా నిద్రనొంది యున్నారు
పరాక్రమశాలులందరిని - వారి బహుబలమును హరించెను
యాకోబు దేవా నీదు గద్దింపునకు రథసారథుల కశ్వములకు నిద్రకల్గెను ॥యూదా॥

3. నీవే భయంకరుడవు దేవా నీవు కోపపడు వేళ నిల్చువాడెవడు?
ఆకాశము నుండి తీర్పు వినబడెను నీవు దేశంబులో శ్రమనొందువారిని
రక్షించి న్యాయము తీర్చను లేచునాడు భూమి భయమునొంది ఊరకయుండును॥యూదా॥

4. నరుల కోపము నిన్ను స్తుతించును వారి ఆగ్రహ శేషమును ధరించుకొందువు
మీ దేవుని మ్రొక్కుబళ్ళు చెల్లించుడి తన చుట్టు కానుకలు అర్పించవలెను
అధికారుల గర్వమణచివేయువాడు భూ రాజులకు ఆయన భీకరుడు ॥యూదా॥

**336. (728)** "మేము దేవుని జత పనివారమైయున్నాము" 1కొరింథీ 3:9

పల్లవి: దేవునితో సహపాటి పాలివారిగాను జేసె
తోడివారసులనుగా మనలను ప్రభు జేసెనుగా

1. దుష్టలోకమునుండి అద్భుతముగా రక్షించె
అమూల్య వాగ్దానములిచ్చి దైవస్వభావ మొసగెనుగా ॥దేవుని॥

2. దైవ వెలుగును పొంది దైవాత్మలో పాలుపొంది
దివ్య వాక్యమును పొంది దివిని రుచి చూచితిమి ॥దేవుని॥

3. ప్రభు పరిశుద్ధతలో పాలివారమగునట్లు
సకల శ్రమల పాలై దైవశిక్ష నొందితిమి ॥దేవుని॥

4. పరలోక పిలుపునందు పాలివారిగాను జేసె
తన యింటివారినిగా జేయ మనల నేర్పరచె ॥దేవుని॥

5. తండ్రిని స్తుతించెదము యోగ్యులుగా మముజేసె
పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారిగా జేసె ॥దేవుని॥

6. క్రీస్తులో పాలివారై క్రీస్తు సుగుణములను పొంది
దృఢముగా నిలిచెదము పట్టువదలక మనము॥దేవుని॥

7. రాబోవు మహిమయందు పాలివారమౌ మనము
ప్రభు సెలవిచ్చెనుగా ప్రియులను మేల్కొల్పెదము ॥దేవుని॥

**337. (9)**

"యెహోవా నా కాపరి" కీర్తనలు 23:1-6

పల్లవి: నీవే యెహోవా నా కాపరివి
నాకేమి కొదువ - లేదిలలోన

1. పచ్చికగల చోట్ల - నన్ను జేర్చి - స్వచ్ఛమగు జలము త్రాగనిచ్చి
నా ప్రాణమునకు - సేదను దీర్చి నన్ను నడుపుము - నీతిమార్గమున ॥నీవే॥

2. గాఢాంధకార లోయలయందు పడియుండి నేను సంచిరించినను
తోడైయుందువు - నీ దుడ్డుకర్ర దండముతో నీ వాదరించెదవు ॥నీవే॥

3. శత్రువుల యెదుట నీవు నాకు నిత్యమగు విందు సిద్ధపరచి
నాతల నూనెతో నంటియున్నావు నా గిన్నె నిండి పొర్లుచున్నది ॥నీవే॥

4. నిశ్చయముగా - కృపాక్షేమములే వచ్చు నా వెంట నే బ్రతుకు దినముల్
చిరకాలము యెహోవా మందిరమున స్థిరముగా నే నివసించెదను ॥నీవే॥

**338. (419)**

"సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి" 1పేతురు 1:16

పల్లవి: పరిశుద్ధులై యుండుడి - దైవ చిత్తమున పెరుగుడి
యథార్థులై యుండుడి

1. నడతలలో - వస్త్రములలో - ఆటంకము లేమియు లేకుండ
అడుగు ప్రశ్న జవాబులలో విడువకజూపుము పరిశుద్ధత ॥పరి॥

2. పనులలోన - ప్రతి స్థలమున పరిశుద్ధ జీవితమవసరము
ప్రతి దారిన్ - ప్రతి సమయమున పనులలో చూపుము - పరిశుద్ధత ॥పరి॥

3. ప్రేమ ఐక్యత పెరుగజేయున్ శ్రమ దుఃఖముల దూరపరుచున్
ప్రియముతో నెల్లరు చేరిపోరు- మాని కోరుము - పరిశుద్ధత ॥పరి॥

4. దేవుని పోలిన జీవముఁజూప కావలయును పావన జీవం
జీవిత వేషంబు వ్యర్థము - కీడును బాపును - పరిశుద్ధత ॥పరి॥

5. శుద్ధసాక్ష్యము - భద్రపరచును - ఇద్దరణిలో సిద్ధపరచున్
శుద్ధమగు - చిత్తంబు కలుగు - శాశ్వత శుద్ధి - పరిశుద్ధత ॥పరి॥

6. నీతితోడ - జ్యోతియుండిన - లేదు కొఱత లేదు చూడన్
మేదినిపై నిలుచు శేషము వాదమేమి నికలేదు - పరిశుద్ధత ॥పరి॥

7. ఇలను దేహమాత్మలందు - కల్మషంబు కానరాదు
తెలుపగు తేటైన మచ్చలు - సిలువరక్తమున - పరిశుద్ధత ॥పరి॥

**339. (562)** ప్రకటన 21:1-27

పల్లవి: నూతన ఆకాశమును భూమి నేను జూచితి అందుండె శాంతి ఆనందజ్యోతి మహిమ తేజముల్
ముందున్న భూమి యాకాశము లదృశ్యమాయెను సముద్రమికను లేదు అందున్న వెల్లను

1. పరలోక రాజ్యపట్టణమెంతో యద్భుతము గొఱ్ఱెపిల్ల కాంతితోడ దాని కాంతి యెంతయో
సురక్షితంబు చేయబడెను ప్రాకారంబుతో గొఱ్ఱెపిల్లకు యుగములందు స్తుతియారాధన ॥నూతన॥

2. పరిశుద్ధ యెరూషలేము పరలోకమునుండి దేవుని యొద్దనుండి దిగుట నేను చూచితి
భర్త కొరకు అలంకరింపబడియున్న పెండ్లి కుమార్తెవలెనె సిద్ధమై యుండెను ॥నూతన॥

3. సింహాసనము నుండి యొక స్వరము వింటిని దేవుని నివాసము మనుజులలో నున్నది
ఆయన వారితోడనే ఎల్లప్పుడుండును ఆయన వారి దేవుడు వారాయన ప్రజలు ॥నూతన॥

4. దేవుడు వారి కండ్ల నీళ్ళు తుడిచివేయును దుఃఖంబు మరణములు యింకెన్నడుండవు
ఏడ్పు బాధ శాపము లిక నెన్నడుండవు రాత్రి లేదిక గొఱ్ఱెపిల్ల దీపంబాయెగా ॥నూతన॥

5. సింహాసనాసీనుండు తానే మరల చెప్పెను ఇదిగో సమస్తమును నూతన మాయెను
పాత సంగతులెల్లను గతించి పోయెను గతించినవి రావు మరల జ్ఞాపకమునకు ॥నూతన॥

6. పట్టణమునకు ఎత్తైన ప్రాకారమున్నది చుట్టు పండ్రెండు గుమ్మములు దానికున్నవి
కట్టబడెను ముత్యములతో పునాదులు చుట్టబడెను సూర్యకాంత సువర్ణములతో ॥నూతన॥

7. పట్టణపు పునాదులు ప్రశస్తమైనవి సూర్యకాంతము నీలము యమున పచ్చయు
వైఢూర్యకెంపు స్వర్ణరత్న గోమేధికము పుష్య పద్మరాగ స్వర్ణసునీయ సుగంధము ॥నూతన॥

8. జయించువారు ధన్యులు యేలుదురెన్నడు ధరించి తెల్ల వస్త్రములు సంతసింతురు
ప్రభువు వారి - దేవుడై యుండు నిరంతము వారసులై సర్వము స్వతంత్రించుకొందురు ॥నూతన॥

9. ప్రభుని భక్తులారా మీరు సిద్ధపడుడి అద్భుత రాజ్యమందు నుండ యాశపడుడి
గొఱ్ఱెపిల్ల గ్రంధమున పేరున్న వారలు ఘనంబుగ పరంబున ప్రవేశించెదరు ॥నూతన॥

**340. (211)** "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది" 2 కొరింథీ 5:14

పల్లవి: కృతజ్ఞతన్ తలవంచి - నాదు జీవము అర్పింతును
లేదే యిక నే యీవి యిల - అర్పింతును నన్నే నీకు

1. దూరమైతి నీ ప్రేమ మరచి - నే రేపితి నీ గాయముల్
దూరముగ నిక వెళ్ళ జాల - కూర్చుండెద నీ చెంతనే ॥కృత॥

2. ఆకర్షించె లోకాశలన్ని - లోక మహిమ నడ్డగించు
కోర్కెలన్ని క్రీస్తు ప్రేమకై - నిక్కముగా త్యజింతును ॥కృత॥

3. తరముల నీ ప్రేమ నాకై - వర్ణింపను అశక్యము
నిరంతరము సేవించినను - తీర్చలేను నీ ఋణము ॥కృత॥

4. లోకముకై జీవించనింక - నీ కొరకై జీవింతును
నీ కర్పింపన్ నే వెనుదీయన్- ఈ కొద్ది నా జీవితము ॥కృత॥

## 341.

పల్లవి: నోరారగ చేతును దైవారాధనను దారాళముగా పాడెదను స్తోత్ర గీతమును

అ॥ప॥ హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా

1. భరియించితివి – నా పాపపు శిక్షన్ జరిగించితివి – నీ రక్షణ కార్యము నాలో ॥హల్లె॥
2. విడిపించితివి – పాప శిక్ష నుండి నడిపించితివి – జీవ మార్గమునందు ॥హల్లె॥
3. దయచేసితివి – మోక్ష భాగ్యము నాకు క్రయమిచ్చితివి – నా విమోచనకై ॥హల్లె॥
4. వెలిగించితివి – నా మనోనేత్రములు తొలగించితివి నా పాప చీకటి బ్రతుకున్॥హల్లె॥

## 342.

పల్లవి: యౌవ్వనులైన శిష్యులవలె మీ యొద్దకు వచ్చితిమి ప్రభువా

1. ఓ పరలోకపు తండ్రి! యూదా గోత్రపు సింహమా పరిపూర్ణ శక్తి గల నిత్యుండగు తండ్రివి
పరలోకములో పెద్దలు జీవులు ఆరాధించుచున్నారు
ప్రార్థించను నేర్పించుమా ॥యౌవ్వ॥

2. ఓ పరలోకపు తండ్రి! దీవెనలొసగె దేవా! మా ప్రతి అవసరములలో నమ్ముటకు కృపనిమ్ము
విశ్వాసముతో, ఉజ్జీవాత్మతో కొనసాగుటకు కృపనిమ్ము
ప్రార్థించను నేర్పించుమా ॥యౌవ్వ॥

3. ఓ పరలోకపు తండ్రి! విజయుండవగు దేవా! మా చెడు తలంపులలో మాటలలో క్రియలలో
శుద్ధీకరించుము క్రీస్తు రక్తముతో రక్షణానందము నిమ్ము
ప్రార్థించను నేర్పించుమా ॥యౌవ్వ॥

4. ఓ పరలోకపు తండ్రి! ఏడు కన్నులు గలదేవా! సాతాను క్రియలలో శోధనలో మమ్ములను
విడిపించుము నడిపించుము కనుపాపగ కాపాడుము
ప్రార్థించను నేర్పించుమా ॥యౌవ్వ॥

## 343.

పల్లవి: యువతి యువక – ప్రభున్ జేరుమా దుర్దినములు – రాకముందే (2 సార్లు)

1. లేత వయస్సు నడి ప్రాయము గతియించి పోవున్ గుర్తుంచుకో (2)
గతియించని క్రీస్తున్ చేరు (2) దుర్దినములు రాకముందే ॥యువతి॥

2. నీ యెదుట సరిగా కనబడు మార్గం ఆ మార్గమే మరణమునకు – నిను చేర్చును
జీవ మార్గం – కోరుకొనుమా దుర్దినములు రాకముందే॥యువతి॥

3. శరీర క్రియలను – విడిచిపెట్టి క్రీస్తు ప్రభువును – ఆశ్రయించు
ఆత్మ ఫలముల్ – ఫలియించుమా దుర్దినములు – రాకముందే ॥యువతి॥

### 344. (614)

"నీవెక్కడికి వెళ్ళినను నీ వెంటవచ్చెదను" లూకా 9:57

పల్లవి: యేసూ నా సిలువన్ మోసి నిను నే వెంబడించెదను
నీదు దాసుడనై నిన్నే వెంబడించెదను

1. యేసు నన్ను రక్షించి – నా కొరకు రానై యుండ
నేనికను నీదు వెంటనే వెంటనే వెంబడించెదను ॥యేసూ॥

2. నీ ప్రాణము నాకిచ్చితివి – నేనికను నీ దాసుడనే
ద్రోహంబుచేయక చక్కగ చక్కగ వెంబడించెదను ॥యేసూ॥

3. మరణంబు గెల్చి లేచెన్ – మృత్యుంజయుడై యేసు
నే నీ నిరీక్షణ గలిగి నిను నే వెంబడించెదను ॥యేసూ॥

4. నే నేసుస్వామికి సాక్షిన్ – నా సాక్ష్య మిట్లుండగను
నీదు రాకడకై నిరీక్షించి – వెంబడించెదను ॥యేసూ॥

5. యేసూ నా జీవదాతా – నా రక్షకా నా ప్రభువా
నీదు దాసుడనై నిన్నే నిన్నే వెంబడించెదను ॥యేసూ॥

### 345. (337)

"మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడి" మార్కు 1:15

పల్లవి: సోదరుడా పాపక్షమకై వేడుమా ప్రభు యేసుని

1. యేసుని రాజ్యము – సమయము వచ్చెను
రక్షణను పొందెదవు – నీవు విశ్వసించిన ॥సోదరుడా॥

2. మనుజరూపము ధరించి – స్వర్గము దిగివచ్చెను
తనదు రక్తము ద్వారానే – పాపబంధము త్రుంచెను ॥సోదరుడా॥

3. కలువరిలోని సిలువలో – ప్రాణము నర్పించెను
ఎల్లరి పాపములకై – తనదు రక్తము కార్చెను ॥సోదరుడా॥

4. సమయము లేదు సోదరా – త్వరపడి రమ్ము వేగమే
సువార్తను విశ్వసించి – రక్షణను పొందుము ॥సోదరుడా॥

5. పాప సాగరమునందు ఎంతకాలముందువు?
పాపసాగరమునుండి – యేసుప్రభు విడిపించును ॥సోదరుడా॥

### 346. "దేవుని నివాసస్థలము" ఎఫెసీ 2:22

పల్లవి: తంబుర సితారతో – మా ప్రభుని ఆరాధించెదము తన నివాసముగ – మమ్ము సృష్టించిన
నాధుని పొగడెదము – స్తుతిగానము చేసెదము

1. ఆది ఆదాము – మరణ శాసనము మా శరీరమున్ – ఏలుచుండగ
అమరుడవై ప్రభు – భువికేతెంచి మరణపు ముల్లు విరిచి – మరణమున్ గెలిచిన మా ప్రభువా ॥తంబుర॥

2. పాపమునుండి – చీకటి నుండి ఆశ్చర్యకరమగు – వెలుగులో నడిపి
తన ఆలయముగ చేసిన ప్రభుకు స్తుతి మహిమ – ఘనత సీయోనులో అర్పించెదమెప్పుడు ॥తంబుర॥

3. పరలోక పిలుపుతో – ప్రభు మమ్ము పిలిచి నరకపు శిక్ష – తొలగించె మాపై
పరిశుద్ధులలో – మమ్ము చేర్చిన ప్రభూ నిర్మించెను యిలలో గృహముగా – తన ఆత్మ ద్వారా ॥తంబుర॥

4. ఆత్మీయ యింటికి – క్రీస్తు పునాది –సజీవమైన రాళ్లే ప్రజలు
ఆత్మీయ గృహముకు – ప్రభువే శిల్పి ఆద్యంత రహితుడై – నడుపును మోక్షపురికి మమ్ము ॥తంబుర॥

5. మన్నయినది – వెనుకటివలెనె – మరల భూమికి తప్పక చేరును
మానవ సంపద – కీర్తి మహిమలు – గతించిపోవునిల సీయోను మరువకు నీ ప్రభుని ॥తంబుర॥

6. లెబానోను వీడి – నాతో రమ్ము లోకము ఆశలు గతించిపోవును
హెర్మోను – గెత్సెమనె – గొల్గొతా – దాటుచు హెబ్రోను చేరుదము –ప్రభువును ఆరాధించెదము ॥తంబుర॥

### 347.

"గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు" ప్రకటన 14:4

పల్లవి: యేసుని వెంట నేను – వెంబడించుచున్నాను
నా సిలువను మోయుచు నేను వెంబడించుచున్నాను
తన హృదయానుసారునిగా – ఉండుటకు సిద్ధపడుచున్నాను

1. ఎంతో అద్భుతమైనది – నా ప్రభుని బలియాగం
సాదృశ్యముగా నా కొరకై – ప్రాణమర్పించెను
నా ప్రభుని తలచుచు – నేను వెంబడించుచున్నాను ॥తన॥

2. ఈ లోక సౌందర్యము – నను మోసగించదు
సాతాను యుక్తులన్నియు – నా మీద పనిచేయవు
యేసుని స్వరము వినుచూ – వెంబడించుచున్నాను ॥తన॥

3. ఎంతో అద్భుతమైనది – నా ప్రభు నన్ను శిక్షించుట
ప్రభు నన్ను సరిచేయుట – తన ప్రేమయై యున్నది
సరిచేయబడినే ముందుకు – వెంబడించుచున్నాను ॥తన॥

4. ఇబ్బందులెన్నో కలిగిన – నా దృష్టి ప్రభుమీదనే
శ్రమలే మాత్రము కదల్చవు – అద్దరి అగుపడుచున్నది
శీఘ్రముగానే చేరుటకు – వెంబడించుచున్నాను ॥తన॥

5. తన చిత్తములో నన్నుంచి – నా ప్రభు సంతోషించును
మంచి మాటలన్నియు నేర్పి – నన్ను సిద్ధపరచుచున్నాడు
మహిమను పొందుటకు నేను – వెంబడించుచున్నాను ॥తన॥

## 348.

పల్లవి: నా ప్రియమైన యేసుప్రభు – వేలాది స్తోత్రములు నీవిచ్చిన రక్షణకై దేవా – స్తోత్రము స్తోత్రములు
నీవు చేసిన ఉపకారముకై దేవా – స్తోత్రము స్తోత్రములు

1. ఆపద దినములలో – నా ప్రభుని తలచితిని (2)
దేవా నీ దయతోడనే – ఆశీర్వాదం పొందితిని (2) ॥నా॥

2. ఒక క్షణ సమయములో – నశించు నా జీవితం
నా హృదయం మార్చితివి – దేవా కృపతోనే జీవించుటకై ॥నా॥

3. లోకపు పాపములో – నే పాపిగ జీవించితిని
శుద్ధ హృదయమిచ్చావు దేవా – కృపతోనే జీవించుటకై ॥నా॥

4. ఈ దినమునే పాడుట – నీవలనే యేసుప్రభు
ఎల్లప్పుడు నే పాడెదన్ దేవా నా యందు వసియించుము ॥నా॥

## 349.

పల్లవి: నీవెన్నాళ్ళు రెండు తలంపులతో కుంటి కుంటి నడిచెద వీవు (2)
యెహోవాయే నీ దేవుడా? లేక వేరే దేవతలున్నారా?

1. మనం తీర్మానించెదమిపుడే – మన నోట వంచన లేకుండా
మరుగైన పాపములన్నిటిన్ హృదయమునుండి తొలగించెదం ॥నీ॥

2. మారుమనస్సు పొందెద మిపుడే – జీవిత మోసముల నుండి
పరిశుద్ధులమై నిర్దోషులుగా ప్రభు దినమందు కనపడెదం ॥నీ॥

3. అపవాదికి చోటివ్వక – బహు జాగ్రత్తతో నుండెదము
మనుష్యులను సంతోషపెట్టక దైవ చిత్తములో నిలిచెదము ॥నీ॥

4. నేను నా యింటివారలము – యెహోవానే సేవించెదము
నీవెవరిని సేవించెదవో ఈ దినమే తీర్మానించుకో ॥నీ॥

5. పడిపోయిన నీ బలిపీఠమున్ – సరిచేయుటకు నీవు సిద్ధమా
ఇశ్రాయేలు దేవుని వేడిన అగ్ని మూలముగ బదులిచ్చున్ ॥నీ॥

6. ఇంతవరకు నిన్ను నడిపిన – ఎబినేజరైన నీ దేవుని
నీవు మరచి జీవించినచో నీకు నెమ్మదియే ఉండదు ॥నీ॥

7. ద్వంద్వ జీవిత మార్గములు – ఎరుగుదువా అస్థిరములని
పూర్ణమనస్సుతో ప్రభుని వెదకిన పూర్ణ మహిమతో నిండెదవు ॥నీ॥

**350.** "ప్రభువుచేత నిర్దోషియని ఎంచబడినవాడు ధన్యుడు" రోమా 4:8

పల్లవి: నీ మందిరమునందు – నివసించువారు ధన్యులు, ధన్యులు
నీ....వలన బలమొందువారు – ధన్యులు, ధన్యులు (2)॥నీ॥

1. యెహోవా, నీయందు – నమ్మిక గలవారె ధన్యులు (2)
నీ ధర్మశాస్త్రమునందానందం – గలవారె ధన్యులు (2) ॥నీ॥

2. నీతి కొరకు, ఆకలి దప్పుల్ – కలిగిన వారె ధన్యులు
ఆత్మ విషయంబై దీనులుగా నున్న – వారె ధన్యులు ॥నీ॥

3. హృదయశుద్ధి, కనికరము – కలిగియున్న వారె ధన్యులు
సాత్వీకులు, సమాధానపరుచు – వారె ధన్యులు ॥నీ॥

4. క్రీస్తు కొరకు శ్రమనొందుచు – నిందింపబడువారె ధన్యులు
మీ మీద, చెడుమాటలు – పలుకునప్పుడె ధన్యులు ॥నీ॥

5. క్రీస్తు నిమిత్తం, దరిద్రులై – ఆకలిగొనువారె ధన్యులు
సంతోషించి, స్తుతించినచో – పరలోకంలో ధన్యులు ॥నీ॥

6. సత్యం కలిగి వాక్యం చదివి – ధ్యానించేవారే ధన్యులు
వ్రాయబడిన వాక్యం విని – గైకొనువారె ధన్యులు ॥నీ॥

7. పరలోకంలో చేరుటకు – రక్షణ గలవారె ధన్యులు
ప్రభుయేసు క్రీస్తునందు మృతినొందు– వారందరును ధన్యులు ॥నీ॥

8. చూచి నమ్మువారికంటె – చూడక నమ్మువారె ధన్యులు
ప్రియ సోదర, ప్రియ సోదరి – నిరీక్షణనుంచుము ॥నీ॥

**351.** ప్రకటన 19:7; ద్వితి 33:27; 1 పేతురు 5:10

పల్లవి: సర్వాధికారియు – ప్రభువునగు దేవుడు ఏలుచున్నాడు మనలన్ – తన వధువు సంఘముగా (2)

1. శాశ్వితుడు మన దేవుడు – నీకు – నివాస స్థలమాయెను
తన నీతి మైమరువుతో– నిత్యం కాపాడి రక్షించును (2)
సమ్మోదముతో, కృతజ్ఞతన్ – యేసునే సేవింతును ॥సర్వా॥

2. నిబంధన రుధిరం కార్చి – యేసు తండ్రిని మహిమ పరచెన్
తన సమాధానంనిచ్చి – క్రీస్తు సంఘైక్యతలో నుంచగ
నెమ్మనమున, బాహటముగా – ఆరాధించి మ్రొక్కెదన్ ॥సర్వా॥

3. పరిశుద్ధుడైన యేసు – నాకై – క్రయధనము చెల్లించెను
తన రక్షణ వరమునిచ్చి – నీచ పాపమును తొలగించెను
జీవించెదన్ నీ కొరకు – సజీవయాగంబుగా ॥సర్వా॥

4. సర్వకృపానిధి నీవే – మమ్ము – దీనులుగా నడిపించుచు
పరిశుద్ధాత్మ వరముతో – సదా స్థిరపరచి బలపరచిన
సంపూర్ణులుగా, నీ రూపములో యుగయుగములు సేవించెదం

## 352.

"దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ...... ఆయన రక్తమువలన....
మన అపరాధములకు క్షమాపణ ...... కలిగియున్నాము" ఎఫెసీ 1:7

పల్లవి: ప్రభువైన యేసుక్రీస్తు – స్తుతియింపబడును గాక!
కృపామహదైశ్వర్యముబట్టి – తన రక్తముతో మమ్ము కడిగెన్
మా అపరాధములు క్షమించెన్

1. ప్రభువైన యేసుక్రీస్తు – పరలోక విషయములందు
ప్రతి ఆశీర్వాదము మాకు – దయచేసి దీవించెనని ॥ప్రభు॥

2. సర్వకృపానిధి క్రీస్తు – పలుమార్లు తప్పిన మమ్మున్
కృపాభరితుడగు తండ్రి – మా తప్పిదములు – క్షమించెన్ ॥ప్రభు॥

3. బలిపీఠముపై ప్రభుయేసు – వధియింపబడెను మాకై
సిలువలో రక్తము కార్చి – కృపాసనముగా మార్చెన్ ॥ప్రభు॥

4. కృపాసత్య సంపూర్ణ – పాపిన్ క్షమించె యేసు
దరిద్రుడు దీనుడుగా – ధరయందు జన్మించెను ॥ప్రభు॥

5. మా దేహమందు ముల్లు – మహాబాధాకరముగనుండ
నా కృప నీకు చాలునని – ఓదార్చి బలపరచె ప్రభూ ॥ప్రభు॥

6. ఏలీము వాసులార! – హెబ్రోను వాసులార!
సీయోను వాసులార! – కొనియాడుడి ప్రభు కృపను ॥ప్రభు॥

## 353.

"దేవుని కృపా మహాదైశ్వర్యము" ఎఫెసీ 1:7

పల్లవి: దేవుని కృప మహదైశ్వర్యము – ఎంత గొప్పది ఎంత గొప్పది

అ॥ప॥: వివరింప తరమా – ఆయన కార్యముల్
వివరింప తరమా – ఆయన కృపలన్

1. మన్నాచే పోషించెను – ఇశ్రాయేలీయులన్ తన మహిమగల వాక్కుచే నడిపించెను
మహిమలో మనలను నడిపింపను మహిమగల రాజు – దరిద్రుడాయెను ॥వివరింప॥

2. ఏలియాను పోషించెను – అరణ్యములో తన భక్తులను పోషించెను – అద్భుతంబుగా
తన ఐశ్వర్యము – చొప్పున మనకు ప్రతి అవసరమును – తీర్చి నడుపును ॥వివరింప॥

3. జ్ఞానమునకు మించిన – క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకు – శక్తి నొసగునూ
ఊహించు వాటికంటె – అధికంబుగా చేయ శక్తిమంతుడు – మన ప్రభు యేసే ॥వివరింప॥

4. పడిన వేళ లేపెడి – పరమతండ్రీ పరమ సంతోషముతో – పరవశింపను
నిత్యము మాకై విజ్ఞాపన చేయు నిత్యుడౌ యేసు – వందన స్తుతులు ॥వివరింప॥

## 354.

1. క్రైస్తవ జీవితం – సౌభాగ్య జీవితం ప్రభు పిల్లలకు – ఎంతో ఆనందం (2)
కష్టములు వచ్చిన – నష్టములు వచ్చిన యేసు ప్రభువే నా సహకారి (2) ॥క్రైస్తవ॥

2. ఈ లోకఘనత – నన్ను విడిచినన్ లోకస్తులెల్లరు – నన్ను విడిచినన్
నా సహోదరులు – నన్ను విడిచినన్ యోసేపు దేవుడే – నా సహకారి ॥క్రైస్తవ॥

3. అంధకారంబు భువి – నావరించిన రాజులు ఘనులు – శత్రువులైనను
అగ్నిగుండములో – సింహపు బోనులో దానియేల్ దేవుడే – నా సహకారి ॥క్రైస్తవ॥

4. నా మంచి కాపరి – శ్రేష్ఠ స్నేహితుడు శాశ్వత రాజు – నా సహాయకుడు
భారం నాకెందుకు – వ్యాకులమెందుకు ప్రభు ప్రజలతో – నేకీర్తించెదను ॥క్రైస్తవ॥

5. బూరశబ్దంబు – మ్రోగెడివేళ శ్రమలొందిన నా – ప్రభునిచూచెదన్
ఏనాడు ఎపుడో – నీవు వచ్చెదవో ఆనాటి వరకు – నే కనిపెట్టెదన్ ॥క్రైస్తవ॥

## 355.

పల్లవి: పూర్ణ హృదయ స్తోత్రముల్ చెల్లించెద ప్రభునకే

1. ఏర్పరచుకోలేదు నేను ప్రభువే నన్నేర్పరచుకొనెన్
పాపినైన నాకు ఆయనే రక్షణనిచ్చెన్ పరలోక రాజ్యములో భాగమునిచ్చెన్ ॥పూర్ణ॥

2. నా హృదయ పాపములను తన రక్తములో కడిగెన్
మృతమైన నా ఆత్మను జీవింపజేసె ప్రభు ఉచితంబుగానే పొందితి నిత్యజీవం ॥పూర్ణ॥

3. నే పాపబంధములో నుండ హృదయమశాంతితో నుండె
నా పాపమొప్పుకొనగా కడిగెను రక్తములో శాంతి ఆనందముతో నన్ను నింపెన్ ॥పూర్ణ॥

4. వర్ణింపజాలను నేను ప్రభు యొక్క గొప్ప ప్రేమన్
పాపిని నను ప్రేమించెన్ మరువలేనా ప్రేమను ప్రశంసలను పాడెద ప్రభునకే ॥పూర్ణ॥

5. నిత్యరాజ్యము నన్ను చేర్చ నిత్య నిబంధన చేసె
సుఖదుఃఖములందైన ముగింతు నాదు పరుగున్ స్థిరముగ నుందు పరమును చేరువరకు ॥పూర్ణ॥

## 356.

పల్లవి: సిలువ చెంతకురా – సిలువ చెంతకురా సహోదరా – సిలువ చెంతకురా
సహోదరి – సిలువ చెంతకురా ఎచ్చటలేని నెమ్మది వుంది ఎవ్వరు ఇవ్వని శాంతి వుంది

1. యౌవన కాల పాపములో – మరణ మార్గాన వెళ్ళెదవా?
యేసుని పొందని బ్రతుకులో–పాపములో మరణించెదవా?

2. సమస్తము నష్టపరచుకొని – హృదయము బ్రద్దలై ఏడ్చెదవా?
యేసుని పొందని బ్రతుకులో – పాపములో మరణించెదవా?

3. పాము జీవించు బిలములో – పక్షి జీవించ వీలగునా?
దుఃఖముతో నిండిన హృదయములో – నెమ్మది చూడవీలగునా?

4. సిలువలో వ్రేలాడు యేసుని – నీవు వీక్షించిన చాలును
రక్షకుడు చిందించిన రక్తములో –నీ పాపములన్ని కడుగబడున్

## 357.

పల్లవి: నీకు కలిగిన దానిని – చేపట్టుము
జారవిడిచెదవేమో – జాగ్రత్తపడు (2)

1. పరమునకు విజయోత్సవముతో – మనము వెళ్ళెదము
పూర్ణఫలమును సంతసముతో – మనము పొందెదము ॥నీకు॥

2. క్రీస్తుయేసుని స్వీకరించి – ప్రభుతో నడచెదము
వేరుపారి స్థిరతనొంది – విస్తరించెదము ॥నీకు॥

3. లోక ఇచ్ఛలనన్ని మనము – విడచి పెట్టెదము
ప్రభుని చిత్తము నెరిగి లోబడి – నిలిచియుండెదము ॥నీకు॥

4. ఓపికతో పందెములో మనము – పాలుపొందెదము
యేసువైపే దృష్టియుంచి – సాగిపోయెదము ॥నీకు॥

5. చింతలన్నియు ప్రభునిమీదే – మనము వేసెదము
ఆయనే నిరతంబు మనపై – చింతగలవాడు ॥నీకు॥

6. బహుశీఘ్రముగా శ్రీయేసు – మరల వచ్చును
మనకు కలిగిన దానినంతయు – విడువకుండెదము ॥నీకు॥

## 358.

పల్లవి: నీ చేతితో నన్ను పట్టుకో – నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పి చేతిలో శిలను నేను– అనుక్షణము నన్ను చెక్కుము (2)

1. ఘోర పాపిని నేను తండ్రి – పాప ఊబిలో పడియుంటిని (2)
లేవనెత్తుము శుద్ధిచేయుము – పొందనిమ్ము నీదు ఆత్మను ॥నీ॥

2. అంధకార లోయలోన – సంచరించిన భయములేదు
నీ వాక్యము శక్తిగలది – అది నాకు నిత్యవెలుగు ॥నీ॥

3. ఈ భువిలో రాజు నీవే – నా హృదిలో శాంతి నీవే
క్రుమ్మరించుము నీదు ఆత్మను–జీవితాంతము నీ సేవజేతును ॥నీ॥

## 359.

పల్లవి: ప్రభుయేసు నామమున ప్రతి మోకాలు వంగునట్లు  ఇదియే దేవుని కోరికా (2)

1. పరలోక మందున్న వారిలోగాని–భూమి మీద ఉన్నవారిలోగాని
భూమి క్రింద ఉన్నవారిలో గాని–ప్రతివాని మోకాళ్ళు వంగునట్లు

2. ప్రతివాని నాలుక యేసుక్రీస్తు–ప్రభువని ఒప్పుకొనునట్లుగా
దేవుడు ఆయన నధికముగా–హెచ్చించి పైనామమనుగ్రహించెన్

3. దేవుడు ముందుగ సిద్ధపరచిన–సత్క్రియలు చేయుటకై
మనము క్రీస్తు యేసునందు–ఆయన పనియై యున్నాము

4. తన భక్తుల పాదములన్–తొట్రిల్లకుండ కాపాడును
దుర్మార్గులు అంధకారమందు–మాటు మణుగుదురు

## 360. "యెహోవా మహోన్నతుడైనను ఆయన దీనులను లక్ష్యపెట్టును" కీర్తన 138:6

పల్లవి: యెహోవాయే మహోన్నతుడు – మహిమగల మహరాజు

అ॥ప॥:  పరిశుద్ధ దేవుడు – యెహోవాయని  కరతాళ ధ్వనులతో– స్తుతియించెదము ॥యెహో॥

1. దీనులనాయన లక్ష్యపెట్టును – కృంగిన వారిన లేవనెత్తును (2)
పడిపోవువారికి బలమిచ్చును – దరిద్రులను ఆదరించును ॥యె॥

2. ఇశ్రాయేలీయుల మొరవిని దేవుడు – వారియందు లక్ష్యముంచెను
చెరనున్న వారిని విడిపించును – సర్వాధికారి మన దేవుడు ॥యె॥

3. మహాఘనుడు మహోన్నతుడు – నిత్యనివాసి మన దేవుడు
వినయముగలవారి ప్రాణమును – ఉజ్జీవింపజేయు ఉపకారి । ।యె॥

4. సింహాసనము నుండి బలవంతులను – పడద్రోసి దీనులనెక్కించెను
ఆకలిగొనిన వారికి – ఆహారమిచ్చి పోషించును ॥యె॥

5. మహోన్నతుడు ఆదియందు – భూమికి పునాదివేసెను
ఆకాశములను నిర్మించెను – అల్ఫాయు ఓమేగయు ఆయనే ॥యె॥

## 361.

పల్లవి: అగాపే అగాపే అగాపే క్రీస్తుప్రేమ

1. రక్తము చిందించిన ప్రేమ మరణము పొందిన ప్రభుప్రేమ
మరణము గెల్చిన విజయుని ప్రేమ – అగాపే క్రీస్తుప్రేమ ॥అగాపే॥

2. పేతురును సంధించిన ప్రేమ – పాపము క్షమియించే ప్రేమ
పాపిని నీతిగ తీర్చే ప్రేమ – అగాపే క్రీస్తుప్రేమ ॥అగాపే॥

3. నింపుము మాలో ఓ దేవా – ఇంపుగ నీ మధుర ప్రేమ
నిలుపుము మాలో ప్రేమామయుడా – అగాపే క్రీస్తుప్రేమ ॥అగాపే॥

## 362.

పల్లవి: ప్రభువా కృపనిమ్ము – జీవితయాత్రలో
నమ్మకముగ నిన్ను – సేవింపన్ ఇలలో (2)

1. ఇరుకులో విశాలత – కలుగజేయు దేవుడవు (2)
నా బలహీనతలందు – నీ శక్తితో నింపుము (2) ॥ప్రభువా॥

2. లాభముగా నున్నవన్ని – నష్టముగా నీ కొరకు
పెంటతో సమముగా – ఎంచుకొనుటకు ॥ప్రభువా॥

3. వెనుకటివన్నియు మరచి – ముందున్న వాటిని తలచి
వేగిరపడుచు – గురియొద్దకు పరుగెత్తుటకు ॥ప్రభువా॥

4. క్షయమైనవన్ని విడిచిపెట్టి – అక్షయమగు కిరీటమును
దీక్షతో పొందుటకు – రక్షక తోడ్పడుము ॥ప్రభువా॥

5. రాజాధిరాజుగను – భువికి రానున్న ఓ దేవా
మధ్యాకాశములో – నిన్ను కలుసుకొనన్ ॥ప్రభువా॥

## 363.

"ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" ఎఫెసీ 1:6

పల్లవి: దేవుని ప్రేమయే మనలను క్రీస్తులో ఏర్పరచెన్
తన మహాప్రేమచేత – క్రీస్తుతో కూడా బ్రతికించెన్

అ॥ప॥: ఆ ప్రేమ మారనిదీ – శాశ్వతమైనది
మమ్ము ఎడబాయనిదీ – వాడబారనిదీ ॥దేవుని॥

1. దోషులమైన మనలను – నిర్దోషులుగా చేయ
జగత్తు పునాదికి ముందే – మనల రక్షించనెంచె
తన స్వాస్థ్యముగా నుండుటకై – ముందుగా ఏర్పరచెన్ ॥ఆ ప్రేమ॥

2. దాసులమైన మనలను – ధనవంతులు చేయ
దాసునిగా ఈ జగతిలో – జన్మించుట ద్వారా
తన ప్రజలనుగా స్వీకరించి – మహిమకై ఏర్పరచెన్ ॥ఆ ప్రేమ॥

3. నిర్జీవులమైన మనలను – జీవింపజేయుటకు
జీవాధిపతినే బలిగా – అర్పించుట ద్వారా
తన రక్తముతో మనలను కడిగి – సాక్షులుగా ఏర్పరచెన్ ॥ఆ ప్రేమ॥

4. అవిధేయులమైన మనలను – విధేయులుగ చేయ
సిలువ మరణము వరకు – విధేయత చూపెన్
మనలను పరమున చేర్చుటకు – మార్గము ఏర్పరచెన్ ॥దేవుని॥

## 364.

"వె[్రివారిని, బలహీనులైన వారిని, తృణీకరింపబడిన వారిని
దేవుడు ఏర్పరచుకొనెను" 1 కొరింథీ 1:29

పల్లవి: ఏర్పరచుకొనిన యెహోవాను స్తుతియింతుము, స్తోత్రింతుము(2)
ఎన్నికలేని వారము - ఎల్లప్పుడును స్తుతియింతుము (2)

అ॥ప॥ జీవింతుము ఆయన కోసమే సేవింతుము నిత్యమును (2)

1. మహిమగల దేవుడు - ప్రేమ చేతనే మరణము నొందుటకు - క్రీస్తును పంపెను
మహిమకు మనలను - ఏర్పరచుకొనెన్ మనమేమి చెల్లింతుము - హల్లెలూయ(2) ॥ఏర్ప॥

2. సర్వశక్తిగల దేవుడు - ప్రేమచేతనే కాల సంపూర్ణతలో - క్రీస్తును పంపెను
శాంతిలో నడువ - ఏర్పరచుకొనెన్ సర్వము నర్పింతుము - హల్లెలూయ ॥ఏర్ప॥

3. మాటతప్పని, దేవుడు - ప్రేమ చేతనే మనుజుల రక్షింప - క్రీస్తును పంపెను
మార్గము చూప- ఏర్పరచుకొనెన్ మహిమను కీర్తింతుము - హల్లెలూయ ॥ఏర్ప॥

4. నమ్మదగిన ఆ దేవుడు - ప్రేమచేతనే నిందారహితుడగు - క్రీస్తును పంపెను
నీతిగా నడువ - ఏర్పరచుకొనెన్ నిత్యము స్తుతియింతుము - హల్లెలూయ॥ఏర్ప॥

5. పరిశుద్ధుడగు ఆ దేవుడు - ప్రేమచేతనే పాపరహితుడగు - క్రీస్తును పంపెను
పరిశుద్ధులుగా - ఏర్పరచుకొనెన్ ప్రవిమలుని స్తుతియింతుము హల్లెలూయ ॥ఏర్ప॥

## 365.

పల్లవి: స్తుతియింతుము యేసుప్రభువా - మా స్తుతికి పాత్రుడా
నిత్యము - నిన్నే ఆరాధించి - మహిమ పరతుము ఈ ఇలలో
స్తుతికి పాత్రుడా

1. మా పాపములు మమ్ము నీకు - బహు దూరంబుజేయగా
ఏ పాపమెరుగని ప్రభువా - మాకై శిలువలో బలియైతివా
నీ రక్తముతో మమ్ము కడిగి - నీ చెంతకు చేర్చితివా ॥స్తుతి॥

2. లోకాశలకు లొంగిపోయి - నీ సహవాసమున్ వీడగ
ఆకాశమును వీడిమాకై - నీతో సహవాసమొసగితివా
పరిశుద్ధులుగా మమ్ము తీర్చ - పరమ స్వాస్థ్యము నిచ్చితివా ॥స్తుతి॥

3. సాతానుకు దాసులమై - సత్యమార్గమును వీడగా
పతనమైన మా బ్రతుకుల్ - నిత్యజీవముగా మార్చితివా
నిత్యము నిన్నే సేవింప - సత్యవాక్యము నొసగితివా ॥స్తుతి॥

4. నిరీక్షణ లేక మేము - నిర్భాగ్యులమైయుండగా
త్వరగా రానైయున్న ప్రభువా - పరమ నిరీక్షణ నిచ్చితివా
నీ రాకకై ఎదురుచూడ - సిద్ధపాటును నొసగితివా ॥స్తుతి॥

## 366.

పల్లవి: సన్నిధి చేరితిమి ప్రభువా పాపిని
కరుణించుము ద్రోహిని దయచూపుము ॥సన్నిధి॥

1. ఇహలోక ఆశలు నన్ను శరీర దురాశలు నన్ను (2)
పాపిగా చేసి శిక్షాకు గురిచేసే – దయతో కృప చూపుమా
నీ రక్తముతో కడుగుమా (2) ॥సన్నిధి॥

2. నా బంధువులు నా మిత్రులు – అందరు నన్ను విడిచినను
నీ ప్రేమకై నేను కనిపెట్టుచూ – విశ్వాసముతో వచ్చితిని
నీతో నన్ను చేర్చుమా! ॥సన్నిధి॥

3. నీవే మాకు సర్వమని – నా సమస్తము నీదేనని
ఆత్మప్రాణ శరీరములన్ – సజీవముగా
నన్ను నీకు అర్పింతును ॥సన్నిధి॥

4. నీ బూరధ్వని వినిపించుము – నీ రాకడలో నను చేర్చుము
మహిమా శరీరమునాకై నీవు – సిద్ధపరచుమా
నీలో నన్ను చేర్చుమా ॥సన్నిధి॥

## 367.

"ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" ఎఫెసీ 1:6

పల్లవి: కీర్తి ఘనత – మహిమ ప్రభుకే
హల్లెలూయ – కలుగును గాక (2)
అ॥ప॥ జగత్తు పునాది వేయకమునుపే – కీర్తికలుగును
కృపామహిమకు ప్రేమచేత క్రీస్తేసులో – ఏర్పరచుకొనె మనల

1. తనవారై యుండి – తన రూపము పొందుటకై (2)
తన స్వాస్థ్యముగా – నుండుట కొరకై – ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

2. క్రీస్తుయేసునందు – పరిశుద్ధ పరచబడి
పరిశుద్ధముగా – నుండుటకై – ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

3. చీకటి నుండి – వెలుగులోనికి తెచ్చెను
తన గుణాతిశయములను ప్రచురింప – ఏర్పచుకొనె మనల ॥కీర్తి॥

4. నిత్యము నమ్మ – దగిన వాడు పిలిచెను
నమ్మకముగా – నుండుటకొరకై – ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

5. క్రీస్తునందు మనము – తన వాక్యము మనయందున
నిలిచియుండి బహుగా – ఫలియించుట కొరకై
ఏర్పరచుకొనె మనల ॥కీర్తి॥

**368.** "అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" యోహాను 8:32

పల్లవి: ప్రభుయేసే సత్యమయా, ప్రభులోనె స్వతంత్రమయా
ఓ ప్రియుడా ప్రభువే సర్వమయా (2)

1. పాపివి నీవు జన్మముతో – పాపమె మెట్టిన ప్రతిచోట (2)
పాపక్షమాపణ పొందనిచో – ఫలితము నరకమయా (2) ॥ప్రభు॥

2. పాపమువలనే బంధకముల్ – పాపికంతం పాతాళం
పాపములో జీవించినచో – ఫలితము మరణమేగా ॥ప్రభు॥

3. యేసే పాపము క్షమియించున్– యేసుని నమ్మిన రక్షించున్
యేసుని చేర్చుకో నీ మదిలో – యేసులో ఆనందం ॥ప్రభు॥

4. యేసే మనకు ఆధారం – యేసే మన ఆశ్రయ దుర్గం
యేసే మార్గం సత్యమయా – యేసే జీవమయా ॥ప్రభు॥

**369.** "మరి ఎవని వలనను రక్షణ కలుగదు" అపో.కా 4:12

పల్లవి: పైనున్న ఆకాశమందునా
క్రిందున్న భూలోకమందునా
లేదు రక్షణ – ఏ నామమున
లేదు పాప విమోచన ఆ..... ఆ..... (2) ॥పైనున్న॥

1. అన్ని నామములకు – పైని కలదు
ఉన్నతంబగు – యేసుని నామం (2)
యేసు నామములో – శక్తిగలదు
దోషులకు –శాశ్వత ముక్తి గలదు (2) ॥పైనున్న॥

2. యేసు నామములో – నిత్యజీవం
శాశ్వతానంద – నిత్యశాంతి
యేసు నామములో – పాప శుద్ధి
విశ్వసించినచో – సమృద్ధి ॥పైనున్న॥

3. అలసి సొలసిన – వారికి విశ్రం
జీవములేని వారికి జీవం
నాశనమునకు జోగెడివారికి
యేసు నామమే – రక్షణ మార్గం ॥పైనున్న॥

4. యేసు నామము స్మరియించగానే
మనసు మారి నూతన మగును
బేధమేమియు లేదెవ్వరికిని
నాధుని స్మరియించి తరింప॥పైనున్న॥

**370.** "ఇక కాలము బహుకొంచెముగా వున్నది,...... ఆలస్యము చేయకవచ్చును" హెబ్రీ 10:37

పల్లవి: నీ రాకడకై నన్ను సిద్ధపరచు  నీ రాజ్యములో నేనుండునట్లు
అ॥ప॥:  ఆయత్తపరచుము బలపరచుము బుద్ధిగల కన్యవలె సిద్ధపడుటకు

1. లోకభోగాలను ఆశింపక – నిత్యము నీతో గడుపుటకు
నీ వాక్యముతో నన్ను సరిచేసి    నిందారహితునిగా తీర్చుము తండ్రి    ॥ఆయత్త॥

2. కడవరి దినములు ఆసన్నమాయె – అందరి ప్రేమలు చల్లారెగా
నీ ప్రేమతో నన్ను నింపుము తండ్రి నీ రూపములో నన్ను మార్చుము దేవా    ॥ఆయత్త॥

3. అంజూరపు చెట్టు పూయకుండినను– ద్రాక్షా ఫలియింపక పోయినను
ఒలీవ చెట్టు కాపులేక పోయినన్ నీయందు నేను – ఆనందింపను    ॥ఆయత్త॥

4. మంచి నమ్మకమైన దాసునిగా – నా తలాంతును నీ సేవలో
ఆత్మల కొరకైన భారము కల్గి    బహుమానములను పొందుటకు    ॥ఆయత్త॥

**371.**

పల్లవి: గంభీర ధ్వని గల – తాళంబుతో యెహోవాను స్తుతియించుడి – మీరు యెహోవాను కీర్తించుడి
అ॥ప॥:  స్వరమండల – సితారలతో (2) ప్రభువును – కీర్తించుడి – మీరు స్తుతులతో – పూజించుడి

1. పరిశుద్ధ దేవుని కార్యంబులు పరిపూర్ణమగు – మహిమ తేజంబులు
పరిశుద్ధాత్మతో – ప్రకటింపను    పరిశుద్ధులుగా చేయు – శ్రీ యేసుని ॥గంభీర॥

2. ముదమార తన ప్రియ కుమారుని మన కొరకు  – బలియాగము జేసెను
తమ మహిమ రాజ్యంబు – మన కీయను తన జీవమొసగిన – శ్రీయేసుని    ॥గంభీర॥

**372.**    కీర్తన 63:7

పల్లవి: నీ రెక్కల చాటున శరణొందెదన్ (2)  నా విశ్రమ గృహమైన ప్రభువా (2)
మొఱ్ఱపెట్టెదను ఉత్సహించెదను (2) మిగిలిన జీవిత కాలమంతయును (2)

1. అలసితిని నే నవిధేయతతో (2)కృంగితి నేను పాపము చేతన్ (2)
లేపితివి నను హత్తుకొంటివి నీవు మోపిన కాడి – నాకు విశ్రాంతి    ॥నీ రెక్కల॥

2. గువ్వను పోలి ఎగిరి పోదును  నెమ్మది నొందెదనని తలచితిని
లేదూ లేదూ విశ్రాంతెచట  నీ విశ్రాంతిలో తిరిగి నే చేరితిన్   ॥నీ రెక్కల॥

3. చేసితివి మాతో వాగ్దానమును  నీ విశ్రాంతిలో ప్రవేశింపచేయన్
మానెదమూ మా ప్రయాసమును పొందెదమూ క్రీస్తులో విశ్రాంతిని    ॥నీ రెక్కల॥

4. శిలువపై శ్రమలొందితివికార్చితివి నీ రక్తము మాకై
లేచితివి నీవు మరణము గెల్చికూర్చితివీ నీ సంఘముగా మమ్ము ॥నీ రెక్కల॥

5. భంగపరచితి నీ విశ్రాంతిని యాకోబువంటి నా నడవడితో
మార్పు నొందితి – బేతేలు నందు ఇక విశ్రమించుము – నాలో ప్రభువా ॥నీ రెక్కల॥

**373. (236)** "సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము" 1 కొరింథీ 1:23

పల్లవి: అదిగో కల్వరిలో – యేసు రక్షకుడే దీనుడై వ్రేలాడు చున్నాడే

1. మహిమ ఘనతను మరచి వదిలెనే కఠిన సిలువనే కోరుకొన్నాడే
మాయ జగత్తులో నాశనమొందక కౌగలించెను కల్వరిలో ప్రేమన్ ॥అదిగో॥

2. సురూపమైన – సొగసైనలేదు నన్ను రక్షించ వికారుండాయెను
పలునిందలన్ – భరించెను పదివేలలో నతి కాంక్షణీయుడే ॥అదిగో॥

3. ముండ్ల మకుటం – శోభిత వస్త్రమే పాద హస్తములలో – చీలలు కలవు
రక్త డాగులతో వ్రేలాడెను మరణ దాసుల – విమోచించెన్ ॥అదిగో॥

4. యేసుని త్యాగం నా యాత్రయమే గొప్ప సంతోషం ప్రియుని రాజ్యం
పాద జాడలలో నడుచుటయే నా జీవితమందలి ఆనందం ॥అదిగో॥

5. సిలువ దృశ్యమును – చూచి నే ఉజ్జీవముతో – సేవ చేయుదునే
నిరీక్షణతో – జీవించెదనే నన్ను చేర్చుకొను – యేసు రాజ్యములో ॥అదిగో॥

**374.** (582) "శాశ్వతుడైన దేవుడు నీకు నివాస స్థలము ... నీ క్రిందనుండును" ద్వితి కాం 33:27

పల్లవి: అనాది దేవుడు ఆశ్రయము – తన బాహువులు నీ కాధారమే

అ॥ప॥: నిత్యమైన సత్య దేవుడు సర్వకాలము మన దేవుడు మరణము వరకు మమ్ము నడిపించును

1. కరుణతోనే ఆకర్షించె శుద్ధ దివ్య ప్రేమ
ఈ అరణ్యములో ఆశ చూపి నీకు
బ్రతిమాలుచు నిన్ను పిలిచెన్ ॥నిత్యమైన॥

2. అంధకార మార్గమందు శుద్ధ దివ్యజ్యోతి
దుఃఖపూరితమగు లోయలన్నిటిని
నీటి యూటలుగా మార్చెన్ ॥నిత్యమైన॥

3. కృపను చూపి మనస్సు కరిగె శుద్ధ దివ్యప్రేమ
నీదు సమాధానమనుబంధమును
నిక్కముగ ప్రభువే కాయును ॥నిత్యమైన॥

4. ఈ భువిన్ నీవు – గడుపు యాత్ర ప్రభువు దయవలనే
కారడవియైనన్ – ప్రభు రొమ్ముననే
దొరుకును నెమ్మది నీకు ॥నిత్యమైన॥

5. ఎండిన జీవితము – చిగిరించినదే దైవకృపవలనే
శాశ్వతానందము శిరముపై వెలయున్
దుఃఖము నిట్టూర్పులు పోవున్ ॥నిత్యమైన॥

6. సంతసముతో తిరిగి రమ్ము దైవబలముచే
సీయోను కొండకాయన నిన్ను చేర్చును
శాశ్వతానంద మొందెదవు ॥నిత్యమైన॥

## 375. (555)

"ఆయన మృతులలో నుండి లేచియున్నాడు" మత్తయి 28:7

పల్లవి: ఆనందమే మనకిలలో – మనకానందమే ప్రభు లేచెన్
ఆనందమే మనకిలలో

1. పాపుల మిత్రుడు పాపరహితుడు – పాపుల కొరకై శాప గ్రాహియై
మోపుగ శాపము వీపున మోసె పాపపు ఋణము తీర్చె ॥మన॥

2. పొంతిపిలాతు సముఖమునందు – శాస్త్రుల పెద్దల యెదుటను నిలిచె
స్తోత్రార్హుండు మరణము గెలిచె – సైతానును ఓడించె ॥మన॥

3. మరణ భయము లేని వారమై – మరణమున్ గెల్చిన యేసుని జేరి
తరుణమును పోగొట్టుకొనక –పరమ ప్రభువును చాటన్ ॥మన॥

4. లేచిన ప్రభువు ప్రియులను జూచి – గాచెదనంచు అభయమునిచ్చె
తీసివేసెను చింతయు నంతను – రోసెదమిపుడే లోకమున్ ॥మన॥

5. పరమునకేగి పంపెనాత్మను – పరవశులైరి శిష్యులు గదిలో
కొరతలేని శక్తిని పొందిరి – శిరముల నెత్తిచాటిరి ॥మన॥

6. మన ప్రభుయేసు వచ్చుచుండె – మనము రెప్పపాటున మారి
తనివి దీరగా సంతసించి – వినయుని చేరెదము ॥మన॥

7. మహిమ కిరీట ధారులమై – మహిమ వస్త్రములు ధరించి
మహిమగల రాజుతో నుండి – మహిని పాలించెదము ॥మన॥

## 376. (91)

"..........సాగిలపడి ఆయనను పూజించిరి" మత్తయి 2:11

పల్లవి: ఆశించుము ప్రభు – యేసు పాదములను
వాసిగ పాపుల – కాశ్రయములవి

1. యేసుని కీర్తిని కొనియాడెదము – యేసుని ప్రేమ చాటించెదము
యేసుని నామంబే – మన జయము ॥ఆశించు॥

2. యేసే ప్రేమ – యేసే రక్షణ – యేసే జ్యోతి – యేసే జీవం
యేసు ప్రభువునకే – స్తుతియు మహిమ ॥ఆశించు॥

3. సుజనుండేసుని – భజనలు చేసి నిరతంబాయన
స్మరణము జేసి – ధన్యుండేసే యని పాడుమా ॥ఆశించు॥

4. సార్వత్రికము – తన సృష్టియే – తన వారికి – కృపానిధియే
తన ప్రేమను – మరువగ బోకు ॥ఆశించు॥

5. యేసు పాదముల – చేరి స్తుతించు – ఆత్మ ప్రాణ శరీ–రము నర్పించు
యేసుని నీదు – ప్రభువుగా నెంచి ॥ఆశించు॥

## 377. (239)

"సిలువ మరణము పొందునంతగా తన్నుతాను తగ్గించుకొనెను" ఫిలిప్పీ 2:8

పల్లవి: ఎటువంటి యాగంబు జేసితివి యేసు నీవలె నేనుండ నా కొరకై

1. పరమతండ్రి సన్నిధిన్ బరలోక ప్రణుతింపు విడచితివి
పశువుల తొట్టిలో పరుండియు పరమ ప్రేమన్ జూపెను ॥ఎటు॥

2. జన్మదినము నుండియు జనులకై – ప్రాణంబు నిచ్చువరకు
మాకై సిలువ బాధ నొందితివి మమ్మును విమోచించన్ ॥ఎటు॥

3. తలవాల్చుటకైనను స్థలమిలలో లేనే లేకుండె నీకు
నీ యడుగుజాడలలో నేనుండన్ నా ముందు వెళ్ళితివి ॥ఎటు॥

4. తమ తల్లిదండ్రులను తమ స్వంతవాటిని విడచిపెట్టి
నీ సిలువ మోయు వారెల్లరును నీ మహిమంజూచెదరు ॥ఎటు॥

5. నీ శ్రమలు బాధలేగా నీ మహిమలోనికి దెచ్చె నిన్ను
నీకై నా జీవమెల్ల నియ్యను నీ శ్రమలే నే కోరెదన్ ॥ఎటు॥

6. నాయానంద మీవేగా నా ప్రభువా నాకిలలో వేరే వలదు
నీ వెంట వెళ్ళను నే వెరువను నీ ప్రేమ నాలో నుండ ॥ఎటు॥

## 378. (158)

"దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ... అపరాధములకు క్షమాపణ మనకు కలిగెను" ఎఫెసీ 1:7

పల్లవి: ఓ ప్రభువా యిది నీ కృపయే – గొప్ప క్రయము ద్వారా కలిగె

1. కృపద్వారానే పాపక్షమాపణ – రక్తము ద్వారానే కలిగె
అపరాధముల నుండి విమోచన – యేసులో మనకు ప్రాప్తించె ॥ఓ॥

2. కృపద్వారానే కలిగిన రక్షణ – మానవులొసగ జాలరిల
క్రియల ద్వారా కలుగలేదు – యేసు ప్రభుని వరమిదియే ॥ఓ॥

3. కృపతో మనల పిలిచెను ప్రభువు – పరిశుద్ధ పిలుపు ద్వారా
అపరిమిత సంకల్పము వలన – మనమెరిగితిమి ఈ ధరలో ॥ఓ॥

4. కృపద్వారానే నీతిమంతులుగా – తీర్చెను మనల ఉచితముగ
అపాత్రులమైయున్న మనకు – ప్రాయశ్చిత్తము కలిగెనుగ ॥ఓ॥

5. కృపయే మనకు బయలు పడెను – సమస్తమును బోధించును
అపవిత్ర క్రియలన్నియు విడచి – భయభక్తులతో బ్రతికెదము ॥ఓ॥

6. కృపద్వారానే బలవంతులమై – ఎదురుకొనెదము యుద్ధమును
ప్రభువునందు అంతము వరకు–స్థిరముగ ముందుకు సాగెదము ॥ఓ॥

7. కృపద్వారానే సమీపించితిమి – దానియందే నిలిచితిమి
క్రీస్తు మహిమ నిరీక్షణకై – ఆయనకే స్తుతిపాడెదము ॥ఓ॥

**379. (339)** "నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును" మత్తయి 11:28

పల్లవి: ఓ పాపి సంధించితివా – నీ పాప విమోచకుని
నీ పాపముల్ క్షమించి – నీ ప్రాణమునకు శాంతినొసగున్

1. బంధింపబడె ప్రభువైన యేసు – విడుదల జేయనిన్ను
నిందను పొందెను – పొంద నీవానందము ॥ఓ॥

2. క్రీస్తుయేసు నీ కొఱకేడ్చె – గెత్సేమనే వనములో
వాత్సల్యముతో – నిన్నానందింపజేయ ॥ఓ॥

3. రక్షకుడు తీర్పుకై నిలిచె – అక్షయ జీవమీయ
శిక్షను బొందె – నిన్నానందింపచేయ॥ఓ॥

4. ప్రభువైన యేసు తట్టుచున్నాడు – నీ హృదయద్వారామున్
అబ్బును శాంతి – తెరచిన హృదయమున్ ॥ఓ॥

5. జీవజలమిచ్చు ప్రభువైన యేసు – దప్పిగొనియున్న నీకు
జీవితాంతము వరకు – దప్పిగొన వే మాత్రము ॥ఓ॥

6. రక్షణ దుర్గమున నిన్నుంచి – శత్రువును అణచివేసి
దక్షిణ హస్తముతో – కప్పును నిన్నెపుడు ॥ఓ॥

7. దేవుని స్వరము వినుడి నేడే – దైవపుత్రులౌదురు
సేవించుడి క్రీస్తుని – జీవితములర్పించి ॥ఓ॥

**380. (240)**

"మన యతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను, ....నలుగగొట్టబడెను" యెషయా 53:5

పల్లవి: చూడు మదే నీ కొరకే
సిలువపై వ్రేలాడు – శ్రీయేసు రక్షకున్ ॥చూ॥

1. నలుగగొట్టబడె నీకై – పలుకకుండె మారుగా
శిరస్సున రక్తధారలు విరచె రెక్కలను గ్రుచ్చ
నీ పాపమే, పాదములను – చీల్చెను, బల్లెమై ప్రక్కన్ బొడిచె

2. రక్తసిక్తమై మోము – ఎఱ్ఱనయ్యె కొయ్యపై
చూడు వీపున దున్నెను – దీనునిగా జేసె నీ పాపమే
ప్రభు రక్తము ఏరులై – పారెను, నీ కొరకే సిలువపై ॥చూ॥

3. గాయమైన చేతులన్ – దినమెల్ల చాపెనో పాపీ
చూచుచుండె ప్రేమతో – నీకై కన్నీటిని కార్చుచు
తన కృపతో, సంధించును – పాపినిను, చేరుచెంతన్ నీ క్షణమే॥చూ॥

4. ఎంతకాల మేడ్పించి – వెలుపలనుంతువతనిని
తెరువు హృదయద్వారమున్ – పొందు మారుమనస్సును
ఈ దినమే, నీ పాపముల్ క్షమియించును–నీకిచ్చు సురక్షణ ॥చూ॥

**381. (286)** "పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను" 1 తిమోతి 1:15

పల్లవి: జగతి కరుదెంచె - రక్షణ కర్త పాపుల మొర వినెను యేసు

1. కృంగిన వారిని - నింగికి యెత్తి పాపము శాపము ఆపదలన్ని బాపెను యేసు ॥జగతి॥

2. పాపపు పాత్రను - పానముజేసి - మరణపు ముల్లును -విరచిజయించి తెరచె మోక్షద్వారమున్ ॥జగతి॥

3. లెండి రండి - పాడుచు వేగ - చాటెద మెల్లెడ - కోట్ల ప్రజలకుప్రేమామయు డేసున్ ॥జగతి॥

**382. (200)**

"యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును" కీర్తనలు 116:12

పల్లవి: జీవంబు నిచ్చిన దేవుడా నే పాడెద నీకు నిరంతరము హల్లెలూయా హల్లెలూయా
పావనుండా నీకు పలుమారు నేనింకేమియ్యంగ పాత్రుండను హల్లెలూయ హల్లెలూయ

1. వెలుగిచ్చినావు - వెలిగించినావు- గాలిని మాకై కలుగజేసి
అనుదినము మాకు ఆహారమిచ్చి ఊపిరిపోసి కాపాడితివి
ఎంచలేక నీ మంచిపనులు హల్లెలూయా హల్లెలూయా అని పాడెదన్
హితుడ నీకే యీ స్తుతిగీతము హల్లెలూయా హల్లెలూయా ॥జీవంబు॥

2. కరుణ కిరీట మిచ్చెనని - గడిగడికి నాతో నడిచేనని
కోపించువాడు కాడంచు నా - పాపంబులెల్ల పాటింపడు
ఎంచలేక నీ మంచిపనులు హల్లెలూయా హల్లెలూయా అని పాడెదన్
హితుడ నీకే యీ స్తుతిగీతము హల్లెలూయా హల్లెలూయా ॥జీవంబు॥

**383. (373)**

"తండ్రి నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని" లూకా 15:18

పల్లవి: దయగల యేసు పాపికాశ్రయుడా ప్రియప్రభు ద్రోహిని కరుణించుము

1. ఓ ప్రభు నీకు విరోధముగా పాపము చేసిన దురితుండను
నీచుడనై నిన్ను వేధించితిన్ ఓ నాథా పాపిని క్షమించుము ॥దయ॥

2. లోకాశలన్నియు శోధించగా నాకాయమంతయు క్షీణించెను
నాకాశ్రయంబు నీవే ప్రభూ ఓ నాథా పాపిని మన్నించుము ॥దయ॥

3. నా ధనము ఘనము నా సర్వము నా దేవా పాపముకై వ్యయపరచితిన్
ఓ దేవా నేను రిక్తుండను నా దురితంబులను బాపుమా ॥దయ॥

4. అందరు నాకు బంధువులని ఎందరో స్నేహంబు చేసిరి
అందరు నన్ను విడువంగను నా తండ్రి నాకాశ్రయంబిమ్ము ॥దయ॥

5. మరుగైన నాదు పాపంబులకు నరకంబు నాకు సరియైనది
నీ రక్తముతో కడుగుమా మరి నాకు దిక్కెవ్వరు ఓ యేసువా ॥దయ॥

6. ఈనాడే నీ మాట నేవిందును ఎన్నడు నిన్ను విడువను
ఈనాడే నన్ను క్షమించుము నా పేరు గ్రంథమందు వ్రాయుము॥దయ॥

## 384. (471)

'నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యను" ఆది కాం 32:26

పల్లవి: దేవా నిన్ను నేను విడువను నన్ను దీ – వించు వరకు
అ॥ప॥: దేవా నిన్ను నేను విడువను నన్ను దీ – వించు వరకు

1. నేటినుండి – మమ్ము నీవు ఆశీర్వదిం – చెద వంచు
మాదు హృదయ – కోర్కెలనెల్ల – సఫల పరచు – వాడా ॥దేవా॥

2. లోతు నుండి – అబ్రాహాము వేరుపడిన – విధముగా మమ్ము
లోకము నుండి – వేరుపరచిన – లోకనాథ – నీవేగా ॥దేవా॥

3. అడవి బీడుల – యెడారి భూముల యెహోవ – తన హస్తములతో
ఏదేను తోటగా –నగునట్లు – మార్చు జేయు – వాడ ॥దేవా॥

4. సీయోనులో – నుండి నీవు మమ్ము నాశీర్వ – దించెదవు
ఇమ్ముగా మా – ప్రార్ధనలెప్పుడు – ఆలకించు – వాడ ॥దేవా॥

5. మాదు స్వాస్థ్య – మును నీవు వాక్యముతో – ప్రత్యక్ష్యపరచి
ఆత్మీయ – పోరాటమునందు – జయము కూర్చు – వాడ ॥దేవా॥

6. గుండె జారిపోవునట్లు మండిపడుచు – శత్రువు రేగ
అండయై – మము ఆదరించు – బండయైన – క్రీస్తుప్రభు ॥దేవా॥

7. ఆదియంతము – లేని దేవా అల్ఫయు – ఓమేగయు నీవె
హల్లెలూయా స్తోత్రములకు – అర్హుడవు నీవేగా ॥దేవా॥

## 385. (740)

పల్లవి: ఓ ఇశ్రాయేలు – నీదు భాగ్యమెంతో గొప్పది
యెహోవా రక్షించిన – నిన్ను పోలినవాడు ఎవ్వడు?

1. భయపడకు – నేను నీ కేడెమును – బహుమానమున్
అత్యధికముగా చేతునని – యెహోవా దేవుడే పల్కెన్ ॥ఓ॥

2. నా నిబంధనను – నే – రద్దు పరచననె గదా
నా నోట నుండి – వెళ్ళిన మాటను మార్చననె గదా ॥ఓ॥

3. సర్వోన్నతుని రాజ్యము – శాశ్వతంబు నిక్కము
తొలగిపోదు ఎన్నడు – లయము కాదు ఎన్నడు ॥ఓ॥

4. నీ మందిర సమృద్ధిలో – వారికి తృప్తి గలదు
నీ ఆనంద ప్రవాహములో – నీవు త్రాగించుచున్నావు ॥ఓ॥

5. నీవు భయపడకుము – బాధించు వారు రాకుండను
దూరముగా నుంచి యున్నాను – నీకు తోడై యున్నాను॥ఓ॥

## 386. (561)

"ఇశ్రాయేలూ! నీ భాగ్యమెంత గొప్పది. యెహోవా రక్షించిన నిన్ను పోలిన వాడెవడు?

ద్వితి 33:29

పల్లవి: ధన్యుడవు నీవు ధన్యుడవు – ఓ ఇశ్రాయేలు బహు ధన్యుడవు
యెహోవాయే నిను విమోచించెను
ప్రజలలో నీవు మహాశ్రేష్ఠుడవు ధన్యుడవు

1. నీ పాపము పరిహారమా యె – నీ యతిక్రమము తుడువబడెన్
నిర్దోషియని నిన్నెంచె ప్రభు ఆత్మలో కపటము లేదనెను ॥ధన్యు॥

2. ఏర్పరచబడిన ధన్యుడవు – దరిజేరితిని నీ ప్రభు కడకు
చేర్చెను తన మందిరములోన తృప్తిపరచె దాని సమృద్ధిచే ॥ధన్యు॥

3. దుష్టుల యోచనలో వెళ్ళక – పాపుల మార్గమున నిలువక
అపహాసకులతో కూర్చుండక – ధర్మశాస్త్రము ధ్యానించు నీవు॥ధన్యు॥

4. ప్రభునిచే నీవు బలమొంది – ప్రభు మార్గము నీయందుండి
జలములలో నీవు నడచుచు జలమయముగా చేయు నీవు ॥ధన్యు॥

5. యెహోవాయే ఉత్తముడని రుచి చూచి మరి ప్రభు నెరిగి
మహోన్నతుని ఆశ్రయించి ఆరాధించు నీవు ధన్యుడవు ॥ధన్యు॥

## 387. (212)

కీర్తనలు 138:8

పల్లవి: నా కొరకై అన్నియు చేసెను యేసు నాకింక భయము లేదు లోకములో
అ॥ప॥: నా కొరకై అన్నియు చేసినందులకు నేను రక్షణ పాత్రను యెత్తి ఆరాధించెదన్

1. క్షామమందు ఏలియాకు అప్పమిచ్చెను క్షామంతీర్చి ఏలియాను ఆశీర్వదించెన్
క్షామం తీరేవరకు ఆ విధవరాలి ఇంట నూనెకైనా పిండికైన కొరతలేదు ॥నా కొరకై॥

2. ఆకాశ పక్షులను గమనించుడి విత్తవు అవి పంటను కోయవు
వాటిని పోషించునట్టి పరమపితా – మమ్ము అనుదినమద్భుతంబుగా నడుపున్ ॥నా కొరకై॥

3. ఏమి ధరింతుమని చింతపడకు అడవి పుష్పములను తేరిచూడుము
అడవి పువ్వుల ప్రభు అలంకరింప – తానే నిశ్చయంబుగా మమ్ము అలంకరించున్ ॥నా కొరకై॥

4. రేపటి దినము గూర్చి చింతపడకు ఆప్తుడేసు నాకుండ భయమెందుకు
రేపు దాని సంగతులనదే చింతించున్ – ఏ నాటికీడు ఆనాటికే ఇలచాలును ॥నా కొరకై॥

5. ఆశీర్వదించెడి యేసు అరణ్యములో పోషించెను ఐదువేల మందిని కూడ
తీర్చును ప్రభువే ప్రతి అవసరతన్ – యేసు తన్ను తానే అర్పించెను నా కొరకై ॥నా కొరకై॥

## 388. (701)

"నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకొనెను"గలతీ 2:20

పల్లవి: నా ప్రభు ప్రేమించెను (2)
నన్ను ప్రియుడైన క్రీస్తు ప్రేమించెను
నాకై తానే అర్పించెను (2)

1. ప్రేమించెను నన్ను ప్రేమించెను – పరిమళ సువాసన ప్రభువాయెను
యెహోవా సన్నిధిలో అర్పించెను (2) మహాబలి గావించెను

2. శాశ్వత ప్రేమతో ప్రేమించెను సంఘమును క్రీస్తు ప్రేమించెను
దాని కొరకు క్రీస్తు సర్వమిచ్చెను తన ప్రాణమును అర్పించెను

3. మొదటాయనే నన్ను ప్రేమించెను తన్ను ప్రేమింపను నేర్పించెను
దేవుడే ప్రేమామయుడని తెల్పెను ప్రియముగ ప్రాయశ్చిత్తంబాయెను

4. లోకమును ఎంతో ప్రేమించెను కార్చెను రక్తము పాపులకై
కడిగెను నన్ను తన రక్తముతో నాకై మరణము సహించెను

5. ప్రభువా నిన్నే ప్రేమింతును నీ నామమునే ప్రేమింతును
నీ రక్షణ నాకు ప్రియమైనది నీ మందిరమున్ ప్రేమింతును

## 389. (23)

దా.కీర్తనలు 43:3-5

పల్లవి: నీ వెలుగు నీ సత్యము బయలుదేరనిమ్ము
దేవా.........నా...........దేవా ॥నీ వెలుగు॥

1. నాకు త్రోవ చూపునూ – అది నీ నివాస స్థలముకు
నన్ను తోడుకొని వచ్చును – దేవా నా దేవా ॥నీ వెలుగు॥

2. అప్పుడు నీకు సితారతో – స్తుతి గీతము చెల్లింతును
ఓ...... హోసన్నా....హోసన్నా......దేవా నా దేవా ॥నీ వెలుగు॥

3. ఏల క్రుంగిపోతివి –భీతిన్ విడు నా ప్రాణమా
ప్రీతిన్ ప్రభుని గనుమా – దేవా నా దేవా ॥నీ వెలుగు॥

## 390. (722)

"..........ఆ పరిశుద్ధ పట్టణము....." ప్రకటన 21:2

పల్లవి: నూతనమైన యెరూషలేము పరిశుద్ధ పట్టణము
దానికి మనలను పాత్రుల జేసిన
మన ప్రభు యేసుకే వందన స్తుతులు

1. సమాధాన సంతోషము పరిపూర్ణముగా నిండియున్నది
శాంతిదాత యేసుప్రభువు యేలుచున్న రాజ్యములో

మనలను పాలివారిగ జేసిన రారాజునకే స్తోత్రములు ॥నూతన॥

2. మన పాపములను క్షమియించెనుగా కల్వరి సిలువ రక్తముద్వారా
తన పరిశుద్ధతయందు మనల పాలివారినిగ జేసె
మహిమ పూర్ణుడ మా దేవా మనసార నిను పాడెదను ॥నూతన॥

3. పరిశుద్ధ పట్టణము యెంతో సౌందర్యము కలిగియున్నది
భర్తకొరకు సిద్ధపడిన పెండ్లి కుమార్తెగ నుండెనుగా
తన వధువుగా జేసిన ప్రభుకే స్తుతిచెల్లించెదము నిరతం॥నూతన॥

4. దేవుడే మనతో నివసించును – కాపురముండును మనతో నిత్యము
దేవుడే మనకు తోడై యుండి – నడుపును మనల పరమునకు
మనలను ప్రేమించిన ప్రభునే ఆరాధించి మ్రొక్కెదము ॥నూతన॥

5. మన కన్నుల ప్రతి భాష్పములను తుడిచివేయును మన ప్రభుయేసు
మరణము దుఃఖము వేదనయుండదు పరిశుద్ధ నగరములో
మరణము లోకము సాతానున్ – గెలిచిన ప్రభునే పూజింతుము

### 391. (97)

"మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక ...."1 పేతురు 1:3

పల్లవి: పరమ పవిత్ర స్వర్గపిత – జై ప్రభు జై ప్రభు – సర్వ సదా
యుగయుగములకు – రక్షకుడా – మమ్ములను రక్షించితివి
జీవుండ ప్రభు పాపుల రక్షకా – జై ప్రభు

1. ప్రేమరూపి నీవే – నన్ను ప్రేమించితివి
శ్రమలను పొందితివి – నీ ప్రేమ మూలమున॥మమ్ము॥

2. ప్రాణమిడి సిలువన్ – నన్ను రక్షించితివి
పాపము తీసితివి – నీ కృప రక్షించితివి ॥మమ్ము॥

3. శత్రు సైతానున్ – ఓడించితి వీవు
నీ మరణము వలన – విమోచించితివి ॥మమ్ము॥

4. శక్తిగలవాడా – చావున్ గెల్చితివి
శక్తితో లేచితివి – తండ్రితో కలిపితివి ॥మమ్ము॥

5. ప్రేమగల ప్రభువా – మరల వచ్చెదవు
శ్రమలను తొలగించి – నను చేర్చుకొందువు ॥మమ్ము॥

6. ప్రవాహములోన – ప్రభు నేనుండినను
నిన్ను బట్టి నే – క్షేమముగా నుందున్ ॥మమ్ము॥

7. జై జై యని పాడుడి – యేసునకే మహిమ
జై జై హల్లెలూయా – జై జై హల్లెలూయా ॥మమ్ము॥

### 392. (156)

"ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగునట్లు" ఫిలిప్పీ 2:10

పల్లవి: ప్రభువా నీదు ఘననామమున్ మేము పొగడిపాడ హృదయముప్పొంగెనే – యేసు
ప్రియుడా నీదు పాద సన్నిధి చేర –లో నీదు ప్రేమ అధికంబాయనే ॥యేసు॥

1. ఇహపరము పొగడునట్టి ఘననామమే ప్రేమ సత్యములు మారని నీ ఘననామమే
శ్రమలన్ని బాపునట్టి ఘననామమే భక్తులెల్ల వేళ పొగడిపాడు ఘననామమే ॥యేసు॥

2. కీడునంత తొలగించు ఘననామమే వెదకువారికెల్ల ఔషధమా ఘననామమే
సకల మేళ్ళనిచ్చునట్టి ఘననామమే ఈ ధరణి ప్రజలు కొనియాడు ఘననామమే ॥యేసు॥

3. అపవాదిని తరిమినట్టి ఘననామమే మమ్ము ప్రేమతోడ కౌగలించే ఘననామమే
పరిశుద్ధులు పొగడునట్టి ఘననామమే పరిశుద్ధుల పరమున జేర్చు ఘననామమే ॥యేసు॥

### 393. (110)

"కీర్తనలు పాడుచు ఆయన పేరిట సంతోషగానము చేయుదము' కీర్తన 95:2

పల్లవి: ప్రభో నీదు మహిమను పాడి నిను స్తుతించుచున్నాము

1. మాదు హృదయ కానుకలను – సమర్పించుచున్నాము ॥ప్రభో॥
2. యేసు సుందర శీలము గల్గి – నీ సన్నిధి కేతెంచితిమి ॥ప్రభో॥
3. నీ దివ్య వాక్య బలముచే – నూతన జీవము నొందితిమి ॥ప్రభో॥
4. నీ వాక్యము నే చాటించుటకు –నొసగుము సోదర ప్రేమను॥ప్రభో॥

### 394. (104)

"నీ పేరు పోయబడిన పరిమళ తైలముతో సమానము" పరమగీతం 1:2

పల్లవి: మధుర మధురము యేసు నామం....2 స్తుతికి యోగ్యము ప్రభుని నామం....2
మధుర మధురము యేసు నామం మధుర యేసుని నామం

1. స్వర్గము వీడి – జగమున కరిగి – 2
సిలువలో రక్తము – చిందించెను –2 ॥మధుర॥

2. సిలువపై సైతానును ఓడించి
తొలగించెను నరక శిక్షను ॥మధుర॥

3. పాపులకు విమోచన మొసగి
నేర్పుగ తండ్రితో నైక్యము చేసెన్ ॥మధుర॥

4. రక్తముచే మమ్ము శుద్ధుల జేసెన్
దేవుని పుత్రులుగా మమ్ము మార్చెన్ ॥మధుర॥

5. ఆత్మలో వారసులుగ మమ్ము జేసెన్
దేవుని మందిరముగ నిర్మించెన్ ॥మధుర॥

**395. (714)** "సర్వమును ఆయనయందు సృజింపబడెను" కొలస్సీ 1:16

పల్లవి: మహాసామర్ధ్యా ఓ యేసు బహు విశాలుడవు నీవు
ప్రేమ పూర్ణుడా నిన్ను మనస్సార స్తుతించెదను

1. ప్రభు నీవే నాదు జీవము నేను పూర్తిగా మృతుడను
దాచబడితిని నీయందు స్థిరపరచితివి నన్ను
ప్రత్యక్షమై మహిమయందు ప్రభు నిన్ను స్తుతించెదను ॥మహా॥

2. సర్వశ్రేష్ఠుండా ప్రభువా సర్వ ప్రధానుండవు నీవే
నీదు చిత్తం నెరవేర్చుకో నీదు ప్రభుత్వమందున్నాను
నీవే శిరోమణివి ప్రభో ఆర్భాటించి స్తుతించెదను ॥మహా॥

3. నాయందున్న ప్రభువా నీవే శుభ నిరీక్షణయైతివి
వేగ వచ్చుచున్నావని నా ఆశ అధికంబగుచుండె
సంధింతు ప్రభు నిన్ను మహా సంతోషస్తుతుల నర్పించి ॥మహా॥

4. ప్రభు నీవే విజయుండవు మరణమున్ జయించితివి
సర్వశక్తి అధికారంబుల్ నీదు వశమందున్నవి
నిన్ను బట్టి జయించెదను దీనుడనై భజించెదను ॥మహా॥

**396. (351)** "ఆయన యెరూషలేములోనికి వచ్చినప్పుడు........." మత్తయి 21:10

పల్లవి: యెరూషలేము గుమ్మములారా రాజును లోనికి రానిమ్ము
చిరునవ్వుతో ప్రభుయేసుని నేడే ఆహ్వానించుము

1. విజయుడై వచ్చుచున్నాడు శత్రు సాతానును ఓడించి
ఖర్జూర మట్టలు వస్త్రములెందుకు
మీ హృదయములను పరువుడి ॥యెరూషలేము॥

2. అభ్యంతర పరచకుము పిల్లలు, వృద్ధులు, యౌవనులన్
ప్రభుని విజయమునందు వారిని
స్తుతిస్తోత్రములు పాడనిమ్ము॥యెరూషలేము॥

3. నీ దుష్టక్రియలను బట్టి ప్రభుని దయను త్రోసెదవా
పరమ రాజును హృదయ మందిరమున
నేడే రానిమ్ము స్నేహితుడా ॥యెరూషలేము॥

4. నిన్ను దర్శించుటకే ప్రభు నీ చెంతకు వచ్చెనుగా
గాయపడిన హస్తమును చాచి
నీ మదిలో చోటిమ్మనెను ॥యెరూషలేము॥

5. పశ్చాత్తాపము నొందుము నేడే నీ పాపము లొప్పుకొనుము
జీవము రక్షణ శాంతి నొసగును
ఆయనే ప్రభువు శ్లాఘించుము ॥యెరూషలేము॥

**397. (68)**

దా.కీర్తనలు 149

పల్లవి: యెహోవాకు స్తుతులు పాడండి – మీరు సమాజములో ప్రభు ప్రశంస పాడి
సభలో పాడండి మీరు యెహోవాకు

1. ఇశ్రాయేలు తమ సృష్టికర్తను – సీయోను వాసులు తమ రాజును
స్మరియించుకొని సంతోషింతురు
నాట్యమాడి తన స్తుతి పాడండి – మీరు ॥యెహోవాకు॥

2. తంబురతోను సితారతోను – తనను గూర్చి గానము చేసి
దేవుని ప్రేమరసమును గ్రోలి
పావనాలంకారమును బొంది – మీరు ॥యెహోవాకు॥

3. భక్తులు ఘనులై హర్షింతురు – ఉత్సాహమున ఉప్పొంగెదరు
పడకల మీద ప్రభువును కోరి
పాడి పాడి ప్రభువును దలచెదరు – మీరు ॥యెహోవాకు॥

4. అన్య జనులను శిక్షించుటకు – రాజులగొలుసుతో బంధించుటకు
రెండంచుల ఖడ్గమును ధరించిరి
దైవభక్తులకు ఘనతయునిదే – మీరు॥యెహోవాకు॥

**398. (180)** "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక..." ఎఫెసీ 1:3-9

పల్లవి: స్తుతియింతుము – స్తోత్రింతుము
పావనుడగు మా – పరమ తండ్రిని

1. నీ నామము ఋజువాయే – నీ ప్రజలలో దేవా
వర్ణింప మా తరమా – మహిమ గలిగిన నీ నామమును ॥స్తుతి॥

2. మా ప్రభువా మా కొరకై – సిలువలో సమసితివి
మాదు రక్షణ కొరకై – రక్తమును కార్చిన రక్షకుడా ॥స్తుతి॥

3. మా ప్రభువైన యేసుని – పరిశుద్ధాత్మ ప్రియుని
ప్రియమగు కాపరులన్ – ప్రియమార మా కొసగిన తండ్రి ॥స్తుతి॥

4. పరిశుద్ధ జనముగా – నిర్దోష ప్రజలనుగా
పరలోక తనయులుగా – పరమ కృపతో మార్చిన దేవా॥స్తుతి॥

5. సంపూర్ణ జ్ఞానమును – పూర్ణ వివేచనమును
పరిపూర్ణంబుగ కలుగ – పరిపూర్ణ కృపనిచ్చిన తండ్రి ॥స్తుతి॥

6. ప్రభుయేసు క్రీస్తులో– పరలోక విషయములో
ప్రతి యాశీర్వాదములన్ – ప్రాపుగ నొసగిన పరమ తండ్రి ॥స్తుతి॥

7. ఎల్లరిలో జీవజలం – కొల్లగ పారునట్లు
జీవంబు నిచ్చితివి – జీవాధిపతి హల్లెలూయ ॥స్తుతి॥

**399. (73)**

దా. కీర్తనలు 126

పల్లవి: సీయోనుకు తిరిగి ప్రభువు వారిని రప్పించినపుడు
మనము కలలను కనిన వారివలె నుంటిమిగా

1. అప్పుడు నోటినిండ నవ్వుండెనుగా మనకు
అందుకే మన నాలుక ఆనంద గానముతో నిండె ॥సీయోను॥

2. యెహోవా వీరికొరకు గొప్ప కార్యములు జేసె
అన్య జనులెల్లరు చెప్పుకొనుచుండిరిగా ॥సీయోను॥

3. ఘనకార్యంబులను యెన్నో యెహోవా చేసె మనకు
మనమందరము యెంతో ఆనందభరితులమైతిమి ॥సీయోను॥

4. దక్షిణ దేశములో నదులు పారునట్లుగా
దయతో చెరలోనున్న మా జనులను రప్పించుము ప్రభువా

5. పిడికెడు విత్తనములు పట్టుకొని పోవువాడు
పంటను కోయును ముదముగ కన్నీటితో విత్తువాడు ॥సీయోను॥

6. ఎన్నో ప్రయాసములతో సమకూర్చును పంటంతటిని
సంతోషగానము చేయుచు పనల మోసికొని వచ్చును ॥సీయోను॥

**400. (359)**

"దేవా పాపినైన నన్ను కరుణించుము" లూకా 18:13

పల్లవి: కనికరించి నన్ను రక్షించు మేసయ్యా

1. పాపములోనే జన్మించినాను
పాపములోనే – జీవించినాను ॥కనికరించి॥

2. పాపము చేసితి – మాటలతోను
పాపము చేసితి – యోచనలోను ॥కనికరించి॥

3. గర్వముతో జీవి –తము గడిపితిని
హృదయమును కఠి – నము చేసికొంటి ॥కనికరించి॥

4. యేసు ప్రభూ కష్ట – ముసు సహించితివి
నా కొఱకు రక్త – ము కార్చినావు ॥కనికరించి॥

5. తెలిచితి నా యెద – విశ్వాసముతో
యేసుని రక్తము నంగీకరించితి
యేసూ నీ రక్తమందు రక్షణ పొందితి ॥కనికరించి॥

## 401. (375)

"సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారి" దానియేలు 4:26

పల్లవి: పరిశుద్ధ శ్రీ యేసువే – పరలోక రాజు మురియుచు నే పూజింతును – నిరతము

అ॥ప॥: పరలోక మహిమ నుండి – నరుల రాజ్యములలో నిరతము తన పాలనము జరిగించుచున్న రాజు

1. పెనూయేలు పోరాటంబున – పోనివ్వనంచు పెనుగునందున యాకోబు – వినయమున
నన్ను దీవించు తండ్రీ – నిన్ను నే విడువనంచు కన్నీటితో వేడగా – ఘనత ఇశ్రాయేలనియె ॥పరి॥

2. ఈ దినమున నుండి – పదిలముగ ముదముగ దీవింతుననెన్ – ఆదరణ కర్త
తుదిమందిర పునాదిపై – కదలక నిలుచువారిన్ కదలని నా పునాది – యూదాగోత్ర సింహంబు ॥పరి॥

3. సీయోనులో నుండి – ప్రియుడైన యేసు కాయుచు నిను దీవించును – ఆయన త్రోవన్
పాయక నిన్నెప్పుడు – పరిపాలించు చుండును రయమున నిన్ను జేరి – సాయంబు చేయుచుండున్॥పరి॥

4. జయించుచున్న వానికి – మరుగైన మన్నా ప్రియముగ భుజియింపనిచ్చున్ – జయశాలి
వ్రాయబడిన క్రొత్తనామ మున్నట్టి తెల్ల రాయినొసంగి వాని భయము తొలగించు జయము ॥పరి॥

5. నడిపించుచుండి నిత్యము – తన దృష్టి నిలిపి విడువకుండగ నీ ప్రభు – కడవరకు
ఎడతెగని తనదు ప్రేమ – కనుపరచి తృప్తిపరచి చెడుగునెల్లను బాపి – తన యడుగు జాడలలో॥పరి॥

6. బలము నారోపించుము – బలమిచ్చు ప్రభువు సిలువలో నీకై సమసెను – సీయోను
గెలిచె సమాధినుండి – బలముతో తిరిగిలేచె ఎల్ల మేలుల తలచి – హల్లెలూయ పాడెదము ॥పరి॥

## 402. (424)

"రక్షణ బావులు" యెషయా 12:3

1. బలవంతుడేసు మహిమ – పాడి వీలగునే వివరింప
కల్వరి రక్షణ విలువ ఎల్లరికిని దొరుకును

పల్లవి: హా! రక్షణంపు బావులెల్లను అంతులేని లోతుగలవి
ఎండిపోవు ఎన్నడైనను చేదికొందు మెన్నడందున

2. నీళ్ళ లేని శ్రమయెంతయో – దీని నాలోచించరే యెవ్వరు
విలువైన ప్రభుని మాటలను – ఆలకించి యంగీకరించు

3. ఉప్పునీళ్ళ బావులున్నను – ఇక ఉపయోగము యుండదు
తప్పులన్ని త్రోసివేయుము అప్పుడే యానందమబ్బును

4. కలహముల మావివేతుము మంచి – జలముల త్రాగి యానందింతుం
ఎల్లర మేకమౌదము తొలగద్రోసి యద్దులన్నియు

5. జీవజలముల త్రాగినవారు – మీరు దేవుని సాక్షులై యుండుడి
భువినెందరో దప్పిగొన్నారు – త్రోవ జూపుడి వారికి

## 403. (195)

"ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" కీర్తనలు 103:2

పల్లవి: శ్రీ యేసునాధుని శిరసావహించి శిష్యులమేసును ఘనపరచెదము

1. పాపుల రక్షింప నవనికి వచ్చెను
ఏపుగా కౌగలించి సన్నుతించెదము ॥శ్రీ యేసు॥

2. డెంద మేసునిచేత హర్షము బొందె
అందమగు యేసును స్తుతించెదము ॥శ్రీ యేసు॥

3. పాపకూపమునుండి ఎత్తి రక్షించెను
భీకర ధ్వనితోడ భజియించెదము ॥శ్రీ యేసు॥

4. మరణపు ముల్లును విరచి జయించిన
కరుణాబ్ధి యేసుని స్మరియించెదము ॥శ్రీ యేసు॥

5. దూరస్తులగు వారలను చెంత చేర్చెను
నిరతము యేసును సన్నుతించెదము ॥శ్రీ యేసు॥

6. రక్తితో హల్లెలూయ ఆనందముతో పాడి
శక్తిగల యేసును స్తుతియించెదము ॥శ్రీ యేసు॥

## 404.

పల్లవి: సంతోషం పొంగింది – సంతోషం పొంగింది సంతోషం పొంగి పొర్లింది – హల్లెలూయ
యేసు నన్ను రక్షించెన్ – నా పాపం కడిగెన్ సంతోషం పొంగి పొర్లింది

1. త్రోవ తప్పి తిరుగుచుంటిని – మరి త్రోవలోనే పడియుంటిని
ఆయన నన్ను కరుణించెన్ – తానే నన్ను రక్షించెన్
యింత మంచి యేసు నాకు సొంతమాయెనే ॥సంతో॥

2. క్రీస్తు రక్తముతో నన్ను కడిగెన్ – నా పాపమంతా తొలగిపోయెను
నాలో యేసు వచ్చెను – నన్ను శుద్ధి చేసెను
యింత మంచి క్రీస్తు నాకు సొంతమాయెనే ॥సంతో॥

3. నా రక్షణకర్త యేసుప్రభువే – ఆ రక్షణలో సాగిపోదును
అటుఇటు చూడక సిలువవైపు చూచుచు
యింత మంచి యేసు నాకు కాపరి ఆయెనే ॥సంతో॥

4. మారుమనస్సులేని ప్రజలు – పాతాళమందు ప్రలాపింతురు
నేను పరమందున క్రొత్తగీతం పాడుదున్
యింతమంచి యేసు నాకు సొంతమాయెనే ॥సంతో॥

5. నాదు ఆత్మతో సత్యముతో నా ప్రభువునే స్తుతియించెదన్
ఘనత ప్రభావముల్ మహిమలాయనకే
యింత మంచి యేసు నాకు దేవుడాయెనే ॥సంతో॥

**405. (3)**

దా.కీర్తనలు 8

పల్లవి: యెహోవా నా ప్రభువా భూమి ఆకాశములో మహిమ గల నీ నామము గొప్పది

1. పగతీర్చుకొను శత్రువును మాన్పివేయ బాలుర స్తుతి స్తోత్రములతో
స్థాపించితివి నీవొక దుర్గము నే దాగునట్లు ఆశ్రయదుర్గము ॥యెహో॥

2. నీ చేతి పనియైన ఆకాశమును చంద్ర నక్షత్రముల నే చూడగా
వాని దర్శించి జ్ఞాపకము చేయ మానవుండు ఏ పాటివాడు ॥యెహో॥

3. నీకంటే మానవుని కొంచెముగా తక్కువ వానిగా చేసితివి
మహిమ ప్రభావ కిరీటమును వానికి ధరింపజేసితివి ॥యెహో॥

4. అడవి మృగములు ఆకాశ పక్షులు సముద్ర మత్స్యములు పశువులు
వాని పాదముల క్రిందనుంచి అధికారము వానికిచ్చితివి ॥యెహో॥

5. నీ నామము మా ప్రభువా యెహోవా ఎంతో ఘనత ప్రభావము గలది
ఆ నామమును బట్టి మాకిచ్చితివి నీ రూపమును మాకు హల్లెలూయ ॥యెహో॥

**406. (12)**

దా.కీర్తనలు 24:1-10

పల్లవి: భూమియు దాని సంపూర్ణత లోకము
దాని నివాసు లెహోవావే

1. ఆయన సముద్రముమీద దానికి పునాది వేసెను
ప్రవాహజలములమీద దానిని స్థిరపరచెను ॥భూమి॥

2. యెహోవా పర్వతములకు నెక్కదగినవాడెవ్వడు
యెహోవా పరిశుద్ధస్థలములో నిలువదగినవాడెవ్వడు ॥భూమి॥

3. వ్యర్థమైన దానియందు మనస్సు పెట్టకయు
నిర్దోషచేతులు శుద్ధహృదయము కలిగినవాడే ॥భూమి॥

4. నిన్నాశ్రయించి నీ సన్నిధిని - వెదకెడివాడు
వాడాశీర్వాదము నీతి - మత్వము నొందును ॥భూమి॥

5. పురాతన గుమ్మములారా తలుపులారా మీరు
మహిమగల రాజు ప్రవేశార్థమై మిమ్మును లేవనెత్తుకొనుడి ॥భూమి॥

6. మహిమగల యీ రాజెవడు బలశౌర్యముగల ప్రభువే
యుద్ధశూరుడైన యెహోవా పరాక్రమముగల ప్రభువే ॥భూమి॥

7. మహిమగల యీ రాజెవడు సైన్యముల యెహోవాయే
ఆయనే యీ మహిమగల రాజు హల్లెలూయా ఆమేన్ ॥భూమి॥

**407.** (15)

దా.కీ 30

పల్లవి: యెహోవా మా దేవా నిత్యము – నేను నిన్ను స్తుతియించెద
హల్లెలూయ – హల్లెలూయ – హల్లెలూయ – హల్లెలూయ

1. యెహోవా నా శత్రువులను – నా పై సంతోషింపనీయక
నీవు నన్నుద్ధరించినందుకై నేను – నిన్ను కొనియాడుచున్నాను

2. నేను నీకు మొరపెట్టగా – నీవు నన్ స్వస్థపరచితివి
పరిశుద్ధ జ్ఞాపకార్థ నామమును బట్టి – భక్తులారా ప్రభున్ కీర్తించుడి

3. యెహోవా పాతళములో నుండి – నా ప్రాణము లేవదీసితివి
నేను సమాధిలోకి దిగకుండగ – నీవు నన్ను బ్రతికించితివి

4. ఆయన కోపము నిమిషమే – దయ ఆయుష్కాలముండును
ఏడ్పు వచ్చి రాత్రియుండిన ఉదయ – మున సంతోషము కలుగును

5. నే నెన్నడు కదలనని నా – క్షేమ కాలమున తలచితి
యెహోవా దయ కలిగి నీవే నా – పర్వతము స్థిరపరచితివి

6. నీ ముఖము నీవు దాచిన – యపుడు నేను క్షోభిల్లితి
యెహోవా నీకే మొర పెట్టితిని – నా ప్రభువును బ్రతిమాలుకొంటిని

7. నేను సమాధిలోకి దిగిన – నా ప్రాణము వలన లాభమా
మన్ను నిన్ను స్తుతించునా? నీ సత్యమును గూర్చి అది వివరించునా

8. నా అంగలార్పును నీవేగా – నాట్యముగా మార్చియుంటివి
నా గోనెపట్ట విడిపించి సంతోష – వస్త్రము ధరింప జేసితివి

**408. (48)**

దా.కీర్తనలు 103:1-22

పల్లవి: స్తుతియించు – ప్రభున్ స్తుతియించు – నీవు నా ప్రాణమా – నా సమస్తమా

1. ఆయన చేసిన ఉపకారములలో నా ప్రాణమా నీవు మరువకుమా – దేనిన్ – నా
నీ దేవుని నీవు మరువకుమా ॥నీవు॥

2. నీ దోషములను మన్నించి వేసి నీ రోగముల నన్నింటిని – ప్రభు – నీ
కుదిర్చి వేయుచున్నాడు ॥నీవు॥

3. నా ప్రాణమును సమాధి నుండి విమోచించిన వాడని – ప్రభు – విమో
కరుణా కిరీటము నియ్యన్ ॥నీవు॥

4. పక్షిరాజు యవ్వనము వలె నూతన యవ్వన ముండునట్లు – నీకు – నూతన
మేలుతో తృప్తిపరచును ॥నీవు॥

5. ధీర్ఘశాంతుడు దయగల దేవుడు ఎల్లప్పుడు వ్యాజ్యమాడడు – నీతో – ఎల్లప్పుడు
ప్రతీకారము చేయడు ॥నీవు॥

6. భూమికంటె ఎంత ఆకాశమెత్తో భక్తుల యెడల కృపనంత – తన – భక్తుల
అధికముగా చేసియున్నాడు ॥నీవు॥

7. పడమటికి తూర్పెంత యెడమో పాపములకును మనకంత – మన – పాప
యెడము గలుగc జేసెను ॥నీవు॥

8. తండ్రి తన కుమారుని యెడల జాలిపడునట్లు యెహోవా – బహు – జాలి
భక్తులపై జాలిపడును ॥నీవు॥

9. మంటివాడవని ఆయన యెరుగున్ నిర్మింపబడిన విధమెరుగున్ – నీవు – నిర్మి
నీ దేవుడు నిన్ను నెరుగును ॥నీవు॥

10. దేవదూతలారా దైవభక్తులారా యెహోవా మహాసైన్యములారా – ఓ – యెహోవా
హల్లెలూయ పాట పాడుడి ॥నీవు॥

**409** **(62)**

1. యెహోవయే దయాదాక్షిణ్యములు కలిగినవాడు
ధీర్ఘశాంతము కృపాతిశయము కలిగినవాడు

పల్లవి: యెహోవా అందరికిని మహోపకారుండు
ఆయన కనికర మాయన పనులపై నున్నది

2. కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నవి నీ క్రియలు
నీ భక్తులందరు నిన్ను స్తుతించెదరు గాక ॥యెహో॥

3. నీ భక్తులు నీ ప్రభావమును మానవులకు దెల్పెదరు
నీ శౌర్యమును గూర్చి నీ భక్తులు పల్కెదరు ॥యెహో॥

4. నీ రాజ్యము శాశ్వత రాజ్యమని తెల్పెదరు
నీ రాజ్య పరిపాలన తరతరములు నిలుచును ॥యెహో॥

5. యెహోవా పడినవారినెల్ల నుద్ధరించును
కృంగిపోయిన వారినెల్లర లేవనెత్తును॥యెహో॥

6. సర్వజీవుల కన్నులు నీవైపు చూచుచున్నవి
తగినట్టి వేళ నీవు వారికి ఆహారమిత్తువు ॥యెహో॥

7. యెహోవా దేవా నీ గుప్పిలిని నిత్యము విప్పి
ప్రతి జీవి కోరిక నెల్లను తృప్తిపరచుచున్నావు ॥యెహో॥

**410. (77)**“నేను సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని” 1 కొరింథీ 2:2

పల్లవి: కల్వరిలోని శ్రేష్ఠుడా – కరుణా భరిత సింహమా
కన్ను భ్రమించు ప్రభువా – సిలువలోని మిత్రుడా

1. స్తుతికి పాత్రుండగువాడా – దూతలతో వేంచేయువాడా
సుదతి మరియ పుత్రుడా – సిలువలోని మిత్రుడా ॥కల్వరి॥

2. పాపులకై వచ్చినవాడా – ప్రేమ గల్గిన రక్షకుడా
పాదములపై బడితిమి – సిలువలోని మిత్రుడా ॥కల్వరి॥

3. దీవెనల నిచ్చుటకై – వసుధ కేతెంచినవాడా
నీవే సుంకరు లాప్తుడవు – సిలువలోని మిత్రుడా ॥కల్వరి॥

4. అయిదు రొట్టెలు మరి రెండు – చేపలతో నైదు వేల
జనుల పోషించిన తండ్రి – సిలువలోని మిత్రుడా ॥కల్వరి॥

5. నీళ్ళను రసముగ మార్చితివి – నీళ్లమీద నడిచితివి
మేళ్ల నొసగు మా దాతా – సిలువలోని మిత్రుడా ॥కల్వరి॥

6. రోగుల బాగుచేయువాడా – గ్రుడ్డికి నేత్రము లిచ్చితివి
అనాథుల నాయకుడా – సిలువలోని మిత్రుడా॥కల్వరి॥

7. హల్లెలూయా కర్తుడా – యెల్లరు కొనియాడువాడా
బలముతో వచ్చువాడా – సిలువలోని మిత్రుడా ॥కల్వరి॥

**అ**

**411. (94)** “అతడు అతి కాంక్షణీయుడు – ఇతడే నా ప్రియుడు,ఇతడే నా స్నేహితుడు” పరమ గీతము 5:16

పల్లవి: శరణం, శరణం, శరణం దేవా – కరుణనాథుడా కరుణ నాథుడా – ఈ తరుణమే ప్రభో ॥శరణం॥

1. పాపరహిత దేవకుమారా – శాపవాహకా శాపవాహకా – నిత్య కోప రహితుడా ॥శరణం॥
2. పరిపూర్ణ దేవుడా – నరావతారుడా నరావతారుడా – మా యేసు నాథుడా ॥శరణం॥
3. దయామయుండ క్రీస్తుయేసు – దాక్షిణ్య ప్రభువా దాక్షిణ్య ప్రభువా – బాహుళ్య దేవుడా ॥శరణం॥
4. నమ్మదగిన లోక రక్షకా – సర్వోపకారుడా సర్వోపకారుడా – సర్వశక్తిమంతుడా ॥శరణం॥
5. సాత్వికుండా – సర్వజనుల కాంక్షణీయుడా కాంక్షణీయుడా – వాత్సల్య దేవుడా ॥శరణం॥
6. రిక్తుడై తగ్గించుకొనిన – వినయపూర్ణుడా వినయపూర్ణుడా – మముగాచు దేవుడా ॥శరణం।
7. సత్యవంతుడవు – మాదు నిత్యదేవుడా నిత్యదేవుడా – మా మంచి బోధకుడా ॥శరణం॥
8. సర్వలోక సృష్టికర్త – సత్యదేవుడా సత్యదేవుడా – మా నిత్యజీవమా ॥శరణం॥
9. ఎల్లరిలో శ్రేష్ఠుడా – మా వల్లభుండవు వల్లభుండవు హల్లెలూయ పాడెదం ॥శరణం॥

## 412. (122)

"విజయము కలుగునట్లుగా మరణము మ్రింగబడెను" 1కొరింథీ 15:54

పల్లవి: జై ప్రభు యేసు – జై ఘన దేవా జై ప్రభు జై జై రాజా – జై ప్రభు జై జై రాజా

1. పాప కూపములో – పడి చెడి యుండగా గొప్ప రక్షణనిచ్చి – దరిచేర్చిన ॥జై॥
2. విలువైన రక్తము – సిలువలో కార్చి కలుషాత్ముని – నీవు – కడిగితివే ॥జై॥
3. నా శైలమై యేసు – నన్నావరించగా యే శోధనైన గెల్చునా? ॥జై॥
4. కడు భీకరమగు – తుఫానులలో విడువక జయముగా – నడుపుచున్న ॥జై॥
5. పసితనము నుండి – ముదిమి వరకు విసుగక ఎత్తు – కొను రక్షకా ॥జై॥
6. సమృద్ధుడు యేసు – సహాయుడాయే ఓ మృత్యువా! నీ ముల్లెక్కడ? ॥జై॥
7. సమాధి గెలిచిన విజయుడుండగ సమాధి! నీకు జయమగునా? ॥జై॥

## 413. (136)

"నేను సర్వశక్తిగల దేవుడను" ఆది.కాం 17:1

పల్లవి: ఆద్యంత రహిత ప్రభువా రాజులకు రాజా ప్రభు యేసూ నీవే సదా

1. ఆది జనకుడు ఏదెను తోటలో – శోధనలో పడి వేధించినపుడు
ఆశలన్ని అడియాశలుగా జేసె – అధములను నీవు ఆదరింతువు
అమృతమూర్తి నీవే ప్రభూ! సాటి నీకెవరు? ॥ఆద్యంత॥

2. స్థానము విడచి తన మహిమ విడచి అనుదినము నిను దూషించువైరి
ప్రధానత్వమును పాడుచేసికొని – నీ ప్రభుత్వమున్ నిరాకరించిన
నీచున్ ప్రేమించితివి – ప్రభూ – సాటి – నీకెవరు? ॥ఆద్యంత॥

3. పిలిచితివి ఇశ్రాయేలు సంతతిని – వేలకొలది వాగ్దానములతో
కలిమియందున కలతలందున –తొలగిపోయిన తల్లడిల్లిన
చల్లగ కాచితివి – ప్రభూ – సాటి నీకెవరు? ॥ఆద్యంత॥

4. రాజ్యమేలిరి రారాజులెందరో – రాజనగరుల రత్నాల సిరులతో
రాజ్యకాంక్షతో రణములు సలిపిరి రధములను చూచి సదయున్ మరచిన?
నిత్య సాత్వీకుడవు ప్రభూ – సాటినీకెవరు? ॥ఆద్యంత॥

5. పరమ జనకుని పలు వాక్కు లెన్నియో ధరను ప్రజలకు ప్రవచించు కొరకై
నిర్ణయించితివి దైవజనులను – పేరాశ కలిగి పెడత్రోవ నడచిన
కరుణించితివి వారిన్ – ప్రభూ – సాటి నీకెవరు? ॥ఆద్యంత॥

6. పాడెదన్ ప్రభూ నీ ప్రేమ గీతమ్ పడిచెడిన నన్ను ప్రేమించితివని
కడిగితివి ప్రభు – కలుషము నెల్ల – విడచిన నేను నీ జాడలన్నియు
నడిపించె నావికుడ – ప్రభూ సాటి నీకెవరు? ॥ఆద్యంత॥

**414. (139)**

"సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును" హెబ్రీ 2:12

1. రక్షకుని విచిత్ర ప్రేమన్ – పాడుచుందు నెప్పుడున్ క్రూర సిల్వమీద మృతినొంది నన్ విమోచించెన్

పల్లవి: పాడుడి రక్షకుని గూర్చి రక్తముతో కొనియె నన్ సిల్వపై రక్షణ ముద్రించి పాప అప్పును తీర్చెను

2. తెల్పుదున్ విచిత్ర కథన్ – పాడైన నా స్థితిని కాచి కృపా ప్రేమతోడ – నన్ను విమోచించెను ॥పాడు॥

3. ప్రియ రక్షకుని పాడి – జయశక్తి తెల్పుదున్ పాపమృతి పాతాళము – పై విజయమిచ్చెను ॥పాడు॥

4. నా రక్షకుని పరమ పాడి – ప్రేమగూర్చి పాడుదున్ చావు నుండి జీవమునకు – తెచ్చె దైవసుతుడు॥పాడు॥

**415. (142)** "వివాహ దినమున అతని తల్లి అతనికి పెట్టిన కిరీటము చూడుడి;
ఆ దినము అతనికి బహు సంతోషకరము" పరమ గీతము 3:11

1. భక్తులారా దుఃఖక్రాంతుడు – వచ్చె మహిమతోడ విజయుడుగాన మోక – రించుటకు పూజ్యుడు
మకుటము తలనుంచి – అభిషిక్తున్ జేయుడు – మకుటము

2. పరలోక మార్భటింప – దూతలారా కొల్వుడి సింహాసనమునందు రాజు – నభిషిక్తున్ చేయుడి
మకుటము తలనుంచి – రాజరికమీయుడి – మకుటము

3. పాపుల్ ముండ్ల మకుట మీయ – గరక్షితు లెల్లరు చుట్టు నిల్చి స్తుతిపాడి – యేసు పేరుపొందుడి
మకుటము తలనుంచి – జయము ప్రకటించుడి – మకుటము

4. యేసు మహోన్నతు డాయెన్ – హా! మహాసంతోషము ఆర్భటించు పాట ధ్వని – గొప్పగా స్తుతించుడి
మకుటము తలనుంచు – డీ రాజాధిరాజుకు – మకుటము

**416. (704)**

"ప్రభువును స్తుతించుడి" ప్రకటన 19:1

పల్లవి: అందరము ప్రభు నిన్ను కొనియాడెదము మహాత్ముండవు పరిశుద్ధుడవు
బలియైతివి లోకమును రక్షించుటకు

1. అపారము నీ బుద్ధిజ్ఞాన మెంతయో సామర్ధ్యుడవైన నీదు శక్తి గొప్పది
సర్వలోకము నీదు వశమందున్నది ॥అందరము॥

2. గొప్ప కార్యములు చేయు సర్వశక్తుడా అద్భుతములు చేయు దేవ నీవె ఘనుడవు
శత్రువులను అణచునట్టి విజయశాలివి ॥అందరము॥

3. బండవైన ప్రభు మమ్ము స్థిరపరచితివి నీదు మార్గములు యెంతో అగమ్యంబులు
కుతంత్రము లేదు నీలో నీతిమంతుడవు ॥అందరము॥

4. కృపాళుండవైన యేసు దయగల దేవా దయాకనికరములు గల దీర్ఘశాంతుడవు
వేల వేల తరములలో కృపను జూపెదవు ॥అందరము॥

5. క్షమించెదవు మానవుల పాపములెల్ల విరోధులకే ప్రేమ జూపు దయామయుడవు
పాపములను ద్వేషించెదు న్యాయవంతుడా ॥అందరము॥

**417.**

"నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము" కీర్తన 103:1

పల్లవి: ఓ యేసుప్రభువా నా రక్షకుడా – నిరతము నిన్నేఆరాధింతు
ఆత్మ సత్య అర్పణములతో – పాడెద నీకే హల్లెలూయా

1. నా పాప భారము నంత మోసి – నా నరక శిక్ష రద్దుచేసి
నను నీ సుతునిగ స్వీకరించి – నీతోనే పరమున దాచితివి
ఏమని వివరింతు నీ ప్రాణ త్యాగం–
ఏమని కీర్తింతు నీ సత్య కృపలు
హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ॥ఓ॥

2. నా దుష్ట హృదయము శుద్ధి చేసి – నా మనో నేత్రాలు వెలిగించితివి
నీ ఆత్మ, నీ జీవం, ముద్రలుంచి – నీ సంఘ అంగముగ చేసితివి
ఏమని వివరింతు నీ రక్త శక్తి –
ఏమని కీర్తింతు నీ ముక్తి మహిమ
హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ॥ఓ॥

3. శత్రువు శక్తిని కూలద్రోసి – పత్రపు చేవ్రాత తుడిచితివి
నీ విందు, విశ్రాంతి, క్రొత్తగీతం – నీ వెంట నడిచెద సువర్ణ వీధిన్
ఏమని వివరింతు నీ సర్వ శక్తి –
ఏమని కీర్తింతు నీ స్వర్గనగరు
హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ॥ఓ॥

4. ఏ దిక్కు దరిలేని బంధితుండ – నీ దారి చూపించి దరి చేర్చితివి
నీ మాట, నీ బాట ఊటలన్ని – ఈ మంటి ఘటములో పోసితివి
ఏమని వివరింతు నీ సిలువ ప్రేమ
ఏమని కీర్తింతు నీ మకుట మహిమ
హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ॥ఓ॥

5. నీ రత్న ధవళ వర్ణరూపం – పదివేలలో నున్న గుర్తింపవచ్చు
నీపేరు, నీ ప్రేమే తేనె ధార – నా జిహ్వకెంతో మధురాతి మధురం
నను చేర్చుకొన్న ప్రాణ ప్రియుడ
నాయందు నివసించు నా జీవజ్యోతి
హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ॥ఓ॥

6. మారని ప్రేమతో నన్ను పిలచి – తరగని కృపతో రక్షించితివి
నీ భక్తి, నీ ముక్తి, శక్తి తోడ – నా గిన్నె నిండి పొర్లుచున్నది
నీ పాద సన్నిధిలో, నీ ప్రజల మధ్య
నా హృదయస్తుతులనే క్రుమ్మరింతు
హల్లెలూయా హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ॥ఓ॥

## 418.

"యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా వున్నాడు" హెబ్రీ 13:8
"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" యోహాను 3:16

పల్లవి: యేసు స్వామికే – స్తుతి స్తోత్రము
చెల్లింతునయ్యా – యేసు స్వామికే
స్తుతి స్తోత్రము చెల్లింతునయ్యా యేసు స్వామికే

1. నిన్న, నేడు – రేపు మాపు ఉన్న దేవుడు
మాట తప్పని వాడు – మారని మన దేవుడు
మహిమోన్నతుడు – మమునేలు మారాజు
కారణజన్ముడు – కరుణామయుడు (2)
మమునుద్ధరించ – భువికేతెంచినాడు (2) ॥యేసు॥

2. లోకములోని – జనులందరిని – ప్రేమతో ప్రభు
పిలుచుచున్నవాడు – తన దరికి చేర్చువాడు
ప్రేమామయుడు – రక్షించు మన నాథుడు (2)
పాపులను క్షమియించి – పాపాలు కడిగి –2
పరలోకములో తావు దయచేయువాడు –2 ॥యేసు॥

## 419. (174)

"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను" కీర్తనలు 34:1

1. స్తోత్రము యేసునాథా నీకు సదా – స్తోత్రము యేసునాథా
స్తోత్రము చెల్లింతుము దాసులము – పిత్రపుత్రాత్మలకు

2. నేడు నీదు నామమందున – మేము – చేరి స్తుతించునట్లు
చేసిన కృపకై నీకే నిరతము – స్తోత్రము చేసెదము

3. నీదు రక్తధారచే కలిగిన – సజీవ నవమార్గము
దాసులము తండ్రి సన్నిధిచేరను – నిత్యము స్వాతంత్ర్యము

4. ఇట్టి ప్రభావమైన పదవిని – పురుగులమగు మాకు
ఇంత దయతోడ నిచ్చిన కృపమా –కెంతయు నాశ్చర్యము

5. దూతల సైన్యములు శృంగార – గీతముల నెప్పుడు
రాజాధిరాజా నీ స్తుతులు పాడుచు – నార్భటించుచుందురు

6. నీవు తప్ప మాకు పరమందున – వేరెవరు గలరు?
ఇద్దరయందు నీవు తప్ప మాకు ఆదరణ ఎవరు?

## 420. (193)

"తన సొంతకుమారుని...ఆయనతోపాటు సమస్తమును మనకెందుకనుగ్రహింపడు" రోమా 8:32

పల్లవి: ఓ జగద్రక్షకా విశ్వవిధాత – రక్షణ నొసగితివి
సర్వకృపలకు దాతవు నీవే – బలియైతివి మాకై

1. కృపద్వారా రక్షణ మా కొసగె – విశ్వాసము ద్వారానే
అపాత్రులమైనట్టి మాకు – యిది నీ వరమేగా ॥ఓ॥

2. పాపములో మేము మరణించినప్పుడు – వచ్చితివి యిలకు
ప్రభువా మేము నీ చెంతనుండ – జీవము నిచ్చితివి ॥ఓ॥

3. పాపభారముచే పడిచెడియున్న– మమ్మును గాంచితివి
కృప ద్వారానే మమ్మును పిలిచి శాంతిని వొసగితివి ॥ఓ॥

4. రక్షణ సందేశమును ప్రభువా ప్రచురము చేసితివి
రయముగ విశ్వసించిన మాకు ఆత్మను వొసగితివి ॥ఓ॥

5. మరుగైనవాటిని అజ్ఞానులకు బయలుపరచితివి
మర్మములను గ్రహియించుటకు జ్ఞానము నొసగితివి ॥ఓ॥

6. సేవను మాకు నిచ్చితివయ్యా యుగయుగముల వరకు
శక్తి మంతులమై నిను స్తుతియింప విజయము నొసగితివి ॥ఓ॥

## 421.

"యెహోవా తన కొరకు యాకోబును....తనకు స్వకీయ ధనముగా
ఇశ్రాయేలును ఏర్పరచుకొనెను" కీర్తన 135:4

పల్లవి:
యెహోవా సేవకులారా – ఆయనను స్తుతియించుడి (2) రక్షణనొందిన వారలారా – రక్షకు డేసుని స్తుతియించుడి (2)

1. మోసగాడైన యాకోబువలె – నే జీవించితిని.... (2) మరణమునకు పాత్రుడనై – దేవుని మరచితిని.... (2)
మరణమైన మన యేసుప్రభుని – మరువక స్తుతియింతును (2)

2. ఐగుప్తు ఫరో దాసత్వములో – ఇశ్రాయేలీయులు.... తనకు స్వకీయధనముగా – ఏర్పరచుకొనెను....
విడిపించిన యెహోవా దేవుని – విడువక స్తుతియింతును

3. ఆదాములో కోల్పోతిని – ఆత్మీయ జీవితము.... పాపమునకు పాత్రుడనై – ప్రభువును మరచితిని....
రక్షణనొసగిన మన యేసుని – రక్షణ పాత్రతో స్తుతియింతును

4. పాపములో జీవించుచున్న – ఘోరపాపిని కల్వరిలో ప్రేమజూపి – నన్ను కరుణించెన్....
పరలోక మార్గంబునుజూపిన – ప్రభుని స్తుతియింతును

5. విలువైన రక్తముతో యేసు – విమోచించెను సాటిలేరు నీకెవ్వరును – ఇహ పరంబులలో
స్తుతి మహిమ ప్రభావములు – యేసుకే చెల్లింతున్

6. అరణ్యములో ఎడారి బ్రతుకులో – నిండియుంటిని నన్ను నిన్ను ఆవరించి కాపాడిన ప్రభుని
ఆత్మతో సత్యములతో – ఆయనన్ స్తుతియింతుము

## 422.

"నీవు ఎంతైన నమ్మదగినవాడవు" విలాప 3:23

పల్లవి: నమ్మదగిన దేవా నిన్న నేడు నిరతము
ఏకరీతిగా నున్న నిన్ను నేను కొలుతును
స్తుతికి పాత్రుడా స్తోత్రం నీకే ప్రభువా

1. వ్యాధి బాధలు కలిగిన – విడువవు నన్నెన్నడు
శ్రమయు శోధన వచ్చినను – విడువవు నన్నెన్నడు
ఆపద కాలములో నన్ను ఆదరించి
కాచెదవు ఎన్నడు విడువవు ॥నమ్మ॥

2. నా తల్లిదండ్రులు విడిచిన విడువవు నన్నెన్నడు
బంధుమిత్రులు ద్వేషించిన విడువవు నన్నెన్నడు
శాశ్వతమైన ప్రేమతో నన్ను ప్రేమించి
నా ప్రభు విడువక కృప చూపెదవు ॥నమ్మ॥

3. నా కొరకై తిరిగి వచ్చెదవు
అనాధగా నన్ను విడువవు
నేను నీతో వుండుటకై మహిమ
రాజ్యములో చేర్చెదవు రాజుగా చేసెదవు ॥నమ్మ॥

## 423.

పల్లవి: స్తుతించు, స్తుతించు ప్రభు యేసునే స్తుతించు
నిన్ను నిర్మించి రూపంబు నిచ్చిన సృష్టికర్త ఆయనే (2)
జీవపు దాత ఆయనే – నీ రక్షణకర్త ఆయనే (2)

1. ప్రేమించెను నిన్ను ఆయనే శాశ్వత ప్రేమచే
ఏర్పరచుకొనె నిన్ను భూమి పుట్టకమునుపే
దేవుడే నరరూపియాయె ఆయన పేరు యేసుప్రభు ॥స్తుతించు॥

2. యాకోబును సృజియించె – ఇశ్రాయేలుకు రూపునిచ్చె
నీకు తోడైయుందున్ భయపడకుమని పలికె
పేరుపెట్టి పిలిచి నాసొత్తు నీవనెను ॥స్తుతించు॥

3. ప్రేమించి – నన్ను రక్షించె స్తుతి చెల్లించి పూజింతున్
తన రూపము నాకు నిచ్చె ఆరాధించి ఘనపరతున్
పరలోక పౌరునిగా జేసెన్ హృదయార్పణ నర్పింతున్ ॥స్తుతించు॥

**424. (205)** "యెహోవాయొక్క కృపాతిశయమును నిత్యము నేను కీర్తించెదను, " కీర్తనలు 89:1

పల్లవి: స్తుతింతున్ పరిశుద్ధుని ఆరాధనతో – ఇంతవరకు కాచె దేవుడే

1. ఇరువదైదేండ్లు గాచెన్ – కొరతలేని మేళ్ళనిచ్చే
చేర్చె ప్రజల నెందరినో – చేరిపాడి స్తుతించెదము ॥స్తుతిం॥

2. సువార్త సైన్యము నిచ్చి – భువిపై శత్రుని పనినాపే
వినినవారిని ప్రత్యేకించె – చేరిపాడి స్తుతించెదము ॥స్తుతిం॥

3. పరిశుద్ధ సంఘము కూర్చె – నేర్పె సత్య మర్మములు
సరిగ సాక్ష్యము స్థాపించె – చేరిపాడి స్తుతించెదము ॥స్తుతిం॥

4. సేవకులనిచ్చెను బహుగా – కావలియుంచెన్ ప్రభువే
సహపని – వారి నొసగె – చేరిపాడి స్తుతించెదము ॥స్తుతిం॥

5. ఇండియాలో ఈ నగరు అంతియొకైయ వలె జేసె
స్వంతముగను జేసుకొనెన్ – చేరిపాడి స్తుతించెదము ॥స్తుతిం॥

6. పరమ దర్శనము నిచ్చె – సరిగా లోబరచె మనల
కరమునిచ్చె నడిపించె –చేరిపాడి స్తుతించెదము ॥స్తుతిం॥

7. సంఘ మర్మమును దెల్పి – శీఘ్రముగ నంపెను వార్త
మార్చె పాపుల నెందరినో–చేరి స్తుతించెదము హల్లెలూయ ॥స్తుతిం॥

**425. (206)** "ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" కీర్తనలు 103:2

పల్లవి: ప్రభు గొప్ప కార్యములు చేసెనని మనముత్సహించెదము
ప్రభు గొప్ప మేలుల వర్షము మనపై కురిపించె నహా

అ॥ప॥:ఆహా స్తోత్రము స్తోత్రములు – ఇంతవరకు కాచె
పాత్రులముగా సేవింతుము

1. దైవ కార్యములు జనముల మధ్య – ప్రసిద్ధి చేయుదము
దేవుని ఆశ్చర్య కార్యము మనలో – ధ్యానించి పాడెదము ॥ఆ॥

2. సంగీత గానములతోను – సన్నుతించుచు ప్రభుని
సితార స్వర మండలములతో – మన మార్భాటించెదము ॥ఆ॥

3. మన భారములన్నియు తొలగించి – ఘనకార్యములను జేసె
దినమెల్ల పాడుచు ఘనపరచి – చాటించెద మిలలో బ

4. నూతన కార్యములు చేయువాడు ప్రభు ఆశ్చర్యకరుడు
బలమగు కార్యములు చేయువాడాయనె ధైర్యముగా పాడెదం ॥ఆ॥

5. ప్రేమా సౌందర్యములు గలవాడు క్షేమము నిచ్చువాడు
మహిమైశ్వర్యములు గలవాడాయనే మహిని బొగడెదము ॥ఆ॥

6. మనకెన్నో వాగ్దానము లిచ్చె మన మనుభవించితిమి
ఘనతా మహిమ ప్రభావము ప్రభునకే హల్లెలూయా ఆమెన్ ॥ఆ॥

## 426. (217)

"నీ మందిరముయొక్క సమృద్ధి వలన సంతృప్తి నొందుచున్నారు" కీర్తనలు 37:8

పల్లవి: స్తుతులు నీకర్పింతుము
సతతము మా ప్రభువా సన్నుతించెదం

1. గడచినట్టి కాలము – కరుణతో నన్ గాంచితివి
వెల లేనట్టి నీ కృప – చూపినట్టి మా ప్రభు ॥స్తుతు॥

2. నాదు దినము లన్నిటిన్ – నీదు క్షేమ మేలును
నీదు జాడలన్నియున్ – సారంబు నిచ్చును ॥స్తుతు॥

3. నీదు మందిరంబులో – మేలుచేత మమ్మును
తృప్తిపరచిన ప్రభు – స్తుతులు నీకే చెల్లును ॥స్తుతు॥

4. నీదు నామ ఘనతను – నీదు ప్రేమ పనులను
నాథుడా నే పాడెద – నాదు ప్రియ ప్రభువా ॥స్తుతు॥

5. సత్యరూపి నీవెగా – సకల సృష్టికర్తవు
సతతము మమ్మేలుము – హల్లెలూయ పాడెదం ॥స్తుతు॥

## 427. (221)

యోబు 5:19; యెషయా 27:3

పల్లవి: భయము లేదుగా మనకు భయము లేదుగా
దయగల మన దేవుడుండ భయము లేదుగా

1. క్షామ మరణ యుద్ధ ఖడ్గబలము నుండియు
ధరణి గిరులు అదరి సముద్రములు పొంగిన
పరిశుద్ధుడు యేసుడే – నిత్యము కాపాడుగనుక ॥భయ॥

2. అపవాది తంత్రములపై విజయమిచ్చును
అభయమిచ్చి క్షేమముగ ఆదరించును
అక్షయుడగు యేసుడే నిత్యము కాపాడు గనుక ॥భయ॥

3. దివారాత్రులు దేవుడు ధైర్యపరచును
ఈ కాలపు శ్రమలే మనల మార్చు మహిమకు
నిర్మలుడగు యేసుడే – నిత్యము కాపాడుగనుక ॥భయ॥

4. శ్రమలు దుఃఖ బాధలెన్నో మనకు సోకిన
ఏకీడు తగులకుండ కాయుశక్తితో
శక్తిమంతుడు యేసుడే నిత్యము కాపాడుగనుక॥భయ॥

5. పాడెదము మన ప్రభునకే హృదయ గీతము
మహిమరాజు మన కొరకై తిరిగి వచ్చును
మన ప్రభువగు యేసుడే నిత్యము కాపాడు గనుక ॥భయ॥

**428. (224)**

"....చీకటిలో కూర్చుండి యున్న ప్రజలును గొప్ప వెలుగు చూచిరి"

మత్తయి 4:16

పల్లవి: బేత్లెహేం పురమున – చిత్రంబు కలిగె కర్తాది యేసు – జన్మించినపుడు
అంధకారంపు – పృధివి వీధులలో మోదంపు మహిమ – చోద్యంబుగనరే

1. ఉదయంపు తారల్ – ముదమున బాడె ఉదయించ యేసు – ఈ పృధివిలోన
ముదమును గలిగె – మరి సమాధానం పదిలంబుతోడ – పూజించ రండి ॥బేత్లెహేం॥

2. పరమును విడచి – నరరూపమెత్తి అరుదెంచె యేసు – పరమ వైద్యుండై
నరుల దుఃఖములన్ – తొలగించివేసి పరలోక శాంతి – స్థిరపరచె ప్రభువు ॥బేత్లెహేం॥

3. నీదు చిత్తమును – నాదు హృదయమున ముదమున జేయ – మదినెంతో యాశ
నీదు పాలనము – పరమందు వలెనె ఈ ధరణియందు జరుగంగఁజూడ ॥బేత్లెహేం॥

4. దేవుని సన్నిధి – దీనత నుండ పావనయాత్మ – పవిత్ర పరచున్
పావను దేసు – ప్రకాశమిచ్చి జీవంబు నొసగి – జీవించు నెదలో ॥బేత్లెహేం॥

5. గతించె రాత్రి – ప్రకాశించె కాంతి వితానముగ – వికసించె నెల్ల
దూతల ధ్వనితో – పతి యేసు క్రీస్తు అతి ప్రేమతోడ – అరుదెంచు నోహో ॥బేత్లెహేం॥

**429. (226)**

"వెంటనే పరలోక సైన్యసమూహము ఆ దూతతో కూడ నుండి....
దేవుని స్తోత్రము చేయుచుండెను" లూకా 2:13.

1. దూతపాట పాడుఁడి – రక్షకున్ స్తుతించుడి
ఆ ప్రభుండు పుట్టెను – బేత్లెహేమునందునన్
భూజనంబుకెల్లను – సౌఖ్య సంభ్రమాయెను
ఆకసంబునందున – మ్రోగు పాట చాటుడి
దూత పాట పాడుఁడి – రక్షకున్ స్తుతించుడి

2. ఊర్ధ్వలోకమందున – గొల్వఁగాను శుద్ధులు
అంత్యకాలమందున – కన్యగర్భమందున
బుట్టినట్టి రక్షకా – ఓ ఇమ్మానుయేల్ ప్రభో
ఓ నరావతారుఁడా – నిన్ను నెన్న శక్యమా?
దూత పాట పాడుఁడి – రక్షకున్ స్తుతించుడి

3. రావె నీతి సూర్యుఁడా – రావె దేవపుత్రుఁడా
నీదు రాకవల్లను – లోక సౌఖ్యమాయెను
భూనివాసులు అందరు – మృత్యుభీతి గెల్తురు
నిన్ను నమ్మువారికి నాత్మశుద్ధి కల్గును
దూత పాట పాడుఁడి – రక్షకున్ స్తుతించుడి

**430. (228)** "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు ..ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2:11)
పల్లవి: ఉదయించె దివ్య రక్షకుడు ఘోరాంధకార లోకమున
మహిమ క్రీస్తు ఉదయించెను రక్షణ వెలుగునియ్యను - 2

1. ఘోరాంధకారమున దీపంబులేక- పలుమారు పడుచుండగా
దుఃఖ నిరాశ యాత్రికులంతా - దారితప్పియుండగా
మార్గదర్శియై నడిపించువారిన్ - ప్రభుపాద సన్నిధికి
దివ్యరక్షకుడు ప్రకాశ వెలుగు - ఉదయించె ఈ ధరలో ॥ఉద॥

2. చింతవిచారముతో నిండియున్న - లోకరోదనవిని
పాపంబునుండి నశించిపోగా - ఆత్మ విమోచకుడు
మానవాళికై మరణంబునొంది - నిత్య జీవము నివ్వన్
దివ్య రక్షకుడు ప్రకాశతార - ఉదయించె రక్షింపను ॥ఉద॥

3. పరలోక తండ్రి కరుణించి మనల - పంపెను క్రీస్తుప్రభున్
లోకంధులకు దృష్టి నివ్వ - అరుదెంచె క్రీస్తు ప్రభువు
చీకటినుండి దైవ వెలుగునకు - తెచ్చె క్రీస్తు ప్రభువు
సాతాను శృంఖలములను తెంప - ఉదయించె రక్షకుడు ॥ఉద॥

**431. (229)** "ఆయన తన సిలువ మోసికొని .... వెళ్ళెను" యోహాను 19:17
పల్లవి: నిరాకారా, సురూపుడా, మనోహరా
కరిగితివా నాకై వ్రేలాడుచు - సిలువలో

1. వారుల దెబ్బలబాధ నొంది - వాడి మేకులతోఁ గ్రుచ్చబడి
తీరని దాహము సహించితివి - సిలువలో ॥నిరా॥

2. మానవులు ఏడ్చి ప్రలాపింప - భూరాజు లెల్లరు మాడిపోగా
శిష్యుల డెందములు పగుల - సిలువలో ॥నిరా॥

3. అరచి ప్రాణము వీడిన సుతుఁడా
వైరి నే నీ పాదముల బడితిని
కోరి రక్షణ నెరవేర్చితివి -సిలువలో ॥నిరా॥

4. కోరి సిల్వభారమును మోసితివి - పాపభారమును ద్రుంచితివి
ఘోర గాయములు పొందితివి - సిలువలో ॥నిరా॥

5. నన్ను రక్షింపను ఎన్ని పాట్లన్ - పెన్నుగ నీవు సహించితివి
నన్ను నీ చిత్తమున బిడ్డచేయ - సిలువలో ॥నిరా॥

6. క్రూరుడు ప్రక్కనీటె గ్రుచ్చగా - నీదు రక్తమును పారెనయ్యా!
తీరుగా నే రక్షణ పొందను - సిలువలో ॥నిరా॥

7. ఒక్కడగు నిత్య దేవునికే - ఒక్కడగు సుతుడేసునకే
ఒక్కడగు సత్య ఆత్మ నీకే - హల్లెలూయా ॥నిరా॥

## 432. (233)

"ఆయన ఆరోహణమైనప్పుడు చెరను చెరగా పట్టుకొని పోయి మనుష్యులకు
ఈవులను అనుగ్రహించెనని (ప్రవక్త) చెప్పియున్నాడు" ఎఫెసీ 4:8.

పల్లవి: ప్రభుయేసు ప్రభుయేసు అదిగో శ్రమనొందెను  ఖైదీలను విడిపించెను సిలువలో

1. ఎంత క్రూరమో – శత్రు కార్యము చూడుమా అంతగా బాధించి సిలువమీద కెత్తిరి
బాధనొందియు – ఎదురు మాటలాడక    ॥ఖైదీల॥

2. ముండ్ల మకుటము – తన తల నుంచిరి మూర్ఖుల దెబ్బల బాధను సహించెను
మూసియుండిన మోక్షద్వారము తెరచి    ॥ఖైదీల॥

3. ఆత్మదేవుడు – ప్రత్యక్షంబాయె సిలువలో సూర్యుడదృశ్యుడై క్రమ్మెనంత చీకటి
సార్వత్రికము – గడగడ వణికెను   ॥ఖైదీల॥

4. మరణించెను – సమాధి నుంచబడెను మూడవనాడు సమాధినుండి లేచెను
విడిపించెను మరణ బంధితులను   ॥ఖైదీల॥

5. తీసివేసెను – నా పాప నేరమంతయు దేవయని ప్రభు అరచిన యపుడు
దేవునిదయ – కుమ్మరించబడెను   ॥ఖైదీల॥

6. కారు చీకటిలో దుఃఖంబులో నేనుంటిని  నీకువేరుగా నారక్షణిల లేదుగా
నాదు శ్రమలు వేరెవ్వరు నెరుగరు   ॥ఖైదీల॥

## 433. (238)

"వారు గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టియు తామిచ్చిన సాక్ష్యమును బట్టియు
వాని జయించియున్నారు గాని మరణము వరకు తమ ప్రాణములను
ప్రేమించినవారు కారు" ప్రకటన 12:11

పల్లవి: యేసుని రక్తమే జైజై ప్రభు యేసుని రక్తమే జై

1. యేసుని రక్తమే ముక్తిమార్గము  నా పాపమంతయు పరిహరించెను  ॥యేసుని॥
2. యేసుని రక్తమే యేక మార్గము నిండు నెమ్మదితో నింపెనన్ను   ॥యేసుని॥
3. యేసుని రక్తమే సత్యమార్గము  సంతోషమిచ్చి స్థిరపరచెను   ॥యేసుని॥
4. యేసుని రక్తమే శక్తి మార్గము  జయముతో నింపి జీవమిచ్చెను   ॥యేసుని॥
5. యేసుని రక్తమే శాంతి మార్గము పాపభారమును పారద్రోలెను   ॥యేసుని॥
6. యేసుని రక్తమే నిత్యమార్గము  పాప మరణముల పాడుచేసెను   ॥యేసుని॥
7. యేసుని రక్తమే యుక్తమార్గము ఆత్మకు శాంతియు హాయినిచ్చెను  ॥యేసుని॥
8. అన్నలారా అక్కలారా పిల్లలారా పాడుడి  అందరం కలసి హల్లెలూయ పాడెదం   ॥యేసుని॥

**434.**

పల్లవి: ఆ కలువరి మార్గములో – యేసు సిలువను మోసెను (2)
రక్షణనివ్వను ఓ సోదరా – నెమ్మదినివ్వను ఓ సోదరీ (2)

1. గరుకు రాళ్ళ మార్గములో – బరువు సిలువను మోసెను(2)
కొరడాలతో కొట్టిరి – దేహమంత చీలెను (2)॥ఆ॥

2. మేకులు కొట్టిరి కాళ్ళకు – తలకు ముండ్ల కిరీటము
యేసు రక్తము నదివలె –సిలువపై నుండి ప్రవహించె ॥ఆ॥

3. హృదయ తలుపు తట్టుచున్నాడు – తెరువుము నీ హృదయము
చేర్చుకొనుము యేసుని – శాంతి నీకు వచ్చును ॥ఆ॥

4. గాయపడిన చేతులు చాచి – ప్రభువు పిలుచుచుండెను
రమ్ము నేడే యేసు నొద్దకు – నెమ్మది నీకు దొరకును ॥ఆ॥

5. ఆ పాపములోనే యుందువా – పాపము వలన మరణము
నీ పాపములను ఒప్పుకో – కడుగును యేసు రక్తము ॥ఆ॥

**435. (266)**

"మీ తలలెత్తుకొనుడి మీ విడుదల సమీపించుచున్నది" లూకా 21:28
పల్లవి: అదిగో వచ్చునదెవరో చూడుమా – మహిమ గలిగిన మన యేసే
మీ కన్నులెత్తి చూడుమా – క్రీస్తు ప్రభావముతో వచ్చుచుండెన్

1. మేఘారూఢుడై వచ్చుచున్నాడు. – కంపించెను ఆకాశమెల్ల
వీణె వాయింప దూతల్ పాడంగ
పెండ్లి కుమారుండై వచ్చుచుండెన్ ॥అదిగో॥

2. సూర్యచంద్రులు అదృశ్యులైరి – మృతులెవ్వరులేరు అచ్చట
అందరు భయపడి వణకుచున్నారు
తీర్పుచేయ క్రీస్తు వచ్చుచుండెన్ ॥అదిగో॥

3. గతించును మనమున్న లోకము – నూతన లోక మొకటి కలుగును
నూతన మగును జగమంతయును
క్రీస్తు రాజ్యమేల వచ్చుచుండెన్ ॥అదిగో॥

4. ముండ్ల మకుటము నింకలేదు – మహిమ కిరీటము ధరించెను
అలంకారముతో అందమైయున్న
పెండ్లి కుమార్తెకై వచ్చుచుండెన్ ॥అదిగో॥

**436. (271)**

"మనుష్యకుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను
ఆకాశ మేఘారుఢుడై వచ్చుట చూచెదరు" మత్తయి 24:30

పల్లవి: ప్రకాశ వస్త్రముతో పరలోక మహిమతో
లోకంబున కేతెంచును మేఘంబుపై ప్రభువే

1. అంత్య సూచనలు చూడుము –ప్రభు రాకకు మునుపు
క్రీస్తు నిశ్చయముగా వచ్చును – బూర శబ్దముతో
విస్తరించు లోకమందు – యుద్ధము కరువులు
విస్తరించు పాపములు దుఃఖము కలవరము ॥ప్రకాశ॥

2. పాపముచే జన్మించిరి – తల్లి గర్భమునుండి
కోపము దుష్టమోసము – ఎల్లరి హృదయములు
పాపదృష్టి జారచోర – దేవదూషణ హత్యలు
వేపుగా దుష్టగర్వముల్ – హృదయ రోగములు ॥ప్రకాశ॥

3. వెళ్ళరు పరలోకమునకు – ఎవ్వరు పాపముతో
చాలవు నీతి క్రియలు – ప్రార్ధనలు రక్షింపవు
చాలును యేసు రక్షింప – ప్రాణమర్పించెను
కలుషములు కడుగను – తన రక్తము చిందించె ॥ప్రకాశ॥

4. క్షణములోనే గతించును – జీవిత మేపాటిది
తన యాస్తి విడచి నరుడు – నరకము పాలగున్
నిన్ను రక్షింప నీ ప్రభు – సిద్ధముగ నిలిచె
పెన్నుగ పొందుము రక్షణ – నమ్మి యేసు ప్రభువులో ॥ప్రకాశ॥

**437. (278)**

"ఈ యేసే యేరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో
ఆ రీతిగానే ఆయన వచ్చును" అపో.కా 1:11

1. యేసుక్రీస్తు శీఘ్రముగ శీఘ్రముగ శీఘ్రముగ
యేసుక్రీస్తు శీఘ్రముగ దిగివచ్చును
దిగివచ్చును – దిగివచ్చును – యేసుక్రీస్తు శీఘ్రముగ దిగివచ్చును

2. సంధింప నీవాయత్తమా ఆయత్తమా ఆయత్తమా
సంధింప నీవాయత్తమా యేసు రాకడన్

3. లేనియెడల సిద్ధపడు సిద్ధపడు సిద్ధపడు
లేనియెడల సిద్ధపడు కృపకాలమున

4. భక్తులెల్లరు సిద్ధపడి సిద్ధపడి సిద్ధపడి
భక్తులెల్లరు సిద్ధపడి కాచియుందురు

**438. (282)** "నీవే మహిమ ప్రభావములు పొంద నర్హుడవు" ప్రకటన 4:11

పల్లవి: మహారాజా యేసు నీకే మహిమ కలుగు గాక
అ॥ప॥: ఘనత ప్రభావము నీదే నిత్య రాజ్యము నీదే ॥మహా॥

1. కన్య గర్భమున జన్మించ సంకల్పించుకొన్నావే
పాపమెల్ల నాశము చేయ పాపిరూపము దాల్చితివే ॥మహా॥

2. సిలువశ్రమలను సహించి మరణము రుచించితివే
ప్రాణము పెట్టి మము రక్షించి తండ్రిని తృప్తిపరచితివే ॥మహా॥

3. పాప మరణ నరకమునుండి రక్షింప సంకల్పించి
త్రియేక దేవునితో జేర్చ చెడుగు తీసి వేసితివే ॥మహా॥

4. పాపీ దేవునిచే మారు మనస్సును పొందుమా
ఆత్మానుగ్రహ కాలమున వచ్చి రక్షణ పొందుమా ॥మహా॥

**439. (285)** "ఆయన రక్తము వలన.....క్షమాపణ కలిగియున్నది" ఎఫెసీ 1:7

పల్లవి: జయమని పాడుడి సర్వ జనమా ముక్తిదాత యేసునకు
సోదరసోదరి పిల్లలు పెద్దలు జయమని పాడుడి యేసునకు-జై

1. సిలువలో చిందిన రక్తమున పాప క్షమాపణ కలిగించె
2. యేసు రక్తమున నీతి కల్గె అగ్ని శిక్ష తొలగెను
3. రక్తాన ఆశ్చర్య క్రియజేసె పాపపు బంధము ద్రుంచెను
4. రక్త విలువచే ముక్తి గల్గె - ప్రభుని దాసుడనైతిని

**440. (317)** "రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు" హెబ్రీ 9:22

1. ఇమ్మానుయేలుని రక్తము - నిండిన ఊటయె
ఇమ్ముగ దోషములెల్ల - నివృత్తి చేయును

పల్లవి: హల్లెలూయా యేసువా కల్వరిపైన మృతుడా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ఆమెన్

2. పాపాత్ముడైన దొంగయు - ఆ ఊటలోమున్గి
మన్నింపు, మోక్షానందము - నొందియానందించెన్ ॥హల్లె॥

3. అలాగే నేను యేసుచే - విముక్తి పొందుదు
విలువైన మన్నింపునొంది - పాడుదును సదా ॥హల్లె॥

4. గాయంపు రక్తమును నే - విశ్వసించి చూచి
ప్రియంపు యేసు ప్రేమను - ప్రకటింతు నెల్లడన్ ॥హల్లె॥

5. మోక్షంబునందు రక్షకున్ - చూచి ప్రహర్షింతున్
రక్షించునట్టి ప్రేమను - రక్తితో పాడుదున్ ॥హల్లె॥

**441. (318)**"దేవుని కుమారుడైన యేసు రక్తము.... పవిత్రులనుగా చేయును" 1 యోహాను 1:7

1. డాగునేది మాపును - వేగయేసు రక్తధారె
రోగికే యౌషధము - బాగుగా నా రక్తధారె

పల్లవి: మహాదివ్యరక్తము - ఎంతో యమూల్యము నన్ శుద్ధిచేయున్ - యేసుయొక్క రక్తధారె

2. పాప పరిహారము - ప్రాపు యేసురక్తధారె
శాపపు సంహారము - స్వామి యేసు రక్తధారె ॥హా॥

3. ఇదే నా సుపానము - యేసుయొక్క రక్తధారె
నాదు క్షమాపణము - యేసుయొక్క రక్తధారె ॥హా॥

4. నాకు సమాధానము - యేసుయొక్క రక్తధారె
నాకు జయగానము - యేసుయొక్క రక్తధారె ॥హా॥

**442. (331)**"నేడే రక్షణ దినము యిదే అనుకూల సమయము" 2 కొరింథీ 6:2

పల్లవి: ప్రభుయేసు పిలుపును ఓ ప్రియుడా - పెడచెవిని పెట్టెదవా
తీర్మానము చేయకనే వెళ్ళెదవా - ప్రభుసన్నిధిలో నుండి ॥ప్రభు॥

1. లేత వయస్సు నడిప్రాయమును - గతించి పోవునవి
మన్నయినది వెనుకటివలెనే - మరల భూమికి చేరున్
ఆత్మదాని దయచేసిన - దేవుని యొద్దకు పోవున్
ఆ లోకములో నీ ముందుగతి ఏమౌనో ఎరిగితివా ॥ప్రభు॥

2. ఏపాటిది నీ జీవితమంత - ఏ పాటిది నీ తనువు
గడ్డిపువ్వుతో సమమిదియేరా - అదియే నీ జీవితము
అంతలోన మాయము అగు - వింత బుడగయె కాదా
అంతలోన అంతర్ధానంబగు ఆవిరియేకాదా ॥ప్రభు॥

3. వ్యర్ధము వ్యర్ధము సర్వము యిలలో - ఇదియే యేసుని మాట
నిలువని నీడ యీ లోకమురా - కలుషాత్మ కనుగొనరా
లోకమంత సంపాదించి - లోభీ నీ ప్రాణమును
నష్టపరచుకొనిన నీకు నరుడా లాభము కలదా॥ప్రభు॥

4. తామసించ తగదిక నీకు - తక్షణమే తిరుగుమురా
విరిగి నలిగి హృదయము కలిగి - వినయముతో ప్రభు జేరి
యేసు ప్రభుని సిలువచెంత - యేసుని రక్తము కోరి
ప్రలాపించి నీదు సకల పాపము నొప్పుకొనుమా ॥ప్రభు॥

5. నీ రక్షణకై నిలిచెను యేసు - తన రక్తధారలతో
కడుగును నిన్ను క్షమియించును - వడిగా యీ క్షణమందే
నీ నామమును పరలోకములో - నేడే వ్రాసి యుంచున్
రక్షణానందముతో నిప్పుడే రంజిల్లెదవు ప్రియుడా ॥ప్రభు॥

## 443. (334)

"దప్పిగొనిన వారలారా నీళ్ళ యొద్దకు రండి" యెషయా 55:1

1. ఓ పాపి జీవపుయూటకురా – పాపభారము తోడరా
రక్షకుడు నిన్ను పిల్చుచున్నాడు – అక్షయ జీవమీయను

పల్లవి: తామసము చేయకుము – తరుణమును వీడకుము
కృపతో నిన్ను రక్షించును – కృపతో రమ్మనెను

2. ఉన్నపాటున రమ్ము యేసునొద్దకు – పన్నుగ కాచియున్నాడు
సింధుర పాపమైనను – బంధరముగ మాయమౌ ॥తామ॥

3. రక్షకుని వాక్కులన్నియు – రయమున నమ్ముచు
పశ్చాత్తాప మొందువారకు – నిశ్చయ రక్షణ నిచ్చున్ ॥తామ॥

4. పాపి మనస్సు మారునపుడు – పరమందలి దూతలు
సంతోషగాన వితతులచే – వింతగ పాడుదురు ॥తామ॥

5. వాక్కుల నెరవేర్చిన యేసు – మాట తప్పనివాడు
సాకు చెప్పువారలనెల్ల – శిక్షకై నియమించెను ॥తామ॥

6. యేసు నంగీకరించువారలను – చేయును శుద్ధులుగా
యెల్లరకును మేలుచేసెను – పిల్చుచున్నాడిపుడు ॥తామ॥

7. హల్లెలూయా పాటపాడెదవు – చల్లని ఆత్మవలన
నాధుని నీవు వెదకిన – సాధుగ ఈవుల నిచ్చున్ ॥తామ॥

## 444. (347) "నా యొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును బయటకు త్రోసివేయను" యోహాను 6:37

1. ఎంత పాపినైనను – యేసు చేర్చుకొనును
అంచు నీ సువార్తను – అంతటఁ జాటించుడి

పల్లవి: హల్లెలూయ – హల్లెలూయ యెంత పాపినైనను
యేసు చేర్చుకొనున – టంచుఁ బ్రకటించుఁడి

2. మెండుగా క్షమాపణన్ – పూర్ణ సమాధానము
నెంత పాపికైనఁదా – నిచ్చి చేర్చుకొనును ॥హల్లె॥

3. తన దివ్యసిల్వచేఁ – దీసి పాప శాపమున్
నన్ పవిత్రపర్చును – నాకు హాయి నిచ్చెను ॥హల్లె॥

4. ఘోర పాపినైనను – నన్నుఁ జేర్చుకొనును
పూర్ణశుద్ధి నిచ్చును – స్వర్గమందుఁచేర్చును ॥హల్లె॥

**445. (734)** "అజ్ఞానులవలె కాక.... జాగ్రత్తగా చూచుకొనుడి" ఎఫెసీ 5:15,16

పల్లవి: దారితొలగితివేల (2) రక్షణ మార్గము వెదకు (2)

1. పాపమందే జన్మించితివి (2)
పాపమందే జీవించితివి (2) ఎరుగకున్నావు (2).... ॥రక్షణ॥

2. పాప ఫలితము ఘోరమరణము
నరకదండన అగ్ని గుండము మారు మనస్సు నొందు... ॥రక్షణ॥

3. నేడే యేసుని వాక్యము వినుము
నేడే ప్రభుని స్వరము వినుము తన చిత్తము నెరుగు ॥రక్షణ॥

4. నీవు నశించుట కోరడు ప్రభువు
తరుణముండగ వేడుకొనుము ఎరుగు నీ స్థితిని ॥రక్షణ॥

5. అందరిని మారుమనస్సును
పొందుమని ప్రభువాజ్ఞాపించె పశ్చాత్తాపపడుము ॥రక్షణ॥

6. ఒప్పుకొనుము నీ పాపమును
క్షమాపణకై వేడుకొనుము రక్షణ పొందెదవు ॥రక్షణ॥

7. విశ్వాసముతో అడిగిన యెడల
పొందితివని నిశ్చయముగ నెరుగు గొప్ప రక్షణ యిదియే ॥రక్షణ॥

## 446.

పల్లవి: ముక్తినిచ్చే యేసు నామం – శాంతినిచ్చే యేసునామం

1. యేసు నీవే దయాసాగరం – యేసే మహాదాత ॥ముక్తి॥
2. భువిపై నీవు జన్మించినావు – సిలువపై మరణించినావు (యేసు)
3. మన పాపములను పరిహరింపన్ – యేసే బలియాయెన్ (సిలువలో)
4. సిలులో నీ రక్తమును క్రయముగా మాకై చెల్లించావు (యేసు)
5. త్వరలో మనలను పరమున చేర్చ – భువికి దిగివచ్చున్ (యేసు)

## 447.

పల్లవి: రెండే రెండు దారులు – ఏ దారికావాలో మానవా (2)
ఒకటి పరలోకం – మరియొకటి పాతాళం (2)
పరలోకం కావాలో – పాతాళం కావాలో (2) తెలుసుకో మానవా (2)

1. పరలోకం గొప్పవెలుగులో – ఉన్నది పరిశుద్ధులకోసం (2)
రాత్రియుండదు – చీకటుండదు
సూర్యుడుండదు – చంద్రుడుండదు (2)
దేవుడైన ప్రభువే ప్రకాశించుచుండును (2)
యుగయుగములు పరలోక రాజ్యమేలుచుండును (2)
యేసుప్రభుని నమ్ముకో – పరలోకము చేరుదువు (2) ॥రెండే॥

2. పాతాళం అగ్ని గుండము – ఉన్నది ఘోరపాపుల కోసం
అగ్ని ఆరదు పురుగు చావదు – గప్పుగప్పున రగులుచుండును
ధనవంతుడు అగ్నిలో బాధపడుచున్నాడు
అబ్రాహాము రొమ్మున లాజరును చూచాడు
ధనవంతుడు చూచి – దాహమని అరిచాడు ॥రెండే॥

3. పుడతావు నీవు దిగంబరిగా – వెళ్ళతావు నీవు దిగంబరిగా
గాలి మేడలు ఎన్నో కడతావు – నాకంటే ఎవ్వరు ఉన్నారంటావు
లోకంలో ఘోరమైన పాపాలు జేస్తావు
ఆ పాపాలే నిన్ను అగ్ని పాలుజేస్తాయి
అగ్నిలోన పడకుండ – యేసుప్రభుని నమ్ముకో॥రెండే॥

4. శ్రీ యేసుక్రీస్తు సిలువలో – చిందెను తన రక్తమంతయు
శుద్ధిచేయుచు నీ పాపమంతయు – శక్తినివ్వను సత్య ఆత్మనిచ్చును
శాంతినిచ్చును సకల కృపలనిచ్చును
స్వాస్థ్యమిచ్చును సకల కృపలనిచ్చును
సాకులేల సాగిరమ్మ – స్వామియేసు చెంతకు ॥రెండే॥

## 448.

పల్లవి: యేసు ప్రభువె లోకరక్షకుడు వేరెవ్వరులేరు
పాపులైన మనల రక్షింప (2)

1. లోకసృష్టికర్త పాపము బాప నరునిగ భువికి – అరుదెంచె ఆ.ఆ.ఆ
పాపిని రక్షింప సిలువలో మరణించె ప్రేమతో నిన్ను విడిపింప
వేరెవ్వరు లేరు జీవాధిపతి – యేసే! ॥యేసు॥

2. గ్రుడ్డికి చూపునిచ్చి – కుంటివారిన్ చక్కగ నడవజేసెన్ ఆ.ఆ.ఆ
మూగవారిని మాట్లాడజేసెను చెవిటివారి చెవుల వినజేసెన్
వేరెవ్వరుకాదు సర్వాధికారి – యేసే!॥యేసు॥

3. కుష్ఠరోగులనెల్ల శుద్ధులజేసి ఇష్టపడి స్వస్థతనిచ్చెన్ ఆ. ఆ. ఆ
చనిపోయిన వారిని సజీవుల జేసెన్ కష్టము లేకుండా జేసెను
వేరెవ్వరుకాదు జీవాధిపతి – యేసే! ॥యేసు॥

4. నేనే మార్గం, సత్యం, జీవం అనెను
వేరొక మార్గం లేదనెన్ ఆ. ఆ. ఆ.
సాతాను తలను – చితుక ద్రొక్కెను
మరణించి తిరిగి లేచెను – నిను పరమును జేర్చ
ప్రభుయేసే నీకు మార్గము – వేరెవ్వరు లేరు
ప్రభుయేసే నీకు మార్గము! ॥యేసు॥

## 449.

"దేవుడు లోకమునకు వెలుగైయున్నాడు"

పల్లవి: మానవుడా! నీ గతి ఏమౌనో  మనసుచెడిన నీ మనుగడ ఏమౌనో
మానవుడా – నీ గతి ఏమౌనో

1.  లోకమంత చీకటి దారి తెలియదే
చీకటిలో నీ బాట సరికాదే (2)
పోతివా ఆ దారిలోన – మోసపోదువు (2)
మోసపోతివా – నీకది – నరకమార్గము – నరకమార్గము        ॥మా॥

2.  లోక రక్షకుడు  శ్రీయేసు దివ్యదీపము
వెలుగు జూపు – నిత్యజీవ మొసగును మనకు
తెలుసుకో – ఆ దివ్యదారి – మోక్షనగరికి (2)
మోక్షనగరి చేరి నీవు – ముక్తి నొందుము     ॥మా॥

## 450. (374)

"నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను"    యోహాను 17:21

పల్లవి: సంఘమొక్కటె సార్వత్రిక సంఘమనెడి సంఘమొక్కటె
అ॥ప॥:  శిరస్సు నొకటె శరీర మొకటె – నిత్య శక్తి గల్గినట్టి

1.  యే నరుని పేరులేని సంఘమిది యే సిద్ధాంతపు పేరులేని సంఘము
స్థానదినముల పేరు లేనిదిది          ఏలాటి పేరు వహించనియట్టి               ॥సంఘ॥

2.  యూదులని హెల్లేనీయులని లేదు సున్నతిపొందియున్న లేకున్నను
దేశీయుడు పరదేశీయని లేదు          స్వాతంత్ర్య దాస్య స్త్రీ పురుషుడని లేని          ॥సంఘ॥

3.  ఆత్మైక్యమను యేడు పేటలత్రాడు ఈ త్రాటిచే సంఘము కట్టబడెను
ఇట్టి జీవముకల్గి లోకమునకు          వేరైన జీవము జీవించుచున్నట్టి              ॥సంఘ॥

4.  సంఘమే శరీరం శరీరమే సంఘం దివ్య దృష్టాంతములతో నిండినది
దేవుని ఇల్లాయన నివాసస్థలం          నవీన వరుడు రాజనగరము ఇల్లు             ॥సంఘ॥

5.  ఇంటికి పునాది ఆధారమైనట్లు  ద్రాక్షవల్లిలో తీగెలు నిల్చునట్లు
నర శరీరమునకు తలవలె భార్యకు భర్తవలె క్రీస్తునుగల               ॥సంఘ॥

6.  సార్వత్రిక సభను కానగ లేని కారణాన సైతాను కలవరమునొందె
స్థల సంఘము ద్వారా సార్వత్రికమైన సంఘమునుజూప వీలగు నిజము  ॥సంఘ॥

7.  మరుజన్మ మొందినవారె యీ సంఘము అసమానుడేసుడే యద్దాని శిరము
యోగ్యముగా నైదుసేవల జేతుము ముదమున పాడుము యేసుకు హల్లెలూయ     ॥సంఘ॥

**451. (377)** "సీయోను నివాసులారా బహుగా సంతోషించుడి" జెకర్యా 9:9

1. సీయోనుపట్టణమా – సువర్ణ నగరమా  మహిమాపురమా – మహా భాగ్యము నీదే
రమ్యమైనట్టిరా – రాజుపురమా

2. సీయోను సుందరులు – సువర్ణ సములు వన్నెపగడాల ఛాయ – కన్న గొప్పది
కాంతి నీలములకన్న – మంచిది

3. ప్రభువే నిన్ను కోరి – ప్రేమించినాడు సర్వోన్నతుడే నిన్ను – స్థిరము జేసెను
నిత్యనివాసముగ – నిను జేసెను

4. తన చంటి పిల్లను – తల్లి మరచునా మరచినగాని నేను – మరువను నిన్ను
చెక్కితిని నిను నా యర – చేతుల మీద

5. భయమేల సీయోను – బలమొందిలెమ్ము సంతసమున పాట సాహ – సమున పాడుడీ
వసియించు నీ ప్రభువు – వచ్చి నీలో

6. పెండ్లి కుమారుడు – పెండ్లి కూతురును చూచునట్లు నిన్ను – చూచి దేవుడు
సీయోను నీయందు – సంతస మొందున్

7. సీయోను పగవారు – సిగ్గునొందెదరు నిన్ను బాధించినట్టి –నీ పగవారు
పరుగున నీ పాదముల – పై బడెదరు

8. సీయోను నీ నీతి – సూర్యకాంతివలె రయమున యేసు నీదు – రక్షణజ్యోతి
వెలిగించువరకు – విశ్రమించడు

**452. (384)** "ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను" హగ్గయి 2:19

పల్లవి: ఇమ్ముగ నీ సు–దినంబు నుండి మిమ్ము నాశీర్వదించెదను పొమ్మనిన ఓ మా – ప్రభువా

1. మునుపటిమందిర – మహిమను మించు కడపటిమంది – రమహిమ
ఈ స్థలమందు – నా సమాధానం ఎంతైన నిచ్చెద – నంటివి ప్రభువా ॥ఇమ్ముగ॥

2. అన్య జనులను – కదిలింపగానే అన్ని వస్తువులు – తేబడును
వెండి బంగారము – అన్నియు నావే దండిగ నిచ్చెద – నంటివి ప్రభువా ॥ఇమ్ముగ॥

3. ఇంపుగ తొమ్మిద – వ మాసమున ఇరువది నాల్గ – వ దినము
నీ మందిర ఆ – స్థి భారమును నీ వాజ్ఞాపించి – వేయించితివి ॥ఇమ్ముగ॥

4. నీ యాజ్ఞలను – శిరసావహించి దివ్యముగ నా – బ్రాహాము
హెబ్రోనులో గు – డారంబు వేసి కట్టెను బలిపీ – ఠము నా చోట ॥ఇమ్ముగ॥

5. నిండు మనస్సుతో – కాలేబు నిన్ను దండిగ ననుస – రించగ
హెబ్రోనును తన – స్వాస్థ్యంబుగను సంభ్రమముగ నొ – సంగినదాత ॥ఇమ్ముగ॥

6. దావీదు రాజు – నీ సన్నిధిలో  దీనతతో మన – వి చేయ
హెబ్రోను పొమ్మని – సెలవిచ్చితివి ప్రభో కలుగు నీకు – నిత్య మహిమ ॥ఇమ్ముగ॥

**453. (386)** "ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు" 2 పేతురు 1:4.

పల్లవి: సీయోను వాసులారా

అ॥ప॥: సకల వాగ్దానములు మనవాయెను సాగిలపడి యేసుని ఆరాధించెదము

1. దేనికి దేవుడు శిల్పియు నిర్మాణకుడో దాని నివాసులుగా మనలను దీవించెన్ ॥సీయోను॥
2. సంతోషించుము దేశమ భయపడవలదు గంతులు వేయుము ఘనకార్యములను చేయున్ ॥సీయోను॥
3. పచ్చిక మొలచును ఫలియించును మరి తరులు ఫలియించును ద్రాక్ష అంజూరపు చెట్లు ॥సీయోను॥
4. తొలకరి కడవరి వర్షము విస్తారముగా తనదు నీతిని బట్టి మనకొసగును ॥సీయోను॥
5. కొట్లు ధాన్యముతో నిండి పొర్లును క్రొత్తతైలము ద్రాక్షరసము పారును ॥సీయోను॥
6. పసరు గొంగళి చీడపురుగులు మిడుతల్ నాశముచేసిన పంటను మీ కొసగును ॥సీయోను॥
7. సర్వ శరీరులపై తన ఆత్మను పోసి స్వప్నముల దర్శనముల మీ కొసగును ॥సీయోను॥
8. సీయోను వాసులు సిగ్గునొందరు శేషము నిలిచి వాసము చేతురు ప్రభులో ॥సీయోను॥
9. ఆ దినమున యెహోవా నామమునందు ప్రార్థించువారు రక్షణ నొందెదరు ॥సీయోను॥

**454. (391)**

ప్రకటన 19:16; ఎఫెసీ 2:20

పల్లవి: స్తుతించుము స్తుతించుము ప్రభుయేసు రారాజని

1. యెరూషలేమ తెరువుము ద్వారము రాజు నీలో ప్రవేశించును
అడ్డుపరచక నేడే రమ్మనుము ప్రభుయేసు నీకు – రాజాయెను

2. ఎందుకు నీవు దారి తొలగితివి పిలచెను నీ రక్షకుడు
దూరమునుండక తృణీకరింపక అంగీకరించుము – నీ రాజుగా

3. మారుమనస్సును పొందుమనె ప్రభు తన రాజ్యమునకు చేర్చను
రాజు యేసుని స్వీకరించుము – నీ హృదయమునకు – రాజాయెనే

4. యేసురాజు యిల్లు కట్టుచున్నాడు – సౌందర్యమైనది ఆ గృహము
మచ్చునుబోలి కట్టుచున్నాడు ఆయనే ప్రభువు – రారాజు

5. సజీవరాళ్ళతో కట్టుచున్నాడు ఆత్మద్వారానే చేయుచుండె
యాజకులముగా పూజింతమెప్పుడు స్తుతికి యోగ్యుడు – మన ప్రభువే

6. దైవ నివాసస్థలమౌనట్లు కలసి నిర్మింపబడితిమి
యేసుప్రభుని నైపుణ్య హస్తము నిర్మించెనిల్లు – పూర్ణముగ

**455. (396)** "ఆ సంఘము ఆయన శరీరము" ఎఫెసీ 1:23

పల్లవి: సంఘమే క్రీస్తు యేసుని శరీరము
అందు చేరినవారే అంగములు

1. ఆత్మమూలముగా దేవుని కాలయముగా
కట్టబడుచున్నారు పరిశుద్ధాత్మచే
స్థిరులై యుండెదరు యెవరు నిలిచి యుందురో ॥సంఘమే॥

2. మర్మమైయున్న దేవుని సంకల్పము
సంఘముద్వార ఇహామునకు తెలిపెను
ఎవరు విశ్వసింతురో వారె ధన్యులగుదురు ॥సంఘమే॥

3. దేవునికే క్రీస్తు యేసు మూలముగా
మహిమ కలుగునుగాక తరతరములు
ఎవరు మహిమ పరతురో వారే స్వాస్థ్యమగుదురు ॥సంఘమే॥

4. క్రీస్తుయేసు సంఘమును – కట్టుచుండగా
ప్రబలలేవు పాతాళ ద్వారములు
ఎవరు జయముగాంతురో వారే తనతో నుందురు ॥సంఘమే॥

5. వధువు సంఘముకై క్రీస్తు వచ్చుచుండగా
తానే కొనిపోవును శుద్ధులైన వారిని
ఎవరు సిద్ధపడెదరో వారె యెత్తబడెదరు ॥సంఘమే॥

**456. (724)** "నేను వారిలో నివసించునట్లు.....నిర్మింపవలెను" నిర్గమ 25:8

పల్లవి: పరిశుద్ధ మందిరము నాకు – నిర్మించ మంటిరి ప్రభువా
ఇశ్రాయేలు నివాసమొకటి ఏర్పరచ మంటిరి ప్రభువా

1. తుమ్మ కర్రతో మందసమును జేసి బంగారును
పొదిగించిన తుమ్మకర్ర మీరేయని యంటిరి ॥పరిశుద్ధ॥

2. కరుణాపీఠము కావలెనంటిరి కరుణాపీఠము
నేనే యనుచు ప్రాణమిడితిరి కరుణను జూపి ॥పరిశుద్ధ॥

3. బలి పీఠమును చేయుమంటిరి బలిపీఠము
నా సిలువయే యనుచు బలియైతిరి మీ రక్తము కార్చి ॥పరిశుద్ధ॥

4. ఆవరణ ద్వారంబుల జేసి – ముగించితిని
మీ పనినంతటిన్ మహిమయు ఘనత మీకే కల్గున్ ॥పరిశుద్ధ॥

5. నావన్నియును మీకిచ్చితిని మీ వన్నియును
నావే ప్రభువా కృప జూపితిరి మీ మహాప్రేమన్ ॥పరిశుద్ధ॥

6. పరిశుద్ధ పట్టణమునందు నివాస స్థలము
నా కొసగితిరి తరతరములు మీతో నివసింతున్ ॥పరిశుద్ధ॥

## 457.

“ఆకాశమునుండి కలిగిన ఆ దర్శనమునకు నేను అవిధేయుడను కాను”

అ.కార్యములు 26:19

పల్లవి: పల్లవరము కొండలపైన – ప్రభు చూపిన దర్శనమందు
ఆహా పల్లవరము కొండలపైన – పరలోక సంఘ దర్శనము
తొలిప్రేమ కలిగి అందరము – బలియైన క్రీస్తును ప్రకటించి
మారాను పోలిన శ్రమలున్నా – కానాను పురముకు చేరుదము

1. అపోస్తలుల బోధ – సహవాసము ప్రభు బల్ల
ప్రార్ధన జీవితము – సంఘ దర్శనముకు మూలం (2)
ఈ ఆత్మీయ లంగరులను కలిగి – కొనసాగెదము తుఫానులలో
ఈ ఆత్మీయ లంగరులను కలిగి – ఈ పాపసముద్రము దాటెదము ॥పల్లు॥

2. విశ్వాసము ప్రేమ – నిరీక్షణ నిలుచునిల
అపకారము మాని – దంబమును విడిచెదము
సోదర ప్రేమె లేనిచో – వ్యర్ధులము మన మీ లోకములో
సోదర ప్రేమె లేనిచో మ్రోగెడి తాళమువలె నుండెదము ॥పల్లు॥

3. దేవుని చిత్తమును – ఎరిగి జీవించెదము
ప్రభు చిత్తము కొరకు – చెల్లించెదము క్రయము
దేవా నీ చిత్తము నెరవేర్చ – మాకెంతో సంతోషము
దేవా నీ చిత్తము నెరవేర్చ – నీకెంతో సంతోషము ॥పల్లు॥

4. దేవుని మందిరమున్ – ప్రేమించెదమెల్లప్పుడు
దేవుని వాక్యమును – ఆలయములో ధ్యానింతము
చిరకాలము దేవుని మందిరములో – నివసించి స్తుతియించెదము
చిరకాలము దేవుని మందిర తేజో మహిమలో వసియించెదము ॥పల్లు॥

5. ఆత్మతో సత్యముతో – నిజ ఆరాధన కలిగి
యధార్ధ హృదయముతో మంచి సాక్ష్యమును కలిగి
పెదవుల పదములు కాదని – మన హృదయములను అర్పించెదము
పెదవుల పదములు కాదని – హెబ్రోను ప్రభుని కొనియాడెదము॥పల్లు॥

6. చెప్పనశక్యమును – మహిమాయుక్తమునైన
సంతోషము కలిగి సువార్తను చాటెదము
ఆకాశము క్రింద ఏ నామమున – రక్షణ లేదని చాటెదము
ఆకాశము క్రింద యేసు నామమునే – పాపక్షమాపణ కలుగునని ॥పల్లు॥

7. పేరున పిలచితివి – నీ దాసుని సేవకై
సార్వత్రికమందు సంఘములను ఏర్పరచ
ఆనంద బాష్పములతో మేము – ఆత్మీయ తండ్రిని స్మరియింతము
ఆనంద బాష్పములతో మేము – ఆయన బోలినడిచెదము ॥పల్లు॥

**458.** "నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యి దినములకంటె శ్రేష్ఠము"కీర్తనలు 84:10.
పల్లవి: దేవా! నీ మందిరం మాకు ఎంతో ప్రియము
అ॥ప॥: ఒక్కదినం గడుపుట - వెయ్యి దినములకంటె
మాకు ఎంతో - శ్రేష్ఠము ॥దేవా॥

1. సజీవయాగము ద్వారా - మమ్ములను రక్షించితివి
మా మార్గములో తోడై - మా కాపరి నీవైతివి ॥ఒక్క॥

2. అపోస్తలుల బోధనిచ్చి - సహవాసములో నిలిపి
మీ ఆత్మతో మమ్ము నడిపి - మా బోధకుడవైతివి ॥ఒక్క॥

3. సార్వత్రిక సంఘములోన - మమ్ములను చేర్చితివి
వాక్యముతో పోషింపను - నీ దాసుల నిచ్చితివి ॥ఒక్క॥

4. మీ వలన జయమునొందు - మేము ధన్యులము
మా దేవుని ఆలయములో - స్తంభముగా నుంచెదవు ॥ఒక్క॥

**459. (406)**"నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞనిమ్ము" 1 సమూ 3:10

1. నాథా! సమూయేలు రీతి - నీయామోద శబ్దము సేవకుడనైన నన్ను - నిప్పుడాలకింపనీ
నాతో నీవేమందువో - నేనాలించువాడనే

2. నీ మాట గ్రహించునట్లు - దాని దేటపర్చుము నిన్ను వెంబడించునట్లు - నిబ్బరింప జేయుము

3. నేను స్వల్ప శిష్యుడను - నన్ నిరాకరింపకు నిన్నాలింప ఎంతయాశ - నీ వెరింగియుందువు
ఆత్మ యక్కరల్ తీర్చు - ధన్యుడన్ నే నౌదును

4. నాథా! నీ శబ్దమాలింప - నన్ను సిద్ధపర్చుము నీదు మాట లక్ష్యపెట్టి - నిత్య సేవ జేయనీ
నాతో నీవే మందువో - నేనాలించువాడనే

**460. (441)**"దయగల నీ ఆత్మ సమభూమిగల ప్రదేశమందు నన్ను నడిపించును గాక!"
కీర్తనలు 143:10.

1. ఆయన నన్ను నడుపునను - ఆలోచనే నా కాధారం
నే నేమిచేసిన నెట్లున్నన్ - దేవుని చేయి నన్నడుపును

పల్లవి: ఆయనే నన్ను నడిపించున్ - తన స్వంతచేతితో నడిపించున్
విశ్వాసముతో తన వెంబడి నే - వెళ్ళెద నన్ను నడుపును

2. ఒకనాడు చిమ్మ చీకటిలో - మరునాడు పూలపొదరింట
విశ్రాంతిలో కలతలలో నన్ - దేవుని హస్తమే నన్నడుపున్

3. సణుగు గొణుగుల మాని నీ - చేయి పట్టుకొనెద నా ప్రభో
సదా సంతృప్తితో యుండెద - దేవుని హస్తమే నన్నడుపున్

4. భువిలోన నా పని కాగానే - నీకృపచే జయమరయగనె
చావునకైన భయపడను - యోర్దానుద్వారా నడిపెదవు

## 461. (454)

హెబ్రీ 12:1,2

1. క్రీస్తుని చూచుచు సాగివెళ్లెదను – సీయోను యాత్రలో
లోకమున్ విడిచి చేరుకొందును మహిమ దేశమున్
క్రీస్తుని అనుగ్రహములో సురక్షిత హస్తములలో
మహానందముతో స్తుతించుచు చేరుదు నా దేశమున్

పల్లవి: ఎంతో సుందర జీవితము – మహిమతో నిండినది
సదా సర్వదా క్రీస్తుతో నుండి
మహిమ పరచెదను – మహిమలో నుండెదను

2. దుఃఖ శ్రమలలో నన్ను రక్షించు దాగుచోటు ఆయనే
సంకటక్లేశ పరీక్షలలో జయము పొందెదను
ప్రభునికై జీవించెదను ఆయన అడుగు జాడలలో
ఆత్మ ప్రాణ శరీరము లర్పించి ఆయనను సేవింతును

3. యాత్రికుడను ఈ జగమందు – పరవాసినైతి నేను
స్వల్పజీవితము భువియందు గడిపి – చేరుదున్ ఆ దేశమున్
నాకై విజ్ఞాపనము చేయు – మహా యాజకుడు యేసునితో
తోడి వారసుడనై ఆయనతో – నిత్యము ఏలెదను

## 462. (456)

"క్రీస్తుయొక్క రక్తము మీ మనస్సాక్షిని యెంతో ఎక్కువగా శుద్ధిచేయును"హెబ్రీ 9:14

పల్లవి: ఓ ప్రభువా నే దారి తొలగితి
నీ శరణు జొచ్చితిని – నీ ప్రేమను పొందితిని

1. నా పాపముల నే నొప్పుకొని
పశ్చాత్తాప పడితిని – పాపక్షమాపణ కలిగె ॥ఓ॥

2. ప్రభుయేసు నీ రక్తము ద్వార
ప్రాయశ్చిత్తము జేసితివి – కడుగ బడితిని నేను ॥ఓ॥

3. నీ రక్తముతో నామది కడిగి
పాపఋణము తీర్చితివి – స్వతంత్రుని జేసితివి ॥ఓ॥

4. నీ రక్తముచే పాపము తొలగె
రక్షణ నే పొందితిని – పాపదాగులను తుడిచె ॥ఓ॥

5. నీ రక్తముచే నా శిక్ష తొలగె
బంధకముల తెంచితివి – నిర్దోషిగా తీర్చితివి ॥ఓ॥

6. నీరక్తముచే సహవాసమును
పరిపూర్ణత నొందుటకు – నను విజయుని జేసితివి ॥ఓ॥

**463 (744)**

"ఏవేవి నాకు లాభకరములై యుండెనో
వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని" ఫిలిప్పీ 3:7

పల్లవి: ప్రభువా, గురియొద్దకే – పరుగెత్తుచున్నాను నేను
ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని

1. ఏవేవి లాభకరములై యుండెనో – వాటిని క్రీస్తు నిమిత్తం
నష్టముగా నెంచుకొని ముందుకే – సాగుచున్నాను ॥ప్రభువా॥

2. క్రీస్తును సంపాదించుకొని – తన పునరుత్థాన బలమును
ఎరిగి ఆయన శ్రమలలో పాలి వాడనగుదున్ ॥ప్రభువా॥

3. క్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తము
సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను ॥ప్రభువా॥

4. వెనుక నున్నవి మరచి ముందున్న వాటి కొరకై
వేగిర పడుచు ధైర్యముగా ముందుకే సాగుచున్నాను ॥ప్రభువా॥

**464.**

"యెహోవా తనకొరకు యాకోబును ఏర్పరచుకొనెను,
తనకు స్వకీయధనముగా ఇశ్రాయేలును ఏర్పరచుకొనెను. కీర్తనలు 135:4

పల్లవి: యెహోవా యాకోబును నీకై – ఏర్పరచుకొంటివి (1)
ఇశ్రాయేలును స్వకీయధనముగా – ఏర్పరచుకొంటివి (2)

అ॥ప॥: నీదు సంకల్పములు మారవు – మార్పు చెందవు (1)
నీదు వాగ్దానములు....మాకు అమూల్యములు (2) ॥యెహో॥

1. గొఱ్ఱెలన్ కాచిన దావీదును – గొప్ప రాజుగ చేసితివి
నీదు హృదయానుసారునిగా – వుండుటకై ఏర్పరచితివి ॥నీదు॥

2. ముమ్మారు బొంకిన పేతురును – నీదు ఆత్మతో నింపితివి
కేఫాగా స్థిరపరచితివి – వేవేలను రక్షించితివి ॥నీదు॥

3. శిష్యులన్ హింసించె సౌలును – దమస్కునొద్ద దర్శించితివి
అన్యజనులకు సాక్షిగను – పౌలుగా....మార్చితివి ॥నీదు॥

4. పాపులమైన మమ్ములను – పరిశుద్ధులుగా చేయుటకు
అద్వితీయ కుమారుని – ప్రాణార్పణము గావించితివి ॥నీదు॥

## 465.

"విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచూ...."హెబ్రీ 12:2.

పల్లవి: యేసు నీ స్వరూపమును నేను చూచుచు (2) నీ పోలికగా నేను మారెదన్ (2)

1. యేసు నా కొరకు నీవు పరలోకము విడచితివి దాసుని రూపము ధరించి దీనుడైతివి (2)
నేను దీనుడనుకాను, గర్వముతో నిండియున్నాను నీ వినయముతో నింపుము (2) ॥యేసు॥

2. ప్రేమగల ఓ ప్రభువా లోకమును ప్రేమించితివి నీ ప్రేమ ద్వారానే, సమస్తము నిచ్చితివి
ఈ ప్రేమ చూపలేను – కఠినుడనైయున్నాను నీ ప్రేమతో నింపుము ॥యేసు॥

3. ప్రభువా నీవందరి యెడల, శాంతము వహించితివి ఎవరును నశింపక యుండవలెనని
నేను సహించలేను, సహనమునే కోల్పోయాను నీ శాంతముతో నింపుము ॥యేసు॥

4. నమ్మకమైన ప్రభువా, నీ కార్యము అద్భుతము నీ సత్యము మేఘముల అంటుచున్నది
నే నయోగ్యదాసుడను, నిన్ను దుఃఖపెట్టియున్నాను నీ యధార్థతతో నింపుము ॥యేసు॥

5. యేసుని స్వరూపము కల్గి ఆయనవలె మారెదన్ ఈ రూపాంతరము కొరకై నిరీక్షించెదన్
ఆ అద్భుత దినము కొరకు నన్ను సిద్ధపరచుము నీ పవిత్రతతో నింపుము ॥యేసు॥

## 466.

పల్లవి: ఆత్మ నియమము ద్వారా – సాగిపోవుదము
విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించెడి
యేసుని జూచుచు – ఓపికతో మనము సాగిపోవుదము

1. సిద్ధపరచిన పురమును జేర – వాగ్దానములను నమ్మి నడిచిన
అబ్రహామువలె – సాగిపోవుదము ॥ఆత్మ॥

2. దేవుని ప్రజలతో శ్రమయే మేలని – ఐగుప్తు పాపపుభోగము విడిచిన
మోషేవలె మనము సాగిపోవుదము ॥ఆత్మ॥

3. పరిశుద్ధాత్మతో నిండినవాడై – ధైర్యముగా వాక్యమును బోధించిన
పేతురువలె మనము సాగిపోవుదము॥ఆత్మ॥

4. పోరు సహించి సువార్త పక్షమున – పరుగు ముగించి పానార్పణమైన
భక్తపౌలు వలె సాగిపోవుదము ॥ఆత్మ॥

5. తేటగ దైవ సంకల్పము దెల్పుచు – రాళ్ళను రువ్వగ ప్రాణము
విడిచిన – స్తెఫను వలె మనము సాగిపోవుదము ॥ఆత్మ॥

6. పరలోక దర్శనమునకు – విధేయత చూపి తన పరుగును ముగించిన
భక్తసింగ్ అడుగు జాడలలో – సాగిపోవుదము॥ఆత్మ॥

## 467.

పల్లవి: యేసుప్రభువు నాకు జీవము – మహిమాతిశయుడాయనే
మహాసామర్థ్యుండు – నా ప్రియయేసు
మహాపరాక్రమశాలి యాయెనే
హల్లేలూయా – హల్లేలూయా – హల్లేలూయా – హల్లేలూయా

1. ప్రభుయేసు వెంబడి వెళ్ళెదను – పాడుచు పాడుచు వెళ్ళెద నేను
లోకపు మాటలను విడతు నేను – ఆయన కొరకై నేనిక జీవించెదను
2. యేసుని వెంబడించి వెళ్ళెదను – గురియొద్దకు నేను పయనించెదను
ఆయనకు సాక్షిగా జీవింతును – ఆయననే ప్రేమింతును
ఆజ్ఞలన్నింటిని పాటించెదను ॥యేసు॥

3. బహుమానము పొంద కనిపెట్టెదను
సహింతునన్నిటిని సంతోషముతో
సిలువను మోయుచు వెళ్ళెదను – ముందుకు ముందుకు సాగెదను
వెనుకకు చూడను నేనెన్నడు ॥యేసు॥

4. జీవితమంతా మెలుకువతో జయ జీవితం జీవించుచూ
ప్రియయేసుని సంధింప సిద్ధపడి
శక్తిబలముకొరకై నే వేడెదను
నిత్య జీవము నే పొందెదను ॥యేసు॥

## 468.

పల్లవి: ఇదిగో మనుష్యుల మధ్యన దేవాది దేవుడు
వాసము చేయుచుండె (2)

1. తాను కాపురముండు స్థలము – తన స్వంత ప్రజల మధ్యనే (2)
దేవుడు తానే వారి దేవుడైయుండి
ప్రతి బాష్ప బిందువు తుడుచున్ (2) ॥ఇదిగో॥

2. దేవుని ఆలయమాయనే – ప్రజ్వలించు దీపము ఆయనే (2)
జీవ జలములతో వారి దాహమును
తీర్చు జీవనది ఆయనే (2) ॥ఇదిగో॥

3. పూర్ణమహిమతో నిండినది – మహా పరిశుద్ధ స్థలమదియే (2)
స్తుతులతో ఎల్లప్పుడు గుమ్మములలో
మా పాదముల్ నిలిపెదము (2) ॥ఇదిగో॥

## 469. (486)

"సింహాసనమందు ఆసీనుడై యుండువాని కుడిచేతిలో నుండి ఆ గ్రంథమును తీసికొనెను"
ప్రకటన 5:7

పల్లవి: ఓ కరుణానిధి, మహా ప్రభుయేసు
నీవే సింహాసనాసీనుడవైతివి

1. సత్య స్వరూపివి పరిశుద్ధుడవు – దావీదు తాళము కల్గియున్నావు
నీవు తెరచినది మూయగలేరు
బంధించినది తెరువగలేరెవ్వరు – నీ మహాత్మ్యమదే ॥ఓ కరుణా॥

2. ఏడు నక్షత్రములు నీ చేత కలవు – దీప స్తంభముల మధ్య
సంచరించెదవు – జీవించువాడవు ఆది అంతములు – రెండంచుల
ఖడ్గము కలిగిన ప్రభువా – అదియే నీ ఘనత॥ఓ కరుణా॥

3. అగ్నివంటి నేత్రములు కల్గి – అపరంజివంటి పాదములు కలిగి
దేవుని ఏడు ఆత్మలు కలిగి – గ్రంథము తెరచే యోగ్యుడవీవే
ధన్యుడవు నీవే ॥ఓ కరుణా॥

4. నమ్మకమైన సత్యసాక్షియు – సర్వసృష్టికి కర్తయైయుండి
నీతిమంతుడు బహూ జ్వాలామయుడు ధీర్ఘశాంతుడు
శక్తిమంతుడు – ఆమెన్ అనువాడు ॥ఓ కరుణా॥

5. ఎల్లరు ప్రభుని స్తుతించెదరు – సాగిల పడెదరు కృతజ్ఞులై
ఆశ్చర్యక్రియలు చేసితివంచు – ప్రభువా నీవే అగమ్యుడవంచు
నిను కొనియాడెదము ॥ఓ కరుణా॥

## 470. (489)

"కడవరి వానకాలమున వర్షము దయచేయుము" జెకర్యా 10:1

1. ఆశీర్వాదంబు ల్మామీఁద – వర్షింజేయు మీశ
యాశతో నమ్మియున్నాము – నీ సత్య వాగ్దాత్తము

పల్లవి: ఇమ్మహి మీఁద – గ్రుమ్మరించుము – దేవా
క్రమ్మర ప్రేమ వర్షంబున్ – గ్రుమ్మరించుము దేవా

2. ఓ దేవ పంపింప వయ్యా – నీ దీవెన ధారలన్
మా దాహమెల్లను బాపు – మాధుర్యమౌ వర్షమున్ ॥ఇమ్మహి॥

3. మా మీఁద కురియించు మీశ – ప్రేమ ప్రవాహంబులన్
సమస్త దేశంబు మీఁద – క్షామంబు పోవునట్లుగన్ ॥ఇమ్మహి॥

4. ఈనాఁడే వర్షింపు మీశ – నీ నిండు దీవెనలన్
నీ నామమందున వేఁడి సన్నుతి – బ్రార్థింతుము ॥ఇమ్మహి।

## 471. (498)

"యెహోవా నీవు నన్ను పరిశోధించి తెలిసికొనియున్నావు" కీర్తన 139:1

పల్లవి: ఓ యెహోవా నీవే నన్ను – శోధించి యెరిగితివి

1. నేను కూర్చుండుట నిలుచుట నీకు బాగుగా తెలియును
నా తలపులు నీకు తెలిసెన్ నాలో కలుగుక పూర్వమే ॥ఓ॥

2. నాదు నడక, నాదు పడక నీవే పరిశోధింతువు
నా ప్రవర్తన యంతా నీకే సంపూర్ణముగా తెలియును ॥ఓ॥

3. నీదు చేతిన్ నాపై నుంచి నన్ను ఆవరించితివి
నీదు యెడమ కుడిచేతులలో నన్ను భద్రపరతువు ॥ఓ॥

4. నీదు యాత్మకు మరుగైయిలలో నెచటికి నే వెళ్ళెదన్
యెక్కడికి వెళ్ళినను అక్కడున్నావు ప్రభూ ॥ఓ॥

5. నాదు అంతరంగమును నాదు ఆలోచనలను
నీవే పరిశీలించి నాకు నిమ్ము శుద్ధ హృదయమున్ ॥ఓ॥

## 472. (468)

"ఆ దినములో నా యాత్మను కుమ్మరించెదను" అపో.కా 2:18

1. శుద్ధ ఆత్మ దిగిరమ్ము – మా పై వేగమే
శుద్ధి యేసు నీ ఈవుల మాకీయుమా

2. పెంతెకోస్తను నాట దిగివచ్చిన
ప్రియ ఆత్మ దిగిరమ్ము ఈ వేళయందు

3. దప్పిగొన్న ఆత్మలను దప్పి తీర్చను
తప్పక ఒకొక్కరిని సంధించు వేగ

4. ప్రేమతోడనే శుద్ధ పావురమా రా
డాసి మమ్ము యుద్ధమునకు సిద్ధపర్చుమా

5. నిద్ర కష్టముల సోమరత్వమున్ వీడి
స్తోత్రింప నుత్సాహమును మా పై పోయుమా

6. గత కాలమందు జయమిచ్చిన యట్టి
నూతన ప్రార్థన వాంఛ మాలో పోయుమా

7. అనుదిన మాత్మలను సంపాదించను
గిన్నెనిండి పొర్లిపార నాత్మనీయుము

8. ప్రేమ దీనత్వము శాంత సమాధానముల్;
సంతోషము మాలో వృద్ధి పొందజేయుమా

## 473. (514)

"తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యము" ఎఫెసీ 1:7–19

పల్లవి: మాకనుగ్రహించిన దైవ వాక్యములచే  మా మనోనేత్రములు వెలిగింపుమయ్యా

అ॥ప॥: రక్షణ నొందిన వారికి దేవుడు ఒసగిన శక్తిని యెరిగి జీవింతుము

1. రక్షణ కృపలు ప్రభువిచ్చినవే – అతిశయింపలేము అంతయు కృపయే
అమూల్యమైన సిలువశక్తిచే – ఖాళీయైన మమ్మును నింపె ॥మా॥

2. పాప మృతులమైన మమ్మును లేపెను ప్రేమతో మమ్ము ప్రభుతోనే లేపెను
పరలోక పదవి పాపులకిచ్చె – పునరుత్థాన శక్తిచే కలిగె ॥మా॥

3. మరణ పునరుత్థాన మందైక్యతచే – బలాతిశయమున్ పొందెదము
విశ్వసించు మనలో తన శక్తి యొక్క మితిలేని మహాత్మ్యము తెలిసికొనెదము ॥మా॥

4. సర్వాధికారము ఆధిపత్యముల కంటె –శక్తి ప్రభుత్వము లన్నిటికంటే
అన్ని నామములలో హెచ్చింపబడిన యుగయుగములలో మేలైన నామమున ॥మా॥

5. తన శక్తిని బయలుపరచుటకు – ఏర్పరచుకొనెను బలహీనులను
ఎన్నికైనవారిని వ్యర్థపరచుటకు నీచులైనవారిని ఏర్పరచుకొనెన్ ॥మా॥

6. యుద్ధోపకరణముల్ ఆత్మీయమైనవి మానక ప్రభుకు విధేయులమగుటే
దుర్గములన్నిటిన్ పడగొట్టు నదియే ప్రభు యేసు నొసిగిన భాగ్యము యిదియే ॥మా॥

## 474.

పల్లవి: నా మనసాయె యేసుని సేవకై
రక్షించిన నన్ను తరియించెదను

అ॥ప॥: నామది నిండె ఆయన ప్రేమయే
చాటించెద – ఆయనను – పరమతండ్రియని ॥నా మనసా॥

1. ఎవరెవరు ఆ ప్రభుని – నమ్మెదరో (2)
పాపక్షమాపణ నొందెదరు
మరి ఎవరు – ఆ ప్రభుని చేర్చుకొందురో
పాప విముక్తి – నొందెదరు ॥నా మనసా॥

2. యేసుని ప్రేమలో ఎవరు ఎదుగుదురో
క్షేమ, సమాధానముతో – నుండెదరు
మరి ఎవరు ఆ ప్రభులో నిలిచి యుందురో
శాంతి యుతులుగా నుండెదరు ॥నా మనసా॥

### 475. (515)

"నేటి దినము శుభవర్తమానముగల దినము; మనము ఊరుకొనలేల"

2 రాజులు 7:9

పల్లవి: సువార్తను చాటింప – సు సమయంబిది యేసు
శ్రీ యేసుని నామంబు – ఎంతో మధురము మనకు

1. సంతసమున సాగెదము – పురికొల్పుచు మనస్సులను
సంకటములు ఎన్నయిన – చనిపోవుటె మేలనుచు ॥సువార్త॥

2. సిలువను మోయుచు భుజమున్ – చేత సువార్తలనూని
లోకమునకు చాటెదము – ప్రశాంతుడగు యేసున్ ॥సువార్త॥

3. త్రియేకునికే యిలలో – జయ మార్భటించెదము
జయశాలులుగా మేము – జగదేవత నొణికింతుం ॥సువార్త॥

4. ప్రవక్తలలో ఘనుడు – పరమున దూతలు పొగడున్
నేత్రముల కాయనతార – అరుణోదయ నక్షత్రం ॥సువార్త॥

5. చిరునగవులతో మేము – చిందింతుము రక్తమును
హృదయాలు ప్రకాశించున్ – మనసానందంబిదియె ॥సువార్త॥

### 476. (521)

'మీరు లోకమునకు ఉప్పుయియున్నారు" మత్తయి 5:13

పల్లవి: లోకమునకు నన్ను – దేవా నా దేవా
ఉప్పుగా జేసితివి – అద్భుత దేవా నా దేవా – ఉప్పుగా జేసితివి

1. నరరూపధారి – పరలోక ఉప్పయి
ఘోరపాపినైన నన్ను – శుద్ధీకరించితివి ॥అద్భుతదేవా॥

2. యెరికో నీళ్ళ – వలె నా జీవం
మరణచేదైయుండనీవు – రుచిగా మార్చితివి ॥అద్భుతదేవా॥

3. నా రోగ హృదయం – నూతన పరచి
పరమ ఉప్పుతోడ నీవు – నింపిన దేవుండవు ॥అద్భుతదేవా॥

4. పరులకు యిలలో – ప్రభు క్రీస్తు రుచిన్
నిరతమునే జూపునట్లు – క్రుమ్మరించుము నన్ను ॥అద్భుతదేవా॥

5. నీ నిత్యజీవం – నీ సంతోషం
నిత్య సమాధానమిచ్చి – భద్రపరచితివి ॥అద్భుతదేవా॥

6. దీనుడవై – నే – బహుదుఃఖపడిన
ఎన్నడైన విడువక శ్రేష్ఠ – ఉప్పుగా మార్చుచున్న ॥అద్భుతదేవా॥

7. జనులు నన్ను హింసించినపుడు
ఎన్ని చెడ్డమాటలన్న – హల్లెలూయా పాడెదన్ ॥అద్భుతదేవా॥

**477.** (523) "మీరు నాకు సాక్షులు" అపో.కా 1:8

పల్లవి: జై జై జై జై యేసు ప్రభు – మాకై రానున్న ప్రభువా

1. పరిశుద్ధాత్మ శక్తిని పొంది – భూదిగంతముల వరకు సాక్షులుగా నుందు రనిన ॥జై జై॥
2. అంద్రెయ సీమోనును చూచి – మెస్సీయాను కనుగొంటిమని తెచ్చెనతని యేసు కడకు ॥జై జై॥
3. ఫిలిప్పు సమరయ పట్టణములో – ప్రభువార్తను ప్రకటింపగా ఎంతో సంతోషము గలిగెన్ ॥జై జై॥
4. మనము ప్రభుని సంబంధులము లోబడె లోకము దుష్టునికి లోకము ప్రభుని ఎరుగవలెన్ ॥జై జై॥
5. దేవుని ప్రేమ మన హృదయమున – కుమ్మరింపబడినందున ధైర్యముతో చాటించెదము ॥జై జై॥
6. ప్రభుని వాక్యము మన హృదయములో వసియించు చున్నందున – వాక్యమును ప్రకటించెదము ॥జై జై॥
7. నన్ను రక్షించిన ప్రభు యేసుని – నమ్మి సమస్తము చేసెదను – యేసున కెప్పుడు హల్లెలూయ ॥జై జై॥

**478. (525)** "మీరు వెళ్ళి ఫలించుటకును ..... నియమించితిని" యోహాను 15:16

పల్లవి: ప్రియుడా ప్రభు యేసునకు – నీ వీనుల నిమ్ము
ప్రియుడా ప్రభు యేసునకు – విశాల స్థలమిమ్ము
ప్రియుడా ప్రభు యేసునకు – విస్తార ఫలమిమ్ము

1. సర్వాధికారియైన యేసు – సర్వశక్తి గలవాడు
సర్వజనులలోన – శిష్యులంజేయుమనెన్ ॥ప్రియు॥
(మత్తయి 28:18,19)

2. జనముల నీదు స్వాస్థ్యముగ – భూమి దిగంతముల వరకు
నన్నడుగుడి మీదు సొత్తు – గా నిచ్చెదననెన్ ॥ప్రియు॥
(కీర్తనలు 2:8)

3. పర్వతముల నీవు యెక్కి – మ్రానులను కొట్టి తెచ్చి
మందిరము కట్టిన – మది నుల్లసింతుననెన్ ॥ప్రియు॥
(హగ్గయి 2:8)

4. కోత సమయమింక కొంత – కాలమున్నదనేదంత
తెల్లబారిన పొలముల్ – కన్నుల గాంచుమనెన్ ॥ప్రియు॥
(యోహాను 4:35)

5. ప్రతివాడు తన స్వంత పనులే – చింత గలిగి చేసెదరిలలో
ప్రభు యేసు పనులన్ నీవు – పాటింపకుండెదవా ॥ప్రియు॥
(ఫిలిప్పీ 2:21)

6. నీ దేహమును నీది కాదు – విలువపెట్టి కొన్నాడేసు
నీ దేహమాయన కిమ్ము – సజీవ యాగముగ ॥ప్రియు॥
(2 కొరింథీ 6:19,20)

7. ప్రతివాని పనుల పరికించి – ఫలము నియ్య ప్రభుడిలకొచ్చున్
ప్రతిచోట నీవు ఫలమున్ – ఫలించుచుండు మిలన్ ॥ప్రియు॥
(ప్రకటన 22:12

**479. (539)** "నేను మీ మధ్య నడిచెదను, మీకు దేవుడనై యుందును,
మీరు నాకు ప్రజలై యుందురు" లేవీ 26:12.

1. మహిమతో నిండిన మా రాజా – మహిమతో తిరిగి వచ్చువాడా
శరీరమునుదాని క్రియలెల్లను ఆశతో వాక్యముచే తొలగించుము – వచ్చి తొలగించుము

2. ఆకస ఆసనమును వీడి లోకమును జూడ వచ్చితివి
ఇంపుగ వాసము చేయుటకు సొంపుగ లోన – ప్రవేశింపుము – ప్రవేశింపుము

3. గుడారమున వసియించితివి తోడ నిలిచితివి మేఘమువలె
కొఱతలేక జనుల నడిపితివి వాక్య ప్రకారము – కోరి రమ్ము – నేడు కోరి రమ్ము

4. ఇశ్రాయేలీయులతో నేగితివి ఎజ్రాతోడనే యుంటివి
సొలోమోను గుడిలో వసియించితివి కాలమెల్ల మాతో – నుండుము – మాతో నుండుము

5. గిరిపైన చూపిన మాదిరిని మరువక సొంపుగ చేసితివి
అక్కరగా మనము లోబడిన చక్కగా మనలను – పాలించుము యేసు

6. భూమ్యాకాశములు పట్టని వ్యోమపీరుడు భువికి వచ్చెన్
నీతితో రాజ్యము నేలుటకు జ్యోతితోడ లోన వచ్చునేసు – నేడు వచ్చునేసు

7. హల్లెలూయ పాట చాటింపన్ ఆశతో నిన్నాహ్వానింపన్
ఫలము లనేకము లర్పించన్ ఎల్లరిలోన – ప్రవేశించుము – ప్రవేశించుము

**480.** "....నీ దేవుడైన యెహోవా.... స్వకీయ జనముగా ఏర్పరచుకొనెను"ద్వితి.కాం 7:6
పల్లవి: పాడుము ప్రభుకే జయగీతం వీడుము ప్రతివిధ భయభీతిన్ (2)
కోరుము ప్రభుయేసునే శరణం చేరుము శ్రీ యేసుని చరణం (2)

అ॥ప॥: వినిపించు ప్రభుకే ఆర్తనాదం వినబడును రక్షణ సునాదము ॥పాడుము॥

1. పాడైన జగతికి విభుడరుదెంచెన్ పాడైన బ్రతుకులన్ కడతేర్చనెంచెన్ (2)
నీడగ నాథుడే తోడైయుండున్ (2) విడువక నిను నీ దేవుడై యుండున్ (2) ॥విని॥

2. తన నేస్తముగా తన స్వాస్థ్యముగా తన పుత్రులుగా జతపనివారిగా
పరిశుద్ధులుగా నిర్దోషులుగా నిర్ణయము చేసే రారాజు యేసే ॥విని॥

3. పిలుచుకొనెన్ నిన్ను తెలిసికొనెన్ నిన్ను కలత వలదు అలక వలదు
అలయ వలదు బలము కలదు మెలకువ కలిగిన విలువ కలదు ॥విని॥

4. అద్వితీయ దేవుడు ఆదిసంభూతుడు ఆద్యంతరహితుడు అద్భుతకరుడు
అత్యున్నతుడు సత్యవంతుడు నిత్యమైన దేవుడు జ్యోతిర్మయుడు ॥విని॥

5. ఎండిన బ్రతుకున్ పండించువాడు దండిగ ఫలముతో నింపించువాడు
మెండుగ తన కృపన్ అండగనుంచును బండ హృదయులన్ దండించువాడు ॥విని॥

6. నిందారహితులై ఆనందభరితులై అందమగు ఆ పరలోక విందులో
పొందుగ జేర్చను ప్రభువరుదెంచును సంధించు ప్రభుని అందించుకరము ॥విని॥

## 481.

పల్లవి: మహిమ ఘనత స్తుతి ప్రభావము – నీకే కలుగును గాక ఆ..ఆ..
నీకే కలుగును గాక మా దేవా (2)

1. బుద్ధి జ్ఞాన సర్వసంపదలు – నీ దానములే జ్ఞాన స్వరూపి (2)
జగమును సృష్టించి నిర్వహించువాడవు (2)
నీ జ్ఞానమును వివరింపతరమా
నీ జ్ఞానముతో నింపు మమ్ము మా దేవా ॥మహిమ॥

2. వెండి బంగారు అష్టైశ్వర్యములు – నీ దానములే శ్రీమంతుడా
శ్రేష్ట ఈవులనిచ్చు జ్యోతిర్మయుడవు
నీ మహిమైశ్వర్యం వివరింప తరమా
నీ మహిమైశ్వర్యమిమ్ము మా దేవా ॥మహిమ॥

3. అధిక బలము సంపూర్ణ శక్తి – నీ దానములే యుద్ధశూరుడా (2)
నీకసాధ్యమైనది లేదే యెహోవా (2)
నీ సర్వశక్తిని వివరింపతరమా
నీ సర్వశక్తితో నింపు మా దేవా ॥మహిమ॥

4. శాశ్వతమైనది నీ మధుర ప్రేమ
జ్ఞానమునకు మించు ప్రేమా స్వరూపి
కొలువగలేము నీ ఘనప్రేమను
సాటిలేని నీ ప్రేమన్– వివరింపతరమా
ఈ ప్రేమతో నింపు మమ్ము మా దేవా ॥మహిమ॥

5. ఆర్పగలేము నీ ప్రేమ అగ్నిని
అగాధ సముద్రముల్ జ్వాలామయుడా
మరణమంత బలమైన –నీ ప్రేమ ధాటిని
అగాపే ప్రేమను వివరింపతరమా
అగాపే ప్రేమతో నింపు మా దేవా ॥మహిమ॥

## 482.

పల్లవి: ఆనందము ప్రభు నాకొసగెను – నా జీవితమే మారెను
నాయుల్లమందు యేసు వచ్చెన్ – నా జీవిత రాజాయెను (2)

1. ప్రభుని రుచించి యెరిగితిని – ఎంతో ఎంతో ప్రేమామూర్తి
విశ్వమంతటిని గాంచలేదు – విలువైన ప్రభుప్రేమను ॥ఆనం॥

2. శత్రువున్ ఎదిరించి పోరాడెదన్ – విజయము పొంద బలమొందెదన్
ప్రభువుతో లోకము జయించెదన్ – ఆయనతో జీవించెదన్ ॥ఆనం॥

3. నా సంతోషం సముద్రపు అలలన్ పోలి పైకి ఉప్పొంగి యెగయుచుండె
నన్ను పిలచి ఎన్నో మేలుల చేసెన్–నూతన జీవమొసగెన్ ॥ఆనం॥

**483.** "మహోన్నతుని చాటున నివసించువాడె, సర్వశక్తుని నీడను విశ్రమించువాడు" కీర్తనలు 91:1

పల్లవి: మహోన్నతుడు – మన – దేవుడు ఆయన చాటున – వసియించుము
ఆ... సర్వశక్తుని నీడలో విశ్రాంతి నొందుచు – ఘనపరచుము (2)

1. సాతాను వలనుండి విడిపించును నశియించకనె నిను రక్షించును –2
తన రెక్కలతో నిను కప్పును ఏ భయము లేకుండ కాపాడును –2 ॥మహోన్న॥

2. అటు ఇటు ఎందరు కూలినను అపాయమేమియు రానియ్యడు – 2
ఏ తెగులైనను – నీ దరిచేరదు యెహోవాయే నీకాశ్రయము – 2 ॥మహోన్న॥

3. నీ మార్గములలో తోడుగ నిలిచి నీకేమి హాని జరుగనీయక – 2
తన దూతలను – ఆజ్ఞాపించి నిత్యము నిన్ను నడిపించును ॥మహోన్న॥

4. మనమా ప్రభువును ప్రేమించి ఆయన రక్షణ పొందుటచే
ఘనపరచెదము– 00కొనియాడెదము సర్వద ఆయన స్తోత్రార్హుడు –2 ॥మహోన్న॥

**484. (559)**

"క్రీస్తే సర్వమును అందరిలో వున్నవాడునై యున్నాడు" కొలస్సై 3:11

1. పాపుల రక్షకుడు యేసు – గొప్ప దేవాది దేవుడు యేసు
కృపతో కౌగలించె నను యేసు – ఉపకారి నన్ను చేర్చె యేసు

పల్లవి: సర్వంబులో నాకు సర్వమేసు సర్వశక్తిగల యేసు హల్లెలూయా – ఆమెన్

2. గొఱ్ఱెలకు గొప్ప కాపరి యేసు దొరుకు తన్ను వెదకు వారి కేసు
ఆరాధికులకు పరిశుద్ధ దేసు – నిరాశగలవారి మిత్రుడేసు ॥సర్వ॥

3. నాదు మార్గంబునకు వెలుగు యేసు నాదు పాదంబులకు దీపము యేసు
నాదు దాహంబునకు పానము యేసు నాదు యజ్ఞానంబుకు జ్ఞానము యేసు ॥సర్వ॥

4. నాదు రోగంబులకు వైద్యుడు యేసు నాదు బాధ్యతల వహించు నేసు
నాకు ఏకాంతములో తోడు యేసు నాకు తేనెకంటె బహు తీపి యేసు ॥సర్వ॥

5. నాకు రక్షకుడు రక్షణ యేసు నాకు విమోచకుడు విమోచ నేసు
నాకు జీవంబును దేవుడు యేసు నాకు నీతి నాదు వెలుగు యేసు ॥సర్వ॥

6. నాకు మాదిరి వెంబడించ యేసు నాకుముందు నడుచు నాయకు దేసు
నాకు దుఃఖంబులో ఆదరణేసు నాదు కష్టంబులో ధైర్యము యేసు ॥సర్వ॥

7. నాదు హృదయంబున యున్నవాడు యేసు నాదు వృద్ధికి కారకుండు యేసు
నాదు కృంగుదలలో తోడనుండు యేసు నాదు సర్వమందు నిల సర్వమేసు ॥సర్వ॥

**485. (571)** "మన పౌరస్థితి పరలోకమందున్నది" ఫిలిప్పీ 3:20

పల్లవి: మన పట్టణంబదిగో – మన పౌరత్వంబదిగో
కానాను పురమదిగో – మన యేసుకు జేయునమో

1. ఆర్భాటంబులతో – విజయోత్సవంబులతో
ఏతెంచిన ప్రభు జేరి – పాత భక్తుల జేరి
మధ్యాకాశంబుననూ – హల్లెలూయా పాడెదము ॥మన॥

2. జీవ జలనది – పారు నాసనమునుండి
ఆవల నీవలనూ – జీవ వృక్షంబుండు
నెల నెల కాయును – పండ్రెండు కాపులను ॥మన॥

3. నూతన భువియందు – నూతన యెరూషలేముండు
నూతన వెలుగుననూ – నూతన ప్రజలౌదుము
నూతనాలయము – గొఱ్ఱెపిల్లయే తాను ॥మన॥

4. తేజోమయునితో – మరి తేజోవాసులతో
తేజరిల్లుదుము – తేజో రాజ్యమునందు
సజీవ జనకుని – సజీవ జనులమని ॥మన॥

5. చేరుదు మాపురము – పరమ పరదైసునకు
కరువు మరణములు – కానము ఎన్నడును
మహిమలో నిత్యంబు – ప్రభుయేసుతో నుందుము ॥మన॥

**486. (596)** "మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము" 1థెస్స 4:17

1. శృంగార దేశము చేరగానే నా దుఃఖ బాధలన్నియుపోవున్
యేసుని యొద్దను నిత్యము నే – నుండుట మిక్కిలి యాశ్చర్యము

పల్లవి: ఇదే నాకు ఆనందము, ఆనందము, ఆనందము
నేను ఆయనను జూచుటయే ఇదే నాకు పరమానందము

2. అమితమైన కృపవలన నన్ను స్వర్గంబున జేర్చుదురు
అచ్చోటనుండి యేసుని గాంచి
స్తుతికీర్తనలు పాడుదురు ॥ఇదే నాకు॥

3. నేను ప్రేమించు స్నేహితులను అక్కడజూచి సంతోషింతును
నా యేసు ముఖము చూచుటయే
నిత్యము నాకది యానందము ॥ఇదే నాకు॥

4. ఆ స్వర్గ సౌఖ్య మొందువరకు
కండ్లతో చూడకపోయినను యేసుని మాటలు గైకొనుచు
నాత్మతో చూచి సంతోషింతును ॥ఇదే నాకు॥

**487. (599)** "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో..... ఆ పట్టణము కొరకు అబ్రాహాము ఎదురుచూచుచుండెను" హెబ్రీ 11:10

1. ఓహో! యెరూషలేమా – బంగారు పట్నమా
నీయందు దృష్టి క్షేమ – మింపార నుండుగా
ఆ కాంతి సంబరమ్ము – ఏ కన్ను కాంచెను
జీవంపు భోజనము నీలోను తిందుము

2. సీయోను కొండపైన దూతాళి భక్తులు
ఆ రక్త సాక్షులైన – వారెల్ల బాడుచు
ఆ నిత్య కాంతిలోను – మహా ముదంబుతో
శ్రీ యేసు క్రీస్తుతోను – సదా సుఖింతురహో

3. విముక్తులైనవారు – శ్రీ యేసుతోడున
జయంబు గొన్నవారు – నిత్యంబు నందున
శ్రీ యేసు గద్దెచుట్టి – తెల్లంగి ధారులై
కీర్తించి కేలుతట్టి – హర్షింతు నిత్యులై

4. ఓ దివ్య పట్టణంబ విశ్రాంతి స్థానమా
భక్తాళి వాంఛితంబ – ఆశింతు నిన్ సదా
ఓ యేసు నన్నుగూడ – అచ్చోట జేర్చుము
ఆ భాగ్యమేను జూడ – స్తోత్రింతు నెన్నడు

**488. (618)** "దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు. ధర్మశాస్త్రము ననుసరించువాడు ధన్యుడు" సామెతలు 29:18

పల్లవి: ప్రభుని దర్శనం యేసుని దర్శనం
మొంది సేవ – చేయుము దేవునికి

1. ఇండియ దేశము రక్షణకై ని – న్నిదిగో రమ్మనెను
పాప సముద్ర – పాప సముద్ర
అగాధములో ఆత్మలు మునిగెను ॥ప్రభుని॥

2. సిలువపై తన ప్రాణమునిచ్చెను – కలుషాత్ములకై
తన హృదయములో – తన హృదయములో
ఇండియ దేశమునకు – స్థలమిచ్చెను॥ప్రభుని॥

3. యౌవన జీవితము నంతటిని – వ్యర్థము చేసితివి
రక్షకు డేసుని – రక్షకుడేసుని
తక్షణమే లేచి సేవించుమా ॥ప్రభుని॥

4. ఆత్మల రక్షణకై సోదరుడా – ఆశతో లేచి రా
విస్తారముగా – విస్తారముగా
కోత యున్నది – నూతన బలమున రా ॥ప్రభుని॥

**489. (627)**

"నేను నా ప్రియుని దానను" పరమ 7:10

1. నే నీవాడనై యుండగోరెదన్ – యేసు ప్రియరక్షకా
నీవు చూపు ప్రేమను గాంచితిన్ – నన్ను జేర్చు నీదరిన్

పల్లవి: నన్ను జేర్చు చేర్చుచేర్చు రక్షకా – నీవు పడ్డ సిల్వకున్
నన్ను జేర్చు చేర్చుచేర్చు రక్షకా – గాయపడ్డ ప్రక్కకున్

2. నన్ను బ్రతిష్ఠబర్చుమీ నాథా – నీదు కృపవల్లనే
నాదు ఆత్మ నిన్ను నిరీక్షించున్ – నీ చిత్తంబు నాకగున్ ॥నన్ను॥

3. నీదు సన్నిధిలో నికనుండి – నెంత తుష్టి నాకగున్
స్నేహితునిగ మాటలాడుదున్ – సర్వ శక్తి ప్రభుతో ॥నన్ను॥

4. నీదు దివ్య ప్రేమాతిశయము – ఇహబుద్ధికందదు
పరమందున దాని శ్రేష్ఠత – నే – ననుభవించెదన్ ॥నన్ను॥

**490.** (629)

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా
మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి" రోమా 12:1

1. యేసుప్రభో నీకు నేను – నా సమస్తమిత్తును
నీ సన్నిధిలో వసించి – ఆశతో బ్రేమింతును

పల్లవి: నా సమస్తము – నా సమస్తము
నా సురక్షకా నీకిత్తు – నా సమస్తము

2. యేసుప్రభో నీకే నేను – దోసిలొగ్గి మ్రొక్కెదన్
తీసివేతు లోకయాశల్ – యేసు చేర్చు మిప్పుడే ॥నా సమస్తము॥

3. నీదు వాడ నేను యేసు – నీవు నాదువాడవు
నీవు నేను నేకమని – నీ శుద్ధాత్మ సాక్ష్యము ॥నా సమస్తము॥

4. యేసు ప్రభూ నీకు నన్ను – నీయ నేనే వచ్చితి
నీదు ప్రేమ శక్తి నింపి – నీదు దీవెన నియ్యవే॥నా సమస్తము॥

5. యేసు నీవే నా సర్వాస్తి – హా సుజ్వాలన్ బొందితి
హా సురక్షణానందమా – హల్లెలూయా స్తోత్రము ॥నా సమస్తము॥

**491.**

పల్లవి: ఓ ప్రభూ నీతోనే నేనుండాలయ్యా!
ఓ ప్రభూ నాతోనే నీవుండాలయ్యా!

1. నిన్ను నమ్మిన వారికి నిత్యజీవము నిత్తువు
ఓ ప్రభూ నీ కౌగిట నను చేర్చుకో

నిను వదలి ఎటు పోయెద ॥ఓ ప్రభూ॥

2. మార్గము సత్యము నీవే, జీవము ప్రభునీవెగ
ఓ ప్రభూ నీ రాజ్యములో నను చేర్చుకో
నిను వదలి ఎటు పోయెద ॥ఓ ప్రభూ॥

3. నిన్ను ఆశ్రయించువారు, నీదు ప్రేమకు పాత్రులు
ఓ ప్రభూ నీ సన్నిధికి నను చేర్చుకో
నిను వదలి ఎటు పోయెద ॥ఓ ప్రభూ॥

4. ఎవరి మాట నేను వినను, నీ ఆజ్ఞల పాలింతును
ఓ ప్రభూ నీ చరణముల నను చేర్చుకో
నిను వదలి ఎటు పోయెద ॥ఓ ప్రభూ॥

5. ఆత్మ ప్రాణ శరీరముల, నీకే నేనర్పింతును
ఓ ప్రభూ నీ ఒడిలోన నను చేర్చుకో
నిను వదలి ఎటు పోయెద ॥ఓ ప్రభూ॥

6. నా జీవితకాలమంతయు నీ కొరకే జీవింతును
ఓ ప్రభూ నీ చాటున నను చేర్చుకో
నిను వదలి ఎటు పోయెద ॥ఓ ప్రభూ॥

7. నిత్య జీవపు మాటలన్ని నీవద్దే వున్నాయిగ
ఓ ప్రభూ నీతోనే నే వుంటానయ్యా
నిను వదలి ఎటుపోయెద ॥ఓ ప్రభూ॥

## 492. (633)

"గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు" ప్రకటన 14:4
పల్లవి: ప్రభు యేసుని నేను వెంబడింతును -2
తన అడుగు జాడలలో నడిచెదను -2

1. లోకమున్ విడిచి సిలువను మోసి
దీక్షతో ప్రభుని వెంబడింతును ॥ప్రభు॥

2. కాపరి యేసు స్వరమును వినుచు
చూపెడి స్థలముల కేగెదను ॥ప్రభు॥

3. చీకటి జగతిని తప్పించుకొని
వాక్యపు వెలుగులో వెంబడింతును ॥ప్రభు॥

4. పాప విశాల మార్గమున్ విడచి
పరుగిడెదను జీవ మార్గమున ॥ప్రభు॥

5. అంతము వరకు స్థిరముగ నిలిచి
అమూల్యమకుటము పొందెదను ॥ప్రభు॥

**493. (642)** “ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి వీనికి కట్టి, వీని చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులు తొడిగించుడి” లూకా 15:22

పల్లవి: ప్రభుని సేవ జేయరమ్ము ఓ యౌవనుడా
ప్రబలజేయ ప్రభు సువార్తకిమ్ము నీ బలం
శుభమునిట్టి సేవజేయ యువ జనాళికిన్

1. యేసుక్రీస్తు సిలువపైని మరణమాయెను
చేసెను పాపికి గొప్ప విడుదల
నొసగెను మానవులకు నిత్య జీవము
వాసిగ ప్రజలలో తెలియజేయవా? ॥ప్రభుని॥

2. పాప వస్త్రములను తీసె ప్రభువు క్రీస్తుండు
శాపగ్రాహియాయెను ఓ యౌవనుడా
కప్పెను రక్షణ వస్త్రము నీకు
తప్పక ప్రకటింపవా గొప్ప రక్షణ? ॥ప్రభుని॥

3. పాదములకు సువార్తనే చెప్పులొసగెను
హృదయమందు శాంతి ఆనందమొసగెను
శోధనాబాధలెన్నో నీకు వున్ననూ
నాధుని సువార్తను బోధపరచవా? ॥ప్రభుని॥

4. తప్పిపోయినట్టి నిన్ను కనికరించెను
గొప్ప విందు చేసి ఉంగరమును పెట్టెను
తప్పులన్ని మన్నించెను గొప్ప దేవుడు
తప్పక క్షమియించవా నీ విరోధులన్? ॥ప్రభుని॥

5. పరలోకపు బహుమానము నీవు పొందను
పరిశుద్ధుల సహవాసం నీకు శ్రేష్ఠము
పరలోకపు పందెమందు అంతము వరకు
పరుగెత్తవా జీవకిరీటంబు పొందను?॥ప్రభుని॥

**494. (649)**“ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము” రోమా 11:33

1. దేవుని నిజప్రేమ పరిశుద్ధ గ్రంథ మందున్నది

పల్లవి: పఠించు సోదరా పరిశీలించు సోదరీ దొరుకు నందు నిత్య జీవం

2. దేవుని జ్ఞానము పరిశుద్ధ గ్రంథ మందున్నది
3. దైవ సమాధానం పరిశుద్ధ గ్రంథ మందున్నది
4. దేవుని వెలుగు పరిశుద్ధ గ్రంథ మందున్నది
5. దైవ ప్రత్యక్షత పరిశుద్ధ గ్రంథ మందున్నది
6. దైవ మహాకృప పరిశుద్ధ గ్రంథ మందున్నది
7. దేవుని వరము పరిశుద్ధ గ్రంథ మందున్నది

**495.** "తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి"
ఎఫెసీ 6:10
పల్లవి: యౌవనులారా – దేవుని శక్తిని బట్టి   క్రీస్తులో మీరు – బలమునొందుడి (2)

1. సాతాను తంత్రములన్ – ఎదుర్కొనుటకును
సర్వాంగ కవచమును– ధరించుకొనుటకును (2)
నిత్యము ఆయనలో – నిలిచియుండుడి (2) ॥యౌవ॥

2. నీతియను వస్త్రమున్ – తొడుగుకొనుటకును
సిద్ధమనస్సు జోడు – స్థిరముగా కలిగి
సిలువ సాక్షులుగాను మీరు – సిద్ధపడియుండుడి ॥యౌవ॥

3. విశ్వాసమనుడాలు – పట్టుకొనుచును
దుష్టుని అగ్నిబాణముల్ – ఆర్పివేయుటకు
నిత్యము ప్రార్ధనను – కలిగియుండుడి ॥యౌవ॥

4. రక్షణ శిరస్త్రాణమున్ – ధరించుకొనుటకును
దేవుని వాక్యముతో – అన్నిటిన్ జయించుటకు
నిత్యము సహవాసములో – నిలిచియుండుడి ॥యౌవ॥

5. సమయము పోనియ్యక – సత్యమును కలిగి
సర్వకాలము ప్రభుతో – సహవాసమును కలిగి
నిత్యము మీ తీర్మానములో – నిలిచియుండుడి॥యౌవ॥

**496.**
పల్లవి: ప్రేమించుచున్నావా ప్రభుయేసుని (2) అ॥ప॥: ప్రేమా స్వరూపియగు దేవుని
శాశ్వత ప్రేమ చూపిన తండ్రిని (2)

1. మనము పాపులమై బలహీనులమై – శత్రువులమై యుండ (2)
చచ్చిన పాపిపై కుమ్మరించెన్ – తన గొప్ప ప్రేమను (2)
ఎన్నతరమా ప్రభు ప్రేమన్ (2) రుచించినావా నిస్వార్ధ ప్రేమన్? (2) ॥ప్రేమించు॥

2. శిక్షకు పాత్రులమై యుండగ – సత్యుడు యేసు బదులుగ వచ్చె
అతిహీనుడుగ కఠిన సిలువపై – ప్రేమను ఋజువు పరచె
అత్యున్నతమైన ప్రభు ప్రేమన్ అనుభవించిన నీవు మరచెదవా? ॥ప్రేమించు॥

3. శిష్యుడైన పేతురువలె వ్యసనపడి – బహు దూరమై యుండగా
విడువని తన ప్రేమ ముమ్మారు – వెంబడించుట నేర్పించెన్
వర్ణింపగలవా ప్రభు ప్రేమన్ విశ్వసించి సాక్షిగా నుండెదవా ॥ప్రేమించు॥

4. ఆయనను ప్రేమించినచో – దైవాజ్ఞలను పాటించుచు
ఆత్మలను తెచ్చుచు సంఘముగ – సమకూర్చుచు పోషించుము
ఆత్మ ఫలములను ఫలియించి నిరతము ప్రభుని ప్రేమించుమా? ॥ప్రేమించు॥

## 497.

పల్లవి: క్రీస్తేసు శిష్యుడా – సీమోను పేతురు
అగాపే ప్రేమతో – నన్ను ప్రేమించుచున్నావా......(2) ॥క్రీస్తేసు॥

1. సముద్రముపైన – అలల తలలపై–నాతో సమముగా నడిచితివి (2)
గాలి తుఫానులు – కారు చీకటిలో – రేయిజామున నడిచితివి (2)
ముమ్మారు బొంకితివా – కడలికి తిరిగెళ్ళితివా (2) ॥క్రీస్తేసు॥

2. గలిలయ సముద్రము – చేపలకన్నా – దోనెకన్నా – వలకన్నా
తల్లిదండ్రులు – అన్నదమ్ములు – కులము స్థలము – వీరికంటే
నిర్హేతుక ప్రేమ – నాపై నీకున్నదా ॥క్రీస్తేసు॥

3. ఎత్తయిన ఒక కొండపైన – రూపాంతరము చూపితిని
మేఘమునుండి – నా మాట వినుమని పలికిన శబ్దము వింటివి
ఆ దర్శనం విడిచి – తొలి ప్రేమ మరచితివా ॥క్రీస్తేసు॥

4. మనుష్యుల పట్టి – నా ప్రియ జాలరి మేపుము ఇక నా గొఱ్ఱెలను
నీ యౌవ్వనములో – నీ ఇష్టముగా – నన్ను వదలి నీవు వెళ్ళితివి
అర్పింతువా నీ ప్రాణం – హతసాక్షిగా నాకై ॥క్రీస్తేసు॥

## 498.

పల్లవి: విలువైన నీ దేహము – పరిశుద్ధాత్మకు ఆలయం
విలువైన నీ దేహముతో – దేవుని మహిమ పరచు (2)

1. యౌవనకాలమున – ప్రభుకాడిని మోయుము
విశ్వాసమందు యోధుడవై – దేవుని మహిమపరచు (2) ॥విలు॥

2. మంచి పోరాటమును – పోరాడుము యేసుకై
విజయ జీవితము జీవించుచు – దేవుని మహిమపరచు॥విలు॥

3. లోకమును ప్రేమింపకు గతియించు ఈ ఆశలు
దైవ చిత్తమును జరిగించి నిరతమ్– దేవుని మహిమపరచు ॥విలు॥

4. క్రీస్తులో నిలిచి యుండి – అధికముగా ఫలియించుము
నమ్మకమైన దాసుడవై – దేవుని మహిమపరచు । ।విలు॥

5. ఆత్మప్రాణ దేహము – అర్పించుకో క్రీస్తుకై
పవిత్రమైన హృదయము కలిగి – దేవుని మహిమ పరచు ॥విలు॥

## 499.

పల్లవి: నా ప్రాణ ప్రియుడా – నిన్నే స్తుతింతున్
నా హృదియార – నిన్నే ఘనపరతున్
నా నిరీక్షణకు – ఆధారం నీవే (2)
ఎల్లకాలం నిన్నే – ఆరాధింతున్ (2)

1. పాపపాశములు ననుచుట్టుముట్టి – నిత్యనాశనముకు చేరువకాగా(2)
పావనుడేసు నా కట్లుత్రెంచి (2) – సిలువలో బలియాయె (2)
గొప్ప రక్షణను నాకిచ్చెనని – కొనియాడెదన్ (2) ॥నా॥

2. నాదు జీవిత యాత్రలో నాకు – జీవపు వెలుగు నీవైతివి
నాదు కష్టసమయంబులలో – ఆశ్రయదుర్గమైతివి
నాదు కాపరివై జీవమార్గములో – నడిపితివే ॥నా॥

3. అలలు నను ముంచజూచినను – బలుడేసు భయపడవద్దనెను
తల్లడిల్లకుండ స్థిరపరచె నన్ను – తన సాక్షిగా నిలిపే
సజీవయాగముగా నన్నే నీకు – అర్పించెదన్ ॥నా॥

4. తల్లిదండ్రులు నన్ను విడిచినను – కన్నీళ్లు నా కంట రాలినను
కలవరపడకు అంటివి ప్రభువా – కరుణను జూపితివే
కరములు జోడించి పూజించెద నిన్ను – నా ప్రభువా ॥నా॥

5. నిన్ను విడువను ఎడబాయనంటివి – నీ అరచేతిలో చెక్కిన ప్రభువా
అందరు మరిచిన మరువని దేవా – పొగడక ఎట్లుందున్
పరిశుద్ధులందరితో హల్లెలూయ పాడుచు కీర్తింతున్ ॥నా॥

## 500.

పల్లవి: ఆనందముతో – స్తుతియించెదము ప్రభు యేసు పాదముల – పూజింతుము

1. మరణాంధకార లోకములోన సాతాను చెరలో నేనుండగ
తప్పిపోయిన నన్ను వెదకి రక్షించి నీ ఘనత కొరకై యేర్పరచితివి ॥ఆనంద॥

2. నరకాగ్ని పాలాయె నా ప్రాణము తప్పించుకొను మార్గము లేకుండగా
నీ రక్తము కార్చి ప్రాణ త్యాగముతో భరియించలేని బాధను యోర్చితివి ॥ఆనంద॥

3. విలువైన ప్రేమ కనబరచితివి నా ఘోర పాపములు క్షమియించితివి
ప్రభుక్రీస్తు సన్నిధి నిత్యము నుండు ఆశను నాకెంతో కలిగించితివి ॥ఆనంద॥

4. గర్భమున నేను రూపొందక మునుపే నా దేవ నీవు నన్నెంచుకొని
ఈ లోక సంబంధ బంధము తెంచి పరలోక ద్వారము తెరచితివి ॥ఆనంద॥

5. అరణ్యమందు నడచిన గాని యెండిన నేలను నిలచిన గాని
పరలోక తండ్రి మారని ప్రేమను వర్ణించుచు గురి యొద్దకు పరుగెత్తుదును ॥ఆనంద॥

## 501.

1. ఘనమైన యేసునామం – ప్రతినోట నుండును
దివ్యమగు ఆయన సన్నిధి – ప్రతి చోట నుండును
యేసు ఘన నామము పేర – ప్రతి మోకాలొంగును
ప్రభు యేసు రాకడ దినము – ప్రతి నేత్రము గనును
పల్లవి: హల్లెలూయ, హల్లెలూయ – ప్రభు నామం స్తుతియింతు
హల్లెలూయ, హల్లెలూయ – అనునిత్యము స్తుతియింతు

2. ప్రభువైన యేసు నామం – మధురం మధురం
ఆత్మీయ ఆకలి దప్పులు – తీర్చెడి ఘనమగు నామం
ఇంపైన యేసునామం – వీనులకు విందగు నామం
అన్ని నామములకు పైగా – ఉన్నతమైన నామం ॥హల్లె॥

3. బహుమూల్యమైన నామం – ఆదరణీయ యేసు నామం
భూలోక మంతటిలోన – ఆరాధన యోగ్యనామం
పదివేలలో శ్రేష్ఠనామం – పూజార్హము యేసునామం
ఈ లోకమంతటను – కొనియాడబడు నామం ॥హల్లె॥

4. పాపక్షమాపణ నొసగు – సామర్థ్యమైన నామం
సాతాను నోడించుటకు – శక్తిగల నామం
మరణమును మరణముద్వారా – ఓడించిన నామం
లోకమునకు నిత్యజీవము – కల్గించిన ఘన నామం ॥హల్లె॥

## 502.

పల్లవి: సహింతుము శ్రమలన్నియు – యేసుకై సంతోషముతో
సహించిన వారమైతే – యేలుదుము ఆయనతో

1. యేసు కొరకై ఈ లోకములో – నిందలు హింసలు పొందగా (2)
యేసు కూడ మన తోడుగా (2) సహించి ఓదార్చి ప్రేమ జూపును ॥సహి॥

2. నీతి కొరకై ఆకలి దప్పి – కల్గి మనమెల్ల వేచియుండ
నీతిసూర్యుడు మన తోడై (2) నీతిని నెరవేర్చి కృపజూపును ॥సహి॥

3. సువార్త కొరకై చెరనుండినా కొరడాల దెబ్బల సహించగా
దివారాత్రము గాయు ప్రభునేత్రము (2) కృపజూపి ప్రేమతో ఆదరించును ॥సహి॥

4. లోకమందు పలుశ్రమలు లోకస్తుల ద్వేషము వలన కలుగు
లోకాధికారిని లోకమును (2) జయించిన ప్రభువే మనల గాయును ॥సహి॥

5. క్రీస్తుతో రాజ్యము చేయు ఘనత ముందు ఈ శ్రమలెన్నదగినవి కావు
క్రీస్తుతో వారసులౌటకు (2) అర్హత మనము జూపు సహనమే ॥సహి॥

## 503.

పల్లవి: ప్రభుయేసు రారాజు – రాజ్యమేలును ప్రభుతో మన మేలుదుము – శ్రమల సహించిన

1. యౌవన కాలమున – కాడిని మోయుదము (2) ప్రభుతో మరణించిన – తనతో బ్రతికెదము (2)
సోదరా.... సోదరీ.... సహింతుము క్రీస్తుతో (2) ॥ప్రభు॥

2. తన రక్తముతో కడుగబడి – తన స్వాస్థ్యమును పొందెదము యుగయుగము రాజ్యమేల ప్రభుతో నడిచెదము
సోదరా..... సోదరీ...... సహింతుము క్రీస్తుతో (2) ॥ప్రభు॥

3. శ్రమల సహియించి – సువార్త చాటెదము ఆత్మల నడిపెదము – ప్రభుని రాజ్యములో
సోదరా.... సోదరీ.... సహింతుము క్రీస్తుతో (2) ॥ప్రభు॥

4. శాశ్వతమైన రాజ్యము – క్రీస్తు రాజ్యము శ్రమలనోర్చిన ప్రభు ప్రజలం – తనతో యేలుదుము
సోదరా.... సోదరీ.... సహింతుము క్రీస్తుతో (2) ॥ప్రభు॥

## 504.

పల్లవి: యౌవనుడా క్రీస్తేసు యోధుడ యౌవనమున కాడిని మోయు వాడ
ఓర్పు సామర్థ్యములు గలిగి నేర్పుతో జీవించ నేర్పుము

1. రారాజు క్రీస్తుకు సైనికుడవై సాతాను సేన నెదిరించువాడవై (2)
పోరాడు మత్యంతమగు సాహవాసముతో (2)జయమొందగ ఆనంద భరితుడవై ॥ఓర్పు॥

2. శ్రమించి సేద్యము జేయువాడవైప్రథమ ఫలముల భాగస్వామివై
శ్రమఫలిత పంటల బహుగా కోయుచు సంతోషముతో జీవించువాడవై ॥ఓర్పు॥

3. బంధకములలో ప్రార్థించు వాడవైహింస దుఃఖము బాధ నోర్చెడి వాడవై
అంధకారమన్న భయమేమిలేక హతసాక్షమునకు సిద్ధపడు వాడవై ॥ఓర్పు॥

4. క్రీస్తువలె ప్రేమించు వాడవై యేసువలె సహించెడి వాడవై
క్రీస్తును బోలి విజ్ఞాపన చేయుచుయేసువలె క్షమియించెడి వాడవై ॥ఓర్పు॥

## 505.

పల్లవి: నేను నిన్ను ఎన్నడు విడువను నేను నిన్ను ఎన్నడు ఎడబాయను

1. తన గర్భమున పుట్టిన పిల్లలను కరుణింపక తల్లి మరచునా?
వారైన పిల్లలను మరతురుగాని నేను నిన్ను ఎన్నడు మరువను ।నేను॥
2. నీ దుఃఖములలో నేను దుఃఖించుచు వాటిని భరింతున్
నీ ఆనందములలో నేను ఆనందించుచు నీతో కలిసి ఉల్లసింతును ॥నేను॥
3. యుగసమాప్తి వరకు మీతో కూడ ఉండి ఆత్మతోడ నడిపింతున్
కనుపాపవలె నిన్ను సురక్షితుని చేసి దుష్టత్వము నుండి కాపాడెదన్ ॥నేను॥
4. నీవు నన్ను ఘనపరచి భయముతోడ నడచి యధార్థత చూపితివి
కావున దీవెనల ఊట నీపై కుమ్మరించి నా దక్షిణ హస్తముతో ఆదుకొందును ॥నేను॥

---

# చేర్చబడిన పాటలు

**506.**

పల్లవి : అర్పింతు ప్రభువా నా జీవితం
సామర్థ్యము గల నీ చేతిలో
నిన్ను మహిమ, పరచ – అర్హపాత్రగా చేయుమునన్ (2) ।అర్పింతు॥
1. నే మట్టిని, నీవు కుమ్మరివి, నీ సామర్థ్య హస్తముతో, లేవు
అయోగ్యతలన్ని తొలగించి
నీకోర్కె చొప్పున నన్ను, చేయు
నిన్ను మహిమ, పరచ, గోరితిన్ ప్రభువా,
యోగ్యపాత్రగా చేయుమునన్. (2) ॥అర్పింతు॥
2. నే నిష్ఫల, అంజూరపు చెట్టున్ – నా చుట్టు కంచెను కల్పోతిన్
కౌనరాలేదు ఫలమేమి, నాలో – వ్యర్థ పరచితి – ని భూమిన్
నా చుట్ట, త్రవ్వి, ఎరు, వేయుము ప్రభువా
ఫలమిచ్చే యోగ్యత నాకిమ్ము. ॥అర్పింతు॥

3. నే అణచిన చిన్న చెట్టున్ – ముండ్ల పొదల, మధ్య పడితిన్
ధన, సుఖ ఆశల ద్వారా – అణచ, బడి తిని నేను
నా నుండి ముండ్లను తీయుము ప్రభువా
నూరంతలుగా నే ఫలియింప. ॥అర్పింతు॥
4. నాయెడల శాంతము చూపితివి
మరి యొక్క వత్సరమిచ్చితివి
తోటమాలిగి నాకైవేడితివి – తప్పించితివి తీర్పు నుండి
వ్యర్థ తీగలను సరికి, వేయు ప్రభువా
నే ఫలియించి నిన్ ఘనపరచ ॥అర్పింతు॥

## 507.

పల్లవి : ఆకాశమందు – నీవుండగ, నేను ఎవరికి – భయపడను
నీవీలోకములో – నాకుండగ నేను దేనికి –భయపడను
1. శత్రు సమూహము – నన్ను చుట్టిన, సైతానుడు సంహరింప జూసిన
నా సహవాసి – నీవుండగ నేను ఎవరికి – భయపడను॥ఆకాశ॥
2. వ్యాధులు, కరువులు – శోధనలు, బాధలు దుఃఖము – వేదనలు
మరణము మ్రింగగ – కాంక్షించిన, నేను దేనికి – భయపడను॥ఆకాశ॥
3. మహిమైశ్వర్యము – వైభవము, మహిమానందము – మారనివి
నా ప్రభు క్రీస్తే – నాకుండగ, నేను ఎవరికీ – భయపడను ॥ఆకాశ॥
4. నా తీర్మానము – నే చేసితి, నా ప్రభువ యేసును – నమ్మితిని
అనుభవ మిచ్చును – ఆ ప్రభువే, నేను ఎవరికి – భయపడను ॥ఆకాశ॥
5. పడిపోయిన వెను – కంజ వేయక, పశ్చాత్తాపము – పడి అడుగు
నిన్ను క్షమించును – నీ ప్రభువే, నీవు ఎవరికి –భయపడవు ॥ఆకాశ॥

## 508.

పల్లవి : ఆహా ఆనందమే – పరమానందమే
ప్రియ యేసు – నొసగె నాకు
కొలతలేనిది – బుద్ధికందనిది
ప్రేమన్ వివరింప – వీలగునా?
1. నీచ ద్రోహినైన నన్ – ప్రేమతో చేర్చుకొని
పాప ఊబి నుండి నన్ – పైకి లేవనెత్తెను ॥ఆహా॥
2. నిత్యనాశన పురముకు – నే పరుగిడి వెళ్ళుచుండ
నిత్య జీవమార్గములో – నన్ను నడిపితివి ॥ఆహా॥
3. నలిగిన రెల్లువలే – నేను విరిగెడు సమయములో
నాకై విజ్ఞాపన చేసి – స్థిరపరచితివి ప్రేమతో ॥ఆహా॥
4. హెచ్చరిక స్వరమును – త్రోసి వేసిన నన్ను
ప్రేమ కొరడా దెబ్బతో – ఆదరించి చేర్చుకొంటివి ॥ఆహా॥

5. కారు చీకటివేళలో – కలత చెందిన నన్ను
కాచి ఓదార్చితివే – బలమైన నీ ఆత్మతో ॥ఆహా॥
6. నాదు ప్రాణనాథుడా – నిన్నెప్పుడు గాంతునో
ఆత్మప్రియుడా నిన్ను – చూడ ఆశ నాలో కలిగెను ॥ఆహా॥
7. నీ ప్రేమ స్వరమున్ విని – నేను మేలుకొంటిని
ప్రియుని రొమ్మును చేరను నాలో వాంఛ ఉప్పొంగుచుండె ॥ఆహా॥
8. మధ్యాకాశమునందున – ప్రభుని చేరెడు వేళలో
ఆనందమానందమే – ఎల్లప్పుడు ఆనందమే ॥ఆహా॥

## 509.

పల్లవి: ఈ భువిపై పరలోక వింతైన జనమా
ప్రభు యేసుక్రీస్తులో–తన పరిశుద్ధులకు
జయమిచ్చు దేవునికి స్తోత్రములు
1. ప్రభులో మీ ప్రయాసం వ్యర్థం కాదు
ప్రభుని పనిలో ఎరిగి ఎదురుచును
స్థిరులై ఆసక్తితో సాగుడి ॥ఈ భువిపై॥
2. నూతన సృష్టి నాశించు మీరు
శుద్ధ ప్రవర్తనన్ ప్రభు దృష్టికి
అగుపడ జాగ్రత్తగా నడువుము ॥ఈ భువిపై॥
3. క్రీస్తు ప్రభుని ప్రత్యక్షమందు
నిరపరాధులుగా నిలబడను మీరు
శాంతితో నడుపునంతము వరకు ॥ఈ భువిపై॥
4. దోషిని నీవు గతము దుష్క్రియలతో
నిర్దోషిగా ప్రభు సన్నిధి నిలువబెట్ట
ప్రాణమిచ్చి సమాధాన పరచె ॥ఈ భువిపై॥
5. క్రీస్తేసు బండపై కట్టబడియు
సువార్త సత్య నిరీక్షణలు
విడువక విశ్వాసముతో నిలువుడి ॥ఈ భువిపై॥
6. సత్కార్యము లన్నిటను సఫలులగుచు
సంతోషింప ప్రభు సర్వములో
తండ్రితో నడుపుము తగినట్లుగా ॥ఈ భువిపై॥
7. దైవాత్మ సుతులు దేవుని వారసులు
సిలువ శ్రమలలో క్రీస్తు వారసులు
మహిమ నొందగ యేసు మహిమలో॥ఈ భువిపై॥

## 510.

పల్లవి : ఎంత సౌందర్య నగరము

అద్భుత మహిమ ప్రభావముతో నిండెను
పరిశుద్ధం, పరిశుద్ధం, పరిశుద్ధం, అన్నియు ॥ఎంత॥
1. ఆ నగర పునాది ఎంతో దృఢమైనది
స్థిరమై కదలని శాశ్వతమైనది
ప్రభువే తన వారిన్ సిద్ధపరచుచున్నాడు
అద్భుతం అద్భుతం అద్భుత నగరం ॥ఎంత॥
2. పవిత్ర జనులు తనతో వసింతురు
ఎవరిని ప్రభువు రక్తముతో కొనెనో
జయవంతులే అచ్చట చేరుదురు
విజయులై విజయులై అత్యంత విజయులై ॥ఎంత॥
3. ఇవి మానవులకు – గ్రాహ్యము కానివి
ప్రభుని ఆత్మీయ – జనులె గ్రహింతురు
ఆత్మయే బోధించున్ – ఆత్మ సంగతులన్
ఆత్మీయం ఆత్మీయం అన్నియు ఆత్మీయం ॥ఎంత॥
4. ఆ నగర స్థితి ఆత్మకే గ్రాహ్యం
యేసు ప్రభువే ఆ రుచిని చూపించెను
పై నున్న వాటిని – నిలిచి చూతుము
ఆనందం ఆనందం పరలోక ఆనందం ॥ఎంత॥

## 511.

పల్లవి : ఏది నీదు సాక్ష్యం – ఏది నీ బలియాగం (2)
నీ వేసుని స్వీకరించి – ఏల – నిద్రించుచుంటివి (2)
మేల్కొ – లెమ్ము (2) – రమ్ము విశ్వాసి ॥ఏది॥
1. అపొస్తలుల్ దినములో – హింస ప్రారంభమాయె (2)
అన్నింటిని సహించి (2) – ఆత్మలను సంపాదించిరి ॥ఏది॥
2. రాళ్లతో రువ్వబడిరి – రంపముతో కొయబడిరి (2)
అయనన్ ప్రకటించిరి (2) – దర్శనములో నిల్చిరి ॥ఏది॥
3. కొరడాతో కొట్టబడిరి – చెరలో వేయబడిరి
చెరసాల గడియలైన (2) – వారినాప లేక పోయెను ॥ఏది॥
4. సజీవ బలియైతిరి – సేవలో కొనసాగిరి
ప్రబలమాయె వాక్యము (2) – స్థిరములాయె సంఘముల్ ॥ఏది॥
5. కోత విస్తారమేగా – కాని పనివారు కొందరేగా
సమయము బహుస్వల్పమే (2) – పనివాడవగుమిప్పుడే॥ఏది॥

## 512.

పల్లవి : గుణాతిశయముల నే పాడెదము (2)
స్తుతి ప్రశంస నే చేసెదను (2)

గుణాతిశయముల నే పాడెదను (2)
1. పాప సాగరములో నే మునుగు చుంటి
నా కన్నీటిని నే త్రాగుచుంటి (2)
నాదు హృదయము బహు వ్యాకుల మొందె (2)
ఆ సమయములో – ప్రభు నాకు దొరికె (2)
నన్నాదరించి – తన యింట చేర్చెను (2) ॥గుణా॥
2. హృదయ పాపములన్ని – కడిగె రక్తముతో
నిత్య రాజ్యమునకు – పాలివానిగా జేసె
శాంతి ఆనందముతో – ప్రభు నన్ను నింపెను
నిత్య జీవవరము – నా కనుగ్రహించెను
తన చెంతకు నన్ను – చేర్చెను ప్రభువు ॥గుణా॥
3. తిరిగి లేచి ప్రభు – వెళ్లెను పరముకు
సిద్ధపరచుచుండె – నాకై స్థలమును
నన్ను కొని పోవ – ప్రభు తిరిగి వచ్చును
విడిపించును నన్ను – ప్రతి దుఃఖము నుండి
ఈ నిరీక్షణతో – జీవించుచున్నాను ॥గుణా॥

## 513.

పల్లవి : దేవునికి సమస్తము సాధ్యమే (2)
అను॥ప॥ : నా కార్యము సఫలము చేయు
దేవునికి నేను మొరపెట్టుచున్నాను
యుద్ధము మీరు కాదు(2) దేవుడే జరిగించును ॥దేవునికి॥
1. రక్షణ మార్గము స్థిరపరచెన్ – నమ్ముట నీ వలనైతే
నీపాపముల కొరకై యేసు – సిలువలో బలియాయెనుగా (2)
నేడె విశ్వసించిన (2) పొందెదవు రక్షణ ॥దేవునికి॥
2. దైవ మర్మములు తెలిపెన్ – మారు మనస్సు వలన
పరిశుద్ధాత్మను పంపి మనలను – పరిపూర్ణులుగా చేసెన్ (2)
సిద్ధముగా నుండిన (2) – నిత్యరాజ్యము చేరెదవు ॥దేవునికి॥
3. సంఘములో అంగముగా – సహవాసిగ చేసెన్
ప్రతి అవసరత కొరకై మనలను ప్రార్థించమని కోరెన్ (2)
సంఘముగా నుండిన (2) – పొందెదవు ఫలితము ॥దేవునికి॥
4. విశ్వాసముతో మీరు – స్థిరముగ నిలిచిన యెడల
యుద్ధ శూరుడు యెహోవాయే – మనపక్షమున నిలుచున్ (2)
ధైర్యముతో నుండిన (2) నిశ్చయము విజయము ॥దేవునికి॥

## 514.

పల్లవి : ధైర్యముగ నుండుడని యేసు చెప్పెనుగా
నేను లోకమున్ జయించియున్నాను

1. ఐగుప్తు నుండి మిమ్ము విడిపించితి
యాత్రలో మిమ్ము కాపాడితిని
నిబంధనను బట్టి క్రియ చేసితిన్
జాతి, జాతులను నేను జయించితి ॥నేను॥
2. మీకు విరోధముగా వచ్చి బంధించిన
ఆజ్ఞ వలన వచ్చిన ఋణపత్రము
సిలువలో వ్రేలాడి చేవ్రాత తుడిచి
బాహాటముగా సైతానున్ ఓడించి ॥నేను॥
3. నా చేత దావీదు తాళమున్నది
మరణ పాతాళ లోక ద్వారములు
తెరచి బంధించే అధికారము నాకున్నది
ధైర్యముతో నా బలము పొందుడి ॥నేను॥
4. నా వాక్యమెవరోర్పుతో గైకొందురో
కాపాడెదన్ శోధన వేళలో
నిబంధన కనుదృష్టి నీపై నుంచి
కాయుదున్ నిన్ను శ్రమ – దినములలో ॥నేను॥
5. నేటి వరకు మిమ్ము నేను విడువలేదు
ప్రతి కష్ట, పరీక్ష సమయములో
మీ దుఃఖములో నేను దుఃఖించితి
అదృశ్య హస్త బలముతో నడిపితి ॥నేను॥

## 515.

పల్లవి : నే స్తుతించెదను యేసు నామమును – భజించెదను క్రీస్తు నామమును
స్తుతికి యేసే యోగ్యుడని – నిత్యం నిత్యం నే స్తుతించెదను ॥నేస్తుతి॥
1. ఆ ప్రభు కృప ప్రేమ కనికరముల్ – వర్ణింప నెవ్వరికి తరమౌనా?
పాపిని నన్ను రక్షించుటకై – చూపెను ప్రేమన పారముగా ॥నేస్తుతి॥
2. పాపములన్నియు బాపుటకై – శాపములన్నియు మాపుటకై
ఏ పాపమెరుగని ఆపావనుడు – శాపగ్రాహియై చావొందెను ॥నేస్తుతి॥
3. శోధన కాలములందున – వేదన కాలములందున
నాధుడు యేసు మనతోడ నుండ – అంతమేగా మన చింతలకు
4. ఎనలేని ప్రేమతో కౌగిలించెను – ఎంచలేని మేళ్ళతో నన్ను నింపెను
మహామహుండు మహిమ ప్రధానుడు – మహిమతో వచ్చును మేఘముపై
5. రాజాధిరాజు ప్రభు యేసే – దేవాదిదేవుడు మన యేసే
పరమందు దూతలు యిహమందు నరులు–పాడుడి ప్రభునకు హల్లెలూయా ॥నేస్తుతి॥

## 516.

పల్లవి: పరలోకమే నా స్వాస్థ్యము – ఎపుడుగాంతునో

నా ప్రియ యేసుని – నేనెపుడు గాంతునో ॥పర॥

1. ఆకలిదప్పులు దుఃఖము – మనోవేదన లేదచ్చట
పరమ మకుటము పొందను – ప్రభు పాదముల చేరెదను ॥పర॥

2. సిలువ వేయబడితిని – ఇక నేకాదు జీవించుట
ప్రభు యేసు మహిమ కొరకు – గురి గలిగి జీవింతును ॥పర॥

3. నా పరుగు తుదముట్టింప – నాకు కృపన మెండుగ నొసగును
విశ్వాస మార్గములో – విసుగక పరుగెత్తెదను ॥పర॥

4. పరమ విశ్రాంతి పొంద – పరలోకమందు చేరెదను
పగలు రాత్రచ్చట లేదు – ప్రభువే దీపమై యుండును ॥పర॥

5. ప్రియుని పిలుపును విని – నేను కూడా సిద్ధపడెదను
దినములు సమీపించగా – వాంఛయు అధికంబాయె ॥పర॥

## 517.

పల్లవి : పేద నరుని రూపము దరించి
యేసురాజు నీ చెంత నిలచే
అంగీకరించు మాయనను

1. కాళ్ళ చేతులందు సీలల్ కొట్టబడె
ముళ్ళమకుటము శిరస్సున పెట్టబడె
నింద వేదన శ్రమలను సహించె నేను
చిందె తనదు రక్తము నీ పాపముకై
దీనుడై నిన్ను పిలుచుచుండె॥పేద॥

2. తలవాల్చుటకు ఇల స్థలమేలేదు
దప్పి తీర్చుకొన నీరు దొరకలేదు
తన్ను ఆదరించు వారెవరు లేరు
ప్రియ రక్షకుడు శిలువలో వ్రేలాడె
పాట్లుపడె నిన్ను విడిపింపను ॥పేద॥

3. ప్రభు సాతాను తలను చితుక ద్రొక్కెన్
పాపడాగులన్ రక్తముతో కడిగెన్
నీ వ్యాధిని వేదన తొలగించ
నీ శాపము నుండి విడిపింప
శిలువలో విజయము పొందె ॥పేద॥

4. మాయలోకమును నీవు నమ్మకుము
మనుష్యుల మనస్సు మారిపోవు నిల
నిత్యదేవుని ప్రేమను నమ్మినీవు
నిశ్చయముగా ప్రభువులో ఆనందింప
నేడే రమ్ము విశ్వాసముతో ॥పేద॥

5. తామసించెద వేల ఓప్రియుడా

ప్రియ యేసుని యొద్దకు లేచిరమ్మ
ఈలోకము నీకివ్వని శాంతిని
ఈదినమే ప్రభువు నీకొసగ
ప్రేమతో నిన్ను పిలచుచుండె ॥పేద॥

**518**

పల్లవి: ప్రార్థించుము నీ జీవితములో
నెమ్మది సుఖము లొందెదవు (2)
సంపూర్ణ భక్తిని కలిగించును
క్షేమము లెన్నో పొందెదవు (2)

1. యెడతెగక నీవు ప్రార్థించినా – విసుగక నీవు ప్రార్థించినా (2)
సమస్తము నీవు పొందెదవు – తప్పక న్యాయము పొందెదవు (2)
నీ కొరకై ప్రభు వేచియున్నాడు–ప్రార్థనలో కనిపెట్టుము (2) ॥ప్రార్థించు॥

2. కష్టము నష్టము కలిగినను – శోధన బాధలు వచ్చినను
సాతాను నీపై విజృంభించి – నిన్ను గాయపరచినను
భయపడకుము ప్రభువే నీకు – జయము నిచ్చును ॥ప్రార్థించు॥

3. ప్రభువే మనతో సెలవిచ్చెను – మెళకువగా నుండి
ప్రార్థించు మని – విశ్వాసము కోల్పోయె దినములలో
విశ్వాసముతో ప్రార్థించినా – సాతాను దుర్గములను
పడగొట్టి – బలము పొందెదవు ॥ప్రార్థించు॥

4. ప్రభువొచ్చు వేళాయే గమనించుము – ఆత్మ వలన
ప్రతి విషయములో – ప్రార్థన విజ్ఞాపన చేయుచు
పూర్ణమైన పట్టుదలతో – పరిశుద్ధుల కొరకై
విజ్ఞాపనము చేయుచు – మెళకువగా నుండుడి ॥ప్రార్థించు॥

5. యెరూషలేము క్షేమముకై – అన్యజనుల రక్షణకై
భారముతో నీవు ప్రార్థించిన – ప్రభువే నీకు ఫలమిచ్చును
వారి క్షేమమే నీ క్షేమమునకు – ఆధారమగును ॥ప్రార్థించు॥

**519.**

పల్లవి: యేసు నీకే జయం జయము (2)
నీవె లోక పాల – కుడవు (2)
సర్వ సృష్టికి సృష్టి – కర్తవు
సర్వ లోక రక్ష–కుడవు
జై జై అనుచు నీ – కే పాడెదం (2)...... యేసు..........

1. జన్మించె జగము మా–నవ రూపములో
ప్రాయశ్చిత్తమ – కై తా–నె బలియాయె
పాపియైన మా–న–వుని రక్షింప

శిలువ నెక్కి తన ప్రా-ణము నిచ్చెన్
హల్లేలూయ్యా భువిపైన (2)......... యేసు...........
2. మరణము ద్వారా - అంతమా (2) యె బలులు
-త-న స-మా-ధి, సర్వం కప్పెన్
తిరిగి లే-చుటచే, సర్వం నూతనమాయె
సంపూర్ణముగ ఓడిపోయె, మృత్యు సమాధి
హల్లేలూయ్యా భువిపైన (2)..... యేసు........
3. స్వర్గం వెళ్లి, గొప్ప స్వాగతమొందెన్
తండ్రి కుడిప్రక్కన, ఆ-యన కూర్చుండెన్
రాజుల రాజై, ప్రభువుల ప్రభువై
పొందె అధికారము - పరలోకముపై
హల్లేలూయ్యా, భువిపైన (2)...... యేసు .........
4. తన రూపమునకు మార్చ, నిష్ట-మామె
సృష్టికంటె ముందు తానె సంకల్పి-ంచె
లోక దుఃఖము నుండి - మనం తప్పించుకొని
తన రూపమునొంది - తనతో-నుండెదం
హల్లేలూయ్యా - భువిపైన (2) ..... యేసు ........

## 520.

పల్లవి : యెహోవా నీదు సన్నిధిలో - సంపూర్ణ సంతోషము
నీదు దక్షిణ హస్తములోన - నిత్య సుఖాలున్నవి ॥యెహోవా॥
1. నీవు నా ముందునున్న - మెట్టలు చదునగును
ఇత్తడి తలుపు గడియలు - విరుగగొట్టి వేతువు
మరుగైన, ధన నిధి - నాకిత్తునంటివి ॥యెహోవా॥
2. నిను నేను ఎరుగకనే - నాకు వరము లిచ్చితివి
నేను తప్ప వేరే దైవం - నీకు లేదంటివి
నింగిలో, నేలలో - నీవేగా యెహోవా ॥యెహోవా॥
3. అంధకారం, వెలగులనూ - నీవేగా చేసితివి
ఆకాశ, అంతరిక్షములు - భూమిని చేసితివి
మంటిపాత్రన్, మహిమతో - నింపిన కుమ్మరివి ॥యెహోవా॥
4. గత కాల మంతటిలో - నీదు ఉపకారములన్ని
లెక్కింప శక్యముకాని - నీ మేళ్లు స్మరియింతును
నాడునూ, నేడునూ - ఈడు నిన్ను పాడెదన్ ॥యెహోవా॥

## 521.

పల్లవి : పాడెద దేవా - నీ కృపలన్
నూతన గీతములన్ - స్తోత్రము చెల్లింతున్

స్తుతి స్తోత్రము చెల్లింతున్ (2)
1. భూమి పునాదులు వేయకముందే యేసులో చేసితిని (2)
ప్రేమ పునాదులు వేసితివి దీనుని బ్రోచితివి
ఈ దీనుని బ్రోచితివి ॥పాడె॥
2. ప్రవిమల రక్తము కలువరి సిలువలో కలునకు నిచ్చితివి (2)
ప్రేమ కృపా మహదైశ్వర్యములతో పాపము తుడిచితివి
నా పాపము తుడిచితివి ॥పాడె॥
3. పాపము శాపము నరకపు వేదన మరి తొలగించితివి
అపరాధములచే చచ్చిన నన్నుధర బ్రతికించితివి
నన్ను బ్రతికించితివి ॥పాడె॥
4. దేవుని రాజ్యపు వారసుడనుగా క్రీస్తులో చేసితివి
చీకటి రాజ్యపు శక్తుల నుండి నను విడిపించితివి
చెర నను విడిపించితివి ॥పాడె॥
5. ముద్రించితివి శుద్ధాత్మతో నన్ను భద్రము చేసితివి
సత్యస్వరూప నిత్యనివాసి సొత్తుగా చేసితివి
నీ సొత్తుగ చేసితివి ॥పాడె॥
6. అన్యుడనై నిన్ను ఎరుగక యున్నాను ధన్యుని చేసితివి
ప్రియ పట్టణ పౌరుల సేవింపను వరముల నొసగితివి
కృప వరముల నొసగితివి ॥పాడె॥

## 522.

పల్లవి: రాబోవు మేలుల విషయమై
ప్రధాన యాజక భువికేతించి (2)
నిత్య విమోచన నిచ్చుటకై
నివే బలియైతివా (2)
1. బలులు అర్పణలు – యాజకధర్మం
రాబోవు మేలుల – ఛాయయే
వాటి నిజ రూపము – నీ యందే కలదు
నిత్యుడగు మా రక్షకుడా ॥రాబోవు॥
2. ఎడతెగక ఏటేట – అర్పించు బలులు
కలుగ జేయలేదు – ఏ మేలులన్
నీబలి అర్పణ ద్వారా – సదాకాలమునకు
సంపూర్ణులుగా మమ్ము – జేసినమా ప్రభువా ॥రాబోవు॥
3. పరలోకమందు – నీరక్తముతో
ఒక్కసారే ప్రవేశించితివా
నిరతము నీదు విజ్ఞాపనముచే
ఇహపర మేలులను – పొందుచున్నాము ॥రాబోవు॥

4. కంటికి కనబడని – చెవికి వినబడని
హృదయ గోచరము – కాని వెన్నియో
పరమందు నీవు – సిద్ధపరచితివా
నిన్ను ప్రేమించు – వారికందరికి ॥రాబోవు॥
5. నిన్ను ప్రేమించి – నీ సంకల్పము చొప్పున
పిలువ బడిన వారందరికి
సమస్తమును – మేలు కలుగుటకై
సమకూర్చి జరిగించు ఓ మా ప్రభువా ॥రాబోవు॥
6. నీవు ఏర్పరచు కొనిన ప్రజలకు
క్షేమము కలుగజేయు దేవుడవు
నీ జనులకు కలుగు – సంతోషమును బట్టి
వారితో నేను – సంతోషింతు ప్రభువా ॥రాబోవు॥

## 523.

పల్లవి : విడువను నిను ఎడబాయనని అభయ మొసంగిన
దేవా.....నా కభయ మొసంగిన దేవా.....
1. నేరములెన్నియో చేసిచేసినే దూరముగా – పరుగిడితినయ్యా
పాపపు పరుగులోనేను, మరచితి నీ మార్గమును –
నేను వదలితి నీ మార్గమును ॥విడువను॥
2. పందులు మేపుచు, ఆకలి బాధచే, పొట్టును ఆశించితినయ్యా
ఆ వేదనలో నా మదిలో తండ్రిని గుర్తించితిని నా...ఇంటిని గుర్తించితిని
3. పశ్చాత్తాపముతో – పరుగిడితినీ .... పాపము ఒప్పుకొంటినీ
పాపమునూ క్షమించీ – ప్రేమతో నన్ను చేర్చుకొనెన్ యేసు
ప్రేమతో నను చేర్చుకొనెన్ ॥విడువను॥
4. ప్రేమతో నాకై – విందు నొసంగీ – నీకుమారునిగా చేసితివయ్యా
నీతి వస్త్రములను నాకు ధరియింప జేసిన దేవా –
నాకు ధరియింప జేసిన దేవా ॥విడువను॥
5. ప్రభు సన్నిధిని – పరిశుద్ధులతో – సమకూర్చిన నా యేసు ప్రభూ
నిండుగా నా హృదయముతో – స్తుతులర్పించెదను దేవా
స్తుతులర్పించెదను ॥విడువను॥

## 524.

పల్లవి : విలపింతువా నెహెమ్యావలె? – విలపింతువా ఎజ్రావలె ? (2)
కూర్చుండి దుఃఖముతో ఉపవాసముతో
పడిపోయిన ప్రభుని యింటిని గూర్చి, విలపింతువా? (2)
1. ఆత్మీయ గ్రహింపులేకయే – ఆత్మ ఐక్యంబు కొల్పోతిమి (2)
ఎటుచూచిన ప్రభు యిల్లు పడిపోయెను – ప్రభు ప్రత్యక్షత కొల్పోతిమి

2. అగ్నిచే కాల్చబడిన గుమ్మంబులన్ – పడిపోయిన ప్రాకారమున్ (2)
పునఃనిర్మించి నిందను తొలగించెదమా? ప్రభు హస్తంబుతోడుండగన్
3. ఆత్మీయ ప్రేమ సహవానంబుతో – ఆత్మ కలిగించు ఐక్యతతో
ఒకరి నొకరు క్షమించి, సహించుచూ – ప్రభు ప్రత్యక్షత పొందెదమా?
4. నెహెమ్యావలె హృదయంబుల – చింపుకొని – పశ్చాత్తాపముతో ప్రభుసన్నిధి చేరి
ఒక చేత ఆయుధము పట్టుకొని – ప్రభుయింటిని కట్టెదమా

## 525.

పల్లవి : వెవ్వేల స్తుతులతో ఆరాధించెద ప్రభువా (2)
దీన మనస్సుతో – నిన్నే కొలుతునయ్యా (2)
1. నే ఘోర పాపిని – యైయుండగానె
నా కొరకై క్రీస్తు – ఈభువికరుదెంచి
నన్ను రక్షించుటకై – సిలువలో మరణించె (2)
తన రక్తముతో నా పాపము కడిగె (2) ॥వెవ్వేల॥
2. నీ హృదయములో – కలవర పడనీయక
నీ కొరకు నేను స్థలము సిద్ధపరచ
వెళ్లుచన్నాననిన నా యేసుప్రభువా
వాగ్దానమును – ఇచ్చిన ప్రభువా ॥వెవ్వేల॥
3. పూర్ణ హృదయముతో నిన్నారాధింతును
పూర్ణ మనస్సుతో నిన్నే సేవింతును
కృతజ్ఞతా స్తుతులు నీకే చెల్లింతును
హృదయమారా నిన్నే సేవింతును. ॥వెవ్వేల॥

## 526.

॥స్తుతి॥పల్లవి : స్తుతియింతుము యేసు ప్రభువా (2)
మా స్తుతికి పాత్రుడా (2) – నిత్యం నిన్నే ఆరాధించి (2)
మహిమ పరతుము ఇలలో (2) – స్తుతికి పాత్రుడా (2) ॥స్తుతి॥
1. మా పాపములు మమ్ము నీకు – బహుదూరంబు జేయగా
ఏ పాపమెరుగని ప్రభువా – మాకై సిలువలో బలియైతివా
నీ రక్తముతో మమ్ము కడిగి – నీ చెంతకు చేర్చితివా ॥స్తుతి॥
2. లోకాశకు లొంగిపోయి – నీ సహవాసమును వీడగ
ఆకాశమును వీడి మాకై – నీతో సహవాస మొసగితివా
పరిశుద్ధులుగా మమ్ము తీర్చి పరమ స్వాస్థ్యము నిచ్చితివా ॥స్తుతి॥
3. సాతానుకు దాసులమై – నిత్య మార్గమును వీడగ
పతనమైన మా బ్రతుకుల్ – నిత్య జీవముగా మార్చితివా
నిత్యము నిన్నే సేవింప – సత్యవాక్యము నొసగితివా ॥స్తుతి॥
4. నిరీక్షణ లేక మేము – నిర్భాగ్యులమై యుండగా
త్వరగా రానై యున్న ప్రభువా
పరమ నిరీక్షణ నిచ్చితివా – నీరాకకై ఎదురు చూడ

సిద్ధపాటును నొసగితివా

**527.**

పల్లవి: హ హ హ హల్లేలూయ్యా (7)
ఆ... ఆ.... ఆమేన్
1. మహిమోన్నత సింహాసన – ముపై
ఆసీసుడవైన – నా ప్రభువా
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా
ఆరాధింతును నిన్నే (2) ॥హ హ హ॥
2. నీతి స్వరూపుడా స్తోత్రం
జ్యోతిర్మయిడా స్తోత్రం
సర్వాధికారివై పాలించు రాజా
నిరతము నీకే స్తోత్రం ॥హ హ హ॥
3. ప్రేమ స్వరూపుడా స్తోత్రం
దయా సాగరుడా స్తోత్రం
తనయుని రుధిరం నాకై చిందించితివి
ప్రభుయేసు నామమున స్తోత్రం ॥హ హ హ॥
4. నీ దాసులచే నాటబడితిని
అనేకులు నీరు కట్టిరి
అయినను అభివృద్ధి కలుగజేసినది
మీరెనని ప్రభువా స్తుతింతున్ ॥హ హ హ॥

**528.**

పల్లవి : ఇశ్రాయేలు సైన్యములకు – ముందు నడచిన దైవమా
నీవు మాతో కూడ నుండి మమ్ము నడిపింపుమా
1. నరులయందు నీదు ప్రేమ – క్రీస్తు ద్వారా బయలు పరచి (2)
సిలువ రక్తము చేత మమ్ము రక్షించి యుంటివి॥ఇశ్రా॥
2. ఆది అపోస్తులులపైన – ఆత్మ వర్షము కుమ్మరించినట్లు (2)
మాపై కుమ్మరించి – మమ్ము నడిపింపుమా ॥ఇశ్రా॥
3. నలుబది సంవత్సరములు – మోషెను తన ప్రజలను (2)
ఓర్పుతో నడిపించినట్లు – మమ్ము నడిపింపుమా ॥ఇశ్రా॥
4. పగటి మేఘ స్థంభములో – రాత్రి అగ్ని స్థంభములో (2)
అడవిలో నడిపించినట్లు – మమ్ము నిడిపింపుమా ॥ఇశ్రా॥
5. ఏబది సంవత్సరములు – సీయోను తన ప్రజలను (2)
కరుణతో నడిపించినట్లు – మమ్ము నడిపింపుమా ॥ఇశ్రా॥
6. స్తుతికి పాత్రుండైన దేవ – స్తోత్ర గీతము పాడుచు (2)
సిలువ మార్గంబులో ప్రభు – మమ్ము నడిపింపుమా ॥ఇశ్రా॥

529.

పల్లవి : జీవము గల సంఘము – దేవునిదీ సంఘము
పావనుడగు యేసు ప్రభువు పాలించు సంఘము

1. పరలోక రాజ్య మర్మపు ప్రత్యక్షత సంఘము
పాపిని పరిశుద్ధుని చేసే ప్రభుయేసు కృపాలయం ॥జీవము॥

2. దేవుడు తన స్వరక్తమిచ్చి కొన్నట్టి సంఘము
దేవుడే మనుషుల మధ్యన నివసించే కాపురం ॥జీవము॥

3. లోకముతో వేరుపడిన వారే యీ సంఘము
లోకానికి రక్షణ మార్గం చూపు దీపస్థంభము ॥జీవము॥

4. యేసే తమ నీతిగా గల క్రొత్త సృష్టి సంఘము
పరమ తండ్రి పిల్లలైన పరిశుద్ధుల కుటుంబము ॥జీవము॥

5. ఆత్మచేత శరీర క్రియలు చంపిన వారిందులో
ఆత్మీయ వరములు పొంది ఆత్మలు వెలిగింతురు ॥జీవము॥

6. యేసు కొరకు శ్రమలు నిందలు ఓర్చుకొన్న సంఘము
బలురక్కసి చెట్లలో కన్పడు వల్లి పద్మ పుష్పము ॥జీవము॥